శ్రీమదాంధ్ర

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తులసీరామాయణము

(శ్రీరామచరితమానసము)

అరణ్య, కిష్కింధా, సుందర, లంకా కాండములు



ఆంధ్రీకర్త

మైలవరపు సూర్యనారాయణ మూర్తి

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

శ్రీమదాంధ్ర

తులసీరామాయణము

శ్రీరామ చరిత మానసము

అరణ్య కిష్కింధ సుందర లంకా కాండములు

This book is published with the financial assistance of Tirumala Tirupathi Devasthanams under their Scheme - Aid to publish religious books.

ఆంధ్రీకర్త :

మైలవరపు సూర్యనారాయణమూర్తి

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

సర్వస్వామ్యములు
గ్రంథకర్తవి.

ప్రథమ ముద్రణము
ప్రతులు వేయి
1982

ప్రాప్తిస్థానము :
మైలవరపు సూర్యనారాయణమూర్తి
కృష్ణంపాలెం - 534 313
దేవరపల్లి మండలం - ప॥ గో॥ జిల్లా.

మూల్యము : రు. 20-00

ముద్రణము :
విజయశ్రీ ప్రింటింగ్ వర్క్స్
కందకంరోడ్ - రాజమండ్రి-1.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

శ్రీ వేంకటేశ చరణౌ, శరణం ప్రపద్యే

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

విషయానుక్రమణిక

I పండితాభిప్రాయములు

1 ఆశీస్సు — శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య శృంగేరీ శారదా పీఠాధిపతులు - శృంగేరి

2 అభిజ్ఞ రసజ్ఞ మనోజ్ఞకృతి — కరుణశ్రీ డాక్టర్ జంధ్యాల పాపయ్యశాస్త్రిగారు - గుంటూరు

3 రమణీయ కావ్యం — జ్ఞానపీఠ అవార్డు గ్రహీత- ఆచార్య సి. నారాయణరెడ్డిగారు, తెలుగు విశ్వవిద్యాలయోపాధ్యక్షులు - హైదరాబాద్

4 కవితామృతవృష్టి — శ్రీ బి. రామరాజుగారు, రిటైర్డు ప్రొఫెసరు - ఉస్మానియా యూనివర్సిటీ - హైదరాబాదు

5 తులసీమాల — శ్రీ ఉషశ్రీగారు రిటైర్డు ఆలిండియా ప్రోగ్రామ్ ఆఫీసరు - విజయవాడ

6 సహృదయామోదముసమీక్ష: — విద్వాన్ శ్రీ కల్లూరి వెంకట సుబ్రహ్మణ్య దీక్షితులుగారు, ఆర్షధర్మ ప్రచారకులు - ప్రక్కిలంక

7 అభినందనము — శ్రీ వడలి శివరామశర్మగారు, స్వాతంత్ర్య సమరయోధులు-కృష్ణంపాలెం

8 మిత్రవాణి — శ్రీ ఏలూరుపాటి అనంతరామయ్యగారు, ప్రిన్సిపాల్ డా. కె. వి. కె. సంస్కృత కళాశాల-గుంటూరు

9 సలక్షణ కావ్యము — డా. శ్రీ బాలశౌరిరెడ్డిగారు, డి.లిట్. కేంద్ర సాహిత్య అకాడెమీ హిందీ సలహాసభ్యులు - మదరాసు

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

10 OPENION — విద్యావిశారద, శ్రీ R. M. చల్లాగారు
ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కోలమ్‌నిస్టు, రాజమండ్రి

11 REVIEW — ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినపత్రిక

12 బంధువాణి — శ్రీ మైలవరపు సుబ్రహ్మణ్యముగారు
కోరుకొండ

13 సింహావలోకనము — సాహిత్యరత్న శ్రీ అయాచితుల
హనుమచ్ఛాస్త్రిగారు, రిటైర్డు
ప్రాధ్యాపకులు ఆలిఘుర్ విశ్వవిద్యాలయము-గుంటూరు

14 కృతజ్ఞతా నివేదనము — గ్రంథకర్త

2 గ్రంథవిషయములు

అరణ్యకాండము.	పుట సంఖ్య
మంగళాచరణము	1
జయంతుని పరాభవము.	2
సీతారామలక్ష్మణు లత్ర్యాశ్రమమున కేగుట	4
అత్రికృత శ్రీరామ స్తుతి	6
అనసూయ సీతకు సతీమహత్త్వముఁదెల్పుట	8
విరాధవధ	12
సీతారామలక్ష్మణులు శరభంగాశ్రమమున కేగుట	14
సుతీక్ష్ణసందర్శనము	15
సీతారామలక్ష్మణు లగస్త్యాశ్రమమున కేగుట	20
సీతారామలక్ష్మణులు దండకాటవిని ప్రవేశించుట	23
రాముఁడు లక్ష్మణునకు భక్తిజ్ఞానముల విధ మెఱిఁగించుట	23
శూర్పణఖ రాఘవులఁ బరిహసించి పరిభవ మొందుట	26
శూర్పణఖ తనభంగపాటు సెప్పి ఖరాదుల యుద్ధమున కంపుట	28
ఖరదూషణాది రాక్షసవధ	31
శూర్పణఖ రావణుని పాలికరిగి తనపరాభవము సెప్పికొనుట	34
రావణమారీచ సంవాదము.	38

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

మారీచుఁడు మాయామృగాకృతియై రాఘవుల వంచించుట	40
రావణుఁడు భిక్షువేషమున వచ్చి సీత నపహరించుట	42
జటాయువు రావణు నడ్డగించుట	44
రాముఁడు లక్ష్మణుడు సీతనొంటిగ విడిచివచ్చినందునఁ జింతిల్లుట	46
రాఘవులు సీతను గానక విలపించుట	47
జటాయువు రామునకు సీతవార్తఁదెల్పి ప్రాణములు వీడుట.	49
కబంధ వధ	52
రామలక్ష్మణులు శబరికుటీరమున కేగుట	53
పసంతఋతు వర్ణనము.	57
పంపాపరోవర్ణనము.	59
నారదముని రామప్రభువును సందర్శింప వచ్చుట	61

-: కిష్కింధా కాండము :-

మంగళాచరణము.	67
సుగ్రీవుఁడు రాఘవులఁగనుగొన హనుమంతునంపుట	68
హనుమంతుఁడు రామసుగ్రీవులకు మైత్రిగూర్చుట	70
సుగ్రీవుఁడు రామునకు నిజవృత్తాంతమును దెల్పుట	72
రాముఁడు వాలిని వధింపఁ బ్రతిజ్ఞఁబూనుట	73
సుగ్రీవశరణాగతి.	74
సుగ్రీవుఁడు వాలిని యుద్ధమునకుఁ బిలుచుట	75
రాముఁడు వాలిని వధించుట	77
సుగ్రీవపట్టాభిషేకము.	80
వర్షర్తు వర్ణనము.	82
శరదృతు వర్ణనము.	84
సుగ్రీవుఁడు రామకార్యార్థము కపులఁ బిలువనంపుట	87
సుగ్రీవాదులు ప్రవర్షణాద్రి నున్న రామునికడ కేగుట	88
సుగ్రీఁవుడు సీతాన్వేషణార్థ మన్నియెడలకుఁ గపుల నంపుట	89
కపివీరులు స్వయంప్రభాశ్రమముఁ జేరుట	91
హనుమదాదులు సీతను గానమికిఁ జింతిలుట	92
సంపాతివృత్తాంతము	93
కపివరు లబ్ధి దాఁటుటకుఁ దమతమ లావుకొలందు లాడుట	96

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

:- సుందర కాండము -:

మంగళాచరణము. 99
హనుమంతుఁ డబ్ధిదాఁటుచుండ మైనాకుఁడు శ్రమాపహారియైవచ్చుట 100
సురసావృత్తాంతము 100
హనుమంతుఁడు ఛాయాగ్రాహిని జంపుట 102
లంకాపుర వర్ణనము 102
హనుమంతుఁడు లంకిణిం జంపి లంకలోఁ బ్రవేశించుట 103
హనుమంతుఁడు లంకలో సీతను వెదకుచు విభీషణుని గలియుట 104
హనుమంతుఁ డశోకవనమున సీతను గాంచుట 107
రావణుఁ డశోకవనమునకు సీతను జూడ వచ్చుట 107
త్రిజటాస్వప్న వృత్తాంతము. 108
హనుమంతుఁడు ముద్రికాముఖమున సీతకుఁ దన్నెఱింగించుట 110
అశోకవన విధ్వంసనము 115
హనుమంతుఁ డక్షకుమారుని వధించుట 115
మేఘనాదుఁడు హనుమంతుని బ్రహ్మాస్త్రనిబద్ధు నొనర్చి సభకుఁ దెచ్చుట 116
హనుమద్రావణ సంవాదము 117
లంకాదహనము 121
హనుమంతుఁడు సీతను వీడ్కొని యబ్ధి దాఁటివచ్చుట 123
హనుమదాది కపివీరులు రామాగ్రమునకు వచ్చుట 124
హనుమంతుఁడు రామునకు సీతావృత్తాంతమును దెలుపుట 126
వానరసైన్యము యుద్ధసన్నద్ధమయి సింధుతీరమునకు వచ్చి నిల్చుట 129
మందోదరి రావణునకు హితోపదేశము సేయుట 131
విభీషణుఁడు రావణునకు హితబోధమొనర్చి తిరస్కృతుఁడై రామసన్నిధికేగుట 133
విభీషణ శరణాగతి 138
రావణుఁడు కపిసైన్యములోనికి గూఢచారుల నంపుట 143
గూఢచారులు రావణునకు రామప్రభావముఁ దెలుపుట 144
సముద్రుడు రామప్రభువునకుఁ బ్రత్యక్ష మగుట 149

:- లంకాకాండము -:

మంగళాచరణము. 153
సేతుబంధనము: రామలింగేశ్వరప్రతిష్ఠ 154

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

రాముఁడు ససైన్యుఁడై యబ్ధి దాఁటి సువేలాద్రిని విడియుట	157
మందోదరి రావణునకు హితోపదేశ మొనర్చుట	158
రావణుఁడు మంత్రులతోఁ గార్యాలోచన మొనర్చుట	160
రాముఁడు కపులఁగూడుకొని చంద్రుని వర్ణించుట	163
రాముఁడొకబాణమున రావణుని ఛత్రతాటంకముల నేలఁగూల్చుట	165
మందోదరిపతికి రాముని విశ్వరూపవిభవంబుఁదెలుపుట	166
అంగదుని రాయబారము.	168
రావణాంగదసంవాదము	170
రావణుని సభలో నంగదుఁడు పాదము నేలఁగుచ్చి ప్రతినసేయుట	183
మందోదరి పతికి హితోపదేశ మొనరించుట	184
రాముఁడంగదునిచే వార్తఁదెలిసి ససైన్యుఁడై లంకపై దాడివెడలుట	187
మాల్యవంతుఁడు రావణునకు హితోపదేశము సేయుట	196
మేఘనాదుని యుద్ధవర్ణనము	197
లక్ష్మణుఁడు మేఘనాదునితోఁ బోరుచు నాతని శక్తిచే మూర్ఛిల్లుట	200
హనుమంతుఁడు సంజీవకరణిని దెచ్చుటకు ద్రోణాద్రికేగుట	202
కాలనేమి వృత్తాంతము.	202
వినువీధి నెగయు హనుమంతుని భరతుఁడు గాంచుట	204
రాముఁడు మూర్ఛిల్లిన తమ్మునిగూర్చి విలపించుట	206
సుషేణుఁడు సంజీవనిచే లక్ష్మణుని మూర్ఛఁబాపుట	207
రావణుఁడు కుంభకర్ణుని నిద్రమేల్కొలుపుట	208
కుంభకర్ణుని యుద్ధము.	210
రాముఁడు కుంభకర్ణునితోఁబోరి వధించుట	213
మేఘనాదుని యుద్ధము, నాగపాశబంధన వృత్తాంతము.	218
లక్ష్మణుఁడు యజ్ఞవిధ్వంస మొనర్చి మేఘనాదునిఁజంపుట	221
రావణుఁడు తనసేనల యుద్ధసన్నద్ధ మొనర్చుట	223
రావణుఁడు యుద్ధమునకు వెడలుట	225
రాముఁడు విభీషణునకు విజయసాధనమైన రథము విధమెఱిఁగించుట	226
రావణుని యుద్ధము.	227
లక్ష్మణుఁడు రావణునిఁదాఁకి తచ్ఛక్తి నిపాతితుఁడై మూర్ఛిల్లుట	230
రావణుఁడు లక్ష్మణపరాజితుఁడై పాటి యజ్ఞమొనర్చుట	232

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

కపిరక్షస్సేన లొండొంటు డీకొని పోరుట	234
యుద్ధభూమి వర్ణనము.	235
దేవేంద్రుడు మాతలిచే రామునకు రథముఁబంపించుట	237
రామ రావణ యుద్ధము.	238
రాముఁడు విభీషణునిపైఁబడు శక్తికిఁ దానడ్డుపడి మూర్ఛిల్లుట	243
హనుమంతుఁడు రావణునెదిర్చి పోరుట	244
రావణుని మాయాయుద్ధము.	245
త్రిజట సీతకడకేగి యుద్ధవిశేషములను దెల్పుట	249
రావణుఁడు రాక్షసమాయచేఁ గపిసేనలఁ జీకాకు వఱచుట	252
రావణుని యంతిమదివస యుద్ధము	253
రావణవధ	255
సమరవిజయాభిరాముఁడౌ రాముని దేవత లగ్గించుట	256
మందోదరీ విలాపము	258
విభీషణుఁ డన్నకుత్తర క్రియలుగావించి, రామాజ్ఞను రాజ్యపట్టము నందుట	260
రామ విభుఁడు హనుమంతునిచే సీతకుఁగుశల వార్త నెఱింగించుట	261
సుగ్రీవాదులు సీతను రామ సన్నిధికిఁగొని తెచ్చుట	263
రామవిభుఁడు సీతనగ్నిముఖమునఁ బరీక్షించుట	263
దేవతలు సీతాసమేతుఁడౌ రామవిభుని నుతించుట	265
దశరథాగమనము	268
ఇంద్రుఁడు రాముని నుతించి యమృతవృష్టిఁగురియించుట	269
శివుఁడు రాముని నుతించుట	271
విభీషణుఁడు కపులకై మణివస్త్రాదులు కురియించుట	274
రాముఁడు సపరివారుఁడై పుష్పకారూఢుఁడై యయోధ్యకుఁబయనించుట	276

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ఆశీస్సు

శ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య మహాసంస్థానం
దక్షిణామ్నాయ శ్రీ శారదాపీఠం. శ్రీశృంగేరీ స్వామివారు

శ్రీ మేలవరపు సూర్యనారాయణమూర్తిగారు పంపిన "శ్రీమదాంధ్ర తులసీరామాయణము" శ్రీజగద్గురువులవారు అవలోకించినారు.

భారతీయులకు శ్రీమద్రామాయణము పరమపవిత్రమైన గ్రంథము. వేదవేద్యుడగు శ్రీరామచంద్ర పరమాత్మని పవిత్ర చరిత్ర ప్రతిపాదకమగు గ్రంథము గావున దాని వైశిష్ట్యము చాలగొప్పది. ఆదికవియగు వాల్మీకిమహర్షి రచించిన ఆ శ్రీమద్రామాయణమును శ్రేయస్కాముడగు ప్రతియొక్కడును పఠించుట మనసంప్రదాయమై యున్నది. భారతదేశమందు అనేకభాషలు వ్యవహారమునందున్నవి ప్రతియొక్క భాషలోనికిని శ్రీమద్రామాయణము అనువదింపబడుట ఆగ్రంథముయొక్క మహత్త్వమే.

శ్రీమద్రామాయణ అనువాదములలో మహాభక్తుడగు గోస్వామి తులసీదాసు "శ్రీరామచరితమానసము" అనుపేరున రచించిన గ్రంథము ఉత్తరభారతమునందు మిక్కిలి ప్రసిద్ధమైనది. ఆగ్రంథము అనేక విషయములను కలిగియుండి దానిని పఠించు భక్తజనులకు అసాధారణమైన ఆనందము నివ్వగలిగియున్నది. ఆ ఆనందమును ఆంధ్రదేశీయులుకూడ అనుభవించవలెననెడి తలంపుతో దానిని వారు ఆంధ్రానువాదము చేసి ప్రకటించుట ముదావహముగ నున్నది.

ఈ గ్రంథము చదువరులకు ఆనందదాయకమై వెలుగొందుగాక యనియు, ఈకృతికర్త శ్రీరామచంద్ర ప్రభువుయొక్క కటాక్షప్రభావముచేత శ్రేయః పరంపరల నొందుగాక యనియు శ్రీచరణులాశీర్వదించినారు.

టి. దక్షిణామూర్తి
శృంగేరి. - శ్రీ శారదాపీఠం
వారి అంతరంగిక కార్యదర్శి.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

అభిజ్ఞ రసజ్ఞ మనోజ్ఞ కృతి

కరుణశ్రీ డాక్టర్ జంధ్యాల పాపయ్యశాస్త్రిగారు
ప్రధాన సంపాదకులు: (పోతన భాగవతం ప్రాజెక్టు
తిరుమల తిరుపతి దేవస్థానము)
కల్యాణ భారతి, రవీంద్రనగర్ - గుంటూరు.

మాన్యశ్రీ మైలవరపు సూర్యనారాయణమూర్తిగారికి

ఆర్యా! అభివాదములు.

తమరు పంపిన "శ్రీమదాంధ్రతులసీ రామాయణము" ఆమూలాగ్రముగా అవలోకించినాను. మీ రమణీయమైన రచనాశైలికి అత్యంతము ఆనందించినాను. నా సంతుష్టికి సూచకముగా ఒక చిన్న పద్యము-

ఉ॥ ఈతులసీ పరీమళము లెంత పునీతములో! మ రెంత నీ
శ్వేతుక భాగ్యజాతములో! యెంతటి రామకథా సుధాఝరీ
పోతము లొక్కొ! మైలవరపుంగవి ఆంధ్రవచోవిహార సం
ప్రీతములై గ్రహించిన వభిజ్ఞ రసజ్ఞ మనోజ్ఞ గీతముల్.

కరుణశ్రీ.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

రమణీయ కావ్యం

భారతీయ జ్ఞానపీఠ అవార్డు గ్రహీత
ఆచార్య సి. నారాయణరెడ్డిగారు
M. A; Ph D: D. Litt.
ఉపాధ్యక్షులు : తెలుగు విశ్వవిద్యాలయము
సోమాజిగూడ, హైదరాబాద్

శ్రీ సూర్యనారాయణమూర్తిగారికి నమస్కారాలు

మీరు ఆప్యాయంగా పంపిన తులసీ రామాయణం "అయోధ్యా కాండము" ఆంధ్రానువాదం అందింది. తులసిపేరు చెప్పకపోతే ఇది స్వతంత్రకావ్యమని అనుకొనే అవకాశం ఉంది. గేయపరంగా చూస్తే చిన్న చిన్న పాదాల్లో తులసి సాధించిన పరిణతిని మీరు ధారారమణీయంగా సాగే తెలుగు పద్యాల్లో సాధించారు. మన పురాణయుగంలోని కావ్యం చదువుతున్న అనుభూతి మీ ఆంధ్రకృతి చదువుతుంటే కలిగింది.

—సి. నారాయణరెడ్డి

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

కవితామృత వృష్టి

ప్రొఫెసరు. బి. రామరాజుగారు, M. A., Ph. D.
తెలుగు శాఖాధ్యక్షులు (రిటైర్డు)
ఉస్మానియా యూనివర్సిటీ - హైదరాబాద్

బ్రహ్మశ్రీయుతులు మైలవరపు సూర్యనారాయణమూర్తిగారికి అనేక నమస్కారములు

ఆర్యా!

తాము ఆదరంతో పంపించిన సూరసౌరభము, ఆంధ్ర తులసీరామాయణము, రెండు కృతులూ అందినవి. సూర్యసోమ వీధుల విహరించినది మీ కవితా హంసము ఇదియొక యోగము. మీ కవిత్వపటుత్వ సంపదకు మీ భక్తి సాతత్యం తోడై బంగారము నకు పరిమళమబ్బినట్లున్నది. అనువాద మనిపించలేదు. మౌలికరచన మన్నట్లు తోచినది. తెలుగుభాష నుడికారము తీరుతీయములు, శైలీ విన్యాసం, ధారాశుద్ధి అన్నీ బాగా అమరినవి. అటు సూరదాసు, ఇటు గోస్వామి తులసీదాసు మిమ్ము ఆవేశించినట్లున్నారు. మీ హృదయం గంగాయమునల సంగమ క్షేత్రమైనది. సంప్రదాయ కవిత్వాభావము చేత బీటలు వేస్తున్న ఆధునికాంధ్ర కవిత్వకేదారాలలో అమృతవృష్టి కురిపించిన మీరు ధన్యులు. మీ కృతులు చదివేభాగ్యం కలిగిన నాబోటివారూ చరితార్థులు

—బి. రామరాజు

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తులసిమాల

శ్రీ ఉషశ్రీ గారు
(రిటైర్డు ఆలిండియా రేడియో ఆఫీసరు)
విజయవాడ

విజయాభిరామచరితము
ప్రజలెవరేన్ భక్తి దీని పాడిన వినినన్
విజయ వివేక విభూతుల
నజస్రమును గాంత్రు హరి కృపాంబుధి కరుణన్॥

అని ఫలశ్రుతి పలికిన తులసీ రామాయణ పద్యానువాద కవి మైలవరపు సూర్యనారాయణమూర్తిగారు ధన్యులు.

వీరేకాదు రామకథను పలికిన వారెవరైనా తమదన్న సాఫల్యం కోసం ప్రప్రథమంగా రామకథా కవితావ్యవసాయం సాగించినవారే.

ఏ సుముహూర్తంలో వాల్మీకిముని చంద్రుడు రామకథను అనుగ్రహించినాడో! నాటినుంచి నేటివరకూ సాహిత్యప్రియులకు ఆ కావ్యం అక్షయభిక్ష పెడుతూనే ఉన్నది.

ఈ జాతి జీవనాడికి మూలాధారాలు రామాయణ భారత భాగవతాలు.

మన జీవితాన్ని ధర్మపథాన నడవడానికి భారతం, సత్యమార్గం నిర్దేశించడానికి రామాయణం, ముక్తిమార్గానికి భాగవతం. ఈమూడింటిలో రామాయణం ఆసేతు శీతాచలం ఎప్పటికప్పుడు ఆయా కాలాల కవుల గళాలనుండి అవతరిస్తూనే ఉంది.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

పల్లెకొక రామాయణం పుట్టిన దేశమో అనుకోవచ్చు.

అయితే పరమ ప్రమాణం వాల్మీకమే. అయినా భక్తిమార్గం విరళ ప్రచారమైన కాలంలో తులసీదాసు ఆకావ్యాన్ని భక్తిరస భరితంచేసి నేటికీ ఉత్తరాది వారికి పారాయణ గ్రంథం చేశాడు. దక్షిణాదిని కంబరామాయణం ప్రచారంలోఉంది.

మధ్యలో వున్న మనవారు వాల్మీకికి చేసినన్ని అనువాదాలు ఏభాషలోనూ వచ్చివుండక పోవచ్చు.

తులసీ రామాయణం కూడా ఎందరో వచనంలో అనువదించారు, పద్యాలలోకూడా ఒకరిద్దరు పలికారు. ఆకోవలో మైలవరపు వారు గణనీయులు.

కాలంలో ఎంతమార్పువచ్చినా సంప్రదాయంలో ఉండే రక్షణమకెందులోనూ లభించదని తెలిసిన వీరు తమజీవితాన్ని నిర్మలంగా నడుపుతూ రామభక్తితో ఈ రచన సాగించారు.

పద్య కవితయందు ప్రీతికలవారికీ రామభక్తులకూ యిది అవశ్యం అందుకుని ఆస్వాదించ తగినది.

వాస్తవానికి తులసి కృతికి మరొకరి కితాబులు అవసరంలేదు. తులసిని గుండెలో వుంచుకొని తెలుగు వారికందించిన మైలవరపు వారికృషికి ముందు మాటలు అనవసరం.

ఈకృషిని పద్యకవితా ప్రియులూ, భక్తులూ స్వీకరించాలని ఆకాంక్ష. అస్తు. స్వస్తి.

ఉషశ్రీ

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

సహృదయహృదయామోదము - సమీక్ష

విద్వాన్ శ్రీ కల్లూరి వేంకట సుబ్రహ్మణ్య దీక్షితులుగారు
ఆర్షధర్మ ప్రచారకులు
ప్రక్కిలంక.

మీ మధుర పదార్థముతో
మీ మధుర పదార్థకృతి సమీక్షయొనర్పం
గా మనసైనది, యిదిగో!
శ్రీమత్కవి సూర్యమిత్ర! సిరులం గనుమీ.

ధారావాహికంగా సాగిన మీ కవితా స్రవంతి మధురంగా ఉంది. తులసీదాసు నూత్న భావాలూ మీ అద్భుత కవితా రీతిచూచి ముగ్ధుడనయ్యాను. కలకండ తెచ్చి మధురమైన విందుచేశారు. మీరు మధురరసప్రియులు. ఆలక్షణం మీ గ్రంథాలయందు బాగాఉంది. శ్రీకారం మొదలు చివర మంగళ హారతిదాకా నన్ను చదవకుండ వదలి పెట్టలేదు. ధన్యులు!

తులసీదాసు ప్రసిద్ధ "రామచరితమానస" అను హిందీరచనకు ఇది అనువాదము. గౌరితో శంకరుడు ముచ్చటించిన ట్లీకథ సంతరింప బడినది. అరణ్యకాండ కాకాసుర కథతో నారంభమైనది.

అత డింద్రుని కొడుకు జయంతుడట, శ్రీరాముని బలపరీక్షకు కాకియైవచ్చి జానకికాలు పొడిచెనట, దానికి గినిసి రాఘవుడు పక్షిపై బ్రహ్మాస్త్రం బ్రయోగింప నారదప్రబోధమున నతడు తెలిసి శరణంద

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

నొంటి కంటివానిం జేయుట-యనుచు నీకథ సాగినది. వాడొక్కడు సేసిన పాపము వాని కులమంతకు సృష్టియున్నంతకాలము తగిలి కాకులన్నియు నేకాక్షులగుట వింతయైన విషయము.

శ్రీరాముని అత్రిమహర్షి స్తుతించిన సంస్కృత శ్లోకములు తులసీదాసుని వాయన సంస్కృత పరిజ్ఞానమును, అనుప్రాస వివిధవృత్త ఛందోరీతి పరిజ్ఞానమును తెల్పుచున్నవి. అదేవృత్తములలో చక్కగా ననువదించారు శ్రీమూర్తిగారు. అనసూయ సీతాదేవికి పతివ్రతా మహత్త్వము దెల్పుట వాల్మీకి మూలములో లేనిదెంతేని బాగున్నది. రాముడుముందు, లక్ష్మణుడు వెనుక, నడుమ జానకిగా జరిగిన అరణ్య సంచారము జీవపరాత్మ మధ్యమాయవలె నున్న సీత. ఇదికొత్త కల్పన. ఆవల మున్యాశ్రమ సంచారము- అగస్త్యశిష్యుడు సుతీక్ష్ణ నాశ్రమంబునందాతిథ్యము గొనుట, ఆయనచెప్పిన దండకము, రాముడాయన నాదరించుట, అపైనగస్త్యాశ్రమము నందాయనవలన రాక్షస ప్రవృత్తి విని. దండకారణ్యము ప్రవేశించి దనుజ సంహారము సేయ బూనుటయు జరిగినవి. రావణసంహార నాటకమునకు నాందిగా శూర్పణఖ నటియై రంగమునకు వచ్చుట మొదలుగ కథనడచింది రావణ మారీచ సంభాషణం. అందు మారీచుడు ఇట్లు రామకథ క్లుప్తముగా చెప్పి ధన్యుడైనాడు.

"తాటకఁగీటడంచి, వెసఁదాటక బిడ్డనడంచి, యాజటా
జూటుని సింగిణిందునిమి, శూరుల వేవుర నాఖరాదులన్
బోటుతనాన నొక్కరుడ బోటడఁగించిన మేటి. మానవుం
డేటి కగున్! నిశాటపతి! యింటికినేగి కులంబుఁగావుమా!"

అని ఎంతచెప్పిన వినక వాడుగినియ మారీచుడు-

"ధని శస్త్రిప్రభు భటవైద్య కవి విద్వన్మర్మజ్ఞ విద్వేషముల్"
చనవని, వీనిచే జచ్చుటకంటె రామబాణమున ద్రుంగుట

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

మేలని వానితో ప్రయాణమైనాడు: మారీచుని మాయలో రాముడు పడినాడని చెప్పిన పద్యం.

"నిగమాంగ మాగముం డయి
నిగమాశ్వాని ధ్యానవృత్తినిం జిక్కని యా
నిగమనుతుం డామాయల
జొంగపుం దగులమునఁదగిలి మెదలక పోయెన్"

ఈ సరణి చూచిన నిది యనువాదమో మూలమో తెలియనంత మోహనముగ నున్నది. ఈలాగే యీ తెలుగుకవి సహజకవిగా, వంశఋషుల అనుగ్రహంతో చాలచోట్ల దర్శనమిస్తారు. ఋషుల వాక్కు వెంట నర్థము పరువిడును. సాధువులైన లౌకికకవుల వాక్కు అర్థము వెన్నంటునని భవభూతి యన్నారు. తదనుగుణంగా ఈమూర్తి గారికవిత- సామాన్యంగా కవుల రచనలోని పదాలు, యతిప్రాసల అనుకూల్యానకు తడవులాడితే, యతిప్రాసలే ఈయన పదాలవెంట పడినాయి అనిపిస్తుంది. ఒకచిన్న ఉదాహరణ :-

ఒకయెడ నన్నభయంబు మ
ఱొకయెడ భూపుత్రి యొంటి నున్న భయంబున్
వికలుం జేయఁగ నతఁడు ద
వకీలలం దీవ యట్టు వాడి కృశించెన్"

అని ప్రాసస్థాన చిత్రం చిత్రంగా నున్నది. ఇంతకు ముందు పద్యంలో లక్ష్మణుడు మాయలేడివైపు చనినరాముని యెడకు సీత ప్రేరణ నేగె నని చెప్పుటలో అనువాదకులు

"దైత్యరాడ్వధు విధుంతుదుఁ డేగిన ద్రోవకుం జనెన్"

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

రాక్షసాధీశ్వరు లనే చంద్రుపాలిటికి రాహువయిన రాముఁడ న్నారు. దీనిలో రాక్షసులకు చంద్రసామ్యం, శ్రీరామచంద్ర ప్రభువునకు రాహువుపోలిక, చెప్పడం (నీచోపమానం) అంతబాఁగలేదని పిస్తుంది. అయినా ఈసమాసం కూర్పుకు ఆనందించక తప్పదు. *ఈ భావం తులసీదాసుదేమో ఒప్పుకోక తప్పదు.

ఆపైన కాండలన్నీ ఇలా చాలా చక్కగా నడచినవి. అందలి రసవత్తర ఘట్టాలు చూడవలసినవే; ఉదాహరించుటకు చోటుచాలదు. మూలమో అనువాదమో కథ విసువులేకుండ సాగినది. మూలములో వాల్మీకి పేర్కొనని కొన్ని కథలున్నవి. అవి-రామలక్ష్మణులకు శబరి యెంగిలి పండ్లారగింపుకథ కొంతపెరిగి సొంపుసంతరించు కొన్నది. కిష్కింధాకాండలో కపివీరుల స్వయంప్రభాగుహా ప్రవేశం, ఆమె ఆతిథ్యంకూడ చాలా విశేషంగా నున్నది.

సుందర కాండంలో హనుమంతుడు విభీషణుని గలియుట, మండోదరి రావణునకు హితోపదేశము సేయుట, సభలో విభీషణుఁడే కాదు మాల్యవంతుడును మంచిమాటలు సెప్పుట, ఆసందర్భములో రావణాసురుడు దేవరహస్యం యెఱిగి తనలో తాను చక్కనై శ్రీహరిచేత మడిసి యథాస్థానమలంకరింప సంకల్పించిన సూచనలు, గూఢచారులు రామప్రభావము చెప్పినపుడుకూడ రావణుని యాహ్వానయము వ్యక్తమగుట తులసీదాసు హృదయస్పందనమందలి యందములివి. అనువాదము నందు సుందరఘట్టములు ఎంతని పేర్కొనగలను.! ఇంక లంకాకాండములో—

రాముడొక్క బాణముచే రావణు ఛత్రతాటంకముల గూల్చుట, మరల మండోదరి విశ్వరూప విభవంబు.

---

* ఈ భావము గోస్వామి తులసీ (మూలకర్త) దే (ఆంధ్రీకర్త)

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

"అట్టిరూపధారి యాభగవంతుని
తోడి చల మదేల తొలగునాథ!" అని చెప్పుట, అతడు కాదనుట మంచి ఘట్టములు- "అంగద రాయబారము" రావణు డతనితో చేసినవాదము, చాలమధురము. తిరిగి మండోదరి హితోపదేశము చాల బాగుంది. మాల్యవంతుడు రావణునకు హితము సెప్పుట ఇంద్రజిద్వధ, లక్ష్మణమూర్ఛ, సంజీవిని దేనరిగి త్రోవలో హనుమంతుడు భరతుని జూచుట క్రొత్తవింతలు. రాముడు విజయసాధనమైన రథము నెఱింగించుట చక్కని విషయము. రావణవధ, సీతాసమేతుడగు రాముని దేవతలు నుతించుట, దశరథాగమనము, శివుడు రాముని నుతించుట, విభీషణ పట్టాభిషేకము; కపులకు విభీషణ సత్కారముతో లంకాకాండము ముగిసినది.

కల్లూరి వెంకటసుబ్రహ్మణ్యదీక్షితులు

అభినందనము

శ్రీ వదలి శివరామశర్మగారు
కృష్ణంపాలెము

కం॥ శ్రీలోలుండగు కృష్ణుని
పాలెంబున భూసురుండు ప్రాజ్ఞుఁడు కవితా
హాలికుడు, హాలికుండును
మైలవరపుసూర్యరాయ మణి దీపించున్.

కం॥ అలబమ్మెర పోతనకవి
కులతిలకుడు భాగవతము కూర్చినభంగిన్
తులసీరామాయణమును
బలికితి వీవాంధ్రభాషఁ బ్రాజ్ఞులు మెచ్చన్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

కం॥ గద్యము లేకుండగ నన
పద్యముగా కావ్యమెల్ల వాకొంటివి నీ
విద్యావైభవమెల్లను
వేద్యంబగునట్లు వివిధ వృత్తంబులలోన్.

కం॥ ద్రాక్షాపాకము సుగమము
లక్షణయుక్తంబు సుజనరంజనమును నీ
దీక్షాఫలమును నవరస
నిక్షిప్తమునగుచు వెలయు నీకావ్యంబున్.

తే॥ గీ॥ రామచరిత మానససరో రాజహంస
తులసిదాసుండు కృపబూని తెలుగునందు
నీదు రూపముతో ననువాదమిచ్చి
స్వాంతసుఖ మందెనంచు నే సన్నుతింతు.

తే॥ గీ॥ రామభక్తులైన రామదాసు కబీరు
త్యాగరాజు తులసిదాసవరుడు
పోతనార్యు డిలను పొందిన సుకృతంపు
ఫలము నీవుగూడ బడయగలవు.

వడలి శివరామశర్మ.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

మిత్రవాణి

శ్రీ ఏలూరిపాటి అనంతరామయ్యగారు, M. A.
ప్రిన్సిపాల్ డా॥ కె. వి. కె. సంస్కృత కళాశాల
గుంటూరు.

శుభము మైలవరపు సూర్యనారాయణ
మూర్తి కవికి కేలుమోడ్చి చేయు
నివియె విన్నపమ్ము, లేలూరిపాటి అ
నంతరామునామ్ముఁ డధిక మైత్రి,
అ, కి, సుం, లంకాకాండము
లొకె సంపుటెగాఁగ నచ్చు నొత్తించుట మా
మక మిత్రత్వము మఱవక
అకలంక ప్రేమ 'సంపు' టానంద మిడెన్॥

ఏసుముహూర్తమందుఁ విబుధేంద్రుఁడు, సత్కవిచంద్రుఁ, డప్పరా
ద్యూభసురదేశికోత్తముఁడు, పూర్ణదయన్, మిము నన్నుఁ గూర్చెనో!
నాసుకృతమ్ము పంటవయి, నాచెలికారము పెంచు దంటవై
వాసియు వన్నెఁ గూర్చితివయ్యా! కవిత్వపు విందులిచ్చుచున్॥

పొలమున్ నమ్మినవాఁడు క్రిందఁబడఁ డెప్డోపడ్డ నందేపడున్
సులువా స్వాత్రముతోడలేచు, కరమెందున్ వానిదే మీఁదిదా,
తలఁపుల్ స్వేచ్ఛరుఁ దావలమ్ములనఁగాఁ దార్కాణమై పోతనం
దలఁపింపందగు సత్కవీంద్రుఁడయి తన్నా! సూర్యనారాయణా!

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

పొలము నన్నమ్మి హాలమ్ము పట్టుట, కలమ్ముంబట్టి సత్కావ్యపుం
బొలముల్ దున్నుట, మీకెఁ జెల్లెననుచున్, పోతన్న తోఁబోల్తునే?
కులుకుం గృష్ణకథావిధానముల నిగ్గుల్ గాక, శ్రీరాము గా
థలఁ గీర్తించుట, వాని కెక్కుడొకపత్ర మ్మిచ్చెనం చాడనే?

తానై మీకయి పట్టిపల్కెను కవిత్వం బద్దిరామార్పణం
బైనీమంబుననిల్వ మప్పితిరి వహ్వా! కోకకో! రూకకో!
క్షోణిం ద్రిప్పరు దానఁబేరుఁగొను నోగు న్మెచ్చ రేపూర్వదా
నాసీకమ్ముల పంట గాదెఁబడె నన్నా! సూర్యనారాయణా!

తులసీదాసుని రామగాధ మనముల్ దోగాడ నంబెత్తి యీ
తెలుఁగుందోటను మీరు నాటి చనెఁగాదే నల్వదేం, డ్లందులో
పల బాలాదిఫలమ్ము నిచ్చెచనె, నబ్బా! ముప్పదిన్మూడు నాం
ధ్రుల భాగ్యంబున నేఁడు పండ్లుగల గుత్తుల్ నేటికందుం గదే!

లలిత శ్రీరఘుపాయసమ్ము, తులసీరమ్యోరు పత్రోద్ధృత
మ్మల, సూర్యాహృతమచ్ఛ వాఙ్మధురతా హేలప్రదత్తమ్ము లే
వొలపక్షమ్ము సచేతసుల్, గొనుఁడయా, యొక్కమ్మడిన్ బంతిలో
పలఁగూర్చుండినఁజాలు లభ్యమగు జుబ్బంజూఱగాఁ జుఱ్ఱఁగా.

ఏలూరిపాటి అనంత రామయ్య

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

సలక్షణ కావ్యము

డాక్టర్ బాలశౌరిరెడ్డిగారు డి. లిట్
కేంద్రసాహిత్య అకాడమీ హిందీ సలహా మండలి సభ్యులు
ఎడిటర్, చందమామ (హిందీ) మదరాసు

విద్వాంసులు, ఉభయభాషాప్రవీణులు, లాక్షణికులు, అయిన శ్రీ మైలవరపు సూర్యనారాయణమూర్తిగారు, హిందీ వాఙ్మయానికి తలమానికమైన తులసీరామాయణమును ఆంధ్రీకరించి ఇంతకుపూర్వము రెండు సంపుటములను వెలుగులోనికి తెచ్చియున్నారు. బాలకాండము తర్వాత తులసీరామాయణములో చెప్పుకోదగ్గ ముఖ్యకాండములు ఈ సంపుటముద్వారా చదువరులు చవిచూడబోతున్నారు. అరణ్య, కిష్కింధాకాండములు శ్రీరాముని జీవితంలో ఓర్మి, శాంతము, ప్రతిజ్ఞాపాలన, శ్రమజీవితానికి గీటురాళ్లు. లంకాకాండము ఆయన పౌరుషము, ధీరత్వానికి ప్రతీక.

కవివరులు శ్రీ సూర్యనారాయణమూర్తిగారు మూలభావాని కనుగుణంగా కావ్యరచన సాగిస్తూ కొన్ని సందర్భాలలో తన అనుభూతుల వెల్లువలో కొట్టుకపోయి హృదయవైశాల్యాన్ని ఆవిష్కరించారు. అరణ్యకాండములో సీతాలక్ష్మణ సమేతంగా శ్రీరాముడు విరాధుని వధించిన తర్వాత శరభంగమహర్షి ఆశ్రమమును సందర్శించారు. ఆ సందర్భంలో శరభంగఋషి తన్నుతాను ఆత్మార్పణము గావించుకొన్న ఘట్టము చాలా హృద్యంగా పొందుపరుపబడింది. శరభంగమహర్షి శ్రీరామునితో నివేదించుకుంటాడు.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తే॥ "సాధనాహీను నీదీనుఁ జనవు జేసి
నెఱపుకొంటివి ప్రతిన నీ కొఱకు నద్ది
మెండుగా దయ్య! నీలోన మేను దొరగి
లీనమౌ దనక నిలుము, నాలోన దేవ!"

పై పద్యం వైష్ణవసాంప్రదాయ శరణాగత భక్తికి మచ్చుతునక. మహర్షి దాశరథి దయాశరధి గాంచి శరణుశరణో శరణాగతామరాళీ! శబ్ద ప్రయోగాలు చేసి సందర్భ సౌందర్యాన్ని ఇనుమడింప జేశారు.

రాముడు సురనర చరాచరాధిపుడని, సర్వాత్ముడని భావించి లక్ష్మణుడు తనకు భక్తిజ్ఞానయోగముల నెఱిగింపుమని వేడుకుంటూ, జీవ పరాత్మభేదము వచించి, విరాగ, వివేక దైవమాయావిధము తెల్పి తన భ్రమను తీర్చుమని పరిపరివిధాల విన్నవించుకొంటాడు. అతని విన్నపమాలకించి శ్రీరాముడు త్రిగుణములను త్యజించువాడు జ్ఞాని అనియు, భక్తిజ్ఞానమార్గాల రహస్యాన్ని తెలియజేస్తాడు. గీతమాలలో శ్రీ మూర్తిగారు ఆ భావాన్ని చాలాచక్కగా హృదయగ్రాహ్యంగా ఆవిష్కరించారు.

బంధమోక్షకరుండును బరమపురుషు
డవని మాయాప్రవర్తకుం డాతడే ప
రేశుడు బరాత్పరుండు నా నీశు డలరు,
ధర్మమున విరక్తి, విరక్తి పేర్మి యోగ,
మట్టియోగమున జ్ఞానమందు మోక్ష
మొదవునని శ్రుతుల్ ఘోషించుచుండు నెప్పు
డాత్మ నే సుప్రసన్నుడ నాదు దేవ
భక్తసుఖదాయి, అదియె మద్భక్తి సుమ్ము॥

అలాగే కిష్కింధాకాండలో వానరమూక సమాయత్తమును పూర్తిచేసి వారి ఉద్దండ పరాక్రమాన్ని వర్ణిస్తూ తరుచరవీరుల్ వాని

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ఉనికి, స్వభావ ప్రకృతిని ఒకే మాటలో వ్యక్తంచేశారు. తరుచరులు వానరులు, వీరులు, సాహసబల పరాక్రమములు గలవారని– ఇన్ని భావాలు రెండు శబ్దాలలో పొదిగి, శబ్దశక్తి సౌందర్యము లక్షణాలను బహుచక్కగా అభివర్ణించారు.

భాష, భావము, శైలి, రీతి, ఛందస్సు, అలంకారప్రయోగము వారి శబ్దశక్తికి, శబ్దసంపదకు ఒకచక్కటిఉదాహరణగా పేర్కొనవచ్చు.

ఆపలాశచరుల్ పలాశుల నాపలాశిని మోదగా
నాపలాశియు నాపలాశుల నాఫలాశులపై విడెన్,
గోపులై కపికోటు లారణకోప్షిప్తి బడి చించి మే
నేపరించుచు దన్ని వేపరుగెత్తి గీతెను గోఅలన్॥

ఈలాంటివెన్నో ఉదాహరణములు ఇవ్వవచ్చు. లంకాకాండ ములో మూర్తిగారు యుద్ధవర్ణన చాలా చక్కగా చేశారు.

"కటకట పండ్లునూఱు చలుకన్ బరువెత్తి సురారిఁ జీల్చి మ
ర్కట భటులొక్కపెట్టుగను గట్టుల జెట్టులఁబట్టి కొట్టగా
నలమట జెంది దైత్యభటులందఱు చెట్టులగట్ల బట్టి ర
క్కట, దెసమాలివారు దశకంఠుని గ్రమ్మర గ్రిమ్మరమ్మెయిన్"

శ్రీరాముని సాయకములను కాలసర్పాలుగా వర్ణిస్తూ అకంద ములో శ్రీమూర్తిగారు పాయక, సాయక, రఘునాయక, రక్షో నాయక శబ్దప్రయోగాలుచేసి శబ్దాలంకారమును ఒకచోట మూర్తి గారు మూర్తీభవింప చేసారు.

కావ్యానువాదం చక్కగా సాగింది. అనువాదము, భాష, శైలి, భావము విషయానుగతంగా ధారాప్రవాహంలాగా సాగిపోయింది. ఈ కావ్యంలో మూర్తిగారు దేశి, వర్ణవృత్తాలతోపాటు అనేకరకాల ఛందస్సులను సమర్థంగా సందర్భానుసారంగా ప్రయోగించి కావ్య

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

శోభను ఇనుమడింపజేశారు. ఇన్నిరకాల ఛందస్సుల ప్రయోగము బహుళతర్కవకావ్యాలలో మనకు కన్పిస్తాయి.

ఈ విధంగా మూర్తిగారు మనముందు ఒక లాక్షణికులుగా ప్రత్యక్షమవుతారు. వీరు కంద తేటగీత సీసములాంటి దేశిఛందముతో పాటు, చంపక ఉత్పల, శార్దూల మత్తేభ విక్రీడితంలలాంటి వర్ణవృత్తాలను, మరి ధృవకోకిల, గీతమాలిక, మత్తకోకిల కవిరాజ విరాజితము, మానిని, తోదకవృత్తము, తరఃవోజ సుగంధివృత్తము, యామినీ వృత్తము, మాలినిలాంటి అనేక విధాల ఛందములను వాడి తమ పాండిత్యప్రతిభను చాటుకున్నారు,
ఆలాగే రసోత్పత్తి, రసనిరూపణలో మూర్తిగారు అందెవేసిన చెయ్యి.

శ్రీ మూర్తిగారి కలమునుండి వెలువడిన ఈ కావ్యవాహిని నిరంతరం స్రవిస్తూ పాఠకుల హృదయాలను రసాప్లావితము చేస్తూ ఉండాలనీ, ఉంటుందనీ, ఆశిస్తూ వారి యీ ప్రయత్నాన్ని మనసారా అభినందిస్తున్నాను.

బాలశౌరి రెడ్డి

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

OPINION

Vidya Visarada
SRI R. M. CHALLA,
Indian Express Columnist
& Broadcaster,
RAJAHMUNDRY

TRANSCENDENTAL BEAUTY IN TELUGU TRANSCREATION

RAMAYANA symbolises the triumph of Truth, Goodnees and Beauty (Satyam, Sivam, Sundaram).

The last- mentioned entity is pre-eminently revealed in the meaningfully titled "SUNDARA KANDA" where the 'Sundara' refers to Hanuman himself (besides its other well-known connotations). Valmiki, Tulasidas and Mylavarapu now place before us, as befitting that *triad*, the 'Triveni Sangamam' of Rama's Truth, Hanuman's Goodness and Sita's Beauty, which partake of one another's own particular quality as in 'Pancheekaranam:

In the following verse, I find the essence of transcendental Beauty in rhis Telugu version.

శాంతున్, దాంతు, ననంతు, శాశ్వతుఁ, గృపాస్వాంతున్, సురా
రాధ్యు, వే
దాంతార్థప్రతిపాద్యు నాద్యు, హరి మాయామానుషాకారు, వా
క్కాంతాజనంతగిరీశసేవ్యు, ననఘున్, క్ష్మాకాంతమూర్ధన్యు, నే
నెంతే భక్తినుతింతు, శాంతిదుని, లోకేశున్, రఘుశ్రేష్ఠునిన్ ॥

R. M. Challa

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

"Book Review in Indian Express" (29-7-89)

IN DEVOTION TO RAMA

"SRIMADANDHRA TULASI RAMAYANAMU" (Sriramacharita Manasam, Ayodhya Kandam) by Mr. Mylavarapu Suryanarayana Murty.

This work containing 1,335 poems is a blend of poetic excellence and unflinching devotion to Lord Sri Rama.

Mr. Suryanarayana Murty made an honest attempet to bring to light before Telugu readers the uniqueness of 'Srirama charita manasa' of Tulasi Das which is regarded as a "Parayana grandh" (an eipc for recitation) in north India. Ayodhya Kanda can be deemed as the heart of the Ramayana.

It is rare to find a person who makes his works in traditional poetry now adays The Author received encomiums from many distinguished Telugu scholars and Hindi professors. Literary critic R. M. Challa described the author as the blessed mediator betweeu Valmiki and Tulasi Das.

His work full of pure and eloquent flow of poetry reminds one of Potana. Incidentally, Mr Suryanarayana Murty is also a farmer. It aims at pervading divine thoughts and spiritual values among the lovers of the epic to refresh their thoughts with devotional fervour.

One wishes that the other kandas of 'Sriramacharita manasa' which Mr. Surayanarayana Murty has already translated saw the light of the day.

S. V. SURYANARAYANA

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

బంధువాణి

విద్యాప్రవీణ, భాషాప్రవీణ
మైలవరపు సుబ్రహ్మణ్యము
కోరుకొండ

మధురమగు రామగాథను
మధుమయ ఫణితిన్ రచించి మానితసరణిన్
బుధకోటి భక్తిఁ జదువగ
అధికానందమ్ము నొంద నందించితివా.

బహు జనన సుకృత ఫలముగ
మహితమగు సుకవితఁ బడసి మహి తనయ విభున్
మహిత నయవిధిని గొలిచితి
బహుజన హిత మొదవె; కవిత ఫలితమును గనెన్.

అనువాదకృతిని ఇంతటి
అనుపమ నిపుణతనుచూప నలవియె కవితన్!
తెనుగునగల అనువాదపు
ఘనసాహితి నిధి సతమ్ము గణ్యత నొందున్,

తులసీ కవీంద్రు "మానస"
విలసిత జనసేవ్య సకల వేద్యార్థంబుల్
తెలిపితివి తేటఁ దెలుగున
లలి ఛంద స్సుందరముగ లలితోక్తులతోన్॥

పావన తులసీ సన్ముని
భావమ్ముల సౌరభమ్ము గుబాళించ కడున్
నీవాక్కున కవిహృదయ
మ్మావిష్కృత మయ్యె మాతృ కానుగుణమ్మై॥

మై. సుబ్రహ్మణ్యము.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

శ్రీ శాస్త్రిగారి పరిచయము.

శ్రీ అయాచితుల హనుమచ్ఛాస్త్రిగారు, సంస్కృతాంధ్ర ఆంగ్లహిందీ భాషలలో, భాషావిజ్ఞాన పారగులు. జర్మన్, తమిళ, కన్నడ, గుజరాతీ, మరాఠీ, ఉర్దూ భాషలలో గూడ సుష్ఠుపరిచయము కలవారు. వీరికృతులు సుమారు ముప్పదికి మించును. తెలుగు హిందీ సాహిత్యము, తెలుగు అవుర్ ఉస్కా సాహిత్య (హిందీ), తెలుగు సాహిత్యఖండ్ మున్నైనవి "గీతాజ్ఞానేశ్వరి" పదివేల పద్యముల గ్రంథము, మరాఠీనుండి తెలుగు పద్యానువాదము, వీరిఉద్గ్రంథములలో నొకటి.

పెక్కు తెలుగు హిందీ సాహిత్య పత్రికలలో సుమారు 250కి మించిన సాహిత్యవ్యాస, పద్యగీతికా ప్రచురణములు వీరివి కలవు. భారతీయ సమైక్యసాధనకు దోహదముగా ఢిల్లీ, హైదరాబాదు, మధుర, విజయవాడ మొదలగు ఆకాశవాణి కేంద్రములనుండి అనేక సాహితీ భాషణ ప్రసారములు చేశారు.

U. P. గవర్నమెంటువారి ఆధ్వర్యమున ఔత్తరాహులకు ఆంధ్ర కన్నడ భాషాధ్యాపన కార్యము నిర్వహించిరి; అలీఘర్ విశ్వవిద్యాలయమందలి హిందీ శాఖయందు ప్రాధ్యాపక పదవి నిర్వహించిరి, బెనారసు, అలహాబాదు, ఉస్మానియా, వేంకటేశ్వర విశ్వవిద్యాలయములందు వివిధ డిగ్రీలపరీక్షకత్వముతో పాటు పి. హెచ్. డి. పరీక్షకత్వము నెఱపిరి.

విశేషము - ఉత్తరభారతమున విశ్వవిద్యాలయస్థాయిలో సర్వప్రథమముగా "తెలుగు తల్లిక" వెలిగించిన (1959 మార్చిలో) శ్రేయము వీరిది. వీరి కృషిఫలితముగా నేడచ్చట ఆధునిక భారతీయ భాషా విభాగ మేర్పడినది.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

సింహావలోకనం

శ్రీ అయాచితుల హనుమచ్ఛాస్త్రి గారు
ఎం.ఏ (త్రితయ) "సాహిత్యరత్న"

భూమిజా మనోనుషంగం
భువనైక మోహనాంగం,
రామం వందే కృపాంగం
శివహృ దంభోజ భృంగం.
కలికలుషధ్వంసకం కల్యాణ గుణధాయకం
తులసీగ్రథితం వందే రామాయణ మహాకావ్యం.
తులసిం హులసీసుతం నిస్తులిత సాధువృత్తం
వందే భక్తశిరోమణిం ప్రాసాదిక మహాకవిం.

(స్వీయరచన)

తొట్టతొలుత తెనుగున గురుపద్య విద్య కాద్యుండై హృద్యానవద్యముగా ఐతిహాసిక కావ్యావతరణముగావించిన నన్నయ భట్టారకుల కంజలింతము. ఏ సుముహూర్తమున నన్నపార్యులు తెలుగున పద్య విద్యకు తొలిభిక్ష పెట్టినోగాని నాటినుండి నేటిదాకా అవ్యాహతముగా పద్యవిద్య తెలుగుసాహిత్యవిధానాలలో ప్రముఖమై సాగుచునే యున్నది. అంతేకాదు. మొదటినుండి ఈ పద్యకవితా విధానానికి అనువాదప్రక్రియ యెంతోదోహదం చేసినది, చేయుచున్నది. తెలుగున అనువాదాలు చాలవరకు అనువాదమాత్రములేగాక అనుసృష్టులుగా పరిణమించి, ఈకృతినిర్మాణము మౌలికములే యన్నంతగా, సహృదయుల కాహ్లాదము కలిగించినవి, కలిగించుచున్నవి. ఇందులకు నాటిఆంధ్ర

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

మహాభారత శృంగారనైషధాది ఉత్తమకృతులేనిదర్శనము. అధునాతన యుగములో పేరెన్నికగన్న కవు లెందఱో! కవిసమ్రాట్ విశ్వనాథ కవి, అభినవతిక్కన తుమ్మల, ఆంధ్రపురాణకర్త మధునాపంతుల, సరస్వతీపుత్ర పుట్టపర్తి, గడియారం, దుర్భాక, పింగళి, కాటూరి కవులు, దువ్వూరి, రాయప్రోలు, కరుణశ్రీ, ఇంద్రగంటి, ఇట్లెందఱో. వీరందఱు పద్యవిద్య నాశ్రయించి, అందులోనేఎన్నో క్రొత్తపోకడలు పోయి వినూత్నభావసంపద పెంపొందించి భాషాయోషను నిజ మనీషా సుషమాలంకృత నొనర్చినవారే. పద్యవిద్య తెలుగువారి సొత్తు అనుకొనవచ్చును. కన్నడ, మరాఠీమొదలైన భాషలలో పద్యవిద్యకు కొంత అవలంబము దొరకినమాట నిజముగాని ఇంతగా పద్యవిద్యను అధికైవసం చేసికొన్నట్లు కాన్పించదు. కన్నడంలో వచనసాహిత్యాని కున్న ప్రాధాన్యం, దాససాహిత్యంలో పదాలకున్నప్రాధాన్యం పద్య రచనలను మీఱునదిగా ఉన్నది. మరాఠీలో సంస్కృత వృత్తములు గ్రహించి వ్రాసిన కతిపయ రచన లున్ననుఅందు "ఓవీ" ఛందమునకే అగ్రతాంబూలం.

సంస్కృతవృత్తములను జాత్యుపజాతులను గ్రహించిపద్యసాహిత్యము తెలుగున విలసిల్లినంతగా మరి ఏ యితరభాషయందున కాన రాదని చెప్పనొప్పు. ఔత్తరాహభాషలలో ముఖ్యంగా హిందీ, బెంగాలీ, గుజరాతీలలో పదసాహిత్యం, గీతిసాహిత్యం బాగా వృద్ధిచెందినది. అందుచేత నియమబద్ధమైన పద్యసాహిత్యం తెలుగువారి ప్రత్యేకత అనిచెప్పవచ్చు. ఇతరకవితాప్రక్రియలు తెలుగులో(1) చాల కలవు. అయినను అన్నిటినిమించి పద్యవిద్య రాణించుచున్నది.

ఈ కోవలోనే శ్రీ మైలవరపుసూర్యనారాయణమూర్తిగారు తమఆంధ్రీకృత తులసీరామాయణమును (రామచరితమానసమును) మన కందించి

---

(1) ఇటీవలకాలంలో పద్యప్రక్రియాపునరుత్థానం విరివిగా జరుగుచున్నది. నేటి భువనవిజయాది గోష్ఠులు, అవధాన ప్రక్రియలు ఇందుకు సాక్ష్యాలు.-వ్యాసకర్త.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

నారు. తెలుగు సాహితీసరస్వతి క్రామెత లెట్టినారు. తెలుగున తుల సికి అనువాదముల సంఖ్య ఎక్కువ. ఇట వానిని గ్రంథవిస్తరభీతిచే స్పృశించుటలేదు. కావ్యానువాదములలో ముఖ్యములు మూడు నాలుగున్నవి. మండకామయ(నరహరి) కవి, శిష్టుకృష్ణమూర్తి కవిద్వయకృతమైనది. అన్నిటికంటె మొదటిది ఇది. యింకనుఅముద్రితము. దీనిని రచించిన శిష్టు కృష్ణమూర్తి కవిగారు క్రీ శ 1790_1870మధ్య వర్ధిల్లియుండిరి మండ కామేశ్వర కవిగారు క్రీ. శ, 1824_90లమధ్య వర్ధిల్లియుండిరి. వీరి అనువాదవిశేషములు చాల కలవు. *వీరుమూలగ్రంథమైన రామచరితమానసమందలి ఛందోవిధానాన్ని గ్రహించి తెలుగునకు విలక్షణములైన దోహా. చౌపాయి పద్ధతిలో పద్యానువాదము చేసియున్నారు. అటనట స్వతంత్రించిన తావులునూ గలవు. అనగా దోహాబదులు చౌపాయీ, చౌపాయిబదులు దోహాలు రచించిన సన్నివేశములు కలవు. మఱియొక విశేషము గమనింపదగినది, వీరి అనువాదము ఉత్తరకాండములోని నారదకృత శ్రీరామస్తుతికి పిమ్మట పార్వతి గిరీశుని రామభక్తిమహిమను గొనియాడుటతో ముగించిరి. ఈ ముగింపులో ఒకచమత్కారము ఘటించిరి. మూలములో పార్వతి హరుని కాకభుశుండి గరుడసంవాదమును వినిపింపుమని ప్రార్థింపగా అనువాదమున ఈకవిద్వయము ఈక్రింది చౌపాయిపంక్తులలో ముక్తాయింపు పలికిరి.

కాకభుశుండియు గరుడియు గొప్పగ
నేకథ దెల్పెనో యీకథ నొప్పగ
ఘనమగు మీ దయకల్మిని వింటిన్
దనరారగ సంతసమును గంటిన్,

---

* ఈ వ్యాసరచయిత క్రీ.శ. 1981_84 ఎన్ యు. జి. సి. వారి ఆధ్వర్యమునపై అనువాదమును పరిశీలించి, పరిష్కరించి, పరివర్ధించియున్నారు. ఇది ఇంకను వెలుగు చూడలేదు.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

వినవలయు నెన్నివిధములనైనన్
గన రామచరితమును దమిఁబూనన్॥

అటుపిమ్మట స్వతంత్రించి మఱియొక చౌపాయిలో ఫలశ్రుతి గావించిరి. ఈచౌపాయి మూలమునందు మృగ్యము.

"రామకథలు వినగా మదిఁ దృప్తిన్
బాముపారు తద్రసవిభవాప్తిన్
తామసు లెఱుఁగరు తగుఁ దమిఁ దెలియన్
భూమిని జీవన్ముక్తత నెలయన్॥"

ఈవిధముగా నాకందిన వ్రాతప్రతి ననుసరించి ఈ కవిద్వయము రామచరితమానసమును పూర్తిగా ననువదింపలేదు. కాకభుశుండి గరుడసంవాదము మొదలు తుదివరకు గల భాగమును వదలివైచిరి. ఈ అవశిష్టభాగమును వదలుటకు రచయితలదృష్టిలో ఎన్నో కారణము లుండియుండవచ్చును. వానిని మన మీవిధముగా నూహించవచ్చును తులసీరామాయణములో సామాన్యంగా మన మెదురుచూచు కథాభాగములు లేవు. సీతాపునర్నిర్వాసము, రామాశ్వమేధము మొదలగు కథలు కానరావు. అవిలేని ఉత్తరకాండము తెలుగు పాఠకులకు రుచింప దని వా రూహించియుందురు. అదియుగాక, కాకభుశుండి గరుడసంవాదము ప్రధానముగా భక్తిజ్ఞాన వైరాగ్యాది తాత్త్విక విషయబోధ గావించునదిగా నున్నది. అది మూల కథాంతర్భాగముగా గ్రహింప నక్కఱలేదని యనుకొని యుందురు. ఆయాయి తాత్త్విక విషయములు కథాభాగములో లీనమై కావ్యమునం దంతట వచ్చియేయున్నవి. అందుచే ప్రధానముగా తిరిగి వానిని పాఠకుని సమక్షమున నుంచ నావశ్యకము కాదని భావించియుందురు. వేఱొందు కారణముగూడ మన మూహింపవచ్చును. ఈ కాకభుశుండి వృత్తాంతము తెలుగునాట ప్రసిద్ధముకాదు. దానిని బలాత్కారముగా తెలుగుల కంటగట్టుటకు వారిష్టపడకపోయి యుందురు. ఇవి నాకు

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తోచిన ముఖ్యకారణములు. కావ్యమును మంగళాంతముగా రామ పట్టాభిషేకముతో వివిధ దేవ ముని కృతరామస్తుతి కదంబముతో పరిసమాప్తి నందించుట వారి ధ్యేయమును గావచ్చును. అస్తు.

రెండవ అనువాదము యశఃకాయులు కేశవతీర్థస్వామివారు, శ్రీపాటీలు తిమ్మారెడ్డి కిశోర్ ఎం. ఏ; కలిసి యుభయకర్తృకముగా మంజరీద్విపద కావ్యముగా వెలార్చినది. ఇందు స్వామివారు బాల, అయోధ్య, అరణ్య, కిష్కింధా కాండలను, రెడ్డిగారు సుందర లంకోత్తరకాండలను అనువదించి తెలుగుల కందించిరి. దీని క్రీ.శ. 1963లో ప్రకాశింపజేసిరి. తెనుగున మొదటగా పూర్తిగా వెలుగు చూచిన భాగ్య మీ కావ్యానువాదమునకు లభించినది. రామాయణము మార్గదేశికవితారీతుల కావ్యరూపమున వెలయుట తెలుగు సాహితీ సంప్రదాయమే. భాస్కర రంగనాథరామాయణము లిట స్మర్తవ్యములు. అంతేకాదు. ఒకే గ్రంథమునకు ఏకాధిక కర్తృత్వముకూడ కవిత్రయము నాటినుండి మనకు లభించిన సత్సంప్రదాయమే. ౹౹ ౹ తులసీరామాయణము తొలి రెండనువాదములు ఏకాధికకర్తృకములే

మూడవదిగా పూర్తిగా మనకు లభించుచున్న అనువాద మిప్పుడు శ్రీ సూర్యనారాయణమూర్తిగారు ప్రచురించిన మార్గకవితా కావ్యం. ఏక కర్తృకముగా పరిసమాప్తి నందిన సుకృతము ఈ కావ్యమునకు లభించినది. తులసీదాసునకు "ఆంధ్రతులసి"గా శ్రీ సూ. నా. మూర్తి ఏకమూర్తిగా లభించినాడు "పరస్పరం భూషణ భూష్యభావః" అన్నట్లు తులసీదాసునకు ఆంధ్ర తులసి లభించినాడు. శ్రీ సూ. నా. మూర్తిగారు బాలకాండమును క్రీ.శ 1956లో ప్రచురించిరి. ఆ కాండమునకు తొలిపలుకు వ్రాసినవారు విపశ్చిన్మణులు విద్వత్కవులునైన

---

* శిష్టు కృష్ణమూర్తి, మండ కామయకవులు విడిచిన కావ్యభాగమును ఈ వ్యాసకర్త దోహా, చౌపాయి పద్ధతిలో అనువదించి పరిసమాప్తి నందించినాడు.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

స్వర్గీయ కేశిరాజు నృసింహ అప్పారావు, ఎం. ఏ; గారు. వారు తమ తొలిపలుకులోను, స్వయం శ్రీ సూర్యనారాయణమూర్తిగారు తమ విన్నపములోను 1956 కంటె ముందుగనే ఆంధ్రీకరించినట్లు చెప్పియున్నారు. అప్పటికి వారి వయసు సుమారు 35 సం॥లు మాత్రమే. ఈ విధముగా బరిశీలించిన రామచరిత మానసాను వాదములలో వీరిదే రెండవది కావచ్చును. కాని ప్రచురణ భాగ్యము ప్రకారము వీరిది మూడవది.

మఱియొక కావ్యానువాదము శ్రీ భాగవతుల నృసింహాశర్మ గారొనర్చినది. ఇది ప్రప్రథమముగా ప్రచురిత మయ్యును సంక్షిప్త భావానువాద మగుటచే యథామూలమునుగాదు, సమగ్రమునుగాదు. అయినను ప్రచురిత గ్రంథములలో తొలి ప్రయత్నముగా దీని నభినందింతము.

దంటు శ్రీనివాసశర్మగారి "గురుభక్తి" పుట్టపర్తి నారాయణాచార్యులు వారి "సాక్షాత్కారము" అను లఘుకావ్యములు, సాధు శిరోమణియైన గోస్వామి తులసీదాసుని జీవిత ప్రసంగములకు సంబంధించినవి కావున స్మరణీయములు.

మూర్తిగారి అనువాదము

మూర్తిగారి అనువాదము అన్నివిధముల ప్రశంస నీయముగా నున్నది. నేటికిని సహృదయులకు మార్గకవితా ధోరణి నచ్చినంతగా దేశికవితా రీతులు నచ్చినట్లు కనబడదు. దానికి ప్రధానమైన కారణము రసావిష్కారమునకు భావ విస్తారమునకు వర్ణనా వైవిధ్యమునకు మార్గకవిత తోడ్పడినంత దేశికవితా ప్రధానరీతియైన ద్విపదకావ్యము తోడ్పడదేమో అనిపించును. "అల్పాక్షరముల ననల్పార్థ రచన

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ద్విపదలోని విలక్షణ లక్షణమైనను రసవాహినుల ప్రవహింపజేసి సహృదయుల శిరోధఘ్నముగా రసధారల ముంచి లేవనెత్తుట విస్తృత వర్ణనా నైపుణ్యమున వివిధ ప్రసంగముల వర్ణించుట, వివిధ శైలీ విన్యాసముల భాషాసరస్వతిని నర్తింపజేయుట మార్గకవితకు గల స్వాభావిక లక్షణముగా గాన వచ్చును.

మూర్తిగారు తమ కవికర్మయందు పూర్తిగా కృతకృత్యులైనా రని నిస్సందేహముగా చెప్పవచ్చును. అనువాదమయ్యును కేవలము యథామూలానువాదముగా దోపక, మౌలిక కావ్యరసానుభూతినం దించు నుత్తమకృతిగా తమ కావ్యమును రూపొందించినారు. సంస్కృతాంధ్రములపై వారికిగల భాషాధికారము అడుగడుగున మనకు దర్శనమిచ్చుచుండును. తెలుగు పలుకుల కులుకు బెడంగులతోపాటు లలిత కోమల కాంతపదావళీ వలితములైన మధుర మంజుల సంస్కృత సమాసముల పోహళింపగలరు. ఇంతకు అనువాదమున అనువక్తయొక్క అంతశ్చేతనము మూలకవి వ్యక్త భావ ప్రవేశమొనర్చి తాదాత్మ్యమునుబొంది స్వీయాభిన్నానుభూతిని ప్రకటించగలిగినపుడే యనువాదమునకు సార్థకత. అప్పుడది యనువాదముగా గాక మౌలికకృతిగా భాసింపగలదు. తాదృశ కవితా తపస్సిద్ధి మూర్తిగారికి లభించినది. వారు ధన్యకృతులు.

తులసీ రామాయణ వైశిష్ట్యము మహనీయమైనది. వాల్మీకి కనంతరము కలియుగ వాల్మీకిగా కీర్తింపబడినవాడు తులసి. అట్టివాని కృతులన్నింటిలోను రామచరిత మానసము తలమానికము. వాస్తవమునకు వాల్మీకి రామాయణమున కెనయగు యశఃపరిమళములు వెదజల్లునది తులసీరామాయణ మొకటె. దీని యశశ్చంద్రికలు యావద్భారతముననేగాక సర్వజగద్వ్యాప్తములుగా నున్నవి. పాశ్చాత్య విద్వాంసులు తులసి రామాయణమును బొగడియుండిరి. తులసిని అగ్బరుకంటెను గొప్పవానిగా భూషించి యుండిరి. ఇంతటి అదృష్టం

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

దేశభాషాకావ్యములందు తులసికి దప్ప మఱొకదానికి దక్కలేదనిన సత్యదూరము కాదు భారతమున గూడ వాల్మీకము తరువాత యావద్భారతమున పారాయణ గ్రంథముగా పాటింపబడునది తులసీ రామాయణమే. ఐహికాముష్మిక ఫలముల నర్థించువారికిది కల్పద్రుమముగా విలసిల్లు భక్తుల పాలిటి పెన్నిధి. దేశకాలాద్యనవచ్ఛిన్నములై దీపించు మణిదీపములు. ఇట్టివి కేవలము మహాకావ్యములేగావు, ప్రాసాదిక మహాకావ్యములు. అనగా భగవత్ప్రసాద రూపములు. భగవదంశ సంభూతులైన సాధుపురుషుల సిద్ధవాగ్రూపమున లోకుల కందింపబడిన అమృత రసాయనములు. రామచరితమానస మట్టి యుద్గ్రంథములలో నొకటి. దీని కనువాదములు భారతీయభాషలలోనే గాక రష్యాభాష ఇంగ్లీషు మొదలైన ప్రపంచభాషలలో గూడ వెలసినవి. ఇటనొక విషయము పరిశీలింపవలసి యున్నది. కీర్తికాయులు శిష్టు కృష్ణమూర్తి, మండ కామయకవు లొనర్చిన గతశతాబ్దియందలి యనువాదము భారతీయ భాషలలోని, మఱి యితర భాషలలోని అనువాదము లన్నింటికంటె తొలుదొల్త దయియుండవచ్చును. అగుచో తులసిని ప్రథమముగా ననువదించుకొనిన గౌరవము తెలుగు జాతికి లభించును. ఈ విషయము పరిశోధనార్హము.

త్యాగరాజులవారికి తులసీ రామాయణ పరిచయమున్నట్లు, తులసీదాసు జీవిత ప్రసంగముల యెఱుక వారికున్నట్లు డా. వారణాసి రామమూర్తి 'రేణు' గారు లోగడ నొక వ్యాసములో నిరూపించి యున్నారు. అనగా తెలుగునాట తులసీ రామాయణ పరిచయము క్రీ.శ. పదునేడవ పదు: నెనిమిదవ శతాబ్దులకే యేర్పడియున్నదని మన మూహించుకొనవచ్చును. అట్టి రామచరిత మానసానువాదము తెనుగున తొలినుండియు సమర్థులైన సాధుపండితు లొనరించుట మన భాగ్యవిశేషము. తొలికవిద్వయము తమ ప్రతిభను, క్రొంగ్రొత్తగా తెలుగునకు సహజములు ప్రహతములు గాని నూత్న ఛందములగు

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

దోహా, చౌపాయీల*కనుగుణముగా తెలుగుబాసను మలచుటయందు వెచ్చించి యుండిరి. వారీఛందములను తెలుగునకు మప్పించిరి. ఇది వారొనర్చిన విశిష్టసేవ.

సంపూర్ణ కృతిని తొలుతగా ప్రచురించిన కేశవతీర్థస్వామి, పాటీలురెడ్డిగారి "మంజరీ ద్విపదకావ్యము" హృద్యానవద్యమైన కృతి. మంజరీ ద్విపదయందు కవులకు కొంత స్వేచ్ఛలభించుమాట నిజము. అయినను ద్విపద సంగ్రహోక్తి కనువైన ఛందము. ఛందోఽవకాశము తక్కువ అగుటచే భావములను కుదింపఁజేసి రసగుళికలుగా నందింపవచ్చునేకాని పరకుల రసవాహినులఁ దొప్పఁదోఁగఁజేయుట దుష్కరము. స్వామి కవిద్వయము మార్గకవితా నిబంధనము అత్యంత సమర్థమైనది. ద్విపద నెన్నుటలో వారు గమనించిన విషయము లొండు రెండు గలవనుకొందును. మూలమందలి దోహాచౌపాయీలు సాపేక్షికముగా లఘుచ్ఛందములు. అందుకు తెలుగున ననువైనది ద్విపద మూలమున కతిసన్నిహితముగా నుండవలెనని తెలుగునకు సహజమైన లఘుచ్ఛందము ద్విపద తోడ్పడునని వారూహించి యుందురు. ద్విపదకు తెలుగున పాల్కురికిసోమనాథు డెంత ప్రాణము పోసినను గురుపీఠ మేర్పడలేదు. దానికి ఆకవుల అసమర్థత కాదు, తెలుగునేలనున్న సామాజికమతపరిస్థితు లట్టివి. ద్విపద శైవ వైష్ణవ సాహిత్యముల కుపయోగించినంత అద్వైతసాహిత్యమున కుపయుక్తముకాలేదు ఆంధ్రభూమిశంకరాద్వైతమునకు పెట్టనికోట. దానికి తోడు తిక్కనాదులు హరిహరా ద్వైతతత్త్వమునుజోడించి తమ గ్రంథములు వెలార్చిరి. అందుచే శైవవైష్ణవములకు అవరస్థానమే గాని అగ్రస్థానము లభింపలేదు. ఈవిషయమును లెస్సగా గ్రహించిన "సాహితీసమరాంగణ చక్రవర్తి" శ్రీకృష్ణదేవరాయలు వైష్ణవధర్మ

---

*13, 11 మాత్రలు ఒకపాదమునకు కలిగి రెండుపాదములపై నడచునది దోహా ఛందము పాదమునకు 16 మాత్రలు చొప్పున నడచునది చౌపాయి అందురు.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ప్రధానమైన తన ఆముక్తమాల్యదను మార్గకవితయందే లిఖించి తన కృతిని అజరామర మొనరించినాడు. అతడు ఇతర వైష్ణవకవులవలె ద్విపదను స్వీకరించి వ్రాసిన యింతటి గ్రంథప్రాశస్త్యము వచ్చి యుండునా! విచారణీయ విషయమిది. కవి భావవిహారమునకు, రసా సారవర్ష ప్రపాతములకు, వర్ణనా విస్తారమునకు మార్గకవితలోని మత్తేభ, శార్దూల, చంపకమాలోత్పలమాలాదులు, సీస, లయ గ్రాహి, లయవిభాతి మొదలైన దీర్ఘ సువిశాల చ్ఛందములు సాపే క్షికముగానత్యంతోపయుక్తములనుట నిష్పృష్టార్థము. ఈ విషయమున మత విభిన్నతగలవారు నన్ను మన్నింపవేడెదను. 'భిన్నరుచిర్హి లోకః" కదా!

మూడవ యనువాదమైన మూర్తిగారిది మార్గకవితానుసారి యగుట, ఏకకర్తృక మగుట విశేషములు. స్వతంత్ర కావ్యముగా భాసించుట అనువాద సాఫల్యమునకు నిదర్శనము. స్వామి కవిద్వయ మున స్వామి-వృత్తిచేతను, ప్రవృత్తిచేతను సాధువులు, మూర్తిగారు గృహస్థ సాధువులు. ఒక మహాకార్యసాధనకు గీతోక్తమైన తపస్త్రి తయ మావశ్యకమే. (భగవదీత 17వ అధ్యాయం 14,15,16 శ్లో. ఇట్టి) తపస్సాధన సంపన్నులీ రెండనువాదములకుల భించిరనుట సత్యోక్తి. తెలుగున గ్రంథగౌరవమునకు తగిన అనువాదములు లభించుచుండుట అనుస్యూతముగా వచ్చుచున్న సంప్రదాయమే. కవిత్రయ పోతనాదు లిట స్మరణీయులు.

తులసీ రామాయణమునకు లభించిన ప్రశస్తి ప్రాచుర్యముల ననుసరించి అందులో కాలానుగతంగా అనేక ప్రక్షేపములు నిక్షిప్తము లైనవి. వానిని తమ దీర్ఘపరిశోధనా ఫలితముగ తొలగించి, పాఠపరి ష్కారము చేసి తులసీ కృత రామాయణముయొక్క మౌలిక స్వరూప మిదియని నిర్ధరించి ప్రచురించిన పరిశోధకులు నల్వురు గణనీయులు.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

1. గీతా ప్రెస్సు-గోరఖ్ పూరువారు, 2 పండిత శంభునారాయణచౌబే (కాశీనాగరీ ప్రచారిణీ సభవారిది), 3 డాక్టరు మాతా ప్రసాదుగుప్త గారు. 4 డాక్టరు విశ్వనాథ ప్రసాదమిశ్రగారు (కాశిరాజ ట్రస్టు వారి సంస్కరణ) వీరిలో గుప్తగారు, మిశ్రగారు, అలహాబాదు, కాశీ హిందూ విశ్వవిద్యాలయములందు హిందీ ప్రాచార్యులుగా నుద్యోగించిన మహనీయులు. వీరు నల్వురు ప్రచురించిన సంస్కరణలు ప్రామాణికములని సహృదయ భావనము. మూర్తిగారియనువాదమున కే సంస్కరణ ఆధారమో వారు చెప్పియుండిన బాగుండెడిది. చెప్ప కున్నను వస్తునష్టములేదు.

తులసీ రామాయణము వైశిష్ట్యము

తులసీ రామాయణ వైశిష్ట్యమును గురించి లోగడ కొంత తెలిసి కొంటిమి. తులసి తన రచనా వైశిష్ట్యమును బహువిధములుగా ప్రద ర్శించెను. తానే ఘంటాఘోషముగా చెప్పినట్లు రామచరితమానసము వాల్మీకానుసారియేకాక నానాపురాణ నిగమాగమ సమ్మతముగా రచింపబడినది. కేవలం సమ్మతమేకాదు సమ్మిశ్రతం కూడాను. శ్రీమద్భా గవతాది పురాణములయు అధ్యాత్మ రామాయణాది కావ్యములయు భగవద్గీతాది శాస్త్ర గ్రంథములయు ప్రభావము తులసి కావ్యమందు దర్శనీయము. ఉత్తరభారతమున తులసీ రామాయణమునకు శ్రీమ ద్భాగవత ప్రాశస్త్యమును తులసి చేకూర్చిపెట్టెను. ఆ పవిత్రకావ్యం తులసిలోని సౌగంధ్యమును శైత్యమును పావిత్ర్యమును సంతరించు కొని సర్వజనాహ్లాదకారియై యొప్పుచున్నది. అంతేకాదు తులసి అనేక వ్యాధులకు నివారకమైనటుల తులసీ రామాయణ మాధి వ్యాధి నివారకము.

వాల్మీకి రామాయణము ముఖ్యముగా శ్రీరామచంద్రుని మూర్తీభవించిన ధర్మముగా ప్రతిష్ఠించినది. అందులో మానవుడు

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

స్వీయోన్నయన మెటులు కావించుకొనగలడో శ్రీరాముడుపాటించిన యాచార సంహిత ద్వారమున, తచ్చరిత్రావిష్కరణమార్గమున కావ్యసమ్మతమైన కాంతా సమ్మితమార్గమున నిరూపించెను. మానవత్వమునుండి దివ్యత్వమును లేక ఉత్తమపురుషత్వమును (పురుషోత్తమత్వమును) పొందు మార్గమది.

తులసీ రామాయణము భక్తిప్లావితమై శాంతరసపర్యవసాయి యైన మహాకావ్యము. అందుచే కావ్యమున సర్వత్ర శ్రీరామచంద్రుడు భగవదవతారముగ చిత్రింపబడి సర్వత్ర భగవత్తత్త్వము బహుముఖముగ చిత్రింపబడినది. ఈ విధముగా శ్రీరామదివ్యదర్శన భాగ్యము సకల ప్రసంగాంతర్భాగముగా మనకు లభించుచుండును. తులసి తన కావ్యప్రారంభములో సత్యనిష్ఠులైన సాధు పురుషులను వివిధముగా వర్ణించి వారుండుచోటును ప్రయాగతీర్థరాజముగా వర్ణించినాడు. ఉత్తరకాండములోని కాకభుశుండి గరుడసంవాదము శాంతరసపోషణ కెంతయు తోడ్పడినది. భక్తిజ్ఞాన వైరాగ్యములు గంగా యమునా సరస్వతులవలె త్రివేణిగా సంగమించి కావ్యమున నెల్లెడల కథానుషక్తములై ప్రవహించుచున్నవి. తదవగాహనము కలికలుషహరము సకల సంపత్కరమునై యొప్పుచున్నది.

బాలకాండమున మూర్తిగా రొనర్చిన తులసీదాసు సంగ్రహ చరిత్రము, రామాయణ మాహాత్మ్యము అనునవి మూలకావ్య భావములు గావు. అట్లయ్యును తులసి గురించి యెఱుఁగగోరు తెలుగు చదువరుల కుపాదేయములు. తులసిలో నవాల్మీకములెన్నో గలవు. దానికి ప్రధాన కారణము నానాపురాణ నిగమాగమ సమ్మతంగా వ్రాయు నుద్దేశ్యమే. అధ్యాత్మ రామాయణము 'పురారిగిరి సంభూతా శ్రీరామార్ణవ సంగతా, అధ్యాత్మరామ గంగేయం పునాతి భువనత్రయం' అని ప్రశంసింపబడియున్నది. శ్రీరామతత్త్వ ప్రతిపాదకమైన

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

అధ్యాత్మ రామాయణము ననుసరించి పార్వతీ మహేశ సంవాద రూపముగా తులసికూడ తన కావ్యమును వెలయించినాడు. సాధువర్ణనమున తులసికిని, భాగవతము నందలి ఏకాదశస్కంధము నందలి అనేక శ్లోకములకును సామ్యము గలదు. "సంతహంస గుణపయ గహహి పరిహారి వారివికార్' అని చెప్పిన తులసి ఆ నికషఘర్షణమునకు తన రచనను వశముగావించి తా ననౌచిత్యములని భావించిన అనేక సన్నివేశములను పరిహరించెను ఉదాహరణమునకు - సుందర కాండమునందలి నవమ దశమ సర్గములందు వాల్మీకమున రావణాంతఃపురమందలి వివిధమహిళలు భోగపరాయణులై వర్తించుదృశ్యముల నెన్నింటినో నగ్నముగా వర్ణించెను ఆఘట్టము నంతటిని రెండుముక్కలలో తులసి తేల్చివైచి అనుద్వేగకరముగా వర్ణించెను.

"గయఉ దసాననమందిర మాహీ॥
అతివిచిత్ర కహిజాత్ సో నాహీం"

అచ్చటిదృశ్య మతివిచిత్రముగా నున్నది. అది చెప్పుట కలవి గానిది. అనెను. వర్ణనాతీత మనుటంతో అన్నింటిని మనయూహకువదలి వైచి తన శీలమును, రామభక్తుడైన హనుమంతుని పవిత్రశీలమును, పరిరక్షించిన వాడయ్యెను.

అయోధ్యాకాండములో రామజాబాలి సంవాదమును తొలగించి యిట్టి ఔచిత్యమును తిరిగి పోషించెను. తన కథానాయకుడు మర్యాదాపురుషోత్తముడు, అట్టివాని మర్యాద కేపాటి భంగపాటు వచ్చినను తులసి సహింపలేడు.

అహల్యా శాపోద్ధరణ ప్రసంగమున వాల్మీకి, అధ్యాత్మ, తులసదాసులది వేర్వేరు పోకడ. వాల్మీకమున నహల్య అదృశ్యరూప. అధ్యాత్మమున శిలాస్థితమై రాముని ధ్యానించుచుండును. తులసిలో శిలారూపమున నుండును. రామలక్ష్మణులు వాల్మీకమున అహల్యా

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

చరణస్పర్శ మొనర్చురు. అధ్యాత్మమున రాముడహల్యకు ప్రణామము మాత్ర మొనర్చును. మానసమున అహల్య రామచరణములకు ప్రణమిల్లి ఆనందాతిరేకమున తన పతి సన్నిధానమున కేగును.

పుష్పవాటికా ప్రసంగ మంతయు నవాల్మీకమే. ఇట్లే ఎన్నెని జూపవచ్చును. ముఖ్యముగా రామవన నిర్వాసఘట్టమున కైక మంథరల పాత్రపోషణము అధ్యాత్మ మనుసరించి తులసి గావించెను. అవాల్మీకము లన్నింటిని జూపుటకు తావు చాలదు. హరిహరాభేద తత్త్వము హిందీసాహిత్యములో స్పష్టముగా ప్రదర్శించినవాడు తులసి యొక్కడే అని చెప్పవచ్చును. ఈ క్రింది దోహా అతిప్రసిద్ధము–

"సంకరప్రియ మమ ద్రోహీ, శివద్రోహీ మమదాస్,
తేనర, కరహి, కల్పభరి, ఘోరనరకమహు వాస్."

శంకరప్రియుండై నాకును, వంకలు వెదకెడు నరుండు, భవశత్రువ్రమత్తింకరుండై వెలయునరుడు శంకింపంజనదు మనుదు రసల్లోక ములన్॥

(స్వీయానువాదము)

దీనికి మూలశ్లోకము బ్రహ్మాండ పురాణాంతర్గతముగ నిట్లున్నది.
మద్భక్తః శంకరద్వేషీ మద్ద్వేషి శంకరప్రియః,
తావుభౌ నరకం యాతో యావ దాభూత సంప్లవం,
యే భేదవాదం కుర్వంతి తేవై నిరయగామినః,
హరిరేవ హర స్సాక్షాత్ హరఏవ హరిః స్మృతః,

ఇత్యవిజ్ఞాయ యేకేచి న్మూఢాః పండితమానినః,
తన్మాయావిష్టహృదయాః కలా భేదం ప్రకుర్వతే॥
విష్ణుధర్మోత్తరమున నిట్లుకలవు.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

అయంహరి రయం శంభు రిత్యభేదం కరోతి యః,
పవిన కృతకృత్యః స్యా త్తేనేద మఖిలం జితం,
ఏవం శివాత్మకం విష్ణుం, తథా విష్ణ్వాత్మకం శివం,
సమర్చయతి యో భక్త్యా స యాతి పరమం పదం॥

వరాహ పురాణమున నిట్లుగలదు.

యా శ్రీ స్సా గిరిజా ప్రోక్తా యో హరి స్స త్రిలోచనః,

పై శ్లోకమున గిరిజాలక్ష్ములకుగూడ నభేదము పాటించబడినది.
ఆగ్నేయమున నిట్లుకలదు.

"అహమేవ భవాన్ శంభో! త్వమే వాహం న సంశయః.
యః పశ్యే దావయో ర్భేద మాకల్పం నరకం వ్రజేత్."

విష్ణుపురాణమున నిట్లుకలదు.

మత్తో విభిన్న మాత్మానం ద్రష్టుం నార్హసి శంకర!
యో ఒహం స త్వం జగ చ్చేదం సదేవాసురమానుషం॥
అవిద్యామోహి తాత్మానః పురుషా భిన్నదర్శినః.

ఆగ్నేయమున, విష్ణుపురాణమున హరియే హరునితో ఈ అభేదమును నిరూపించి నట్లున్నది. ఈవిధముగా తులసీ రామాయణములోని అనేక సందర్భములకు మనము ప్రాచీనగ్రంథముల నుండి ఎన్నియో ఆకరములను జూపవచ్చును.

ఇందు సాధువర్ణనమునకు ఒక ప్రత్యేకమైన స్థానము కలదు. ఆనాటి భక్తి ప్రవాహమునకు భక్త్యాందోళనమునకు లోనైన మహా భక్తకవులందరూ సాధుసజ్జనమహిమను వేనోళ్ల గొనియాడినట్లు మనకు గానవగును. ఇతర భారతీయ సాహిత్యములందు కూడ సాధు సజ్జన ప్రశంసాసారణీ ధోరణులు మనకగ నవచ్చును. ఉదాహరణము

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

నను. మరాఠీసాహిత్యమును తీసికొందము. ఏకనాథ్ తులసీదాసులు సమకాలికులు. ఏకనాథ్ మహరాజ్ తులసికంటె పెద్దవాడు. తులసి క్రీ. శ. 1532 నుండి 1623 వరకు వర్ధిల్లెను. ఏకనాథ్‌జీ క్రీ.శ. 1529నుండి 1600 వరకు వర్ధిల్లెను. ఏకనాథకృతమైన భాగవత ఏకాదశస్కంధ వ్యాఖ్యయందు సాధుస్తుతి వేనోళ్ల చేయబడినది. ఉదా :-

"సూర్య సదా ప్రకాశఘన్ అగ్ని సదా దేదీప్యమాన్
తైసే సంత సావధాన్"

సూర్యుడు సదా ప్రకాశఘనుడు. అగ్ని సదా దేదీప్యమానుడు. ఆవిధముగా సాధు లెప్పుడూ జాగరూకులు. ఇత్యాది. అంతేకాదు ఏకాంతీ లో కాంతిగా ఉండేటట్లు కావ్యనిర్మాణము కావించవలసిన దిగా సాధువు లెందరో ఏకనాథ్ మహారాజును కోరాగుట. అంత ర్బాహ్యజగత్తులకు సమన్వయముగా వారు కోరారని భావము. తులసీదాసు ఈభావమునే ఒక చక్కనిదోహాలో ప్రకటించాడు.

"రామనామ మణిదీప ధరు జీహ దేహరీద్వార్
తులసీ భీతర్ బాహర్ జోచాహా సిఉజియార్"

"రామనామ మనెడు రత్నదీపము వెట్ట
జిహ్వయను నెడు ద్వార సీమయందు.
వెలినిలోనగూడ వలయు నంతటి వెల్గు" (స్వీయరచన)

ఈదోహాలో ఒకచక్కని విశేషార్థము కలదు. "రత్నదీపస్తు చంద్రమాః" ఇతి వైజయంతీ- అని స్వనామధన్యులు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగా రొకచోట పఠించిరి. ఆవిధము పైదోహాయందలి మణిదీపమునకు చంద్రునిఅర్థముతీసికొందము. తులసి చెప్పునది అప్పుడు మాటిరత హృదయంగమంగా, విశిష్టభావ సంశ్లిష్టముగా మనకు గోచ రించును.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

రామనామ మణిదీపము జిహ్వా దేహళియందుంచుకొనిన, లోపల బైట ఎంతో వెలుగు గ్రమ్మునట. దేహళీదీపన్యాయము మన మెఱిగినదేకదా! ఏదో దీపమైనచో వెలుగిచ్చునేకాని చల్లదనము నీయజాలదు. రామచంద్రనామము జిహ్వాయందు నర్తించుచున్నచో అది వెలుపల అనగా బాహ్యజగత్తునందు లోపల ననగా ఆంతరికజగత్తునందు వెలుగుతోబాటు చల్లదనముగూడ ప్రసాదించి అంతర్బహిశ్శాంతిసాధనకు సాధన మగును. ఇట్లే ఎన్నోవిశేషములు మనము తులసికావ్యమున నిరూపించ నచ్చును.

తులసిది అద్వైతభక్తి యనుటలో సందేహము లేదు. ఈ అద్వైతభక్తిని పాటించి ప్రచారము గావించిన వారిలో మరాఠీభక్త కవులు జ్ఞానదేవు ఏకనాథ ప్రభృతులు ముఖ్యులు. వీరిమతమున భక్తి జ్ఞానములకు వైషమ్యములేదు. నిజానికి భక్తి యలవడినగాని జ్ఞానమబ్బదు. నిరాకార నిర్గుణ బ్రహ్మమును ఆంతరికముగాను బాహ్యజగత్తునంతట సగుణబ్రహ్మస్వరూపముగను తమ ఇష్టదేవతా స్వరూపముగా వీ రారాధింతురు. సగుణబ్రహ్మమునకు వీరు భక్తిని, నిర్గుణపరబ్రహ్మరసాస్వాదమునకు జ్ఞానమును ఆలంబనముగా గ్రహించి రెంటికి సమన్వయమును, సమైక్యతను సాధింతురు. తులసీదాసు తన రామచరితమానస రచన మూలముగా నదియే సాధించి కృతకృత్యుడైనాడు. ఈచర్చ నింతట వదిలి మూర్తిగారి అనువాదమువైపు దృష్టిసారింతము.

అనువాదము - తులనాత్మక పరిశీలనము

పుత్రనామకరణ ఘట్టమున తులసి ఒకవైశిష్ట్యమును ప్రదర్శించెను. వశిష్ఠుడు వరసగా రామునకు భరతునకు శత్రుఘ్నునకు లక్ష్మణునకు నామకరణ మొనర్చినట్లు చూపించెను. లక్ష్మణుడు శత్రుఘ్నునకంటె పెద్దగదా, అనగా ముందుపుట్టినవాడుకదా. అతనికంటె ముందుగా నామకరణ మొనర్చుటేమి? నేను సమాధాన మిటు లూహించి

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

కేని. లక్ష్మణుడు శేషావతారము. శేషుడు సంప్రదాయగ ప్రకారం మంచము నెక్కడు. తక్కిన మూడు నామకరణములు చౌపాయీలలో చేసి లక్ష్మణునకు ప్రత్యేకంగా దోహా రచించుట యందుకే, అందుకే క్రమంకూడ వ్యత్యస్తమైనది. ఈసందర్భమున మూర్తిగారి అనువాదము చంపకమాలయం దున్నది. అందుచే వారి కాబాధలేదు.

కందముల నడుపుటయందు, సీసముల మూసపోయుటయందు వీరి కైవాసి మెచ్చదగ్గది.

చిక్కడు మాయాగుణముల
జిక్కడు సుఖదుఃఖములను జింతలలోనం
జిక్కం జట్టి యజుం డిటు
జిక్కెను గౌసల్యయొడిని స్నేహవశుండై ॥ బాలకాం॥

సీ॥ కోటికామాకృతి దీటగు తనుశోభ
ఘనఘనేందీవర కాంతి మీఱు. బాలకాం.

మొదలైన వెన్నోపద్యములు రామణీయకమును, ఆంధ్రప్రబంధరచనా సౌందర్యమును పుణికి పుచ్చుకొన్నవి. ఒక్కొక్కచో ద్విప్రాస త్రిప్రాసములతో పద్యముల నడపించు నేర్పు వీరికి గలదు.

ఉదాహరణము :-

మునిగా కటు వినరాఁగనె
వెనురాఁ గను విప్రకోటి వేడుకొనుచు స
మ్మునిరాజును దోడ్కొనిపో
వను రా జాదశరథుండు వచ్చె నెదురుగన్.

అహల్య రామదర్శనమున ననుభవించిన భావోత్కట్యమును భక్త్యుల్లాసమును మనము కూడ గాంతము.

కంటిం గంటి రఘూత్తముం బరము నాకండ్లారఁ గన్గొంటిఁ జే
కొంటిం గొంటి మహానిధిన్ దలను గైకోఁగంటిఁ దద్ధూళినిం

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

గంటిన్ మేలుగ భర్తృశాపమును శ్రీకంఠుండు నెవ్వానిఁ గ
న్గొంటన్ మేలనియెంచు నావిభుని దన్మూలంబునన్ గాంచుటన్॥

పుష్పవాటికా ప్రసంగమున మూర్తిగారి పద్యములు గమనింతము.

నలుదెసలం గనుగొని చం
చలదృష్టిన్ భీతహరిణ శాబకరీతిన్
జెలగగ జానకి కంకణ
ములధ్వని లెదనాట రామభూపతి పలికెన్॥

అనుజుడ! వింటె విశ్వవిజయం బనులాలసఁ జూపి మన్మథుం
డొనరగ భేరికొట్టినన నొక్క రవంబగు నంచుఁ గన్గొనెన్
దన కులకన్యఁ గాంచు నెడ దన్నిమి శంకిలి తెప్పవీడె నా
ననిమిషుఁడౌచు జానకి ముఖాబ్జము, స్వాక్షి చకోరపంక్తి చే॥

వీనికిమూల మిట్లున్నది.

సుమిరి సీయ నారదవచన, ఉపజే ప్రేమ పునీత్
చకిత విలోకతి సకలదిసి, జను సిసుమృగీ సభీత్
కంకనకింకిని నూపురధుని సుని కహత్ లఖన సన్ రామూ
మానహు మదనదుందుభి దీన్హీ మనసావ్యాదయగుని స్వవిజయకీన్హీ॥

శిష్టు కృష్ణమూర్తి మండ కామయల రామాయణమునుండి-
దోహా- సీత నారదుని వచనమును స్మృతిఁగొని తమిసంధిల్ల
భీకభీతమృగి భంగి గనె భీతితో దిశలెల్ల.

చా॥ ఘననూపుర కంకణభూషా ధ్వని
విని విభుఁడనె సుగుణుని తమ్మునిగని
మనసిజు డీజగమును గెలువంగన్
జననగు భేరీధ్వనియొ యనంగన్
అనిమేషము లయ్యెను నయనంబుల్॥

స్వామి, రెడ్డిగార్ల యనువాద మిట్లున్నది-
నారదోక్తుల స్మరణం బొనరించి

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

పావన ప్రణయసంభరి తాత్మయగుచు.
జకితలోచనముల సకలదిక్తటుల
నరసెను భీతమృగార్భకంబటుల
క్షితిసుతా కంకణ కింకిణీజాల
నూపుర మంజులధ్వనుల నాలకించి
శ్రీరామచంద్రుడు స్వీయసోదరుని
గనుగొని ఓయిలక్ష్మణ వినుమోయి!
అఖిలజగ జ్జయంబందఁ గాంక్షించి
యిదె రణభేరి మ్రోయించుఁ బుష్పాస్త్రుఁ
డని తోచుచుండె నా కని వచియించి
ఆమంజులధ్వని యగు దెంచు దిక్కు-
నీక్షించె ప్రేమతో నింకొకసారి.
జనకాత్మజా ముఖ చంద్రబింబమును
రామ లోచనచకోరములు వీక్షించి
ఆనంద పారవశ్యమును బొందె
ఆప్రభు చారు నేత్రాంబుజాతములు
నిశ్చంచలములయ్యె 'నిమి' లజ్జనొంది
వదలె దృగంచల భాగంబులనఁగ.

రసహృదయులు పరస్పర తారతమ్యమును గమనింపగలరు.

గౌరీపూజా సందర్భమును బరికింపుడు-
జయజయ గిరివర రాజకిశోరీ
జయ మహేశముఖ చందచకోరీ
జయ గజవదన షడానన మాతా!
జగతజనని దామిని దుతిగాతా।
నహి తవ ఆదిమధ్య అవసానా
అమితప్రభాఉ వేద నహిజానా।

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

భవ భవవిభవ పరాభవ కారిని
విస్వవిమోహిని స్వబస విహారిని॥

ఇదిముఖ్యముగా సంబోధాత్మకరచనము. వీని కాయా యను పాదముల సరణి గమనింతము–

మూర్తిగారి అనువాదము

జయ గిరిరాట్కుమారి! జయ శర్వముఖేందుచకోరి! ఓజగ
త్త్రియజననీ. మదేభముఖ తారకజిజ్జననీ! శ్రుతుల్ చతు
ష్టయమును నీమహత్తు గనజాలవు విశ్వమోహినీ! జగ
త్త్రియ జననస్థితి ప్రళయ దాయిని విశ్వజనా నపాయినీ.

మొట్టమొదటి యనువాదము కృష్ణమూర్తి కామయలది

జయజయ గిరిరాజ వరకుమారి జయ! మహేశ ముఖచంద్రచకోరి
జయ వారణముఖ షడానన జనని! దయయామాంపాలయ యనిమదిగని.
ఇత్యాది.

ఇచ్చట వీరిఅనువాదము లోపభూయిష్ఠముగా నున్నది. చౌపాయీలు దీర్ఘాంతములేకాని హ్రస్వాంతములుగావని వీరు గమనించినట్లు లేదు లేక హ్రస్వప్రవృత్తి తెలుగునకు సహజధర్మము గాన దానిని వీరు స్వీకరించిరని మనము సరిపెట్టుకొన వచ్చును.

కేశవతీర్థగారి అనువాదము–

జయజయ గిరివర రాజకిశోరీ
జయ మహేశముఖ చంద్రచకోరీ
జయ గజవదన షడానన మాతా
జగజ్జనని విద్యుత్తనూలతా
జయము ఆదిమధ్యాంత విహీనా
నిగమాతీత ప్రభావనిధానా
భవ భవవిభవ పరాభవకారిణి
విశ్వవిమోహిని! స్వేచ్ఛాచారిణి॥

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

స్వామివారిది ఇంచుమించు మూలపంక్తులను యథాతథముగా తీసికొన్న యనువాదము. ఇచ్చట వారు మంజరీద్విపదను విడనాడి పదునాఱుమాత్రలుగల చౌపాయిఛందమునే స్వీకరించి గేయముగా వాడుకొనిరి. మూ డనువాదములయందును అంత్యానుప్రాస నిర్వహణము మనకు గానవచ్చును. అయోధ్యయందు కైకేయీదశరథ ప్రసంగము కడు ముఖ్యమైనది. ఈ ఘట్టమునగల రచనము కొంత పరికింతము.

మూలము— ధర్మధురంధర్ ధీరధరి నయనఉఘారే రాయ్
శిరధుని లీన్హ ఉసాస్ అసిమారెసి మోహి కుఠాయ్.
ఆగేదీఖి జరత్ రిస్ భారీ మనహు రోషతరవార్ ఉఘారీ
మూఢ కుబుద్ధిధారనిఠురాఈ ధరీ కూబరీ సానబనాయీ
లఖీ మహీప కరాల కఠోరా సత్యకి జీవనలేయిహి మోరా
బోలె ఉరాఉ కఠినకరి ఛాతీ వాణీ సవినయ తాసుసుహాతీ.

మూర్తిగారి అనువాదము—

నిట్టూర్పులు నిగుడించుచు
గట్టలుకను మండుచున్న కైకను నృపుఁడా
కట్టెదుటం గనె గ్రుధయను
బెట్టిదపు గృపాణ మొరను వెలువడె ననగన్
చెడుబుద్ధియె పిడిగాఁగను
గడు గడుసుందనమె వాడిగాఁగలిగెడు నా
బెడిదంపు టడిదముం గ
ట్టిడి మంథర సానఁబట్టె డెప్పరముగ నాన్।
కట్టెదుటం బొడగట్టిన
కట్టిడి కైకేయిఁగాంచి కట్టా: యుసురుల్
గట్టుకపోవునె; యిడి యని
కట్టిడినుడి నిట్టుపలికెఁ గడు విహ్వలుఁడై।

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ప్రప్రథమానువాదమున నుండి-

ధృతధరుస్సందు నృపుడదివిని ధీరతఁ గన్నులువిప్పి
అతివ కత్తిపోల యానగ నీవలచి తనుచు తలద్రిప్పి
నెలత యతనిఁగని పలువగఁ గనలెన్
దలతు కోపమే తగవారివలెన్
ఇలు కఠినత ధారలవిని దానన్
జలిపెఁ గుబ్బ తేజన మదివూనన్
తగ నసువులు గొనదుగదా యనుచున్
వగచి నృపతి దానిగని తలంచున్
తెగి పలుక మదిన్ దిగుచును ఛురితో
నగతియగుచు బల్కు నలిగి చెలితో॥

కేశవతీర్థస్వామి అనువాదము.

"వేడినిట్టూర్పులు విడిచె మునీంద్ర।
ఒఱనుండి వెలువడ్డ యుగ్రమైనట్టి
క్రౌర్యదేవత చేతి ఖడ్గంబురీతి
ఎదుట నిల్చిన కైకనీక్షించె రాజు.
ఆ కేకయాత్మజ అను ఖడ్గమునకు
ఎంచఁగా జెడుబుద్ధియే పిడియాను
అల నిష్ఠురత్వమే అద్దానిపదును
ఇల గూనిమంథరయే సానరాయి
త త్కరాళ కఠోరతర కరవాల
మీక్షించి యానృపుడిది యథార్థముగ
నాప్రాణములు దీయునా యేమి యనుచు॥"

మూర్తిగారి అనువాదము పరమౌచితీ శోభితముగా నున్నది. ఏలనందురా? దశరథుడు మహారాజు ఇంద్రునితోఁగలిసి సమస్కంధముగా రాకాసులతో యుద్ధమొనరించిన వీరుడు. అతడు బేలగా

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

వాపోవలేదు. అట్లని ఆంతరికభావముల వెలువఱపకుండజాలడు. అతని
యంతస్తుకు దగినవాణి ప్రసరింపవలయు. అందుకు దగినట్లుగా మూర్ధ
న్యాక్షర పరుషాక్షర సంయోజనము జేసి నిబ్బరముతో గూడిన గుండె
వగను దశరథునిద్వారా వెలువరింపజేసినాడు ద్విత్వాక్షర ప్రయో
గము, అతనిలోని కటకట కనుకూలము. ప్రప్రథ మానువాదమున
నర్థాభివ్యక్తియే కుంటుపడిన దనవచ్చును. స్వామివారి యనువాదము
రమణీయముగా నున్నది. ఇల గూనిమంథరయే సానరాయి. గూనె
సానరాయిగా ఎంతయుపయోగపడినదో ధ్వనితమగుచున్నది. అర
ణ్యకాండమున అత్రికృత శ్రీరామస్తుతి యథామూలముగా నిచ్చి
దాని కనువాదమును వివిధచ్ఛందస్సుల ప్రమాణీ, మత్తకోకిల, ధ్రువ
కోకిల, సుగంధివృత్తముల ననువదించి మూర్తిగారు తమకుగల ఛందః
ప్రజ్ఞ నిరూపించినారు. ఇటులనే వీ రన్యత లయవిభాతి, లయగాహి,
కవిరాజవిరాజితము మొదలైన దీర్ఘవృత్తములను, ఆధునికయుగ
మున అంతగావాడుకలో లేనివానిని జయప్రదముగా నిర్వహించినారు.
అధ్యాత్మరామాయణమున అత్ర్యాశ్రమమునకు రాముడువెళ్లినట్లు
అయోధ్యాకాండాంతములోనే వర్ణింపబడినది. అదిగాక అందు అత్రి
రామస్తోత్రము చేసినట్లులేదు. తులసిలో నిది అరణ్యకాండారంభములో
జరిగినది.

అనువాదముసరణి-

ప్రమాణీవృత్తం-

అజాదిదేవ వందితాంబుజాత కోమలాంఘ్రి నం
బుజాతలోచనున్ మదాద్యజేయ శత్రుమోచనున్
భజించెదన్ బదాంబుజం బజాండకోటి నాథు న
య్యజాన్వవాయ మండనున్ గజారి చాపఖండనున్' ఇత్యాది.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ప్రథమ మానువాదసరణి

కుండలియ – భజింతు భక్త్యగమ్యమున్, భవద్దయాతిరమ్యమున్
సుజాత దత్తమోదమున్ నిజంబు నీదుపాదమున్
భజింతు నిన్ను సుందగున్ భవాంబురాశి మందగున్
కజాత చారు లోచనున్ గరాళదోష మోచనున్" ఇత్యాది

పై పద్యమున ప్రాసనియమము పాటింపబడినది అందుకవే్య ప్రచారములోనున్న కంజాతశబ్దమునకు బదులు కజాతశబ్దము వాడబడినది.

స్వామి అనువాదము–
నమ స్వభక్తవత్సలా! కృపాలవాల కోమలా
అహైతు కాత్మభక్తులన్ స్వధామమిచ్చి ప్రోచు నీ
పదాబ్జముల్ భజించెదన్, సదా మదాత్మలో ప్రభూ.

మూలము– నమామి భక్తవత్సలం కృపాలుశీల కోమలం
భజామి తే పదాంబుజం అకామినాం స్వధామదం
నికామ శ్యామ సుందరం భవాంబునాథ మందరం
ప్రఫుల్ల కంజలోచనం మదాదిజాత మోచనం. ఇత్యాది.

మూడనువాదములును మూలములోని ఛందమునే అనుసరించినవి. తొట్టతొలుతటిఅనువాదములో ప్రాసనియమముపాటించబడినది. మూర్తిగారు తమఅనువాదములో ఒకమెట్టు పైకివెళ్లి ప్రాసయతిని గూడ అందందు పాటించిరి. ఇది విశేషము. కిష్కింధలో వర్షర్తువర్ణనమున మఱి యితరములైన పెక్కుతావుల తులసీదాసు మూర్తపదార్థములకు అమూర్తభావములతో ఆధ్యాత్మికములగు విచారములతో పోల్చి చెప్పుటయందు మక్కువజూపెను. ఆయా తావుల మూర్తిగారి అనువాదము విశదమై, భావాభివ్యక్తి కనుకూలమై సాగినవి.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

వంగివంగి వసుధ వర్షించు మేఘముల్
విద్యావినమ్రుఁడౌ విబుధునియటు
జడివాన దెబ్బల సైచు శైలంబులు
శఠు పరుషోక్తుల సాధులటులు. ఇత్యాది,

తెలుగుపలుకుల కూర్పు కొక యుదాహరణము.

సుందరకాండమునుండి.

విను మంచుకొండ కూతుర!
విను మం చవ్యలిచరిత్ర వినిపించె నిటౌ
వినుపించెపు దేవర లో
వినుతించుచు. విభు పదారవింద యుగమ్మున్.

ఈ చిన్నికందపద్యంలో త్రిప్రాసనిర్వహణ జరిగినది. "వినుపించె పుదేవర" ప్రయోగము చక్కగానున్నది. వ్యోమకేశుడు అనగా శివుడనియర్థము. హనుమంతు డతిసుందరముగా సర్వకార్యనిర్వహణ మొనర్చి ఆశ్రేయమంతటిని రామచంద్రుని మహిమగా భావించెను.

కొమ్మలనుండి కొమ్మలకు గ్రుమ్మరుచున్ దుముకాడుచుండు బిం
కమ్మగు గొమ్మదిమ్మగు మెకమ్ముల కెమ్మెయి నబ్ధిదాటి నీ
కొమ్మను రోసి పట్టి, వనిగూల్చి పురమ్మునుగాల్చి మార్తు బిం
క మ్మణగించి వచ్చుటిది కన్గొన నీమహిమంబెకా విభూ!

పై విధముగా తన ప్రశ్రయభావమును ప్రకటించెను.

"రాఘవస్య ప్రభావేన భవతాంచైవ తేజసా
సుగ్రీవస్యచ కార్యార్థం మయా సర్వ మనుష్ఠితం"

అని నివేదించును. అహంభావప్రక్రియ యేమాత్రం తోపనీయలేదు.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

యుద్ధకాండమును తులసి లంకాకాండమని పేర్కొనెను. దీని అనువాదమున మూర్తిగారు వీరరసావిష్కరణ పటిమ్మతను చక్కగా ప్రదర్శించారు. వీరరసోత్పత్తి కావశ్యకమైన ఓజోగుణ నియోజనమున సాఫల్యమును గాంచిరి. యుద్ధకాండమున ఈ పద్యానువాదము గమనింపుడు.

మూలము :- "బాంధ్యో వారినిధి నీరనిధి జలధి సింధు వారీస్
సత్య తోయనిధి కంపతి ఉదధి పయోధి నదీస్"

రావణుని హృదయాందోళనము అకని క్షుభిత మానసికస్థితి ఇందు సువ్యక్తములు. సేతుబంధ మొనర్చెనా? రాముడని వేగిర పాటుతో తడుముకోకుండా పదిముఖాలతో రావణుడు వెల్లడించాడు. పదిముఖాలుగల రావణుడు యౌగపద్యముగ పదివదనాలతో సముద్ర శబ్దము నుచ్చరించాడు అందుకే సముద్ర పర్యాయపదములు పదిసార్లు ప్రయుక్తములైనవి. దీనియందొక క్రొత్త సంచారీభావము ముప్పది నాలుగవది కలదని ఆచార్య రామచంద్రశుక్లగారూహించిరి. దానికి వారు 'చకపకాహాట్' అని పేరిడిరి. మూర్తిగారి అదవదశబ్దము దానికి దగ్గరగా ఉన్నదనుకొందును.

ప్రప్రథమానువాదమున నిట్లున్నది.

కలగి యిట్టులనె గట్టెనె హా కడలి వార్ధిని బయోధి జలధి సింధు
నబ్ధిఁ గంధిని సంద్రముదధి నంభోధి-

మూర్తిగారి అనువాదము

'విదితమొనర్పవారు కపివీరులొనర్చిన భంగపాటు నా
యుదధిని సేతుబంధనము నూకొని యప్ప ఖ కంత రావణుం
డదవదనొంది వాచరచె నప్పదిమోముల నొక్కపెట్టునన్

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

బదపడి గట్టిరే వనధి వారిధి నీరధి గంధి నబ్ధిన
య్యుదధిఁ బయోధిఁ దోయధి నమో! జలధిన్ సరిదీశు నంచ్హాగిన్

శ్రీ రెడ్డిగారి యనువాదము – 'ఇదియేమి'

వననిధి నీరధి వారిధి కంధి యుదధి తోయనిధి పయోనిధి
జలధి యన్నదీపతి సింధు వవుర బంధింపబడియెనే?
అనుచు విహ్వాలుఁడయి బెదరి"

మూర్తిగారు పద్యమున పదిమోముల నని చెప్పి అందులోని సొగసును వాచ్యము చేసినారు. రెడ్డిగారుకూడ పది మొగమ్ముల నని వాడినారు. ఈపదమ్ముల వాడకుండిన మఱింత బాగుండెడిది. నదీపతి అనివాడి ఒక విధముగ సముద్రపర్యాయముల పదునొకండుసార్లు వాడిరి. సింధువునకు నదీపతిని విశేషణముగా గ్రహించిన ఈ దోషము పరిహృత మగును.

మూర్తిగారి అనువాదమున శబ్దాలంకారములు తమంత పరిష్కృత ప్రయోగమునంది పరిష్క్రియలుగ భాసించును.

ఉదా :– నగచరుం డొకండు నగరిపురిపుఁ జేలు
నగరుఁగాల్చె ననగ నగరె జనులు'

ఓజస్ఫూర్తి గలిగిన ఈపద్యమును గనుడు

కటకట పండ్లునూఱు చెలుకన్ భుజదండము నేల గ్రుద్ద మ
ర్కటకటకేశ్వరాత్మజుఁడు ఘాస్థలి దూగి సభాస్థిత ప్రజల్
దటుకున బోరగిల్లి పడి తద్భయవాత పరీతచిత్తులై
అటునిటు పాఱి రమ్యెడ సురారియు దూలి బిరాన లేచుచున్

ఉత్తరకాండమునకు ముందే పీఠిక వ్రాసియుంటిని. గాన నిట తిరిగి పరామర్శింపలేదు. తులసీరామాయణముగూర్చి మూర్తిగారి అనువాద విశేషములగూర్చి ఎంతైన వ్రాయవచ్చును.

రామతత్త్వము గ్రంథమున నంతర్యామిగా నిండియున్న ఈ మహాకావ్యమును తెలుగువారి కందించి వారిని తులసీరామాయణ రసాస్వాద నేందిందిరాయమాణు లగునట్లు గావించిన మూర్తిగారి యనువాదము చరితార్థమైనది. వీరియందు పోతన పదమాధుర్యము, తిక్కన తెలుగుతనంపు నుడికారబింకములు, ప్రాచీనాంధ్ర కావ్య ధోరణీసామగ్రి యంతయు మన కుపలబ్ధ మగుచున్నది. జయ పదమైన వీరి ప్రయత్నము మనసా మఱొకతూరి అభినందించుచూ వీరిట్లే సాహితీ వ్యాసంగ నిమగ్నులై తమ కృషిఫలముల నందింతురని యాకాంక్షింతును.

శుభమ్

అయాచితుల హనుమచ్ఛాస్త్రి

(రిటైర్డు హిందీ ప్రాధ్యాపకులు
అలీఘర్ విశ్వవిద్యాలయం)
S. V. N కాలనీ.
గుంటూరు - 8

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant



విజయతే శ్రీ వేంకటేశః ప్రభుః

పూవులలో మంకెన, పలు
తీవెలఁ గల్పలత, గోతతిన్ సురభిగతిన్
దేవళ్లందఱ వెంకన
దేవర, కలిదైవముగుచుఁ దీప్పంగోప్పల్.

కొండఁగలట్టిసామి, కయికొండని
కోర్కు లొసంగుసామి, యా
ఖండలువంటిసామి, కొలకండల
కొండలఁ గూల్చుసామి, యెందు మా
కండగ నిల్చుసామి, తనయండను
నమ్మిన భుక్తి ముక్తికై
దండ లొసంగుసామి, కలిదైవము,
వెంకనసామిఁ గొల్చెదన్॥

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

త్వమేవ సర్వం మమ దేవ దేవ!

కృతజ్ఞతా నివేదనము

శ్రీ రామచంద్రుని అనుగ్రహము, శ్రీమత్తిరుమల శ్రీనివాసుని కరుణా వీక్షణము, మహాకవి పండితుల ఆశీస్సులును ఫలించి ఈ అరణ్య, కిష్కింధా, సుందర, లంకా కాండములుగల ఆంధ్ర తులసీ రామాయణమును ఆంధ్ర సహృదయ లోకమున కందించ గలుగు చున్నందుకు నా ఆనందమును తెలుపుకొనుచున్నాను.

చిరకాలకృషితో నా యొనర్చిన సూరదాస తులసీదాస మహాకవుల కావ్యారాధనలో ఇప్పటికి ఈ తులసీమానస కావ్యము తిరుమల తిరుపతి దేవస్థానమువారి సౌజన్యమునపూర్తిగ వెలుగు చూడగల్గినది.

ఈ నా గ్రంథమును ప్రచురణార్హముగ నిర్ణయించి ఆర్థిక సహాయమును మంజూరుచేసిన టి.టి.డి. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారికిని, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ శ్రీ రావుల సూర్యనారాయణమూర్తి, M. A; P. hD. గారికిని, T.T.D. ఎడిటర్ (సప్తగిరి) శ్రీ కె. సుబ్బారావు ఎం. ఏ; గారికిని నాకృతజ్ఞతాభి వందనము లర్పింతును.

తులసీ మానసకావ్య తత్త్వజ్ఞులై ఏతత్కావ్యగత గౌరవాభిమానములతోను నా యెడగల ఆత్మీయతతోను ఈ కృతిపై నేను కోరిన మహామహులు ఉద్దండ పండితులు తమ అభిప్రాయములు, సమీక్షలు దయచేసిరి. వారికెల్లరికిని నా వినయ పూర్వక కృతజ్ఞతలు తెలుపు కొనుచున్నాను.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తొలుత-తమ శుభాశీస్సు ననుగ్రహించిన శ్రీ జగద్గురు శంకరాచార్య మహాసంస్థాన దక్షిణామ్నాయ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీ శృంగేరీ స్వామివారికి నా నమస్కృతము లర్పింతును.

కరుణశ్రీ డాక్టరు జంధ్యాల పాపయ్యశాస్త్రిగారు; భారతీయ జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, తెలుగు విశ్వవిద్యాలయోపాధ్యక్షులు ఆచార్య సి నారాయణరెడ్డిగారు; ప్రొఫెసర్ (రిటైర్డు) ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధ్యక్షులు శ్రీ బి. రామరాజుగారును తమ రమణీయామోదవాణితో కృతికి ఆభరణములు గూర్చిరి.

ఆర్షధర్మ ప్రచారకులు. బహుగ్రంథకర్తలు విద్వాన్ (బ్రహ్మశ్రీ) కల్లూరి వేంకట సుబ్రహ్మణ్య దీక్షితులుగారు దక్షతో సమీక్షాత్మకముగ తమ సహృదయామోద మందించిరి. మాన్యమిత్రులు శ్రీ ఏలూరుపాటి అనంతరామయ్యగారు (డా. కే.వి. కే. సంస్కృతకళాశాలాధ్యక్షులు గుంటూరు) ఆత్మీయతతో పద్యాత్మకమైన మిత్రవాణి నంపి కృతినలంకరింపజేసిరి. ఈ మహనీయులందఱికిని నా నమస్సుమములు.

ఆంధ్ర హిందీ సాహిత్యములలో ఆదాన ప్రదానాత్మకమైన తమ రచనా వ్యాసంగముతో ఉభయభాషలవారికి భాషా సాహిత్య మైత్రి సదవగాహనములను పెంపొందింపజేయుచు స్నేహవారధిని నిర్మించిన సాహిత్యాలంకార, డాక్టరు బాలశౌరిరెడ్డిగారు (డి. లిట్; మదరాసు) శ్రద్ధతో ఈ తులసీమానస కృతిని పరిశీలించి సమీక్ష వ్రాసి పంపిరి వారి సౌజన్యమునకు నా కైమోడ్పు లర్పింతును.

లబ్ధప్రతిష్ఠులు, విజయవాడ ఆకాశవాణి రిటైర్డు ఆంధ్ర సాహిత్య కార్యక్రమ ప్రయోక్త శ్రీ ఉషశ్రీగారు తమ తులసీమాలతో కృతినలంకరించిరి. స్వాతంత్ర్య సమరయోధులు, సహ గ్రామవాసులు, మిత్రులు, శ్రీ వడలి శివరామశర్మగారీకృతి ననవద్య పద్యములతో భూషించిరి. విజ్ఞానఖని బహుభాషాకోవిదులు, విద్యావిశారద శ్రీ R. M.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

చల్లాగారు(రాజమండ్రి) ఈ కృతినభినందించుచు దయతో లేఖను పంపిరి. వీరికి నా మనః పూర్వకమైన నమోవాకములు.

సాహిత్యరత్న శ్రీ అయాచితుల హనుమచ్ఛాస్త్రిగారు (ఎం.ఏ త్రితయ. గుంటూరు, రిటైర్డు హిందీ ప్రాధ్యాపకులు, ఆలీఘర్ విశ్వ విద్యాలయము)తులసీ రామచరిత మానసముపై వచ్చిన వివిధ తెనుగు పద్యానువాదముల విశేషముల గూర్చి తులనాత్మకముగా బహు దృక్కోణములతో సుదీర్ఘ సుసూక్ష్మ పరిశీలన మొనరించి ఈ కృతిపై సింహావలోకన వ్యాసమువ్రాసి పంపించిరి. నా కృతిపై వారు చూపిన శ్రద్ధాభిమానములకు, సౌమనస్యమునకు వారికి నా ప్రణతి శత మర్పించుచున్నాను.

ఈ తులసీమానస కావ్యమునుగూర్చి ఆంగ్ల దినపత్రిక ఇండియన్ ఎక్స్‌ప్రెస్ వారు సహృదయతతో ఒక రెవ్యూ ప్రచురించినారు. వారిసౌజన్యమునకు వారికి నా ధన్యవాదములు తెలుపుకొనుచున్నాను.

గ్రంథ ముద్రణము, బ్లాకుల ప్రింటింగు మున్నగు అన్నివిషయములలోను ప్రత్యేక శ్రద్ధతీసికొని ఈ సంపుటమును ముచ్చటగా ముద్రించి యిచ్చిన విజయశ్రీ ప్రింటింగ్ వర్క్స్. రాజమండ్రి వారికి నా అభినందనలు, శుభాకాంక్షలు.

మా ప్రియసోదరుడు, వాల్మీకీయ రామాయణ సుందరకాండ సుబోధినీ వ్యాఖ్యాకృత, సాహిత్య విద్యాప్రవీణ శ్రీ మైలవరపు సుబ్రహ్మణ్యము ఇట్టి పవిత్ర వాఙ్మయసేవ తన కత్యంత ప్రియమైనదనుచు ఈ కృతి వ్రాతప్రతిని సావధానముగ పరిశీలించి ముద్రణార్హమగురూపమిచ్చి ప్రెస్సువారిని తఱచు కలిసికొని ముద్రణ విషయమున సలహా సంప్రతింపుల నందించుచు నాకు సర్వవిధముల తోడ్ప

ఈ సందర్భములో మన బంధుజనానందమును కూడ ఇందుపొందుపరచుట నా ధర్మమనుచు ఈ కృతినిగూర్చి ప్రశంసా పద్యములనుచేర్చి ఈ కావ్యముపై శ్రద్ధచూపిన మా సోదరునకు సాదరాభినందనములు.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

చివరగా- ఈ కృతి ప్రచురణము తలపెట్టినది మొదలు పరిశుద్ధమైన వ్రాతప్రతిని సిద్ధముచేయుట, ముద్రణమునకు వలసిన వివిధ సామగ్రిని సమకూర్చుట, పెద్దలనుండి అభిప్రాయములను సేకరించుట మున్నగు విషయములందు నాకు తోడుగనుండి ఈ కృతిసౌష్ఠవమునకు కృషిసలిపిన మా చిరంజీవి రామమూర్తి సహకారము నిట పేర్కొనుచు వానికి పెద్దలందరటి ప్రేమపూర్వ కాశీస్సులు లభించుగాక! అని వాని నాశీర్వదించుచున్నాను.

ఎందఱో గురుపీఠాధిపు
లెందఱో పండిత కవీంద్రు లెందఱో విద్యా
మందిరు, లగ్గిపంగ నుడి
కందఱు నందరు, కృతజ్ఞతాంజలి నొదుస్.
ఎందఱో తులసీ మానస
సుందరకావ్యావగాహ శోభిత చిత్తుల్
ఎందఱో మహానుభావుల
నందఱఁగొలుతున్ గృతజ్ఞతాయుత మతినై.

ఎందఱోవాల్మీకాంశజు లెంకెందఱో వ్యాసపరావతారు లిం
కెందఱో వాఙ్మయాంబర రవీందు నిభాభు లభిజ్ఞు లెందఱో
అందఱిలోన రామ పరమాత్ముఁడు ప్రేరకుఁడై వెలార్చె నీ
చందపు మేలిపల్కులిటు, సర్వులఁ గొల్చెద రామభావనన్॥

ఇట్లు
సుధీవిధేయుఁడు
ఆంధ్రీకర్త : మైలవరపు సూర్యనారాయణమూర్తి

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

శ్రీమదాంధ్ర
తులసీరామాయణము
అరణ్యకాండము

:— మంగళాచరణము :—

శా. శ్రీరామక్షితిపప్రియున్ ఘనతమోజీమూతవాతూలునిన్
వైరాగ్యాబ్జతమిస్రవహున్ బటుతమోధ్వాంతాపహున్ దాపహున్
భూరిజ్ఞానపయోధిహర్షవిలసత్పూర్ణేందు నానందుఁ బ
ల్మాఱున్ మ్రొక్కి నుతింతు ధర్మతరుమూలంబౌ శివున్ శంకరున్. 1

శా. నీలాంభోదరమేచకాంగరుచిఁ దూణీరోల్లసన్మధ్యమున్
నాళీకాయతనేత్రు సుందరధను ర్నారాచపాణిన్ గన
చ్చేలాంచత్తనుఁ జిత్తమోహను జటాశీర్షున్ ససీతానుజున్
వాలాయంబగు బత్తిఁ గొల్తుఁ బ[illegible]గున్ రామాభిరామున హరిన్. 2

క. విను గౌరి! రామగుణములు
ఘనగూఢము లందు నెఱుక గల్గిన విద్వ
న్మునిజనులు విరక్తిని గొన
నవయము హరివిముఖులగుదు రజ్ఞులు మఱియున్. 3

క. ఒప్పఁగ మున్నే యథామతి
జెప్పితి భరతానురక్తి స్నేహవిధము నిం

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

కిప్పుడు విను మవ్వాలి గా
మప్ప మహాద్భుతచరిత్ర లతిపావనముల్॥ 4

—: జయంతుని పరాభవము :—

చ. ఒకపరి రామచంద్రుఁడు వనోర్వి సుమంబులనేఱి తెచ్చి మా
లిక విరచించి సీతమెడ లీల ధరింపఁగఁ జేసి యిష్ట కౌ
తుకమున నున్నవేళఁ బలుతుంటరి యింద్రసుతుండెదం, బిపీ
లిక జలరాశిలోఁతుఁ గన లిప్స యొనర్చిన పోల్కి నాకకుత్
స్థకులు బలంబు గన్గొను మతంబున, వాయసరూపధారియై. 5

మ. చని సీతావనితాంఘ్రిపైఁ బొడిచి తీక్ష్ణంబాగతిం బాఱఁ జ
య్యన రామప్రభుఁ డాలిపాదముననే త్రై పాఱు పెన్నెత్తుటిం
గని పల్గాకి యిదంత మంత శరమొక్కండేసి మంత్రించి, య
య్యనుకంపానిధినే యెదిర్చి తనమాయం జూపె వాఁ డక్కటా! 6

క. అక్కటికమ్ముల కిమ్మై
దిక్కై దెసలేనివారి దెస నలుదిక్కుల్
మక్కువఁ గను కాకుత్స్థున
యక్కట వంచించె నాతఁ డవగుణుఁ డగుచున్. 7

ఉ. ఆరఘురాట్ప్రయుక్తశర మమ్మయి వెన్కొనిరాన్ జయంతుఁడున్
బాఱివిహాయ సాకృతిని బాసి విహాయసవీథిఁ దండ్రికిం
జేరువఁబడ్డ రామరిపుఁ జేకొని కావఁగనోపఁడాతఁడున్,
ధారుణి రామవైరులకుఁ ద్రాత యొకండుఁ గలాఁడె యెవ్వఁడున్. 8

మ. మును దుర్వాసుఁడు చక్రభీతిమెయిఁ దా ముల్లోకముల్ దిర్గి యెం
దును దిక్కేమియులే కతం డనదయై దుఃఖావిలుండై నిరా
శను దిగ్గెను శరణార్థియై విధిహరస్థానంబులన్, గాని ర
మ్మని కూర్చుండు మనం డొకం డతని నెం దా రామవిద్రోహినిన్. 9

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

శా. రామద్రోహికి లోకమందు శమనప్రాయుండగుం దండ్రి యెం
దేమైఁ దల్లి యె ఘోరమృత్యువగుఁ దోడే మాత్సర్యై మూఁడుఁజూ
ఆమిన్నేఱగు ఘోరవైతరణి చేదౌఁజుమ్మి పీయూషమున్
రామద్రోహికి వేయునేల యనలప్రాయంబులౌ లోకముల్. 10

క. అపన్నుఁ డాజయంతుం
డోపినగతిఁ బాఱుకొలఁది నొగి నా శరమున్
వీపంటి వచ్చె నెవ్వాఁ
డోపును రామాశుగాగ్ని నోర్చ మనంగన్. 11

చ. గరుడుని వాతఁబడ్డ యురగంబయినన్ మనవచ్చుఁ గాక; దా
శరథిశరంబు తాఁకిఁ బడి శక్యమె కో యుసురూని నిల్వఁ? నా
కరణి వ్యథాకులుండయి రొమగర్చుచుఁ బాఱు సురేంద్రసూనునిన్
సురముని నారదుండు దయఁజూచె, దయాళురుగారె సాధువుల్. 12

శా. రామప్రాభవవైభవంబులను దూరంబంద కొండాడి న
న్నోమునుం డంచుఁ బదంబులంబడు మటం చోదార్చి బోధించి సూ
త్రామున్ రాముని పాలికంపె ముని, యాతండున్ భయగ్రస్తుఁడై
రామాగ్రంబున కేగి సాగిలిపడెన్ బ్రార్థించెఁ దా నిమ్మెయిన్. 13

ఉ. దేవ! మహానుభావ! భవదీయబలప్రభుతామహత్త్వముల్
కావరమూని భావమునఁ గన్గొననేరక యొగ్గుసేసితిం
గావుము తత్ఫలంబొదవెఁ గాళులఁ బట్టితిఁ గాతరుండ నం
చీ విధి వేఁడ వాని విభుఁ డేకవిలోకనుఁ జేసి పొమ్మనెన్. 14

క. నేరమి నే చేసిన నా
నేరంబు వదాన్యమైన నేరిమిఁ గరుణా
వారినిధి విడిచె నాహా!
భూరికృపాధాము రాముఁ బోలునె యెవఁడేన్. 1

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ఉ. వీనుల విందొనర్చెడు పవిత్రచరిత్రము లెన్నొ చూపు చి
ట్లానగమందు నుండి యరుణాన్వయదీపకుఁ డొక్కనాఁ డి దీ
నా నెల వెల్లవా రెఱిఁగినా రిఁక వచ్చుచుఁ బోవుచుండ్రయో
ధ్యానగరీనివాసు లని యాత్మఁ దలంచెను దత్స్థలిన్ విడన్. 16

—: సీతారామలక్ష్మణు లత్ర్యాశ్రమమున కేగుట :—

క. సీతాలక్ష్మణయుతుఁడై
యా తాపసవరుల సెలవుపంది చనఁగ సం
ప్రీతిని నత్ర్యాశ్రమమున
కాతఁడు నుప్పొంగి రాఘు వాగమమునకున్. 17

శా. మేనన్ బుల్కలు వార సంభ్రమము మిన్నందన్ వెసం బత్త్వోరా
నానందమ్మునఁ దమ్ముఁగూడి మునికిన్ సాష్టాంగదండంబు సీ
తానాథుం డొనరించె, నా తపసియుం దద్భ్రాతలం దీసి గా
ఢానందాశ్రులఁ గ్రుమ్మరించి జలకం బార్చెం దదంగంబుల. 18

ఉ. క్రుచ్చి కవుంగిలించి కనుఁగొంచును శ్యామలకోమలాంగుఁ బె
న్మెచ్చిక నేత్రపర్వముగ మన్నన నాశ్రమభూమి కంతఁ దో
డ్తెచ్చి యొనర్చె యర్చలఁ గడిందిగఁ గందఫలంబు లిచ్చకున్
వచ్చిన విచ్చి యిష్టవచనమ్ముల హృష్టులఁ జేసె వారలన్. 19

తే. ఆసనాసీన విభుని ముఖాబ్జ మంతఁ
గనులనిండుగఁ గాంచుచు మునివరుండు
మస్తకన్యస్త హస్తుఁడై ప్రస్తుతించెఁ
బరమ సమ్మోదమెసఁగ సద్భక్తియుక్తి. 20

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

—: అత్రికృత శ్రీరామస్తుతి :—

(గోస్వామి తులసీదాసు సంస్కృతరచన)

శ్లో॥ నమామి భక్తవత్సలం కృపాళుశీల కోమలం 1
భజామి తే పదాంబుజం అకామినాం స్వధామదమ్,
నికామ శ్యామసుందరం భవాంబునాథ మందరం
ప్రఫుల్లకంజలోచనం మదాదిజాత మోచనమ్॥

ప్రలంబబాహు విక్రమం ప్రభోఽ ప్రమేయవైభవం 2
నిషంగచాప సాయకం ధరం త్రిలోకనాయకమ్।
దినేశవంశమండనం మహేశచాపఖండనం
మునీంద్ర బృంద రంజనం పురారిబృంద భంజనమ్॥

మనోజవైరి వందితం అజాదిదేవ సేవితం 3
విశుద్ధబోధ విగ్రహం సమస్త దూషణాపహమ్।
నమామి ఇందిరాపతిం సుఖాకరం సతాంగతిం
భజే సశక్తి సానుజం శచీపతి ప్రియానుజమ్॥

త్వదంఘ్రిమూల సేవయా భజంతి హీనమత్సరాః 4
పతంతి నో భవార్ణవే వితర్కవీచిసంకులే
వివిక్త వాసినస్సదా భజంతి ముక్తయే ముదా
నిరస్యఇంద్రియాదికం ప్రయాంతి తే గతిం స్వకామ్॥

త్వామేక మద్భుతం ప్రభుం నిరీహ మీశ్వరం విభుం 5
జగద్గురుం చ శాశ్వతం తురీయమేవ కేవలమ్॥
భజామి భావవల్లభం కుయోగినాం సుదుర్లభం
స్వభక్త కల్పపాదపం సమస్త సేవ్య మవ్యయమ్॥

అనూపరూప భూపతిం నతోఽహముర్విజాపతిం 6
ప్రసీద మే నమామి తే పదాబ్జభక్తి దేహి మే

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

పఠంతి యేస్తవం ఇదం నరాదరేణ తే పదం
వ్రజంతి నాత్రసంశయ స్త్వదీయభావసంయుతమ్.

★ ★ ★

ప్రమాణీవృత్తము :

అజాదిదేవవందితాంబుజాత కోమలాంఘ్రి నం
బుజాతలోచనున్ మదాద్యజేయ శత్రుమోచనున్
భజించెదన్ బదాంబుజం బజాండకోటినాథు న
య్యజాన్వవాయమండనున్ గజారిచాపఖండనున్. 21

ప్రమాణీవృత్తము :

అవక్రబాహు విక్రమున్ సువిక్రమున్ త్రివిక్రమున్
వివిక్తసేవ్యునిన్ నిరీప్సు విజ్ఞసత్పదప్రదున్
శివాస్పదున్ సుఖాస్పదున్ భవాపదామయాపహున్
భవాబ్ధినిర్నిమగ్న వారివాహినీపదున్ మదిన్. 22

సుగంధివృత్తము :

ఇందిరాపతిం గృపామతిన్ మునీంద్రచిత్తమందిరున్
వందితామరేంద్రునిన్ భవాంబునాథ మందరున్ సదిం
దిందిరారవిందసుందరేందు దివ్యసన్నుతాంగు సం
క్రందనప్రియానుజున్ భజింతుఁగాంచి సప్రియానుజున్. 23

మత్తకోకిల -

ఇచ్చ మచ్చున నైన మచ్చర మింతలేక త్వదంఘ్రులన్
నిచ్చలున్ భజియించుచోఁ బడనేర రిందు భవాబ్ధిలో
నిచ్చముక్తికి నేకతంబున కేగి నిన్ భజియింపఁ, బోఁ
బుచ్చియింద్రియ సౌఖ్యముల్, గనబోదురయ్య భవద్గతిన్. 24

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ప్రమాణీవృత్తము :

సుభక్తకల్పభూరుహా! విభూ! నిరీహా! భావవ
ల్లభా! కుయోగి దుర్లభా! ప్రభూ! ప్రభాకరాన్వయ
ప్రభాకరా! శుభాకరా! ప్రభాకరాభ! కొల్తు నిన్
విభూ! మహాద్భుతుండవౌ విభుండ వీవొకండవే. 25

ప్రమాణీవృత్తము :

భజించెదన్ భవత్పదాంబుజానురక్తి నాకొసంగు భూ
మిజాపతీ! జగత్పతీ యజస్రమున్ భవత్పదాం
బుజానురక్తియుక్తులై ప్రజల్ ప్రమాదరంబునన్
భజించి యాస్తవంబొగిన్ భజింత్రు త్వత్పదంబెదన్. 26

మత్తకోకిలావృత్తము :

అనుచు నీగతి సన్నుతించి వరాంగ మించుక వంచి య
మ్మునిపగుండు నుతించెఁ గైగవమోడ్చి క్రమ్మఱ నిట్టులో
జనకజాపతి! నీపదంబుల జన్మజన్మములందు నా
కొసరుతన్ నెన రా చకోరక కోషధీశునియందటున్. 27

మ. సుఖకందంబులు నీపదంబు లెద నెచ్చోఁ బాయకుండన్ ననున్
నిఖిలాత్మా! కృపచేయుమన్న మదిఁ దస్వాంజెందె నాజానకీ
సఖుఁడాయత్రికృతస్తవంబునకుఁ బల్ చందాల నాపై జగ
త్సుఖసంధాత్రి, జగత్పవిత్రియగు తద్భూపుత్రి యత్రిప్రియన్. 28

క. కనసేగి పదములంటిన
ఘనవినయ వినీత సీతఁగని ముదమున స
య్యనసూయ కలసె నామెను
గగనాని నిశ శశిని గనెడుకై రవిశ్రీయన్ 29

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

మ. మచ్చికఁ జేరఁదీసి మునిమానిని దీవనలిచ్చి సీతకుం
దెచ్చిధరింప నిచ్చె వరదివ్యసుశీల విభూషణాదులన్
నిచ్చలుఁ గ్రొత్తమాయవఁట నిర్మలమౌ నఁట యవ్వియున్నచో
నచ్చొటు డాయవంట గరుడాగ్రమునన్ ఫణులట్టు లాపదల్. 30

—: అనసూయ సీతకు సతీమహాత్త్వముఁ దెల్పుట :—

తే. దివ్యసువిచిత్ర వసనముల్ దెచ్చికట్టఁ
బెట్టి యాయమ యానేలపట్టిఁ గాంచి
కూర్మిదళుకొత్త మధురోక్తి కొనలుసాగ
శస్త్రగతి సతీధర్మ ప్రశంసఁ జేసి. 31

క. మాతాపితృ సోదర సం
ప్రీతులు విను సీత పతికి మితసుఖదాతల్
త్రాతయు నమేయ సుఖసం
ధాతయునై పతియ పరఁగు నాతికి జగతిన్. 32

ఉ. అట్టిపతిన్ భజింప దధమాధమ మెవ్వతె యద్ది గాసిలుం
గట్టిడియామ్యయాతనలఁ గాంతుఁడిలన్ బధిరాంధుఁడైన వాఁ
డట్టి కురూపిగాని ధనహీనుఁడు వృద్ధుఁడుగాని సంపదన్
జెట్టయుకాని తాఁ బరిహాసించి భజింపమి కూడ దింతికిన్. 33

క. పరికింపంబడు నిడుమల
నుఱిదియు ధర్మంబు మిత్రుఁ డువిదయు నాల్గున్,
వరుఁడెంత ప్రాలుమాలినఁ
బరిభవ మొనరింపఁ గాదు వరమానినికిన్. 34

క. పతివాక్తనుశుద్ధిగ స
మ్మతిఁ బతి చరణానురక్తి మన్నించునెస

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

వ్రతమును నోమును నేమముఁ
బతిదేవతకంటెఁ గలదె పరమార్థ మిఁకన్. 35

ఉ. బిత్తరి! చిత్తముంచి విను, వేదపురాణసుధీజనోక్త మా
నుత్తమమధ్య మాధమలఘూక్తిని నాల్గుతెఱంగు లౌ సతీ
వృత్త ములేర్పడంగ వినుపింతును సాధ్వులవృత్త మియ్యదే
వృత్తిఁ దలంచినన్ వినఁ దరింతురు సంసృతిసాగరం బిలన్. 36

మ. కలనేనిం బతిమించు నన్యపురుషుం గన్గోదు చు మ్మోత్తమా
బల మధ్యస్థ కనుంగొనుం బితృసుతా ప్త భ్రాతల ట్లన్యులం
గులమర్యాదకు జంకి యింట నణఁగుం గ్రూరాత్మ యిల్లాలుగా
నిలుతుల్ కేవల భర్తృభీతినధమల్ నిచ్చల్ తలఁన్ వేచుచున్. 37

మ. పతి వంచించి తలంచి యన్యపురుషున్ వాంఛించు నాకూళ తా
శత కల్పంబుల దన్క నారకనివాసక్లేశముల్ గుడ్చు దు
ర్గతిపాలౌఁ బలుబాములందు క్షణసౌఖ్యం బాత్మ నాసించి ప
ల్వెతలంగూలఁగనోర్చ్వన ట్టిచెలిఁబోల్కిన్ జేయునే మెవ్వ తేన్?. 38

క. బడలికయులేక పడయును
బడతి సుగతి పతి భజించి పావనమతియై
చెడుదురు పతికెదురాడిన
చెడిపలు సౌభాగ్యమోడి పిన్నటనాడే. 39

క॥ సహజాపావనియైనను
మహితగతిం గాంచు మహిళ మగనిం గొలువన్
మహిఁబుట్టదె బృంద సతీ
మహిమ హరిప్రియ తులసిగ మన్నింప జనుల్. 40

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తే॥ వినుము సీతమ్మ! తొలినిన్నె పేరుకొనుచు
దాల్తు రింతులు పతిదేవతావ్రతమ్ము
దెలిపి తిటు లోకమును మేలుకొలుపఁ గాని
యమ్మ! రాముఁడు నీప్రాణమాఁగదమ్మ! 41

చ॥ అన విని జానకీసతి మహాముదమంది తదంచితాంఘ్రులన్
వినమిత శీర్షయై మొఱఁగెఁ బ్రేముడి నమ్మెయి రామదేవుఁడున్
"బనిచెదరేని మమ్ముఁ జనువారమయా! యెటకేని మఱొక్కచో
ననుమతినిండు నిండుమది నక్కటికం గనుచుండుఁ డెప్పుడున్. 42

చ॥ అనుచరులంచు మమ్మెఱిఁగి యర్మిలిఁ దప్పకుఁడయ్య! మాపయిన్
మునివర!" యంచు నత్రిమునిముఖ్యుని వేఁడిన నాతఁ డానుడుల్
విని యిటులాడె "దేవ! యరవిందభవాభవముఖ్యులౌ సురల్
సనక సనందనాది మునిచంద్రులు నే భవదీయ సత్కృపన్. 43

చ॥ వలచెడివారొ యట్టి శ్రితబంధు, వశామి మనఃప్రియుండవౌ
నలఘుఁడ విట్టు లాడితి రహస్యమెఱింగితి నీయదిందునం
గొలువఁగ నేను నిన్నె పెఱకొల్వులు మాని యనన్యసామ్యుఁడౌ
దల ననితఃపరాధికుఁడ వయ్య! త్వదాదర మింత యొప్పదే. 44

మ॥ చను మం చెట్లనువాఁడ నీవసెపు మోసర్వాంతరాత్మా! ప్రభూ!
యని కన్గోనల సీరు గ్రమ్మ మెయి రోమాంచమ్ము నిండార న
మ్మునిమూర్ధన్యుఁడు, ధన్యుఁ డత్రి నయనమ్ముల్ రామవక్త్రాంబుజం
బున గీలొల్పి మునింగి ప్రేమరస సంపూర్ణాంబుధిం దద్దయున్. 45

ఉ॥ ఏ తప మాచరించితినొ యేమి జపించినవాఁడనో గుణా
తీతుని జ్ఞానవాగ్గతి మతిం గన దెల్లముగాని వాని నేఁ
డీతనిఁ గంటి నంచు నుతియించె నరుం డెవఁడే నహర్నిశం
బాతతభక్తి రామచరితాధ్యయనం బొనరించువాఁ డెదన్. 46

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ జపతపముల యోగంబుల
నుపమింపఁగరాని భక్తినొందు నెవండే
నపహృత కలికలుష కరుల్
స్థపతి యశం బిద్ది విన్నఁ దత్కృప కిరవౌన్. 47

తే॥ జపతపంబులు యోగముల్ జన్నములును
సాగనేరవు కలిని దుష్కాల మగుట
సర్వమును రోసి రాముఁడె సర్వమనుచు
నమ్మి భజియించువాఁడె పో నయవిదుండు॥ 48

తే॥ మునిని వినుతించి వరమిచ్చి వినమితోత్త
మాంగుఁడై యా చరాచరాధ్యక్షుఁ డరిగె
వెంట నను జావనిజలురాన్ వేల్పుగములు
పువులు గురియఁగ జయజయారవము లెసఁగ॥

క॥ మునుముం దేగఁగ రాముఁడు
వెనుకన్ లక్ష్మణుఁడు మౌనివేషధరుండై
చన నడుమ నొప్పె జానకి
కన జీవపరాత్మ మధ్య గత మాయగతిన్॥

ఉ॥ నీడ యొనర్ప మబ్బుగమి నీలసరోరుహకోమలాంగుఁడే
జాడఁజరించు నయ్యెడల శైలసరిద్వన భూమి భాగముల్
జాడలు మిఱ్ఱుపల్లములజాడలుదెల్పి పథంబుఁజూప నీ
పోఁడిమి నిట్టు లేగెను బ్రభుం డనుజావనిజాసమేతుఁడై॥

చ॥ చని చని తోఁకవనొక్కయెడఁ జాపుతరంబగు తాపసాశ్రమం
బును నమరాలయాధిక సముజ్జ్వలమున్ మునికల్పితాశ్రమశో
భనము లసత్ప్రసూనవన భాసురముం గమలాకరాంచితం
బును నగుదాని గాంచి మునిముఖ్యులు గొల్వఁగ నిల్చె నచ్చటన్॥

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ఉ॥ అంతఁ బ్రసన్న చిత్తముల నత్తపసుల్ వెనుబత్తి జానకీ
కాంతున కాసనం బొసఁగి గారవమార భజించి విందు గా
వింతురు కందమూలములఁబెట్టి యవెల్ల భుజించి యాతఁడుం
గాంతను గూడి వారివగు కాంక్ష లెఱింగి యిడెన్ వరంబులన్॥53

ఉ॥ వేగినతోడ నంత రఘువీరుఁడు నాముసు లెల్ల వారికిన్
జాగిలిమ్రొక్కి దీవనలు సల్పఁగ నాయగజా గజాస్యులన్
నాగధరున్ స్మరించి పయినంబయి త్రోవ వనుల్ గిరుల్ దరుల్
వాఁగుల వజ్రులం గడచివచ్చెఁ బ్రియానుజు లంటి వెంటరాన్॥54

—: విరాధ వధ :—

క॥ చని చని ముందటఁ గాంచెను
జన సంబాధుని నసాధు సాధునిరోధున్
అనిశ క్రోధున్ సత్క
ర్మనిరోధున్ మునిజనాపరాధు విరాధున్॥ 55

ఉ॥ కాలకరాళరూపమున గాంద్రు మటంచును బొబ్బరించుచుం
గాలభుజంగ పట్టు పసిగట్టి వెసం బఱతెంచి క్రూరిఁడ
న్నేలకొమారితం గొనిచనెన్ సురకిన్నరసిద్ధకోటి గ
గ్గోలు పడన్ విమాతచెడుగుం దలపోసి తలంక రాముఁడున్॥ 56

సీ॥ కైకమ్మ చెయిదంబు లేకడకుందెచ్చె మనలఁ గన్గొంటివే యనుజ! యనుచు
వాపోవు నన్న నాశ్వాసించి శ్రీతమ్ముఁడం
దలఁగెత్తి యసురా నైదమ్ము లేసి
చీకాకువఱచిన సీత నందున డించి
ధారాసి శూలమ్ము చేకొనివెసఁ

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

గాలదండము గొన్న కాలుని పోలికఁ
బఱతెంచిరా మృగ పక్షికులము

తే॥ లాఁకులము సెందఁ గాకుత్స్థుఁ డంత లేచి
బిరబిరం గేల విల్లూని పేర్చునలుకఁ
గఱకుటమ్ముల శూలమ్ము నఱికి మేను
దునిమి తూటాడెఁ బల్వాఁడి తూపు లేసి॥

ఉ॥ పిమ్మట వాఁడితూ పొకటి బిట్టుగ నమ్మనుజాశి యొమ్మునం
బమ్మిన యల్కనేయ ధరపైఁబడి వాఁడును బొబ్బవెట్టు చిం
కెమ్మెయిఁ బోఁగలాగు నిలుఁడీ యిదె మ్రింగితి నంచుఁ బైఁబడెం
గ్రమ్మనఁ గొండవోలె సురకాండము బెగ్గిలి కూయివెట్టఁగన్॥

తే॥ నూఱుగాడ్పుల పెట్టుగ భూరితేజుఁ
డసుర పఱతెంచుచో మ్రాఁకు లవనిఁ గూలె
ఱాలు నదరెను బెదరొంది ప్రాణికోటి
పఱచెనది కాంచి జానకీపతియు నలిగి॥ 59

క॥ అటుపైఁబడు రక్కసుపయిఁ
బటు నిశితశరమ్ము లేడు వఱపి పొకార్చెన్,
దుట్టిలోన రూప మందొ
క్కటివెలువడి మ్రోలనిలువఁ గనికర మొదవన్॥ 60

క॥ నిజధామ మొసఁగి వానికి
నజకులుఁడవ్వాని యస్థులవనిం బాఁతెన్
విజయధ్వని సేసె సురవ్రజ
మవనిజ చనియలముఁ గొనియెఁ బ్రభుపదములకున్॥ 61

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

-: సీతారామలక్ష్మణులు శరభంగాశ్రమమున కేగుట :-

ఉ॥ ఇవ్విధి నవ్విరాధు వధియించి రఘూద్వహుఁడంతఁ దమ్ముఁడున్
జవ్వని వెంటరా నటుచనన్ శరభంగమహర్షి పాలికిన్
నివ్వెఱఁ దన్ముఖాబ్జమున నేత్రమధువ్రతపాళిఁ జొన్పి వా
క్రొవ్వాకె తన్మరందమును గ్రోలెడు నమ్ముని యెంతధన్యుఁడో! 62

క॥ శరభంగుండని యిటు దా
శరధి దయాశరధిఁ గాంచి శరణు శరణోహో
శరణాగతామరాళీ!
హరహృన్మాన సమ రాళ! యవధారు విభూ! 63

చ॥ ఒకపరి బ్రహ్మఁ గాంచఁ జనుచుండఁగ వింటిని రాముఁడీ వనో
ర్వికి జనుదెంచు నంచు నది విన్నది గోలెను రేపుమాపు వే
చుక పథమం దిటుల్ నిలిచి చూచితి ని న్నిపుడో ప్రభూత్తమా!
యిఁక మదిచల్లనయ్యె గతిహీనునిపైఁ గృపసేసి తేఁతయున్. 64

తే॥ సాధనవిహీను దీనుఁ జనవు సేసి
నెఱపుకొంటివి ప్రతిన నాకొఱకు నద్ది
మెందుగాదయ్య! సీలోనమేను దొరగి
లీన మాదన్క నిలుము నాలోన దేవ! 65

మ॥ అనుచున్ వేఁడుచుఁ దానొనర్చిన తపస్స్వాధ్యాయ యోగక్రియా
ధనమెల్లన్ దధీనమున్ సలిపి సద్భక్తిం బ్రతింగోరి యం
దునఁ జిత్యన్ శరభంగమౌని నిలిచెన్ దూరీకృతాసంగుఁడై
మనమందుంచి సితేతరాబ్జతను భాసూభ్రాతృసంయుక్తునిన్। 66

క॥ ఆ మౌని సగుణరూపుని
రాముని మదినిల్పి మేన్ దొఱఁగి యోగాగ్నిం

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

దా మును భక్తినివేఱుగఁ
గామించిన కతనఁ బ్రభుని గలియకె యంతన్॥ 67

శా॥ వైకుంఠంబున కేగె నద్దికని తద్భాగ్యంబు వేదంగులన్
వాక్రొంచున్ మునిముఖ్యులెల్లరు దయావారాశిఁ జేవెట్టి రా
కాకుత్స్థుండును వెంటరాఁ దపసివర్గంబచ్చోటున్ వీడి తా
నా కాంతారధరిత్రి నేఁగఁ జొచ్చెఁ జో నస్థ్యుత్కరంబుం గనెన్॥ 68

ఉ॥ కాంచి యిదేమి యం చడుగ క్ష్మాపతిమౌళికి మౌనులంద్రు క
న్గొంచున యగ్గదేలవిభు, కూటనిశాటులు మౌనికోటులన్
ద్రుంచి భుజించి యస్థులిటఁ బ్రోవిడిరన్న విభుండు జాలిఁ గ
న్నంచుల నీరు గ్రమ్మ భువి నాసురహీన మొనర్తునంచనెన్. 69

—: సుతీక్ష్ణ సందర్శనము :—

ఉ॥ ఇట్టుకృతప్రతిజ్ఞుఁడయి యేగి మునీశుల యాశ్రమంబులన్
మెట్టునెడన్ సుతీక్ష్ణుఁడను మేటితపస్వి యగస్త్యశిష్యుఁ డే
పట్టున లాఁతివేలుపుల బ్రాపెదనమ్మని చిత్తశుద్ధి చే
పట్టిన రామభక్తమణి వారటురా విని కౌతుకమ్మునన్. 70

క॥ పఱతెంచు చాతుగంబునఁ
బరగ వితర్కించు దీనబంధుఁడు రాముం
డరయు నెనాబోటి జడున్
బెఱిమను భటునట్టు కలిసి పినతమ్మునితోన్. 71

ఉ॥ నమ్మికయింతలేదతఁడు నన్నెన రొప్పఁ గనంగ, లేశమా
త్రమ్మును లేదు నెమ్మది విరాగము విజ్ఞత సాధుసాహచ
ర్యమ్మును భక్తిభావము సమాహితచిత్తముఁగాని. రాఘవుం
డెమ్మెయిఁ దన్నెనమ్మినరు లెవ్వరో వారికె కూర్మిచుట్టమౌ 72

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

మ॥ ప్రియుఁడౌ నెవ్వని కెన్నఁడే నొకటఁ దన్ జేరఁ గన్న మాత్రాన దు
ర్ణయుఁడైనన్ జనుఁ, డట్టివేల్పుఁ గనులారన్ డెందముప్పొంగ నె
మ్మెయి రోమాంచము గూరఁ గన్గొనుడు నెమ్మిన్, యోగులేపాదప
ద్మయుగంబున్ భజియించి క్రమ్మఱిలరీ మాయామయాంభోధికిన్. 73

తే॥ అట్టి దినమణి కులమణి నర్థిఁ గొలిచి
సౌఖ్యమును గాంత్రు ప్రేమకు సాటియైన
లాఁతికొలు వింక లేదని ప్రీతి మును లొ
నర్తు రనయంబుఁ బ్రభుగుణకీర్తనంబు. 74

క॥ లోచనఫల మొదవఁగ భవ
మోచను వదనంబుఁ గాంతు ముదమున ననుచున్
వాచామగోచరస్థితి
నా చతురుఁడు ప్రేమమగ్నుఁడయి మైమఱచెన్. 75

శా॥ ఏడం బోవుదు జాడఁ దప్పి మది, నే నెవ్వాఁడ నెవ్వాఁడ కీ
జాడం బోవుదు దిగ్భ్రమంబుఁ గొనినా జ్ఞానంబు లేకింత వె
న్నాడున్ ముందున కేగు నొక్కపరి నున్మత్తుం బలెం దాండవం
బాడుం బాడు నొకప్పు డా ప్రభువి బ్రహ్మానందసమ్మగ్నుఁడై. 76

తే॥ అవిరళ ప్రేమ భక్తిమగ్నాత్ముఁడైన
యమ్మునిం గాంచి యొకభూరుహమ్ము వెనుక
నడఁగి రాఘవుఁ డంతంతఁ గడలు సాగు
ప్రీతిఁ దిలకించి పులకించి వెలసె మదిని. 77

మ॥ భవనాశంకరుఁ డాశుభంకరుఁ డటుల్ భావంబునం గుంభసం
భవశిష్యాగ్రణి కబ్బఁ గంటకఫల భ్రాంతిన్ గగుర్పార మేన్
భువిఁ గూర్చుండఁబడంగ నాతఁ డటు కన్గొంచున్ స్వభక్తస్థితిన్
సవిధాభ్యాగతుఁడై త్రిశితార్తిహరుఁడై శ్రీవ్యాకుప్రభూత్తంసుఁడున్ 78

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ లెమ్మా! మునికుల తిలకా!
యెమ్మెయి మన్త్రాత్మణసముఁడ వీవేచుమిమ్మా
నమ్ము మనిమేలు కొల్పిన
నమ్మునియు సమాధిమగ్నుఁడై లేవనిచోన్. 79

ఉ॥ క్రమ్మఅభూపరూపముఁదొంరగిచతుర్భుజుఁడై కనంబడెన్
నెమ్మదినంత నమ్ముని మణిన్ విడినట్టి ఫణీంద్ర మట్టులా
త్రమ్మున లేచి మ్రోలఁగని రాముని శ్యామల కోమలాంగమున్
బమ్మన కూర్మి దండనతి, బాదములంబడి మొ్రక్కె వానికిన్. 80

చ॥ భుజములఁబట్టి యెత్తి రఘుపుంగవుఁ డమ్ముని నక్కుఁగూర్చినన్
విజిత తమాలహేమరుచిఁ బెంపు వహించిరి వారు దన్ముఖాం
బుజమును గాంచి చిత్తరువువోలె నిలంబడి నిర్విచేష్టుఁడై
గజిబిజిఁదక్కె యంత నెద గట్టిమొనర్చి సుతీక్ష్ణు మానియున్. 81

తే॥ ఆశ్రమమునకుఁ దోడ్తెచ్చి యర్చఁజేసి
బహువిధంబులఁ బ్రభు నిట్లు ప్రస్తుతించె
భూరి మహిము ని నీన్నిపేదబుద్ది తోడ
నెట్లు వర్ణించెదను దేవ! యినుని మ్రోల
జ్యోతిరింగణమేపాటి జోతిసేయు.

స్వాగతవృత్తము :-
శ్యామతామరస చారుశరీరున్
శ్యామలాంగ విలసన్ముని చీరున్
శామిత్రామిత రసాతలభారుం
బ్రేముడిం గొలుతు శ్రీరఘువీరున్ 83

దండకము :- శ్రీ జానకీ మానసాంభోద భృంగాయ
మానేక్షణా! ప్రత్యక్షహృన్మానసా శాంత చంచన్మరాళా! సురాళిస్తు

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తానంత సౌజన్య శీలాలవాలా। విలోలారుణాంభోజపత్రాయతా లోక! లోకైకసౌఖ్యాకరా! భీకరాకారరక్షోవిదూరా! విదూరీకృతానంత భూభార! భూభూరి భారావహక్రూర దేవారి బాధాపనోదా! అనాథైకనాథా! విరాధాది రక్షోవిరోధీ। భవాంభోధిసేతూ। కుభృద్వంశకేతూ! భవ త్సద్గుణగ్రామ మో రామ। ధర్మావలంబం, బపూర్వంబు నీరూపు నాచూడ్కికిన్ వేడ్కకున్ బ్రాపణీయంబె సర్వేంద్రియాతీతమౌ నిర్గుణంబౌ గుణాతీతమౌ నెందు నీకాపు నీచూపు నీపాల్పు నీపోల్పు నాపై కటాక్షింపవే! దేవ! ముల్లోకముల్ గ్రమ్మ నీవెల్లయుల్లమ్ములన్ నిండియున్నన్, వరం బిమ్ము నిన్నమ్మియున్నట్టి నాయుల్లమందెల్లవేళన్ మనోవల్లభన్ దమ్మునింగూడి యుండంగ, దేవా! నిను గొంద ఱాత్మన్ గుణోపేతుఁడంచున్ గుణాపేతుఁడంచున్ మఱిం గొందఱుం గొల్తురిపో నా కదేలయ్య! నా నెమ్మదిన్ మాత్ర మంభోజనేత్రుండవై రాజవేషంబునన్ గేల విల్లమ్ములం బూని లేనవ్వు చెన్నారు చిన్నారి మోమొప్పఁగా నిల్వు నా నెమ్మనబిమ్ము గావించి రామా, సుఖాంభోధివౌ దీవు, జీవుండు లోకాన మాయావశుండై సుఖోన్మత్తుఁడౌనట్టు నీలోనలీనంబుగాఁగా ననున్ని చ్చలున్ సత్కృపం జూడవే! కూడ వేతోడునున్ నీదయుం బ్రాపునుంబోల్పునున్ దేవ! నీవే చుమీ! నీదు దాసానుదాసుండ, నానేరమున్ భారమున్ నీదెకా నెంచి నీభావమెన్నండు నన్ బాయకుండం బ్రసాదింపు. నీభక్తి భావింపకే సేమమాసించు పేరాసవాఁ డాసృగాలంబును బోలు ధూర్తుండు దేవాదిదేవా! అకామానుషంగీ! నిషంగీ! విభూ! భావనాతీత! యోనామ నిర్ధూత భక్తాఘసంఘాత! దేవా! కృపాపూర్ణధామా! పరంధామ! రాకాసుధాధామ ధామ! మహాధామ! ధామాన్వయాంభోధిసోమా! నమద్భక్తకల్పాగమా రామా। కామాది షడ్విద్విరామా! సురద్విడ్విరామా! త్రిలోకాభిరామా! మనోరామ!

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

సీతా మనఃకామ! కామాభిరామా! నమస్తే నమోరామ! రామాభి
రామా! నమస్తే నమస్తే నమః 84

మ॥ అని యిమ్మాడ్కి నుతించు నమ్మునిని సీతాధీశుఁడ క్కంటఁగాఁ
దనివారం దరిఁదీసి పల్కె ననుఁ బ్రీతస్వాంతుఁగా నెంచి యి
చ్చనెఱింగింపు మునర్తు నీదు నభిలాషం బన్నచో నాతఁ డి
ట్లనె నో దేవ! యెఱుంగ నింతకు వరం బర్థించి మున్నెన్నఁడున్॥85

క॥ సత్యాసత్యము లెఱుఁగను
నిత్యముగ వరంబులందు నీమది కెవి స
ద్భృత్యసుఖదాయకంబు ల
గత్యములనితోఁచు వానిఁగరుణ నొసఁగవే॥ 86

చ॥ అని తనపైని భారమిడు నంత రఘూద్వహుఁ డాతనిం గనుం
గొని పలికెన్ మునీంద్ర యొనఁగూడెడు నీకు నితాంతభక్తిజ్ఞా
న నయగుణాబ్ధి వొదువు ఘనం బగు నీదు విరాగ, మన్న న
మ్మునియనె నీయొసంగు వరముల్ గయికొంటిని దేవరా! యిఁకన్

ఉ॥ ఇంపున నాతలంచిన యభీష్టమునింపు ధనుర్ధరుండవై
సొంపు దలిర్చి జానకియు సోదరుఁడున్ వెనుగూడ నామనం
బింపు వహింప మింట శరదిందుని చందమునన్ వసింపు మో
యింపెసలార, నన్ను నెటు పొందెదుగాకని రామచంద్రుఁడున్॥

క॥ ఘటసంభవముని పాలికి,
నటు చన సమకట్టి ఘటితహస్తాంజలియై
యిటులనె ముని, తడవయ్యెం
గుటినిన్ దరిసించి గురుఁగుంభజమూనినిన్ 89

ఉ॥ నీవెనువెంట వత్తుఁ బ్రభు! నీపయి భాగమొకింత మోపకే
పావఁగ నావిరాగమదభంజనముల్ పదకంజముల్ ముదం

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

భావహీలం గనుంగొనుచు నన్న మునీశుని పల్కుపోడిమిన్
భావమునందు మెచ్చి యెలనవ్వలరారఁ గృపానిధానుఁడున్॥

— సీతారామలక్ష్మణులు అగస్త్యాశ్రమమున కేగుట —

చ॥ ఒడఁబడి వెంటరా ముని, సహోదరుఁడాలియు వెంటనంటిరాన్
నుడివి స్వభక్తిరీతి వెయినోళ్ల వచించుచు భక్తితత్త్వమున్
వెడలి ఘటోద్భవాశ్రమ పవిత్ర ధరిత్రిఁ గనుంగొనిం గడుం
గడు సొగసైనదాని గిరికాననశోభిత మైనదానినిన్॥

క॥ పోరాట మింత లేకయె
నీరాటవనాట కోటి నెమ్మిఁ జరించున్
మారాటము నారట మెద
నారయకె విహంగమములు హాయిం గూయున్॥

క॥ మునులు మహామహిములు దప
మొనరించుచునుండు ఖగమృగౌఘము నెమ్మిన్॥
బెనఁకువమాని చరింపఁగఁ
గనుగొనిరి ప్రశాంతమా నగస్త్యాశ్రమమున్॥ 93

ఉ॥ అంత సుతీక్ష్ణుఁ డొజ్జయగు నా ఘటసంభవమౌనిపాలికిన్
సంతస మార నేగి నుతిసల్పి గురూత్తమ! మీకు నిచ్చలు
త్యంతము భక్తిఁ గొల్చు నరుణాన్వయపావనుఁ డేగుదెంచెఁ జం
డింతియుఁ దమ్ముఁడుం గొలువ నివ్వనభూమికి నంచుఁ బల్కెనన్॥

మ॥ జగదాధారులు కోసలేశసుతు లాచందంబునన్ రా వినన్
భగవంతుంగను కౌతుకమ్మున వెసం బర్వెత్తి వచ్చెన్ సుతీ
క్ష్ణగురుం డంతట బాష్పవారి కనుగొనల్ గ్రమ్మ నాభ్రాతలున్
మొగియన్ మూర్ధము మౌనిపాదముల నామోదంబునన్ వ్రాలఁ
గన్॥ 95

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ఉ॥ మక్కువ మిక్కిలింప మునిమాన్యుఁడు నాదరమేదురంబుగా
నక్కునఁ గూర్చి వారి శుభమారసి యున్నతపీఠి నుంచి యా
చక్కని జక్కనయ్య నుపచర్యలఁ దన్పెను నన్నుఁ బోలు నే
యొక్కఁడు భాగ్యభాజనుల నుర్వి నటంచుఁ దలంచి యుబ్బుచున్

ఉ॥ తక్కఁగలట్టి మౌనులును దన్నికటస్థులు నుల్లసిల్లి రా
చక్కని సౌఖ్యకందు రఘుచంద్రుఁ గనుంగొని, వారి రాముఁడా
దిక్కు మొగంబువెట్టి కనఁ దీరుఁ గనంగఁ జకోరరాజి పెం
పెక్కఁగ బారునట్టి శరదిందుఁ గనుంగొనుచంద మేర్పడెన్ ॥ 97

ఆ॥ పరుసవేదిఁ బడసి పరమదరిద్రుండు
స్వాతిజలముఁ బడసి చాతకమును
సజలభూమిఁ జేరి ఝషము పొంగెడునట్లు
రాముఁ గాంచి మౌని ప్రమద మందె ॥ 98

ఉ॥ పిమ్మట నారఘూత్తముఁడు పేర్మినెరంగి యగస్త్యమౌని కి
ట్లిమ్మెయిఁ బల్కె మౌనివర ! యీవ యెఱుంగుదు కాదె కానకే
నిమ్మెయి నేఁగుదెంచు కత మిప్పుడు నీకడ డాఁపనేల నా
కమ్మనుజాశికోటిఁ దునుమాడఁగ మంత్ర మదేమొ తెల్పుఁడీ ॥ 99

క॥ మనఁబోరికి దేవర ! య
ద్దనుజులు హేమంతవేళఁ దామరస వనం
బును బోలె, ననఁగ విని య
మ్మునిమూర్ధన్యుండు నగవు మొగమున వెలుఁగన్ ॥ 100

ఉ॥ ఈవిధిఁ బల్కె నాకొలఁది యేమనుచుం దలపోసి కోరెదో
యీవిధి నీప్రభావ మొకయింత యెఱింగితిఁ దావకీన సే
వావిధినే విభూ ! విధిభవప్రముఖామరకోటి నెల్ల స్వే
చ్ఛావిధిఁ ద్రిప్పు మాయ కనుసన్న మెలంగి పదంబులంటునిన్ ॥ 101

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

చ॥ జగము లెఱుంగు నీ భ్రుకుటిచంద మమోఘ మటంచుమాయయీ
జగతి నుదుంబర బనెడుశాఖి నజాండఫలంబు లెన్నొ త్రే
ల్‌గను జరాచరంబులె ఫలంబుల జీవములై బహిఃప్రపం
చ గతి నెఱుంగకుండు ఫలసంచయభక్షక మాను గాలమే॥ 102

తే॥ అట్టికాలము నీభీతిఁ గట్టుడుటను
నిలుచు నట్టి లోకైకాధినేత వయ్యుఁ
బ్రాకృతుని వోలె నాతోడఁ బల్కెదిటులఁ
బెద్దసేయనో సీదాసుపేరు జగతి॥ 103

క॥ అవనిజతో ననుజునితో
నివసించి హృదంబుజమున నెమ్మనొసఁగుమీ
భవదంఘ్రి కమలరతియును
నవిరళ భక్తియు విరక్తి నల సద్బోధిన్॥

తే॥ సచ్చిదానందమయుఁడవు సర్వమయుఁడ
వవని నాద్యంతరహితుఁడ వయిన సాధు
జనుల కెద యథార్థజ్ఞానమున నెఱుంగఁ
బడుదు వట్టి నీరూప మేనెద భజింతు॥ 105

ఉ॥ పంచవటీ సమాఖ్య నొకపావనభూమి చెలంగుఁ బాఱు నా
యంచున గౌతమీనది యనారత మద్ది చతుర్యుగంబులం
దంచితసుప్రసిద్ధిఁ జెలువారెడు, నందు వసించి మించి భం
జించి మునీంద్రశాప్తము శుచింబొనరింపుము దండకాటవిన్॥ 106

క॥ దయచేసి దండకమునకు
దయచేసి యచోట నున్న తపసులపై నన్
దయచేసి నిలువు మచ్చట
దయానిధి! యన సెల వడిగి తత్తాపసులన్॥

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

— సీతారామలక్ష్మణులు దండకాటవివి ప్రవేశించుట —

ఉ॥ వీడ్కొని వేడ్కఁజేరె రఘువీరుఁడు పంచవటీ ప్రదేశమున్
జూడ్కికివేడ్కసేయఁగ బ్రసూనలతాతరురాజి యవ్వియున్
వేడ్కఁగొనెన్; రఘూత్తముప్రవేశమునం గలుషంబు లవ్వనిన్
వీడ్కొని పాఱె నందు రఘువీరు పదంబులు సోఁకినంతనే॥ 108

అ॥ అంత గృధ్రపతిని సంతసమ్మునఁ గూడి
ప్రీతి నెఱపి వాని వీడుకొనుచుఁ
గుటిని జక్కఁగట్టి గోదావరీ తట
మందు నిలిచి రిర్వు రతివతోడ॥ 109

శా॥ రాముం డవ్వని మెట్టునాఁడె మునివర్గంబుల్ భయంబోడె నా
భూమీ ఖండంబులువాఁగు లేళ్లుఁ గొలఁకుల్ బొల్పారె నానాటకిన్
క్షేమామోదమయంబులయ్యె నటవీసీమల్, రఘూత్తంసుఁడా
సీమన్ రాజిలెనన్న దానిఁబొగడన్ శేషాహికిన్ శక్యమే॥ 110

చ॥ ఖగమృగముల్ వసింపఁగ సుఖంబునఁ దుమ్మెదపిండు జుమ్మనన్
సొగసు దలిర్పఁగూయు వని సొంపెసలారను నగ్గెలంకులన్
సుగమునఁ గూరుచుండ నొకచో నొకవేళ రఘుప్రభుండు, డా
యఁగ నగుదెంచి లక్ష్మణుఁ డిటాడె నకైతవరీతి భ్రాతతోన్॥ 111

— రాముఁడు లక్ష్మణునకు భక్తిజ్ఞానముల విధ మెఱిఁగించుట —

క॥ ఆత్మీయ విభుఁడవంచు మ
హాత్మా! సురనర చరాచరాధిపుఁడగు స
ర్వాత్ముని నిన్నడుగుదు నా
యాత్మఁ గలఁకుపాటుఁదీర్చి యరయఁగదయ్యా! 112

ఉ॥ దేవర! సర్వమున్ విడి త్వదీయ పదాబ్జయుగంబుఁ గొల్చున
ట్లా విధిఁదెల్పి నీ కరుణనాఁచుకొనం గతమైన భక్తినిన్

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

జీవపరాత్మ భేదము వచించి విరాగ వివేక దైవమా
యావిధమాడి కూర్పుము భ్రమాదులడంచి త్వదంఘ్రిర క్తినాన్॥

చ॥ అనుజున కిట్టు లారఘుకులాభరణుండను స్వస్థ చిత్తతన్
వినఁదగునయ్య! నీవడుగు వృత్తము సంగ్రహరీతినే వచిం
తు నిపుడు నీవు నేననెడు తోఁపె జగజ్జనమోహి మాయయాఁ
గనుఁగొన నేదిగోచరమొ, గాంచు మనంబెది, మాయయానదే॥

తే॥ దాని భేదముల్ వినుము విద్యయు నవిద్య
నాఁగల విరుతెఱంగులు నలువు మీఁతి
యం దొకఁ డవిద్య యతిదుష్టముఘమయ మగు
నదియ జీవుల భవరూప మందుఁ గూల్చు॥ 115

ఆ॥ విద్యనాఁగ బరఁగి విరచించు జగము లొం
డఖిలగుణము లందె యణఁగియుండు
నుభయమమాయ లివ్వి విభుప్రేరితంబులే
కాని నిజబలంబు గానరాదు॥ 116

ఉ॥ అందఱ బ్రహ్మరూపమున వ్యాపకుఁడైన విభుం గనుంగొనున్
డెందమునందు మానమును డించి తృణంబటు సర్వసిద్ధులన్
ముం దెడబాసి యా త్రిగుణముల్ విడునెవ్వఁ డతండు జ్ఞానినా
గందగు మాయకున్ విభునిగాఁ దనుఁ గాననివాఁడె జీవుఁడౌ॥ 117

గీతమాలిక :-

బంధమోక్షకరుండును బరమపురుషుఁ
డవని మాయాప్రవర్తకుం డాతఁడే ప
రేశుఁడుఁ బరాత్పరుండునా నీశుఁడలరు,
ధర్మమున విరక్తి, విరక్తి చేర్మి యోగ,
మట్టి యోగమునన్ జ్ఞాన, మందు మోక్ష

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

మొదవు నని శ్రుతుల్ ఘోషించుచుండు నెప్పు
డాత్మ నే సుప్రసన్నుఁడ నౌదు దేన
భక్తసుఖదాయి యదియ మద్భక్తి సుమ్మ॥ 118

క॥ ఆభక్తి స్వతంత్రము సుఖ
లాభనిధియు ననితరావలంబము నగుచున్
శోభించి జ్ఞాన విజ్ఞా
నాభాశ్రయమై లభించు నది సద్గోష్ఠిన్॥ 119

సీ॥ భక్తిసాధనముల వర్ణింతు జీవుఁడు
సులభగతిన్ నన్నుఁ గలసికొనఁగ
విజ్ఞపదాబ్జ సంప్రీతి కావలె మున్ను
స్వస్వధర్మశ్రద్ధ వలయు నవల
నేతత్ఫలంబుగ నెద విడు విషయంబు
లపుడె కుదురు మత్పదానురక్తి
శ్రవణకీర్తన ముఖ్య నవవిధ మద్భక్తి
బలిసి మల్లీలలఁ జెలిమి కలుగు

తే॥ సాధుచరణాబ్జ సంప్రీతి సలుపు నెవఁడు
చిత్తవాక్శుద్ధి భజనంబు సేయు నెవఁడు
మద్గుణము లెంచి పులకాయమాన కాయుఁ
డశ్రుపూర్ణాక్షుఁడౌ డగ్గు నంద నెలుగు॥ 120

క॥ గురుమాతా పితృహిత సో
దర దేవుల నన్నెకాఁగఁ దలఁచి భజించున్
దరినిడి కామాదికముల
ధర నెవఁ డవ్వాని హృత్సదనమున నిలుతున్॥ 121

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ తను వాఙ్మానసశుద్ధిన్
నను నిష్కామ ప్రవృత్తి నమ్మికొలుచు న
య్యనితః పరావలంబుల
మనోవనజములె మదీయమందిరము లగున్॥ 122

చ॥ అనుచును భక్తియోగ మిటు లాడిన లక్ష్మణుఁ డుల్లసిల్లి తా
ననుజుని పాదపద్మముల నౌదల వంచి మహానుభావ! నా
మనమునఁ జింత దీరె నన్నుమానము మానె వివేక మబ్బె న
బ్బెను బెనుకూర్మి" యన్న రఘువీరుఁడు దమ్ముని నక్కుఁ
గూర్చుచున్॥ 123

క॥ ఆతని వచనంబుల క
త్యాతత సంప్రీతి నందె న్నాభ్రాత లి టీ
రీతి విరక్తి వివేకముఁ
బ్రీతిని వాకొనుచఁ గడపఁ బెక్కుదినంబుల్॥ 124

-: శూర్పణక రాఘవులబరిహాశంచి పరిభవమందుట :-

చ॥ ఒక పరి రావణాసుర సహోదరి శూర్పణఖాఖ్య ప్రాచుపో
లికి నతిదుష్టమైన యది లీల నచోటికి వచ్చి యా కకుత్
స్థకుల కుమారులం గని మొదం గలఁగెన్ బాగసైన పూరుషుం
డొకఁ డతఁడెవ్వఁడైన మన సొప్పి కనంబడ నింతి లో ద్రవిం
పకెటులు నిల్చు భానుఁగను భానుమణిం బలెనై కరంగకే॥ 125

క. అనిచనిశాచరి సీ
తానాథుం గేళి సేయఁ దరలెను వినుమీ
కానుండె నసురనాశము
కానంబడు భావి నిరవఘాతం బగుచున్॥ 126

మ॥ రుచిరాకారముఁదాల్చి రాముదరి కా క్రూరాత్మ యేతెంచుచున్
బచరింపన్ మొగమందు లేనగ విటుల్ భాషించె మంజూక్తులన్

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

రుచిరాకారుల నిన్ను నన్ను నయువారుం గల్గ రొడ్లంచు లో
నుచితజ్ఞుండయి కూర్చె నిట్లు మన సంయోగంబు నా ధాతయే॥

ఉ॥ నాకనురూపుఁడౌ పతి గనంబడమిన్ జగమందుఁ గన్నెనై
యీ కడనింతదనక్కఁ జరియింతుఁ గనుంగొని నంత నిన్ మనం
బీకొనె నిప్పుడిం దన మహీజదెసం గని రాముఁడల్ల దే
యాకడ కేగు మాయనుజుఁ డందుఁ గలండు కొమారుఁడింకనున్॥

మ. అపుడాయంగనఁ గాంచి లక్ష్మణుఁడొహో యబ్జాక్షి! నే వారినే
ల్లపుడుం గొల్చు భటుండ నేమి సుగ మీలాగుం బరాధీనునన్
గృపణుం గోరినఁ గోసలేశు నతనిం గేల్గొమ్ము సరాగ్ర్యుఁడౌ
నృపుఁడేమెంచిన నయ్యుదాను హారికిన్ దీటౌన వేఁటాఁడిలన్॥129

క॥ లావకమది డేగకు దం
తావళము మృగేంద్రమునకుఁ దర మెన్నంగా
దేవిధి నావిధినే విభు
సేవక భేదంబు నుండు క్షితిఁ జింతింపన్.

తే॥ భటుఁడు సుఖవృత్తి, ధనమును వ్యసనపరుఁడు
లోభి సుయశంబు, వ్యభిచారి శోభనగతి
జారుఁ డభిమాన మర్థితాన్ గౌరవమును
గోరుటల్ మింటఁ బాల్దీయఁగోరుట కద. 131

చ॥ అనపుడు రాము పాలి కసురాంగన గ్రమ్మఱ నేగ నాతఁడా
యనుజుని పాలికిన్ మగుడ నంపె సుమిత్రకొమారుఁ డప్డిటుల్
విను వనితా! తృణంబువలె వీడఁ వెఱంగినవాఁడె నిన్నుఁ జే
కొనఁగలవాఁడటన్నఁ గసిఁగొంచు గిరుక్కునఁదిర్గి యాపెయున్ 132

ఉ॥ వ్రీలిన కేశపాశమున వ్రీలి బుజంబుల వ్రేలు దొడలన్
గాలకరాళవక్త్రమునఁ గన్బొమ వక్రమొనర్చి పైఁబడన్

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

నేలకొమార్తె భీతిఁగనెమ్మదిఁగన్గొని సైగసేసె సీ
తాలలనామనోహరుఁడు, దమ్ముఁడు నాకనుసన్నగాంచునవ్.133

క॥ భీకర కరవాలంబును
వేకరమునఁ బూని యామె విగతశ్రుతినా
సాకృతి నొనర్చె రిపునకు
నాకారణ నిడెనొ నాఁగ నాకరమునసే. 134

-: శూర్పణఖ తన భంగపాటుసెప్పి ఖరాదుల యుద్ధమునకు బంపుట :-

క॥ ముకుసెవులు దెగిన గిరిగై
రికధారనుబోలి మెయి నసృక్స్రవ మేత్తై
వికృతగతిఁ బాఱ నదిమే
చకఘునఘట నింద్రధనువు సరణిఁ దలిర్చెన్.

ఉ॥ గోలునఁగూయి వెట్టుచు ముకుంజెవులుం దెగ భీకరాకృతిం
గాలనిశాటె యయ్యది వగన్ ఖరదూషణు లున్నచోటి క
క్లీలగతిం జనెన్ వెస నిసీ! వృథ మీబలపౌరుషంబు లిం
కేలొ కొగాల్పనే నిశిచరేశ సహోదరులార! యంచొగిన్. 136

క॥ తన భంగపాటు గతి న
ద్దనుజానుజ యంతఁ బలుకఁ దద్దనుజవరుల్
పౌనరఁ బదునాల్గువేవుర
నని వెనుజూపని భటాళి నమరుచుకొని వే. 137

శా॥ నానాకారధరుల్ వరాయుధులు నానావాహనారూఢులై
యానాసాశ్రుతిహీన శూర్పణఖముందై మార్గముం జూప నా
నానానీకిను లంజనాద్రు లిటుమేనన్ తెక్కలం దాల్చి సొం
పూనం బత్వొడు నాఁగఁ బర్విడెను జన్యోత్సాహ మేపారఁగన్.

క॥ ఒంఢొరు లాగండులు లో
గండుమిగిలి యాడుకొనుచుఁ గుండబలంబుల్

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

నిండుమది నుండి యనికెదఁ
బందువ ప్రమోయించిరంత భండనభేరుల్. 139

చ॥ అవశకునంబు లెన్నొ కననైనను గాలవశాత్తుమాట వా
రవి గణుతింపకే యెగసి యాకసమంటుచు గర్జసేసి దా
నవకటకంబుఁ గన్గొని మనంబుల నుబ్బర టంత నొక్కఁడీ
బవరమునన్ సహోదరులఁ బట్టి వధించి పడంతిఁ దేనగున్. 140

ఉ॥ నావుడు నొక్కఁడాడె నిటు నానుడి నిక్క మి దాలకింపుఁడి
స్త్రీ వనవాసి యోధవరుఁడే యయియుండు నటన్న నొండొకం
డీవిధి నాడె దార! ఖరుఁ డీఖరశేఖరు ప్రమోల నిమ్మెయిం
జేవఁదొఱంగి యంచు రఘుశేఖరు లున్నపొలంబు డాయుచోన్.

ఆ॥ దుమ్ముఁ గమ్మ యాకసమ్ము కార్కొనురీతి
నరసి రాముఁ డంత ననుజుఁ గాంచి
దరిని గాచియుండు ధరణిజఁ గొనిచని,
పొలసుదిండి మూఁక బలిసి వచ్చె. 142

చ॥ అనవుడు సావధానుఁడయి యన్న నుడిం దలఁదాల్చి తమ్ముఁడున్
జనకజఁ దోడుకొంచు శరచాపధరుండయి కాన నేగినన్
దినకరవంశ్యుఁ డట్లు పరతెంచెడు నప్పొలదిండి మూఁకలం
గని నగుమోమునన్ ధనువుఁ గైకొని కేలను లీల నెక్కిడెన్. 143

చ॥ కరకరి వింట నెక్కిడ సిగన్ బిగియించు విభుండెలర్చెన
మ్మరకతశైల మొప్పెసఁగు మాడ్కి మెఱుంగుల సర్పసంగతిన్
శరధిని బూని యుంట, శరచాపము లూని విశాలబాహులం
గఱకరిమూఁకలం గలయఁ గన్గొనెఁ గేసరి యేన్గులం బలెన్. 144

ఉ॥ గ్రక్కున బాలభాస్కరుని గ్రమ్మెడు రక్కసిమూఁక లట్టులా
రక్కసిమూఁక చుట్టుకొనె, రాముని బట్టుఁడు కట్టుఁడం చాగిన్

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

దిక్కులు పిక్కటిల్లఁ జనుదెంచెను దండక జీవు లొండొడం
దక్కరి రామురూపుఁ గని తా రలుగెత్తఁగఁ జేతు లాడమిన్. 145

క॥ ఖరదూషణు లని రప్పుడు
వరభీషణభావ మంత్రివరులకు నీ సుం
దర వేషులు నృపసుతు లీ
నరభూషణు లెవరికీడు నరనాగులలోన్. 146

చ॥ సురనర కిన్నరాసురులఁ జూడమె! వీరి యొయార మేరికిన్
సరిపడు నట్టిదే! కనుము జన్మములో నిక నిట్టి సోయగం
బరిది జగమ్మునందు వినుఁడా భగినీ పరిభావకారులై
పరఁగుటఁగాని వీరలెటు వధ్యులుగా గలరెంచి చూచినన్. 147

క॥ అనిమాని మానినీమణి
మనసార్మగ మాకొసంగి మని మనికికిఁ బొం
డని మానుడివిన నుడిగా
ననిషూనఁగ నుడివి వారి కరుదెం డనినన్. 148

ఆ॥ కాలవివశు లౌటఁ గనఁబోరు రఘువీరు
నధము లజ్ఞు లట్టు లంతెకాక
క్రుంగిపడునె మేరుకుధరంబు దోమ ని
ట్టూర్పున మొద లవిసి యుర్వి నెందు. 149

మ॥ అటుపై బంటులు రాముఁ జేరఁ జని వృత్తాంతంబ దంతన్ మహో
ర్భటిఁ దెల్పన్ విని యిట్టులాడె నతఁడో రక్షోభటుల్ మీ ప్రభుం
డిటు లోనెంచుట మాదుభాగ్యమునఁ జండీ క్షాత్రగోత్రంబు నా
దిటు యుష్మాదృశదుష్ట సత్త్వముల నన్వేషించి వేఁటాడుమన్.

తే॥ బాలకులమైన మునికుల పాలకులము
పరకులోన్మూలకులము భూపాలకులము

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

దనుజకుల మార్చి నలుమార్చు మనుజకులము
కులము గాయుదిమేటి కకుత్స్థకులము. 151

సీ॥ అరి బలవంతుఁ జూచి వెనుకాడము మిత్రమె మెత్తి వచ్చినం
బోరిపోరి పోరిపోరి పోరిబుత్తు మొకానొక వేళ మీ బలం
బరపి కొనుండి! యోడి వెనుకాడుడు చాలమిఁ బాఱిబోతులన్
బోరిగొన, మాజి నేరిమిని బోరకెటుల్ దయఁబూను త్వర్హమే. 152

క॥ కపటపు నైపుణిఁ జూపుచు
రిపుపైఁ గృపసేఁత వీరకృత్యం బగునే
విపుల రణక్షోణిని నన
నపుడే వినిపించి రేగి యద్దాని భటుల్. 153

క॥ ఖరదూషణు లెదగ్రాగఁగఁ
బరువిడి పరువడిని దఱిమి పట్టఁ దనుజులన్
శరచాపశక్తితో మర
పరిఘాద్యాయుధము లెల్ల పట్టి యనంగన్. 154

—: ఖరదూషణాదుల వధ :—

ఉ॥ హుంకృతిసేసి దాశరథి యుగ్రనినాద మెలర్పఁగా ధను
ష్టంకృతిసేయునంత రిపుసైన్యము దైన్యమునం జెవుడ్పడెన్
జంకును జడ్డువాసి దనుజప్రకరమ్ము లొకింత తేరి సా
హంకృతి ముట్టి యొక్కుమొయి నాతని ముంచిర టంపవానలన్.

చ॥ పటుధనురస్త్ర శస్త్రములఁ బట్టి మొఱంగి బలిష్ఠుగా రిపున్
భటు లటు చుట్టుముట్టినను వారి వరాయుధముల్ తృణంబులె
ట్లటు లోకపెట్టుగాఁగఁ దునుమాడి రఘూద్వహుఁ డల్లులెన్నొ మి
కుటముగ నల్లి వైచెఁ జెవికోనకు నంటఁగ నారి లాగుచున్. 156

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ ఖరకరకుల ప్రభాకరు
ఖరతరశరవిసర మురగకాండము భంగిన్
ఖరతర ఫూత్కారంబుల
ఖరపరివారమును ముట్టఁ గాల్నలువ కనిన్. 157

క॥ కుయ్యో మొఱ్ఱోయని తమ
యయ్యల నమ్మలఁ దలంచి యార్చుచు నని పై
న్నియ్యఁగ భటులన్ గినియుచు
నయ్యసురానుజులు తామె యడఁపఁ గడంగన్. 158

శా॥ ఏరీతిం దమచావు నిక్క మనిలో నెవ్వారిచేనైన నం
చారాత్రించర యూథముల్ మఱలి యా యాయోధనక్షోణిలో
గారింపం బ్రహరించి పెక్కులుఁగులం గాకుత్స్థుఁడల్కన్ ధను
ర్నారాచంబులఁ బట్టి రక్కసి గమిన్ గారించెఁ బెక్కుమ్ములన్ 159

లయగ్రాహి :-

అమ్మిహిరవంశమణి పమ్మిన చలమ్మున దు
రమ్మునఁ గర మ్మలిగి యమ్మెయి శరాసా
రమ్ముఁ గురియింపఁ బడె న మ్మలవితమ్మున శి
రమ్ములు గరమ్ములును ఱొమ్ములును నెమ్ముల్
నెమ్మెయిని నమ్మొకఁడు గ్రమ్మి శతశమ్మ శక
లమ్ము లొనరింప నవిగ్రమ్మి నిజమాయం
గ్రమ్మఱను లేచు గగన మ్మలమఁ గ్రమ్ముకొను
ఱొమ్ములు భుజమ్ములును దుండెల్. 160

లయగ్రాహి :-

ఆలపుఁబాలాన నిలఁగూలు దనుజాళి విక
రాళ శవజాలముల లీల విహరించెన్

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

గేళిమెయిఁ బ్రోవిడు గపాలముల లీల ఖగ
జాలములు జాలెలు సృగాలములునుం గా
కోలములు గంకములు కేలఁగొని కాళవిక
రాళగతి వేయఁగఁ గపాలములతో ఘే
తాళములు తాళముల్ దాళగతి యోగినులు
మ్రోలను నటించె నరపాలు శరలీలన్. 161

ఉ॥ భండనమండనుం డసురభండుల నట్లు ప్రచండకాండముల్
గండు దలిర్పనేసి మెయికండల గుండెలఁ దుండుసేయఁద
ఖండిత మస్తకాంగములు గ్రమ్మఱ లేచి రణోర్విఁ బోరెఁ బ
ట్టుం డరిఁ బట్టుఁ డంచు బెగడుం గొననార్చుచు భీషణధ్వనిన్. 162

ఉ॥ ప్రోగయి వడ్డప్రేగు ముకుఁ బూని యొకంచును గ్రద్ద పాఱెనన్
లాగుఁ బిశాచమింకొక కొనం గొని సంగరనాగజార్భకుల్
వీఁగి విహంగిఁ బై కెగయు వీఁక, ఖరత్రిశిరోముఖాసుల
వ్రాఁగునఁ బోటుబంట్లు దమవారటు వారుటఁ జూచి యమ్మెయిన్.

క॥ శరశక్తి పరశుతోమర
పరిఘాదుల నొక్కపెట్ట పరగించుచు వే
గిరికొనిరి రాము నాసుర
పరివారము లెత్తి వచ్చి పరువడి నంతన్. 164

ఉ॥ ఒక్కనిమేషమందున రఘూద్వహుఁ డా రిపులేయు శస్త్రముల్
వ్రక్కలుసేసి కూలిచి యురమ్ములనేసి పదేసి యమ్ములన్
రక్కసిఱేండ్ల నొంపఁగ ధరంబడి యాసురమాయ గ్రమ్మగన్
గ్రక్కున లేచి పోరి, రది గాంచి సురర్షిగణంబు బెగ్గిలన్. 165

శా॥ రాముండొక్కఁడు లెక్కకున్ మిగులు నీరక్షోవరూథంబు నిం
కేమై గెల్చు నటంచు భీతిలు సురర్షీంద్రాదులం గాంచి య

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

స్థా మాయాపతి స్వీయమాయనిడఁదా మన్యోన్యముం గాంచుచున్
రామాకారము లొండొరుల్ బెనఁగి సంగ్రామక్షితిం గూలఁగన్.

ఉ॥ రాముఁ డితం డితండె రఘురాముఁడటంచుఁ బెనంగుచొండొరుల్
రాముఁ దలంచుచున్ మెయిఁదొఱంగి నిశాటులు ముక్తిఁగాంచిరం
దీమెయి యుక్తిచేసి హరియింపఁగ దానవకోటి నా దయా
ధామునిపైఁ బువుల్ గురిసి తప్పెటలన్ మొరయించి వేలుపుల్ 167

క॥ దుందుభులను మ్రోయించుచు
వందించుచు శుభ విమాన భాసితులై యా
నందమున సురలు చన రఘు
నందనుఁ డసురలను గెలిచి నలువున నిలిచెన్. 168

ఉ॥ అంత సుమిత్రపట్టి జనకాత్మజఁ దోడ్కొనివచ్చి రామభూ
కాంతుని మ్రోల్రవాఁ గడుగారవమార గవుంగిలించె నా
కాంతయు నీలనీరధరగాత్రుని మక్కువ మిక్కిలింపన
త్యంతముఁ గోరి కాంచెఁ దనివారని చూపుల నిర్నిమేషయై. 169

క॥ సురనరముని సుఖదాయక
చరితు లటుల్ విపినభూమి సౌఖ్యము నొందన్
వరపంచవటీస్థలిఁద ద
సురవరు లణఁగారుటరసి శూర్పణఖ కసిన్.

—: శూర్పణఖ రావణుని పాలికరిగి తన పరాభవముఁ దెల్పుకొనుట. —

ఉ॥ రావణుపాలికేగి రఘురామునిపై నుసిఁ గొల్ప వానిపై
వావిరి నల్గి యిట్టులనె భావనసేయవు దేశకోశగ
తావిధిఁ ద్రావి మైమఱచి చల్లగఁ బండుట కాని రేవగల్
కావర మూని కన్దెఱచి కాన వరిం దలమీఱి వచ్చినన్. 171

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

మ॥ అరయన్ నీతివిహీన రాజ్యమును ధర్మాపేతమౌ నర్థమున్
హరి కర్పింపని పుణ్యకర్మములు జ్ఞానావాప్తి లేనట్టి య
వ్వర విద్యాఫలితంబు నశ్వరములో, బాడౌను దుర్మంత్రిచే
నరపాలుండు, యతీశుఁ డంటుసను, జ్ఞానం బేగు మానంబునన్

క॥ పానంబున లజ్జయు, గుణి
మానంబున వినయు మేది మైత్రియు నడ,గుం
బో నిమ్మనరా దుఱ కిం
త్తై నన్ రిపు రోగపాతకాహి ప్రభులన్. 173

మ॥ అని యారీతి బహూక్తు లాడి దనుజాతాబ్జాక్షి వాపోయె నో
డనుజా! యెంతటి దుర్దశన్ గుడిచితిం దానిం గనుంగొంటివే
యనుజం గావఁగనుండ నీ వనుచుఁ దానచ్చోట! గూలంబడన్
విని యోదార్చుచు లేవనెత్తి రపు డావెన్ దైత్యరాట్ సేవకున్.

చ॥ దశముఖుఁ డంతసీయవకృతం బొనరించిన వార లెవ్వరో
విశదమొనర్పు ముందు నిజవృత్తమనన్ దనుజానుజాతయున్
దశరథనందనుల్ నరవతంసులు గానకు వేట రాఁగనే
నిశిచర నాశనార్థమవనిం జను దెంచి రటంచు నెంచితిన్. 175

ఆ॥ వారి భుజబలంబు ప్రాపున మునిజనుల్
జంకు వీడి వనుల సంచరింత్రు
పరమధీరవరులు శరచాపధారులు
బాలురయ్యు వారు కాలసములు. 176

క॥ ఖలవధ నిరతు లతులదో
ర్బల ప్రతాపయుతు లమరవర సుఖదాతల్
లలితాకృతు లాభ్రాతల
వెలయును రామాఖ్యుఁడందు విలలేని వగన్. 177

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ మారాకార సమాకృతి
యారాకొమరునకు వెంట సతివ యొకతె చె
న్నారున్, దిగదుడ్పుగ వే
నూఱు రతీరమణు లాహెను విధి రచించెన్. 178

ఆ॥ వేయు నేల యిపుడె వే చని వీక్షింపు
చూచినపుడె తద్వశుఁడ వగుదు,
పట్టి సుదతిఁగల్గినతఁడ జీవన్ముక్తుఁ
డఖిలవిశ్వ మతనియాన నిలుచు. 179

ఆ॥ రాముఁతమ్ముఁ డిద్ది రావణుచెల్లెలం
చెక్కసక్కె మాడి ముక్కుఁగోసె
ననపరాధ నన్నె యొనరింప నిట్టుల
సాపరాధుల నిఁక నాడనేల. 180

క॥ ఖరదూషణు లీపరిభవ
మరసి సపరివారులై సహాయము రాఁగాఁ
బరిమార్చిరి క్షణమున నన
ఖరదూషణవధల నొడలు గాలెడు కినుకన్. 181

చ॥ విని పగఁగుంది రావణుఁడు వేవిధులన్ వగఁదేర్చి చెల్లెలిన్
వనరుచు నిల్లుసేరి మదివారని వంత నిశీథిఁ బుచ్చి పె
క్కనువుల జింతఁజేసెను సురాసురులన్ నరనాగులందు నా
యనుచరు నేని బోలెడు బలాఢ్యులు లేరుగదా! కసుంగొనన్!

క॥ ఖరదూషణు లన నాతో
సరియాదురు కడిమి వారిఁ జంపఁగలండే
హరిగా కిం కొకగుండఁడా
హరియే భూభర మణంప నవని జనించెన్. 183

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ సురరంజనుఁడౌ హరి భూభర భం
జనుఁడై పుడమి నవతరించినచోఁ
బలుపుదు నాతనితోఁ బగఁ దరియింతు
భవాబ్ధి మడిసి తత్కరములనే. 184

ఉ॥ తామసదేహవృత్తిని వ్రతంబులు బూజలు దేవభక్తి యొం
దేమెయి సాగ వియ్యదియ యోఁచి సయుక్తి తరింప. నన్యులే
భూమిపసూనులైనఁ బొంబుచ్చి పడంతిని దెత్తుఁగా కటం
చా మనుజాశనేశుఁడు బయల్వెడలెన్ రథమెక్కి యొక్కఁడున్.

మ॥ అటు మారీచుఁ గనన్ సురారి పయనం బై పోవుచున్నంత నిం
తటిలో నందు రఘూద్వహుండు కుటిఁ జైదం బొందు గావించె నొ
క్కట సౌమిత్రి ఫలాలు దేర నరుగం గాంతాం సీమన్ గురం
గట నర్ధాంగినిఁ గాంచి సుస్మితమునం గాకుత్స్థుఁ డిట్లాడెడిన్. 186

ఉ॥ మానవతీమణీ! వినుము మానుషలీల నొకింత సేయఁగా
మానసవీధి నెంచితిఁ జామా! నివసింపుము వహ్నిలోన నే
దానవనాశముం జలుపుదనక్క నటంచు నెఱుఁగఁ బల్క నా
జానకియుం బ్రభూక్తి తలఁ దాలిచి భక్తిఁ దదంఘ్రియుగ్మమున్.

ఉ॥ పాయక భావమందు నిడి వహ్నిఁ జొరం బడె నాత్మసామ్యమౌ
ఛాయ నొకండు నిల్పి కుటి, తన్మతనయేశుఁ డటుల్ రచించు నీ
మాయ నెఱుంగఁడాయె నణుమాత్రము లక్ష్మణుఁ, డంత రావణుం
డా మెడ కేగి యబ్ధితటి కందుఁ గుటిన్ మునివృత్తి నుండఁగన్ 188

శా॥ మారీచుం గని వంగె స్వార్థరతుఁడౌ మత్తుండు ధూర్తుండు దా
నీరీతిన్ దలవంచుచుండుటలి వాఁ తే స్వార్థ సిద్ధ్యర్థమౌ,
ఘోరంబుల్ ఖలనమ్రతల్ సృణిధనుః క్రూరోరగానమ్రతల్
ఘోరాకాలసుమంబు లాఖుల్ప్రియోక్తుల్ చూడ భీమంబులౌ.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

—: రావణ మారీచ సంవాదము :—

క॥ మారీచుఁ డంతరావణు
గారవమునఁ బూజఁజేసి కారణమే మా
మీా రింత తో టుపాటున
గాటియపడి యొంటిరాఁగ గతమేమొ యనెన్. 190

చ॥ అపుడు దశాస్యుఁ డంత వినసాడి యుదంత మదంత క్రమ్మఱన్
నిపుణుఁడ వీవు ఛద్మవిధ నేర్పన ఛద్మమృగాకృతిన్ ధరా
ధిపసతి ముచ్చిలించెడువిధిన్ సహకార మొనర్పు మన్న దై
త్యపతి కతండ నెం ప్రభు! నరాకృతు లైనఁ జరాచరేశులే. 191

ఉ॥ వారని నమ్ము, వారియెడ వారనివైరము బూనఁబోల ద
వ్వారలు మన్చినన్ మనును, వంచిన వంగెడు నిజ్జగంబు, ల
వ్వారలు పిన్ననాటనె సవంబునుగాచుచు నస్త్రమేయ నీ
తీరమునందుఁ గూలఁబడితిన్ శతయోజన దూరమం దిటుల్. 192

క॥ నాఁటం గోలెను మనమున
నాకు భ్రమరకీటవృత్తి నల్దెసలం దే
చోఁటఁ గనిన నా భ్రాతలె
నేటికిఁ గనఁ దుత్తురయ్య! నెమ్మది వింటే! 193

క॥ నరు లన్నను శూరవరుల్
వరయోధులు వారితోడివైర మిదేల్లే
కరణిం దుదముట్టదు మే
లరయఁగ బలవద్విరోధ మది పూనితివేన్. 194

ఉ॥ తాటకఁగీ టడంచి వెసఁ దాటకబిడ్డ నడంచి యా జటా
జూటుని సింగిణిం దునిమి శూరుల వేవుర నా ఖరాదులన్

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

బోటుతనాన నొక్కరుఁడుబో టడఁగించిన మేటి, మానవుం
డేటి కగున్ నిశాటపతి! యింటికి నేగి కులంబుఁ గావుమా. 195

మ॥ అనుచున్ బోధ మొనర్చువానిఁ గని దైత్యాధీశుఁ డత్యంత కో
పనుఁడై యొజ్జనుబోలె బుద్దు లిటు సెప్పంబోదె నన్నోబ్బలు నా
మొనగాఁ డెవ్వఁడు సెప్పరా యన దలపుం జేసె మారీచుఁడున్
ధని శస్త్రి ప్రభు భట్ట వైద్య కవి విద్వన్మార్గ విద్వేషముల్.

చ॥ చన వని యాత్మ నెంచి తన చా విరువంకల నిశ్చయించి రా
మునె శరణమ్ముగాఁ దలఁచి మూర్ఖుఁ డితం డిఁక మాఱు వల్కనం
దునుమును, రామబాణమునఁ ద్రుంగుట మేలగు నేల వీనిచే
దునుఁగఁగ నంచు దైత్యపతితోఁ జనె రామపదాప్తి పైకొనన్.

శా॥ కందుం గందు రఘూత్తముం గనుదు దృక్సాఫల్యముం గందునా
నందాంభోనిధి వైరభావ మదె యానందానుసంధాయి యా
నందే దేవుని భక్తిభావ మవశున్ స్వాధీనుగాఁ గైకొనున్
డెందం బా సుఖకందుపాదములపై డీకొల్పి కన్గొందు నేన్. 198

క॥ అనుజావనిజాన్వితుఁ గ
న్గొనుదుం దనివార నను ధనుర్ధరుఁ డౌచున్
వెనుకాడవచ్చు నా ప్రభు
వెనుకకు మఱి నిగిడి నిగిడి వీక్షింతుఁ దమిన్. 199

క॥ శరలాఘవంబు మెఱయఁగ
శరసంధానం బొనర్చి చదుపఁగలం డా
హరి సుఖకందుఁడు నను నా
సరి ధన్వుం డెవఁ డటంచు శ్లాఘించుచు లోన్. 200

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

—: మారీచుఁడు మాయామృగాకృతియై రాఘవుల వంచించుట :—

క॥ మారీచుఁడ ద్దశాస్యుని
తో రాఘవు లున్న వనికి ద్రుతగతిఁ జని య
చ్చో రంగురంగుఁలన్ భృం
గారు కురంగాంగ మూని గంతుచు వచ్చెన్. 201

ఉ॥ బంగరుమేన్ విచిత్రమణిభాసుగముల్ సుమనోహరంబునై
రంగు దలిర్ప రంగుల కురంగ మ దట్లు కురంగటం గుటీ
ప్రాంగణమందు గంతులిడు భంగి వగల్ గొలుపన్ రమూద్వహా
ర్ధాంగి నిజేశు గాంచి యిటు లాడె మృగాకృతి దీనిఁ గంటివే! 202

తే॥ చిన్ని వన్నెలమెక మిద్ది వన్నెమీఱు
దీనిఁ జర్మముతోఁ దెమ్ము దేవ! నాకుఁ
గ్రీడ సలుపంగఁ నను వన్నెలాడి నుడిని
గత మ దెల్లను గానున్నకత నెఱింగి. 203

తే॥ దేవకార్యము లోకపెట్టు దీర్చి చక్కఁ
బెట్ట సమకట్టి నడికట్టు బిగియఁగట్టి
పట్టె విలునమ్ము లిషు వెన్కఁ పెట్టి మాయి
మెకముఁ జలపట్టి కౌసల్య మేటిపట్టి. 204

శా॥ తోడంబుట్టు సుమిత్రపట్టిఁ గనిదైత్యుల్ రేవగల్ దిర్గుచుం
గ్రీడన్ జానకిఁ గాచియుండు సమరప్రేక్షా నపేక్షుండవై
యేడం బోకు మటంచు వెన్దగిలె నాహేమాంగమున్ వేల్పులూ
గాడన్, వానల వానకోయిల లటుల్ హర్షాకులస్వాంతులై. 205

క నిగ మాగ మాగముం డయి
నిగమాశ్వుని ధ్యానవృత్తినిం జిక్కని యా

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

నిగమ నుతుండా మాయల
మెగపుం దగులమునఁ దగిలి మెదలక పోయెన్. 206

మ॥ విలునమ్ముల్ గొని తమ్ము వెన్దగిలి రా వీక్షించి రామప్రభున్
నిలుచున్ నిల్వక పాఱుఁ బొఱిఁ కిటు లన్వీక్షించు నొక్కొక్కచో
నలుదిక్కుల్ దరిఁజేరుఁ జేరి త్రుటిలోనన్ మాయమౌచుండి యా
బలుమాయామృగ మద్ది దవ్వులతనిన్ వంచించిగొంపోయె దాన్.

తే॥ అంత రఘుమౌళి గుఱిఁ జూచి యమ్ము నేయ
ఘోరముగ నార్చి వాఁడుఁ గూలి "హా హ
తోఽస్మి లక్ష్మణ"! యని కూసి యవని జేసు
రూపు మది నిల్పి చనె స్వస్వరూపమునను. 208

ఉ॥ రామవిభున్ మదిన్ నిలిపి ప్రాణము వీడఁ ద దాంతగంగిక
ప్రేమ మెఱింగి యాతఁ డనిపెన్ మునిదుర్లభమౌ పదంబునం
దా మెయి మింటఁ బూల్ గురిసి యావిభు మెచ్చిరి దీనబాంధవుం
డా మనుజాశి కిచ్చె నిపు డాత్మపదంబని దేవబృందముల్. 209

క॥ కరమున శరాసనంబును
దరహసము కటిన్ వెలుంగ దాశరథి ఖలుం
బరిమార్చి వచ్చు చుండఁగ
ధరణిజ కా యార్తరవము తాకెను జెవులన్. 210

చ॥ విని కడునార్త్ర మొప్ప సరవిన్ మఱఁదిం గని పల్కె నన్న! యా
వనమునఁ దా వెతంబడె రవంబది యార్తము వింటె! యున్న నా
మెను గని లక్ష్మణుం డిటనె స్మేరముఖుండయి, పుట్టు గిట్టు నే
తని బొమపాటునన్ జగ, మతెండును సంకట మొందునే మెటన్!

ఉ॥ ఒప్పనఁజేసి నా కిటు రఘూత్తముఁ డేగినఁ, జెప్పు మమ్మ ని
న్నొప్పరికించి యేగ మన సొప్పనె! యేమని చెప్పువాఁడ నీ

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

చొప్పిది రాముఁ డారసినచో వన సీతయు గాడనాడుచున్
దెప్పిన వాని చిత్త మది త్రిప్పులలోఁబడె వేల్పుచేఁతలన్. 212

ఉ॥ గీటునుగీసి నల్దెసల గేలు మొగిడ్చి మహీకుమారికిన్
దీటుగ నొప్పగించి వనదేవదిశాతతి కెల్ల నాయమన్
మాటికిఁ జూచి వెన్ దిరిగి పాతను బాయఁగలేని లేఁగ నాన్
దూటున దైత్యరాడ్విధువిధుంతుదుఁడేగిన క్రోవకుం జనెన్. 213

క॥ ఒకయెడ నన్న భయంబు మ
ఱొకయెడ భూపుత్రి యొంటి దనెడు భయంబున్
వికలుం జేయఁగ నతఁడు ద
వకీలలం దీవయట్లు వాడి కృశించెన్. 214

—: రావణుఁడు భిక్షురూపమున వచ్చి సీత నపహరించుట :—

తే॥ రామశూన్యాశ్రమముఁ గాంచి రావణుండు
మాయి భిక్షుకవేషాన డాయవచ్చె
నా యెడకు నంత నెవ్వాని యలుకుఁజేసి
రేయిపగలు సురాసురుల్ హాయిలేక. 215

తే॥ కంటఁ గూర్కను నోటఁ గూడంట రట్టె
బలియుఁడయ్యును వేఁపి యట్టుల యతండు
నలుదెసల భీతి నట్టిటు కలయఁజూచె;
బలముఁ దేజోవిశేషముల్ నిలుచు నెట్లు?
గాని క్రోవలఁ గాలిడఁ బూను నెడల. 216

ఉ॥ మాయలమారి రావణుఁడు మాయలు పెక్కు లొనర్చి యాకుటిన్
డాయఁగ వచ్చి చూపి తనటక్కుల నేరిమి బిచ్చ మడ్గఁగా
నాయమ సీత లో నతిథి యంచును నాతని కాతిథేయమును
జేయఁగఁబోవ నాతఁ డది సేఁకొనకే నెప మెన్ని క్రమ్మఱన్. 217

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

చ॥ ఇటులనె సుందరీ! విను గ్రహింపను గట్టిన యింట భిక్ష నా
నటు విని గీటు దాఁటి యడు గావలఁబెట్టె ధరాత్మజాత, య
క్కట! విధి వైపరీత్యమునఁ గాలగతిం బడె దైత్యమాయలం
బటు సుఖదాత్రి విశ్వపరిపాలిని పాపనిహంత్రి యయ్యుఁదాన్.218

ఉ॥ దానవనాథుఁ డంత ముదితం గని పెక్కులు గాథలాడుచుం
బూనికి రాణియంబుఁ బ్రియమున్ భయమును గనిపింపఁజేయు నా
జానకి యిట్టులాడె యతిచందము వాఁడవునై శతక్రియం
బూని వచింతువే యి టనఁ బూర్వసురేశుఁడు రూపుఁజూపుచున్.

క॥ నే రావణుఁడ నటంచును
నా రావణుఁ డాత్మరూప మగపఱుపఁగ నా
ధారుణి కన్యక భీతిలి
కాఁటియపడి ధైర్యమూని కడ కిట్లాడెన్. 220

చ॥ నిలుఁనిలు మోరి! నీచ రజనీచరపాంసన! మత్ప్రియుండు నీ
కులు కడఁగింప వచ్చు నిదె! మందెలు సింహినిఁ గోరినట్లుగా
వలచితె నన్నుఁ గాలవశపాతమునన్, ఖర మీవిగిడ్డికిన్
జలనిధి కేలుఁ, గాకి ఖగనాథున కెందు సమాన మౌనొకో!

చ॥ చనుచను మింటి కోరి దనుజాపశదా! యిలు నిల్పకొందువే
ననుడు నొకింత లజ్జవడి యాత్మ నెరంగి తదీయపాదపా
వన వనజాతముల్, గినుకపై కొన జానకి బల్మినెత్తి తే
రున నిడుకొంచు నేగె నసురుండు వియచ్చరవీథిఁ గ్రక్కునన్. 221

ఉ॥ ఆమెడ సీత యట్టు లసురాధిపు చేఁబడి కూయివెట్టె నా
హా యఖిలేశ! హా రఘుకులాబ్జసరః ప్రభాకర! హా సఖా!
హా యఖిలాబ్జజాండపతి! యార్త శరణ్య! యనాథనాథ! నా
యే యపరాధమెంచి త్యజియించితి వక్కటికమ్మ నాపయిన్.223

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ఉ॥ దోసమొకింతలేని నిను దూఱిన దుష్ఫల మబ్బె లక్ష్మణా!
వాసిగఁ గైక యెంచినటె వంతల ముంచె విధాత, యిందు నే
దోస మొనర్చుకొంటి నిటు దూరముగాఁగఁ గృపానిధానుఁడ
యో సురవైరి చెర్య మెవరో యెఱిఁగించెడువారు స్వామికిన్.

క॥ రాసభము పురోడాశము
నాసించిన టెలఁడు నన్ను నాసించె నటం
చా సీత మొఱలిడన్ విని
యా సీమఁగలట్టిజీవు లన్నియుఁగఁలఁగెన్. 225

క॥ పంచవటి జీవులెల్ల ద
పించెన్ వై దేహి పెక్కు విధుల గలంగం
గించుతనాన దశాస్యుఁడు
గొంచుఁ జనెన్ బ్రహ్మవరముఁ గొనిన మదమునన్. 226

—: జటాయువు రావణు నడ్డగించుట :—

ఆ॥ అంత నా జటాయు వామెకూయిని విని
యర్కవంశు నతివ యంచు చెఱింగి
కటెక వానిచేతి కపిలగో వటులామెఁ
బాపిచేతఁ జిక్కె యీపె యంచు. 227

మ॥ అకటా! తొంటిబలంబు లే దొడల నేఁ డైనం గనుంగొందు నిం
దిఁక నివ్వాని బలఁబు పాటి యని బిట్టెల్గెత్తి యోపుత్రి! జా
నకి! భీతిల్లకు మమ్మ! దైత్యు నితనిన్ దండింతు నం చుల్క నిం
ద్రకరంబున్ విడి కొండపైనుఱుకు వజ్రంబట్లు వే దూకుచున్. 228

ఉ॥ ఱివ్వునఁ బాఱుతెంచి యరెరే! నిలు మోరి నిశాచరాధమా!
క్రొవ్వడఁగింతు నాజల మెఱుంగక నిర్భయవృత్తిఁ బాఱె దం

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

చవ్విధి నాడ వానినిఁ గృతాంతసముఁ గని రావణుం డితం
డెవ్వఁడొ మేనకాత్మజుఁడొ యే గరుడుండొ యటంచు శంకియై.

చ॥ ముసలి జటాయు వీతఁ డని బ్రుంగఁగ మత్కరతీర్థమం దిదే
వెసఁ జనుదెంచె నాదు భుజవీర్య మెఱుంగక వచ్చె నయ్యొ తా
పసులకు సాయమై యితనిఁ బ్రాణముతో నిలుసేర నిత్తునే
కసఁగక యంచు నెంచ, నలుకన్ విహగేంద్రుఁడు వచ్చి యిట్లనెన్.

ఉ॥ ఓ యసురేశ్వరా! నిను మదుక్తిని జానకి నిందు డించి నీ
శ్రేయముఁ గోరుదేని యిలుసేరుము నీ బహుబాహు విక్రమం
బీమెడఁ గాసుసేయదు సుమీ! యిటు సేయవయేని రామ రో
షాయతపావకంబునఁ ద్వదన్వయమున్ శలభాయమానమౌ. 231

క॥ అత్తఱి నుత్తర మీయని
యత్తొలివేలుపు విధంబు నరసి ఖగేంద్రుం
డుత్తలమున సిగఁ జెకొని
యత్తేరున నుండి వాని నవనికిఁ ద్రోచెన్. 232

క॥ విరథుం జేసి దశాస్యుని
ధరణిజ భద్రముగ నునిచి దనుజేంద్రునిఁ ద
చ్ఛరముల ధనువును గొఱికియు.
నరగడె మూర్ఛిల్లఁ బొడిచె నాఖగ మతనిన్ 233

క॥ మునిగణ సిద్ధ సురేశ్వర
జనముల స్వవశులుగఁ గొను నిశాచరపతితోఁ
బెనఁగి పెనఁగి ఘోరంబుగ
ఘనవీర జటాయు వృద్ధఖగపతి యలసెన్. 234

ఉ॥ అంత నిశాచరేంద్రుఁడు భయంకరఖడ్గము తీసి వైవ న
త్యంతరుషన్ ఖగేంద్రుపయి నాతఁడు ఱెక్కలు గూల నేలపై

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

నెంతయు జాలి వ్రాలి స్మరియించుచు దైవకృతంబు నెమ్మదిన్
సంతసమందె రామునకు సాయముగా నసురేగె నంచొగిన్. 235

తే॥ అరదమెక్కించి యంత దాశరథిసతిని
బలిమిఁ గొంపోవ సురవైరి, వ్యాధుచేతఁ
బడిన యట్టి మృగాంగనభంగి నామె
బిట్టు విలపించి విలపించి యట్టె లేచి. 236

తే॥ ఒక్కగిరిపైని గపులు గూర్చుండఁ గాంచి
విభునిఁ బేర్కొని వస్త్రము విసరె నందు,
నిట్టు రావణుఁ డాయమ నెత్తుక చని
భద్రముగ నునిచె నశోకవనమునందు. 237

ఉ॥ ప్రీతియు భీతిఁ జూపి పలురీతుల నోడి దశాస్యుఁ డంత భూ
జాత నశోకభూమిరుహసన్నిధి నుండఁగ జేసె నా జగ
న్మాతయు మాయిలేఁడిఁ దఱుమం జను నా విభు రూపసంపదం
జేతమునం దలంపు నిడి చేసెను శ్రీహరి నామ సంస్మృతిన్. 238

—: రాముఁడు లక్ష్మణుఁడు సీత నొంటివిడిచి వచ్చినందులకు జింతించుట :—

ఉ॥ అంచుల రాఘవుం డనుజుఁ డయ్యెడ కట్లరుదేర నిట్లనెం
గొందల మంది డెందమున ఘోరమృగంబులు దిగ్గ కాన భూ
నందన నొంటి డించి యిటు నా పను పావల, ద్రోసి తమ్ముఁడా
యిందరు దేర నీకుఁదగునే మదిఁ గాఁటియ నొందె నెంతయున్. 239

చ॥ వని మనుజాశనుల్ దిరుగువా రిపు డాశ్రమభూమి సీత లే
దని నటు తోఁచె నాదు మది కక్కట! మే లొనరింపవైతి వో
యనుజుఁడ! యామె నిం దెడయ నాబ్రతు కేటికిఁ జెప్పు కానలో
జనకజ నిందుఁ గోల్పడ దొసం గొకఁ డింతకు మించి యుందునే॥

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ నావుడు రాఘవపద రా
జీవములన్ జేతు లుంచి చినతమ్ముఁడు నా
దావంతయు దోసము లే
దీ వంక ననంగ రఘుకులేంద్రుం డంతన్. 241

...: రాఘవులు సీతను గానక విలపించుట :....

క॥ గోదావరీ తటాశ్రమ
మేదిని కపు డేగి కని సుమిత్రాత్మజుతో
వై దేహీశూన్య కుటిన్
వేదురుఁగొనెఁ బ్రాకృతనరు విధమున నతఁడున్. 242

క॥ కాననకాసాగంబున జానకియును
రాముఁ డనెడు జక్కవగవ ర
క్షోనాథతమిస్ర నెడయ
నా నాలుగుజాము లడవులందున గడచెన్. 243

తే॥ సుఃఖ శోక విదూరుఁడు దుఃఖ హరుఁడు
నైన వాఁడావుఁ బ్రాకృతు నట్లతండు
రూపశీల గుణవ్రాత! హా పునీత!
నయగుణోపేత! సీత! యేమయితో! యంచు. 244

ఆ॥ అంత ననుజుఁ డెంతో! యాడిన విన కింత
చెట్టు గట్టు నడుగు సీత జాడ
ఖగమృగంబులార! కనిరె మా మృగనేత్ర
నవనిపుత్రి నాథులార! యనుచు. 245

సీ॥ కుందంబు శరదరవిందంబు మధుకర
బృందంబు దాడింబ బింబములును

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

వేదండమును మార కోదండమును బాశి
పాశంబు శశిబింబ మా శుకంబు
ఖంజనంబుఁ గపోత పుంజంబు, బికమును
మంజుమరాళంబు మత్స్యచయము
సింగంబు, మెఱుఁగు సారంగంబుఁ గాల భు
జంగంబు రంగైన బంగరంబు,

తే॥ శ్రీఫలంబును గదళియుఁ జెలఁగె నన్ని
సుప్రసన్నంబులై నేఁడు సుదతి! నీవు
లేని కతమున సాపత్న్య హీనములయి
భువి నకంటక రాజ్యముం బొంది నటులు. 246

తే॥ సైఁచె దెబ్బలు తత్త దీర్ష్యావిధంబు
వేగ రావేమి సాపత్న్యవృద్ధి నణఁప
నీసడించిన వారల యీసు డంప
ననుచు వలవంతఁ బెనువంత వసగునంతః 247

క॥ తలమానికంబు విడి వం
తల గ్రమ్మన్నడు భుజగమటు, లుదకముల్ విడి మీ
నలయుగతి రాముతమ్ముఁడు
కలఁగెఁ దదనుసారి యగుచుఁ గడపఁ గలంతన్. 248

క॥ దిటవుం గొని కడ కతఁ డల
మటఁ దేర్పఁగ నగ్రజున్నుమ న్నింపం డ
క్కటః యతఁడు తదాశ్వాసముఁ
బటుశోకాతీతుఁడయ్యెఁ బామరుభంగిన్. 249

చ॥ అజుఁ డవినాశి యయ్యును సుఖాంబునిధానుఁడుఁ బూర్ణకాముఁడ
య్యు జనకజాతపైని దలఁపూని మహావిరహమున్ నికామకా

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

మిజనునిఁ బోలి కుందుచు సుమిత్రసుమారునితో గిరుల్ దరుల్
గజిబిజి ద్రోయుచున్ నరునిలాగు నటించె రఘూద్వహుం డిటుల్.

....: జటాయువు రామునకు సీతవార్త దెలిపి ప్రాణములు వీడుట : ...

క॥ ఇవ్విధి నాయనుజులు వా
క్రువ్వఁగ రా నట్టి వంతఁ గ్రుమ్మరిలుచుఁ దా
మవ్వని జవ్వని వెదకుచుఁ
ద్రెవ్విపడిన విల్లులుఁగుల్లఁ దిలకించి యటన్. 251

చ॥ ఎడనెడఁ జిన్కు నెత్తురది యెట్టిది శ్రావణవారి యట్టు లే
ర్పడి కనిపింపఁ గాంచి రఘువర్యుఁడు తమ్ముఁడఁ గాంచినావె! యి
య్యెడ దురమున్ బొనర్చె నెవఁడే నని త్రోఁచెడినంచుఁ గాంచె నా
యెడ మును దానుగన్న విహగేశుఁ డిలం బడి తన్ జపించుటన్.

క॥ అటు పడిన జటాయువున
కటకమ్ముల యిమ్మతండు కరమున శిర్షం
బటు నిమురఁ ద్రోలగోఁ దత్సం
కటములు ఛవిధాము మోము గనుఁగొని నంతన్. 253

ఉ॥ పెద్ద జటాయు వంత రఘువీరున కిట్లనె ధైర్యమూని నా
కిద్దశఁ గూర్చి రామ! యసురేశుఁడు రావణుఁ డిందు బల్మి నీ
ముద్దులగుమ్మ జానకిని ద్రుచ్చిలిపోయెను దక్షిణంబుగా,
నద్దనుజేశుచేఁ గురరి యట్టులు చిక్కి తపించె నాపెయున్. 254

మ॥ భవదాలోకనభాగ్య మాచుకొన నీ ప్రాణంబులన్ నిల్పుకొం
టి విభూ! యింతటి దన్క నింకఁ జనఁ దోట్రిల్లున్ నిదేశించి పం
పవె దేవా! నను నా జటాయుని గృపాపాథోధి వీక్షించి, యుం
డవె నాకై మఱికొంతకాలము విహంగాధీశ! ప్రాణంబుతో॥ 255

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ఉ॥ నావుడు నావిహంగ మెలన వ్వాలరార మొగాన నిట్లనెన్
దేవర! యెవ్విభుం దలఁచునే నవసానము నందు ముక్తుఁడౌ
జీవుఁ డటంచు నా శ్రుతి వచించునొ యా పరమాత్మ వీవు నా
కీ విధి దృష్టిగోచరుఁడ విట్లయి తింకను మే నిదేలనాన్. 256

చ॥ కనుఁగవ బాష్పవారి యుబుకన్ విహగేంద్రు నకా రఘూద్వహుఁ
డను నిటు లాత్మకర్మగతి నందితి వీగతిఁ బక్షిరాజ! యె
వ్వని మన సా పరోపకృతి వర్తిలు నాతని కొండు దుర్లభం
బనునది లేదు మత్పదమునందు మొడల్విడి పూర్ణ కామివై॥ 257

క॥ మానితగుణ! దశరథ భూ
జానికి నచియింపకు చుమి జూన్మజాహరణం
బేనే రాముఁడ నైన ద
శాననుఁడే పోయి సెప్ప సాన్వయుఁడై నాన్. 258

ఉ॥ గ్రద్దన గ్రద్దరూపు విడి గ్రద్దలతేఁ డతఁ డంత సొమ్ములన్
దిద్దిన మేన నుద్ది గణుతింపఁగరాని మనోహరాకృతిం
దద్ద చతుర్భుజంబులను దాలిచి గ్రద్దలతేని రాతు రూ
ప ద్దొర నిట్టు లెంచి కొనియాడెఁ గనుంగవ నీరుగ్రమ్మఁగన్. 259

సీ॥ వ్యాపకబ్రహ్మమై బహురూపకంబైన
నీ రూపు హరిహర ప్రేరకంబు
ధరణి మండనములు దశకంఠ బాహు ప్ర
చండఖండనములు శరశరాస
నము లప్రమేయం బజ మనంత మేకం బ
నిర్వాచనీయంబు నీదు రూప
మింద్రియాతీతుఁడ వీశుండ వజుఁడవు
ఘనుఁడవు విజ్ఞానఘనుఁడ వీవు

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తే॥ రామ! నీమేను కోమల శ్యామలంబు
తనరు శత పత్ర పత్రాయతములు కనులు
చూడ నీ ముఖ మరవింద సుందరంబు
శరణు శరణు! భవాంభోధి తరణ చరణ! 260

సీ॥ డెంద మింద్రియముల డీకొల్పి లోఁ గంద్రు
యోగు లెవని యత్న మొనర సల్పి
ధ్యానంబు యోగంబు జ్ఞాన విరాగంబు
లం దాల్చి మునులు గన్గొందు రెవని
నట్టి నీ విందుఁ జూపట్టితి విందిరా
సుందర! సద్దయానందకంద!
మన్మనోంబుజ భృంగ! మన్మథ రుచిరాంగ!
మునినుత! పురుష సమ్మోహనాంగ!

తే॥ అగమ సుగమాంతరంగ! యో యనఘ! భక్త
లోకవశచిత్త! భువనత్రయైకవిత్త!
చిత్తమున నుండు నీ పాలఁ జొత్తు భవ ల
తాలవిత్ర చరిత్ర! యంహో లవిత్ర!

మానినీవృత్తము :-
ఎవ్వని మంత్ర మభీష్టమ దెంతొ నిరీపుసలకున్ మునులెం చిజపిం
త్రెవ్వని మంత్ర మదిష్టజనంబుల కిష్టముఁ బుష్టియు ప్రాప్తినిడున్
ఎవ్వని వేదము లెంచు నజుం డఖిలేశుఁడు బ్రహ్మ పరేశుఁడటం
చ విభు నా కరుణాకరు నా సుషమాకృతిఁ గన్గొన నయ్యెనిటన్.

సీ॥ ఖండేందుధరచాప ఖండన! దండంబు
దండంబు చండకోదండకాండ!

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

దండంబు దైత్యదోర్దండ ఖండనకాండ!
పాలిత బ్రహ్మాండ భాండతండ!
దండంబు భండన మండన! కోదండ
పండిత! దండంబు దండ మనఘ!
అఘవిమోచన! దండ మంబుజలోచన!
భవబంధమోచన! పరమపురుష! 262

తే॥ దండ మినకుల మండన! దండ మీశ!
దండ మండజవాహ! నా దండ నుండు
దండఁ గోదండధారి నీ వుండ నాదు
దండఁ జేరునె యాదండధారి దండు. 263

ధ్రువకోకిల :-
అనుచు నీగతి వేఁడి యావిహగాధినాథుఁడు భక్తిమైఁ
జన వికుంఠపథంబునన్ రఘుచంద్రుఁడున్ స్వకరంబులం
బొనర సల్పెఁ దదుత్తరక్రియఁ బూర్ణరీతి యథావిధిన్
వనిత! యాతఁడు నిర్నిమిత్తకృపాళుఁడౌ జుమీ చూడఁగన్. 264

ఉ॥ కోమలి! రాఘవుం డతఁడు కోమలచిత్తుఁడు, దీనబంధుఁడై
యామిషభోజి గృద్ధ్రకధమాధమజాతికి యోగిదుర్లభం
బౌ మహితోన్నతస్థితి దయామతి నిచ్చినవాని వీడి యె
వ్వా మదనోపభోగరతులౌ ఖలు లెల్ల రభాగ్యులే కదా! 265

—: కబంధవధ :—

ఉ॥ అమ్మయి నాసహోదరుల టౌ జనకాత్మజ రోయుచున్ వనిం
గ్రుమ్మరుచుండి యొక్కయెడ ఘోరమృగాకులమున్ ద్రుమౌఘసాం
ద్రమ్మగు నొక్క నట్టడవిదారిని వచ్చు కబంధుఁ గూల్చి వాఁ
డమ్మయి నాఁడె నత్రిసుతుఁ డల్క నొసంగిన శాపవృత్తమున్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ఆ॥ అపుడు రాముఁ డాడె నాలింపు గంధర్వ!
పెద్దసేయు బ్రహ్మవిద్విరోధి
ద్విజుఁ బ్రదిశుద్ధిఁ గొలువ నజహరాదులు సేసు
నగ్గమగుదు మతని కఖిలసురలు. 267

క॥ దూఱినఁ గొట్టిననేన్ శ్రుతి
పాఱగుఁడౌ బ్రహ్మవిదుఁడె వంద్యుం డం డ్రీ
ధారుణి వేఱిడియేన్ శ్రుతి
పారఁగుఁడే కాని కాఁడు పరు లిలఁ బూజ్యుల్. 268

తే॥ గొప్ప లౌకిక విద్యలఁ గుశలు లైన
భక్తిదూరు లపూజ్యు లన్ భంగి నైజ
రీతిఁ బలికి తద్దరిపదప్రీతి నెఱిఁగి
ముక్తి నిడె నప్పుడా శాపముక్తునకును. 269

క॥ అతఁడంత రాఘునాంఘ్రుల
కతిభక్తి శిరంబు వంచి యరిగె నిజేచ్ఛన్
క్షితిపతి యీగతి సతనికి
గతి నిడి చనె శబరి కుటికిఁ గారుణ్యమునన్. 270

....: రామలక్ష్మణులు శబరికుటీరమున కేగుట :....

చ॥ శబరియు మౌని వాక్యమది సత్యముగాఁ దలపోసి లో ముదం
బుబుక నిజాశ్రమాగత రఘూద్వహులన్ ఘనగౌరవర్ణులన్
సబల సుదీర్ఘ బాహుల విశాలవిలోచనులన్ సుదాములన్
సొబగుల కుప్పలన్ నృపతిసూనులఁ గాంచి పదాబ్జములం బడెన్. 271

ఉ॥ క్రమ్మిన వేడ్క నాయమ మొగమ్మున మాటయు రాక తత్పదా
బ్జమ్ములఁ బల్మఱున్ శిరము వంచి జలమ్ములఁ గడ్గి యంఘ్రులన్

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

సమ్మతి నాసనం బొసఁగి సాధుఫలమ్ములఁ గుడ్వఁబెట్టఁ బ్రే
మమ్మున నారగించె నవి మాటికి మెచ్చుచు రామచంద్రుఁడున్.

మ॥ అపు డాభిల్లిని లేచి కేల్మొగిచి యి ట్లాడెన్ బ్రభూత్తంసులోఁ
గృప విచ్చేసితి దేవ! నిన్నెటులు సంకీర్తింతు, జన్మించి హే
యపుజాతిన్ మఱి యాఁడపుట్టువుగ నందైనన్ ఖలప్రజ్ఞ నాన్
నృపవంశాగ్రణి వల్కెఁ దల్లి! తలఁతున్ నే భక్తిసంబంధమే. 273

క॥ మన్నింతు భక్తి బాంధవ
మెన్నఁగ మిన్నయని మనుజుఁ డెంతో సకలసం
పన్నుఁడయిన మిన్నయయిన,
సున్న యయిన భక్తి వారిశూన్యాభ్రమె యౌన్. 274

సీ॥ అవధరింపు మబల! నవవిధ మద్భక్తి
విధమును వర్ణింతు వేఱు వేఱ;
ప్రథమభక్తియె సాధువరుల సంగతి, ద్వితీ
యము మత్కథా శ్రవణానురక్తి
గురుపాద సంసేవ యరయ మూఁడవ భక్తి
నాగుణగానంబు నాల్గవ యది
నను నమ్మికను గొల్వు నామంత్రజపమును
నైదవభక్తిఁగా వేద మాడు

తే॥ శాంతి దాంతి విరక్తియు సత్స్వభావ
నిష్ఠ సద్ధర్మరతియును షష్ఠ మరయ
నెన్న నాకంటె సాధుల మిన్నగఁగని
జగమునా యందె గన్గొంట సప్తమ మగు. 275

చ॥ దొరకినదానితోడ నెదఁ దుష్టి యొనర్చి పరాపవాద మెం
దరయక యున్కి యష్టమము హర్ష విషాదము లూన కాత్మ సు

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

స్థిరముగ నన్ను నమ్మికొని తిన్నని పోఁక జరించుచున్కి యి
ద్ధర నవమం బగున్, నవవిధంబగు భక్తివిధంబులం దెదేన్. 276

ఆ॥ అలవరించుకొనిన యనఘు లీ నిఖిలమా
ధారుణి నగులైన నారులైన
నతిశయప్రియు లన నతివ నిన్నననేల
యా నవవిధ భక్తు లబ్బె నీకు. 277

ఉ॥ యోగులకే నలభ్యమగు యోగము నందితి విందు నీ మహా
భాగము నేమనందు నతివా! యపురూపము నాదురూపు గ
న్గోగల భాగ్య మిందునఁ గనుం దన సాజపురూపు జీవుఁడీ
వేగతిఁ గన్న భాగ్యవతివే చుమి మ చ్చరణానురక్తిచే. 278

క॥ మహిమం బియ్యది నీదే
మహితాత్ముల కాత్మ నలరు మాన్యులు వారీ
మహి నన్న నలరి శబరియు
మహిసుత వృత్తాంత మడుగ మహిపతి కనియెన్. 279

క॥ పంపాసరమున కరుగుము
సొంపారు మతంగమహిమ సుఖసంయుతమై
తెంపుకొని వైరభావము
లింపుగ నచ్చోట జీవు లెల్ల వసించున్. 280

క॥ ఆ పంపా పరిసరమున
దాపసవరు లధికనిష్ఠఁ దప మొనరింత్రీ
వా పంప కేగి త చ్ఛ్రమఁ
బాపుము సఫలుల నొనర్చి వారల నెల్లన్. 281

ఉ॥ అందున జంతుసంతతు లనంతములై పగఁ బాసి యొండొరుల్
పొందిక నుండు న వ్వనము పొల్చు సదా ఫలపుష్ప పూర్ణమై

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

సుందర శైలశృంగ పరిశోభితమై సుమనో మనోజ్ఞమై,
యందుల కేగు రాఘవ! యినాత్మజుతో నట సీరుఁ జెల్మియై.

క॥ ఆతఁడె సెప్పంగలవాఁ
డాతతగతి న య్యెదంత మంతయు విభుఁడీ!
రీతి నిటు లడిగె దజ్ఞుప
రీతి నటం చడుగు లంటె ప్రేముడి మీఱన్. 283

చ॥ చరిత మదెల్ల తెల్పి రఘుచంద్రుని చంద్రముఖంబుఁ గాంచుచున్
జరణసరోరుహంబులను స్వాంతమునం దిడి యోగవహ్ని మేన్
దొరఁగి పునర్భవమ్ములకు దోఁపని శ్రీహరిధామ మందె శా
బరి, నరులార! రామపదభక్తి నొనర్పుఁడు వీడి యన్యమున్. 284

ఉ॥ రామపదానురక్తిఁ బొనరం బొనరింపుఁడు దుఃఖదంబు లౌ
నా మతధర్మకర్మముల నన్నిట నే పని మర్త్యులార! మీ
కీ మహిఁ బాపకర్మకుఁ హీనయునౌ నతిఁ బ్రోచినట్టిడా
నా మహితాత్మ విడి మనసా! సుఖ మొందొకఁ డాసఁ జేసెదే!

ఉ॥ ఆ వని వీడి యేగు చనుజాన్వితుఁడై రఘువీరుఁ డంత వా
పోవు నిటుల్ మహావిరహిఁబోలి కలంగి బహూక్తు లాడు చిం
దీ వనశోభ వేని కెద నిం పొనగూర్పదు జీవు లెల్ల ని
చ్చో వనితాయుతంబులయి చూపడె నన్ సడివెట్టనోయనన్. 286

క॥ మనలఁ గని పఱచు మృగములఁ
గని మృగతతిఁ పలుకు వీరు కనకమృగమునే
పనిగొని వెదుకన్ వత్తురు
చనునె మృగార్భకులు మీకు జడియఁగ నంచున్. 287

చ॥ కరిణుల వెంటఁబెట్టుకొని కానఁ జరించుఁ గరీంద్రకోటి నా
కరవుగ బుద్ధి సెప్పుగతి యేర్పడఁ దోఁచె, సుచింతితంబయే

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

న్నఋవక శాస్త్రచింతన మొనర్పఁదగుం, బ్రభుఁ డెంత యిష్టుఁడే
నరయఁగరా దధీనునిగ, నా లోడి నున్నను గాచుకోఁదగున్. 288

క॥ ఎన్నఁడు వశమని యేమఱి
కెన్నఁగనా నృపతి, శాస్త్ర, మింతియు నన్నా!
కన్నుల పండువ సేసెడుఁ
గన్నాఁడవె యీవసంత కమనీయ రుచిన్. 289

—: వ సం త ఋ తు వ ర్ణ న ము :—

క॥ అందఱకు నీ వసంతం
బందము గనుపండువై ప్రియావిరహితు నన్
దండడి వెట్టెడుఁ గంటివె!
కందర్పుం డొంటిఁ గాంచి కాఱియ వెట్టెన్. 290

క॥ అబలావిరహవ్యాకులు
నబలున్ న న్నొంటిగఁ గని యళిఖగముల్
ప్రబలి కొలువ సబలుండై
సొబగున రా భటుఁడు సూచి సోదరయుతు నన్. 291

క॥ ఎఱిఁగింప నతనుఁ డతఁ డా
పరివారమునిల్పి త్రోవఁ బన్నె గుడారం
బిరవుగ నన నొప్పెడు నిది
వర కేళీతాళతరులె ధ్వజములు గాఁగన్. 292

సీ॥ పాదపంబులఁ బ్రాకు వల్లీమతల్లికల్
పటగృహాబంధంబు లటులు తోఁపఁ
బూచి కాచిన పెక్కు భూరుహంబు ల వెన్న
వేషభూషిత ధనుర్విదు లనంగ

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

నొక్కచోఁ బెనుమ్రాఁకు లొంటిమైఁ జెలువారు
నసహాయశూరుఁడి ట్లలరు ననఁగ
గీరవార చకోర కేకి కపోత హం
సమ్ములు హాయవిశేషములు గాఁగ 293

తే॥ లావుకలు దీతురులును గాల్బలము గాఁగఁ
గోకిలలు మత్తకరు లట్లు గేకవెట్ట
ధరణి ధరములె పెక్కరదములు గాఁగ
వర్ణనాతీత మయ్యె దర్పకుని దండు. 294

క॥ దుందుభులై సెలయేళ్లును
వందు లగుచుఁ జాతకములుఁ బాడంగా నిం
దిందిరములు సన్నాయి వ
లెం దిరుగుం బిల్లగాలి లెంకలవోలెన్. 295

ఉ॥ శీతలమందవాయువులు సేవకు లట్లు చరింప మారుఁడీ
రీతి ససైన్యుఁడై యటఁ జరించు సచేతనులం బొనర్చు చీ
రీతి స్మరార్భటంబునఁ బరీతుఁడు గాని యతండె యెన్న నా
సీతని స్త్రీబలం బది జయించినవాఁడె జగద్విజేతయా. 296

క॥ కామము క్రోధము లోభము
నా మూవురు ప్రబలఖలు లొనర్తురు క్షోభన్
బ్రామిడి వివేక నిధులగు
నా మౌనుల మెదల నేని నరనిముసమునన్. 297

తే॥ లోలుపతయును దంభంబు లోభ బలము
గామినీ జన మయ్యది కామబలముఁ

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

బరుషభాషణ మది క్రోధబల మటంచు
మునులు మున్నెంచి పలికిరి మొద లెఱింగి. 298

క॥ భామిని! విను సకలాంత
ర్యామి గుణాతీతుఁడుం జరాచరపతియా
రాముఁడు కాముక దైన్యము
నీమెయిఁ జూపించె జ్ఞాన మింపెసలారన్. 299

క॥ రామకృపైక నిధానుఁడు
కామాదివిషడామయములఁ గన్గొని త్రుంగం,
డేమెయి గారడి నెఱఁగిన
బూమెలకాఁ డాత్మమాయ త్రుంగని భంగిన్. 300

చ॥ హరిభజనం బొకండె సత్యమైనది, తక్కు ప్రపంచ మెల్ల న
స్థిరమును స్వప్నతుల్యమగుఁ, జెప్పితి స్వానుభవంబు నమ్ము మో
గిరిజ! యటంచు శూలి పలికెన్ గిరిజాతకు రామవృత్త, మ
ట్లరిగిరి వారు పంపయను నా కమలాకరముం గనుంగొనన్. 301

—: పంపా సరోవర్ణనము :—

మ॥ అమలంబై సుజనాంతరంగ మటు లొప్పారుగన్ సరోనీర మం
దమరన్ నాలుగు తీరముల్ దరిసి నీరానం జనున్ జంతువుల్
గుము లేఁ ప్రొద్దును దాతవాకిటను భిక్షువ్రాతముం బోలెఁ, ద
త్కమలచ్ఛన్న జలంబు జీవులకుఁ ద ద్బ్రహ్మావలోకం బటుల్.

మ॥ ఆవశంబై కడు దుర్నిరీక్ష్య మగు మీ లందున్ సుఖోద్వృత్తి హా
యి వసించెన్ వరధర్మశీలు రిల హాయిం గాలముం బుచ్చున
ట్లవలోకించి ప్రభుం బ్రశంస లిడున ట్లన్యోన్యముం గూయు వా
రివిహంగంబులు దానిఁ జూడవలె వర్ణింపం దరం బే? కా. 303

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ తమ్ములు విడెఁ దుమ్మెదము
త్తమ్ములు జుమ్మనుచు రేఁగి దరిఁజను పాంథౌ
ఘమ్ములను రమ్మని పిల్చు వి
ధమ్మున ద్విజకులము సమ్మదమ్మునఁ గూసెన్. 304

ఉ॥ తాలసమీప మందలరుఁ దాపసశాలలు వాని చుట్టునన్
సాలరసాల సాలములుఁ జంపకపాటల కేతకీతతుల్
బూలఁ దలిర్చు నందు నళిపుంజము జుమ్మని రేఁగి పాడు, నే
వేళల మందమారుతము వీచు సుశీతలగంధ యుక్తమై,
తూలఁగ మాని యోగ నియతుల్ పికపంచమనాద మొప్పెడిన్.

క॥ ఫలభరిత తరువు లొరగి వి
పులాస్థలిఁ, బరోపకారి పురుషుం డంతే
నలఘుతర సంపదం గను
కొలఁదిఁ గడు వినమ్రుఁడౌట క్రొత్తె జగతిన్. 306

—: బాటక చెందిత మెండి :—

ఆ॥ సొంపుఁ గులుకునట్టి పంపాసరంబున
మునుకువెట్టి రాముఁ డనుజుఁ గూడి
హాయిఁ గూరుచుండె నవనీరుహచ్ఛాయ!
జలువఁదనము మదికిఁ జెలువొనర్ప. 307

ఆ॥ అంతఁ బ్రభునిఁ గాంచ నరుదెంచి సురమునుల్
ప్రస్తుతించి చనిరి స్వస్వగతుల
నెయ్యమూని యంత నయ్యనుకంపాబ్ధి
వినిచెఁ బెక్కుకతల ననుజునకును. 308

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

....: నారదముని రామప్రభువును సందర్శింప వచ్చుట :....

తే॥ అంత వలవంతఁ బలువంత నలయునంత
విరహపీడితు భగవంతు నరసి తలఁచె
నమరముని నాగమం డితఁ, డౌ నటంచు
నాదు శాపముఁ దలఁదాల్చి బాద లొందె. 309

క॥ ఈతనిఁ గనుగొనఁ జననౌ
నీ తఱి నీ యదను పొసగ దే తఱి ననుచుం
జేతను విపంచి వెలయఁగ
సీతాప్రియు సన్నిధికిఁ జెచ్చెర వచ్చెన్. 310

ఉ॥ వేవిధులన్ రఘూద్వహుని వేడ్కఁ దలిర్పఁగఁ బ్రస్తుతించి యా
దేవమహర్షి వారలర దివ్యచరిత్రముఁ బాడి పాదరా
జీవము లర్థిఁ మ్రొక్కఁ రఘుశేఖరుఁ డక్కునఁ జేర్చి గ్రక్కునన్
వావిరి కూర్మి స్వాగతముఁ బల్కఁ బదమ్ములఁ గడ్గెఁ దమ్ముఁడున్.

శా॥ నానారీతుల వేఁడుచుం బ్రభుఁ బ్రసన్నస్వాంతుగా నెంచి య
మ్మౌనీశుండు కరాబ్జముల్ మొగుచుచుం బ్రార్థించు"నో సంశ్రితా
ధీనా! సీ వఖిలాంతరాత్మ వగుటం దెల్లంబు నీ కంతయుం
గానీ నామది నుండె నొండొకఁడు కాంక్షాలేశ మే మం"దనన్.

ఉ॥ మౌనికి జానకీవిభుఁడు మన్ననఁ బల్కె నెఱుంగు మయ్య! నా
మానసవృత్తి, భక్తులకు మా టొనరించన దేది చెప్పుమో
మౌనివరేణ్య! నీ వడుగ మాలిమి నా కిడరాని దెద్ది? స్వా
ధీనుఁడ భక్తకోటికి నదేయము లేదయ! వారి కేదియున్. 313

ఉ॥ మాను మెడంద మాను మనుమానము మౌనివరేణ్య! యాశ్రితా
ధీనుఁడ వారి కీఁజనని దెప్పర మౌ నద దేది లేదు నా

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

లోఁ గన నారదుం డిటనె లొచ్చిది సైఁపుము తెల్పుచుంటి నా
దా నభిలాష దేవర కనంతములైన యభిఖ్య లున్ననేన్. 314

క॥ ఏకైకాధిక మహిమము
వాకొనినం గాని శ్రుతులుఁ వానికి నెల్లన్
గాకుత్స్థ రామ నామమె
ప్రాకటముగఁ బాపపతగ వాగుర యగుఁజూ. 315

క॥ రాకానిశ నీభక్తియు, రా
కాశశి నీదు రమ్యరామాహ్వయమౌఁ
గా కపరాఖ్యలు తారలు
చేకొని నెలవుండు భక్తచిత్తాభ్రమునన్. 316

చ॥ అన విని "యేవమ" స్తని దయానిధి పల్కిన దేవమౌని నె
మ్మనమున సమ్మదమ్మునఁగొని మస్తమువంచి ప్రభూత్తమాంఘ్రులం
గనుఁగొని హృష్టచిత్తుఁడయి క్రమవిస్రమ మృదూక్తి యుక్తి ని
ట్లనె విను దేవ! యొక్కపరి నంచితి మున్ నిజమాయ నాపయిన్.

చ॥ కలఁచి కలంచి నన్నదియ కాఱియ పెట్టె వివాహమాడఁగా
వలపును బుట్టఁజేసి వలవంతలఁ బాలిడి, యేల నాఁడు నా
తలఁపటు లడ్డె తయ్యా! యనఁ దన్మని కిట్లనె లాఁతియందు నా
సల విడి నన్ భజించు జను సాఁకుదుఁ బిల్లలఁ దల్లి రీతిగన్. 318

క॥ నిప్పునఁ జేతుల్వెట్టెడి
యప్పాపలఁ దల్లి వట్టు నజ్ఞానదశన్
దప్ప కటు కనదు ప్రాజ్ఞుల
నప్పగిదిని గాంతుమ చ్ఛిరితార్భకకోటిన్. 319

ఉ॥ భక్తుల నమ్మ నాదు పినపాపలటంచు వివిక్తులన్ నిగా
సక్తుల శక్తియుక్తులయి జ్ఞాన మెఱింగిన ప్రౌఢు లట్ల నే

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

యుక్తి నెఱుంగు భక్తశిశు పూను మదీయబలంబుఁ బ్రాజ్ఞుఁ డీ
యుక్తి స్వశక్తి నిల్చు నుభయుల్ వశులే మదమోహకోటికిన్.

తే॥ అజ్ఞుఁ బ్రాజ్ఞు నలంచు గామాదిరిపుల
నెఱిఁగి ప్రాజ్ఞులు నన్నుఁ గొల్తు రెల్లవేళ
భక్తి నేమఱ రెంత వివిక్తులైన
భక్తులంతునుఁ బరఁగు నా వత్సలతను. 321

క॥ కామక్రోధ మదేర్ష్యా
వ్యామోహము లతులసేన లా మోహునకీ
కామాదిసేన లన్నిట
నా మాయారూపి యతివ యతిదుఃఖదయా. 322

తే॥ అనుచు వాకొను శ్రుతిపురాణాళి యెల్ల
మోహకల్పిన వసంతంబు మోహనాంగి
జపతపోముఖ్య సరసుల సలిల మెల్ల
వట్టిపోఁజేయు గ్రీష్మంబు వాలుగంటి. 323

సీ॥ మోహాటవీ మనోమోహావహం బైన
కాంత వసంతంబు కాంత యెన్న
జపతపోనియమాది సలిలాశయంబు సం
శోషక గ్రీష్మంబు యోష యెన్నఁ
గామమోహాది భేకామోదదం బైన
వర్షర్తు వెన్న నీ పడఁతిమిన్న
ఘోరదుర్వాసనా కుముద సముదయము
దావహ శరద యీ యతివమిన్న
సకల ధర్మాంభోజ సముదయ శ్రమదంబు
హిమదంబు హేమంత మీ మదంతి

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

మమతాయవాస సంవర్ధన దక్షమౌ
శిశిరర్తు వెన్న నీ చానమిన్న 324

తే॥ దుష్కృతోలూక సుఖదార్తి దోష యోష
సత్య శీల సుధీ ఝుష జాల బాల
యువగుణంబుల బ్రోవు హృద్వ్యథల లావు
నంచు వాల్గంటియంటు నీ కంటనీయ. 325

చ॥ అన విని రామభాషణము ల మ్మునిముఖ్యుఁడు మేన్ గగుర్పడం
గనుగవ బాష్పవారి యుబుకన్ విభుఁగాంచి వచించె నో కృపా
వననిధి! దాసకోటి నిటు వత్సలతన్ నుయతన్ నినుంబలెం
గను ప్రభుఁ డెవ్వఁ డట్టినినుఁ గాననివాఁ డధమాధముం డనన్.

తే॥ భ్రమముఁ దెగఁగోసి నినుఁ గొల్వ రాని యట్టి
మందభాగ్యు లమితమందు లందు, మఱియు
దేవ! విన్నప మొకఁ డుండెఁ దెలియఁ జెప్పు
సాధుజన లక్షణమ్ములు సకలము నన. 327

క॥ భూరిజ్ఞాన విశారద!
నారద! విను సాధులక్షణముల వచింతున్
వారికి వశుఁడను గాఁదగు
నా రమ్య సులక్షణముల నని హరి పలికెన్. 328

చ॥ అనఘుఁ డకించనుండు పరమార్థరతుం డవికారధీరుఁడున్
వినయి నయానయజ్ఞమతి వేదపురాణ యథార్థ వేదియున్
గొనముల బ్రోవు జ్ఞానముల కుప్ప నిజంబునె ధర్మకోటి ని
గ్గని తలపోయువాఁడు నిరహంకృతి సంసృతిదుఃఖదూరుఁడున్. 329

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

చ॥ అనయము మత్పదాబ్జములయందునె కాకెద దేహగేహచిం
తన మొనరింప నట్టిఁడును ధర్మగతిన్ నిపుణుం డశంకియుం
దన గుణ మొగ్గడింపఁగ ముదం పడుచుండఁ డెదం బరస్తుతిన్
విని తనియున్ జనంబులను బ్రీతులఁజేయు ఋజుస్వభావుఁడున్.

క॥ సమశత్రు మిత్రుఁడును సం
యమ నియమ వ్రతధరుండు హరిగురుధరణీ
సుమనః పదానురక్తుఁడుఁ
దమి మీఱం గొల్చు మత్పదము లశపటిమై. 331

క॥ పొరవడియును జెడ్డతోవల
దరిఁద్రొక్కనివాఁడు దంభదర్పవిహీనుం
డురవడి మద్గుణలీలలు
నిరతము వినుఁ బాడుఁ దలఁచు నెయ్యము మీఱన్. 332

తే॥ అతడు నిర్వ్యాజు పరహిత రత సుశీలుఁ
డతఁడు గానముల ప్రోవు పుణ్యముల తావు
సాధు వాతఁడు సాధు లక్షణము లివియ
శేష భాషాదులకునేనిఁ జింత జేసి. 333

తే॥ తరమె సాధుగుణంబుల దరిఁ గనంగ
ననుచు వర్ణింప రాఘవు నమలకమల
చరణములఁ గొల్చి పలుమఱు శిరము వంచి
నారదుం డేగెఁ బ్రజ్ఞావిశారదుండు. 334

చ॥ ఇటు తననోటఁ దానెకద మెంచి వచించెఁ బ్రపన్నరీతి న
క్కటికపుఁ బెన్నిధాన మనుకంప నహా! భవబంధ మూడ్చి, లం
పటములఁ గోసి, యాసలను బాసి సుగంబుల రోసి యా హరిం
బటు తరభక్తి మగ్నులగువారల నెంతటి భాగ్యవంతులో. 335

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ ఈ రావణారి యశమును
గోరికఁ గీర్తింప వినఁగఁ గొండంతలుగా
శ్రీరామభక్తి దృఢమగు
భూరితపో యోగయాగముల నలయకయే. 336

క॥ పడఁతులను దీపశిఖలన్
మిడుతవు గాఁబోకె మనస! మిడిసి పడక లో
విడనాడి కామమదముల
నుడుగక సత్సంగతిని రఘూత్తముఁ గొలువుమా. 337

ఇది శ్రీమద్భారద్వాజసగోత్ర పవిత్ర శ్రీరామనార్య సుబ్బమాం
బాతనూభవ సుజన విధేయ సూర్యనారాయణ నామధేయ
ప్రణీతంబును, సకల కలికలుష విధ్వసనంబునగు శ్రీమదాంధ్ర
తులసీరామాయణంబను శ్రీరామచరిత మానసాంధ్రీకరణం
బున విమలవైరాగ్య సంపాదన నామకంబగు తృతీయ
సోపాన మరణ్యకాండము సమాప్తము

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

శ్రీమదాంధ్ర
తులసీరామాయణము
కిష్కింధా కాండము

—: మంగళాచరణము :—

శా॥ కుందేందీవర సుందరాంగరుచు లా గోవిప్రబృందప్రియుల్
సౌందర్యాంబు నిధుల్ వివేకనిధులున్ సద్ధర్మనిష్ఠుల్ మహా
నందాంభోధులు జానకీవిచయనోన్మగ్నుల్ ధనుర్ధారులున్
వందీభూతచతుశ్శ్రుతుల్ రఘుకులుల్ భక్తిన్ ప్రసాదించుతన్.

శా॥ వేదాంభోనిధి నుద్భవించి కలిదుర్వృత్తౌఘ విధ్వంసమై
వై దేహీసతి ప్రాణమై భవరుజా భైషజ్యమై యవ్యయం
బై దుర్గేశుని మోముజాబిలిని జెన్నారున్ సతం బెద్దియా
వై దేహీపతి రామనామసుధ నాస్వాదింతు ధన్యాత్ములే. 2

క॥ శ్రీకైవల్య నిధానముఁ
బ్రాకట కలికలుషహారముఁ, బరమ సువిజ్ఞా
నాకము శంభునివాసము
నా కాశీపురి భజింప నరుగవె మనసా! 3

క॥ మీటి సురాళి దహించెడు
ఘోరహాలాహలముఁ బట్టి గ్రుక్కం బెట్టెన్

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

భూరికృపాకూపారుఁడు
గౌరీశున కెవ్వ రీడు కారుణికులలోన్. 4

....: సుగ్రీవుఁడు రాఘవులను గన్గొన హనుమంతు నంపుట :....

చ॥ చని చని ప్రోలఁ గాంచఁగను క్ష్మాపతిసూనులు చిత్రకూటమున్
దినమణిసూనుఁ డగ్గిరిని నిల్చి ప్రధానులఁగూడి వారి రా
కను గని భీతిమై హనుమఁ గన్గొని పల్కె వటూత్తమాకృతిన్
జని కని రాఁగదయ్య! పురుషర్షభు లీ బలశాలు రెవ్వరో! 5

ఉ॥ వాలి నియుక్తులేని బలవంతులు వీరని సైగ సేయు మీ
శైలము వీడి పాఱెద వెసం గనిరాఁగద వన్న! యన్న నా
గాలికొమారుఁ డంతఁ జని క్ష్మావిబుధాకృతి రాఘవాంఘ్రులం
గేలు మొగిడ్చి పల్కె నృపకేసరివేషములన్ వనాటులై. 6

ఉ॥ ఈ వనశీతవాతముల నెండల నీసుకుమారదేహ మిం
దీ విపథంబులం బదము లెంతయునుం గసుగందియుండ మీ
రీ విధిఁ గానఁ దిర్గుకత మెయ్యదియో! సుకుమారమూర్తులున్
భావభవాభు లీ రెవరివారు? త్రిమూర్తులలోనివారలో! 7

క॥ నరనారాయణులో మీ
రిరువురు భూభరము డింప నెల్లజగంబుల్
పరమకృపఁ గావ ధరణిన్
నరరూపమునొందినట్టి నారాయణులో! 8

ఉ॥ నావుడు బ్రహ్మచారి వచనంబుల కానృపసూనుఁ డన్న! యెం
దా విధి వ్రాఁతలం దుడుచునట్టి వలంతి యెవండు? మే మయో
ధ్యావిభు నాత్మజాతులము, తండ్రినుడిన్ వనికేగుదెంచి యి
చ్చో వనితన్ హరింప దనుజుం, డిటు రోయుచునుంటిమాయమన్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ అనుజులము రామలక్ష్మణు
లనువారము దశరథేసు నాత్మజుల మిటుల్
వినం బలికితి మా చరితము
వినిపింపఁగదయ్య! నీదు విధ మిఁక విప్రా! 9

చ॥ అనవుడు నా వటుం డతని నాత్మ నిజప్రభుగా నెఱిఁగి, మ్రొ
క్కె నడుగుదమ్ములంబడి, సఖి! యుమ! యాతనిప్రీతి నేయునన్
దనువు గడున్ గగుర్పొడువఁ దద్రుచి రాకృతిఁ గాంచుఁ గాని మో
మున నొకమాట రా, దటుప్రమోదవశుం డయి కొంత కెట్టులేన్.

చ॥ తుద కెద నుఱ్ఱఁ జేసి యిటు తోరపుబత్తి నుతించె దేవ! యే
మది నరువోలె నడ్గ దిటు, న్యాయమగున్ ననుఁబోటి శద్గ ని
య్యది మతిమందుఁడన్ జడుఁడ నజ్ఞుఁడ మోహవశుండ నౌటచేన్.
మదిఁ దెలి వింతలేక విభుమాయకు లోనయి కాననైతి నిన్. 11

క॥ జ్ఞానవిహీనుఁడ మోహా
ధీనుఁడనై యేను మఱచితిం గాక నినున్
దీనశరణ్యుఁడవై భగ
వానుఁడవౌ నీకు మఱువ వచ్చునె నన్నున్. 12

తే॥ అగణితములైన దేవ! నా యవగుణములు
పాటిసేయవు కలనేని బంటు దొసఁగు;
జీవుఁ డల నీదుమాయను జిక్కి భ్రమయ
నెంచ నీకృప నిస్తారహేతు వగుట. 13

ఉ॥ దేవర యంఘ్రులాన యిదె తెల్పెద నిక్క మెఱుంగ నింత సే
వావిధిఁ దల్లిదండ్రులకుఁ బాల్పడు బాలుఁడు నిర్విచారుఁడై
యేవిధి నుండు నట్ల భటుఁ డీశునె నమ్మి భరమ్మువైచి తా
నేవిధి నిర్విచారుఁ డగునేని భరం బది స్వామిదే యగున్. 14

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

చ॥ అని వటువేషుఁ డాతఁ డిటులాడి పదంబులఁ బడ్డ స్వప్పమ
య్యెను నిజవానరాకృతి యదెల్ల, ముదం బది నిండి నెమ్మదిం
గనుఁగొని వాని బ్రీతి రఘుకాంతుఁడు గ్రమ్మన ఱొమ్ముఁ జేర్చి యి
ట్లనె నిజసమ్మదాశ్రువుల నా సుభగున్ జలకమ్ము లార్చుచున్. 15

క॥ విను మో కపికులతిలకా!
మనమున నీ యలఁతితనము మాను సుమిత్రా
తనయుని కంటె నినుం గడు
నినుమడి ప్రేముడిని గాంతు నిది నమ్ము మెదన్. 16

క॥ అందఱు సమదర్శిగ న
న్నందురె కానీ యెవా రనన్యగతికులై
డెందములఁ దారు భటులని
కందురొ చరాచరాత్ముఁగా నన్నెపుడున్. 17

ఉ॥ వారలు నా కతిప్రియులు వారికి నేనుఁ బ్రియుండ నౌదు నాన్
మారుతి మాననీయులగు క్ష్మాపతిసూనులఁ గాంచి కౌతుకం
బార వెతల్ దొలంగ నిటు లాడెఁ బ్రభూ! కలఁ డింపు నీ గిరిన్
సూరసుతుండు కీశపతి శూరుఁ డతం డిట నీకు బంటగున్. 18

క॥ సుగ్రీవనాముఁ డాతం
డీ గ్రావంబున వసించు నిట మీరు మహో
దగ్రతఁ జెలిమి నొనర్చి త
దగ్రజ భీతిన్ హరించి యభయము నిడుఁడీ. 19

:— హనుమంతుఁడు రామసుగ్రీవులకు మైత్రిఁ గూర్చుట :—

మ॥ అటుపై నాతఁడు సీతజాడఁ గనుఁగో నంపంగలాఁ డయ్యా! మ
ర్కటకోటిం బలుచోట్ల కంచుఁ దమిమీఱం బల్కి తద్వృత్త మం

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తట వారిం దనమూఁపుపై నిడి జగత్ప్రాణాత్మజుం డద్రిపై
కిటికిం దెచ్చెను వారిఁ గాంచఁగనె సుగ్రీవుండు తన్ ధన్యుఁగాన్.

చ॥ మదిఁదలపోసి పాదముల మస్తము మోడ్చిన రామచంద్రుఁడుం
గదిసెను భానుసూనుఁ గడుగారవ మారఁగ సానుజన్ముఁడై
పదపడి నాడుచెల్మి కెటు పొల్పడువారలు వీర లంచతం
డదవద లాడునంత ననిలాత్మజుఁ డయ్యథ యేతిహాసముల్. 20

క॥ ఒండొరుల కౌఁగిలిఁగ నాడుచు
నొండొరు కరములను గలిపి యొనర సలిపె నా
చండాంశు వంశజునకును
జండాం శూద్భవున కగ్నిసాక్షిక మైత్రిన్. 21

ఆ॥ కర్మసాక్షికులుఁడుఁ గర్మసాక్షిసుతుండు
ననలసాక్షిమైత్రి నట్టు లూని
మర్మ మెఱుఁగ నట్టి నిర్మలమౌ కూర్మి
నుండు నంత లక్ష్మణుండు లేచి. 22

తే॥ తమ యుదంత మదంతయుఁ దాల్మిఁ బలుకఁ
గనుల నీరిడి సుగ్రీవుఁ డనె మహీజ
లభ్యమౌ నయ్యలార! తలంకవలవ,
నొక్కయెడఁ గొండ నిందుఁ గూర్చుండి నేను. 23

ఉ॥ మంతన మున్న వేళ నిజమంత్రులఁ గూడి యొకప్పు డిందు దు
శ్చింతునిచేత జిక్కి వెతఁ జెందుచుఁ గుందుచు గూయివెట్టు నీ
మంతిని నంతరిక్ష ఘనమార్గమునం జనఁగాంచినాఁడ, నా
యింతియు "రామరామ" యను చియ్యెడ నన్ గని వైచె వస్త్ర
మున్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

చ॥ అని యిటులాడి చీరచెఱఁగందుల కాతఁడు దెచ్చిచూప నా
యినకులుఁ డంత దానిఁ గదియించి మెదన్ విలపించె, భానునం
దనుఁడు దలంక మాను మెడఁదన్ దిటమూనుము సీతఁ దెచ్చు సా
ధన మొనరింత మంచు, మిముఁ దన్పుదు సేవల నంచుఁ దేర్పఁగన్

క॥ చెలికాని పలుకులన్ విని
యెలమిం గరుణాపయోధి యినకులతిలకుం
డిల నీవు వని వసింపఁగఁ
బలుకుము కారణ మ దేదోఁ భానుజ! యనినన్. 26

....: సుగ్రీవుఁడు రామునకు నిజవృత్తాంతమును దెలుపుట :....

ఉ॥ వానరనాథుఁ డాడె విభు! భ్రాతలమై హరిసూనుఁ డేనునుం
బూనిన చెల్మి నుండ మయపుత్రుఁ డొకప్డు నిశీథమందునన్
మా నగరాంగణంబుకెలనం జని వాలిని బోరఁ బిల్వ నా
వానరనాథుఁడుం బగతుబల్మి సహింపక వెంటనంటెనన్. 27

శా॥ ఆ మాయావియుఁ బాఱి తూఱె గుహలో నా వాలి వెన్నంటెరా
నే నూయన్నను గూడి పో, నతఁడు నన్వీక్షింపు మాసార్ధ మీ
వీ మాసార్ధముదన్క నే మగిడిరానేన్ వానిచేఁ గూలిన
ట్లే మై నెంచు మటంచుఁ జెప్పె చన,నట్లే నే నిరీక్షించితిన్. 28

మ॥ అటు మాసార్ధము నిల్చి నెత్తు రట నేత్రై పాఱి యాదుండి రాన్
దిటవుం జేసితి వాలిఁ గూల్చి యసురాధీశుం డిఁకన్ వచ్చి యి
చ్చట నన్నుం బరిమార్చునంచు నొకపాషాణంబుఁ దద్ద్వారమం
దట నడ్డంబిడి యూరికిం బఱివిరా నచ్చోఁ బ్రబుధానుల్ ననున్. 29

తే॥ ఆ యరాజిక దేశంబు నరసి నాకు
బల్మిఁ బట్టముఁ గట్టిరి పట్టుపట్టి

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

యంత వాలియు మాయావి నణచి వచ్చి
కంటఁ గనలేక నన్నంతఁ గంటకించి. 30

తే॥ భేదభావంబుఁ దాల్చి నా పీఁచ మణఁచి
యాలితో నాదు సర్వస్వ మపహరించె,
వాని భీతిని నిల్వలే కేను సకల
భువనముల విహ్వలుండనై తివిరి తిరిగి. 31

—: రాముఁడు వాలిని వధింపఁ బ్రతిజ్ఞఁ బూనుట :—

చ॥ కడ కిట శాపభీతిమెయిఁ గా లిడఁబోఁడని ఋష్యమూక మం
దోడయఁడ! కాలముం గడుపుచుంటిని గన్మఱుఁగౌచు వాలికిన్
బెడవడి యన్నఁ, దద్వ్యథల వించును దీనదయాళుఁ డమ్మెయిన్
గడిమి భుజంబు లుబ్బఁ జెలికానిఁ గనుంగొని యొక్కకోలనే. 32

చ॥ పుడమిని గూల్తు వాలి విధి భూతపతిన్ శరణంబుఁ జొచ్చినన్
నొడల నుసుల్లు నిల్వ దిఁక, నోసఖ! యెవ్వఁడు మిత్రదుఃఖమె
య్యెడ నిజదుఃఖమే యనఁడొ యెంచిన నాతనిఁ బాపమౌ; నెవం
డెడ సఖు దుఃఖలేశమును హేమమహీధర సన్నిభంబుగాన్. 33

తే॥ కొండయంతటి తనగోడుఁ గొండికదిగ
స్వార్థ లేశము లేనట్టి సరళమతిని
గనెడు సహజ ప్రవృత్తి యేజనుల కొదవ
దట్టి మూఢులు సేసెద రెట్టు మైత్రి! 34

క॥ కుపథప్రవర్తినైనను
సుపథంబున నడప వలయుఁ జూపి గుణము మా
నుపవలయు నవగుణంబుల
నెపుడు హితము సేయవలయు నెఱిఁగి స్వశక్తిన్. 35

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

కం॥ మతి శంక సేయవల ది
చ్చుతటిం బుచ్చుకొను నట్టిచో నాపదలన్
శతగుణము గాఁదగున్ స
ఖ్యత విధివిహిత గుణము లివె యాప్తత కన్నా॥ 36

కం॥ ముందు మృదూక్తుల నాడుచు
వెందిరిగి యనిష్టమెంచు విషమహృదయుఁడై
యెం దహిగతి గతివంకర
డెందముగల మిత్రుసంగడిన్ విడ మేలౌ. 37

చ॥ కృపణనృపాలుఁడుం గుటిలకింకరుఁడున్ శఠుఁడౌ సఖుండు దు
ష్కపటవిచారనారియు నిజ బుగ శూలము లట్టివార లో
కపివర! చింత మాను మెదఁ గార్యము లెల్లను దీర్చువాఁడ నే
నిపుడ యటన్న సౌరి యనె నెన్నఁగ వాలి మహాబలశాలిసూ. 38

—: సుగ్రీవ శరణాగతి :—

మ॥ అని యా దుందుభి బొందిఁ జూపిన ననాయాసమ్ముగా దాని జి
వ్వనఁ గూలంబడఁ దన్నె రాఘవుఁ డెదం బూషాత్మజుండగ్రజుం
దునుమాడంగల వీరుఁ డంచెఱిఁగి చేతోవీథి జ్ఞానోదయం
బొనగూడన్ గుఱుతించి యాత్మవిభుఁగా, నుల్లాస మేపారఁగన్. 39

కం॥ అడుగడుగున కడుగులఁ బడి
యొడయనిఁ గడుబత్తి మ్రొక్కి యొడయఁడ వినుమీ
యొడఁ దిరము కుదిరె నీదయ
విడి సర్వము నీ పదారవిందము లెంతున్. 40

మ॥ సుఖసంపత్పరివారముల్ విడిచి యెచ్చో నిన్నె సేవింతు, నీ
యఖిలంబున్ భవదీయభక్తివిధి బాధాపాదకం బందు, దా

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

యఖిలాత్మా! సుఖదుఃఖముల్ జగతి మాయాకల్పితంబుల్, మహా
సఖుఁడా వాలియు, వానిఁబట్టియె భవత్సందర్శనం బబ్బుటన్. 43

మ॥ కలలోఁ గన్న విచిత్రమౌ కలను మేల్కాంచన్ మదిన్ వింతయై
తలఁపన్ వచ్చినపుచ్చు నయ్యె నెడఁదం దద్వైరభావంబు, నీ
చెలుముల్ మచ్చరముల్ సుగంబులు వెతల్ సీ! మాయకుటుంబన్నకం
బులు, లే దే పరమార్థమందుఁ, బ్రభు! యెప్డుంగొల్తు నీపాదముల్.

మ॥ సకలంబున్ విడి నీపదంబు లెద నిచ్చన్ నిల్పి సేవింపఁగా
సకృపం జూడనె న, న్ననన్ విని వివస్వత్పూనువిజ్ఞాన ధా
ణి కకుత్స్థాన్వయ భూషణుం డనె నిటుల్ నిక్కంబగుంగాక కీ
శ కులాధీశ్వర నీదుప ల్కెటు లసత్యంబౌను నా. వాణియున్. 43

తే॥ నటుఁడు మర్కటి నాడించి నటులె ప్రజల
నెల్లవారల నాడించు నల్లరాముఁ,
డినతనూజునిఁ దోడ్కొనిచనియె లీలఁ
గేల విల్లమ్ములను దాల్చి వాలిఁగూల్ప. 44

—: సుగ్రీవుఁడు వాలిని యుద్ధమునకుఁ బిలుచుట :—

క॥ అటు చని చని సుగ్రీవుని
బటురయమున వాలినెదుర, బంప నతం డా
ర్భటితోడ రాము బలిమిని
దిటవరియై గర్జఁజేసి దీకొన వచ్చెన్. 45

శా॥ ఆ సుగ్రీవుని సింహనాద మటు కీశాధీశుఁ డాలించి రో
రోసం బీసుఁ బెనంగొనం బటివిరాఁ ద్రోవన్ నిరోధించి తా
రాసీమంతిని భర్త కిట్మొయి ననెం బ్రాణేశ! కన్గొంటివే!
యా సుగ్రీవుని చెట్టవట్టిన సితశ్యామాంగులౌ వీరులన్. 46

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ఉ॥ కోసలరాజనందనులు కోమలమూర్తులు రామలక్ష్మణుల్
వాసిగ మిత్తినే నెదిరి వంచెడివా రని వారి భూరితే
జోఽసమకీర్తులం దలఁచి చూడుము, వారని వైరభావముం
బాసి మనఁబునన్ నిలుపు వారి ననన్విని వాలి యిట్లనెన్. 47

క॥ మానిని! నీ మనమున నను
మానమ్మును మాను భీరుమానసవై బెం
కూని వచించెదవే యిటు
కానీ సమదర్శి కాఁడె కాకుత్స్థుండున్. 48

క॥ పోనిమ్ము వానిచేతనె
పోని మ్మాయుసు రబ్బెనఁ బూర్ణఫలుఁడనై
నే నెమ్మెయి ధన్యుఁడ నౌ
దీ నెమ్మెయి నంచుఁ బలికి డేగ నతండున్. 49

శా॥ కీశేశుండు మహాభిమానమున సుగ్రీవుం దృణప్రాయుఁగా
నాశంకించుచు నేగి వానిఁ గని బిట్టగ్గల్కె త్తి పైఁబడ్డ నా
కీశేశున్ వడిఁదాకి పోరె నని సుగ్రీవుండు నుగ్రాక్షుఁడై,
కేశాకేశి హుటాహుటిం బెనఁగు చా కీశేశుఁడుం దమ్ముఁడున్. 50

ఉ॥ అమ్మెయి హుంకరించుచు నహంకృతి మీరఁగ వాలి ముష్టిఘా
తమ్మున ఔమ్మదల్పఁ దనతమ్ము నతండును వజ్రతుల్యఘా
తమ్మున విహ్వలుండయి భ్రమతమ్ముగఁబర్విడి రాముపాలి కా
ర్తమ్మునఁ బల్కెఁ జెప్పితిఁగదా! యతఁడన్నయ గాఁడుమృత్యువే.

చ॥ అన విని జానకీపతి, సమాకృతు లౌటను మీర లిర్వురున్
బనివడ నానవాలు గనుపట్టమిఁ గొట్టఁగనైతి నంచు నా
తని నిముగం దదంగము వ్యథారహితంబయి వజ్రమయ్యె, గు
ర్తున కొకమాల వైచి మెడఁ బ్రొద్దుకుమారునిఁ బంపెఁ గమ్మఱన్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

—: రాముఁడు వాలిని వధించుట :—

ఉ॥ క్రమ్మఱ భానుసూనుఁ డటు రాఁ గని వాలియుఁ దాఁకె వారి క
ట్లమ్మెయిఁ బోరు ఘోరమగునంతర ఘూర్తముఁడందు నొక్కవృ
క్షమ్మునఁ బొంచి చూచుచు వికర్తనసూతి బలచ్ఛలమ్ములం
గ్రమ్మునఁ బోరిపోరి యుడుగం గని బాణము నేసె వాలిపై. 53

శా॥ ఆకర్ణాంతము లాగి వీడ విశిఖం బాజానకీజాని, యం
దా కీశాగ్రణి యొమ్మగాడి వికలుండై కూలి మ్రోలం గనెం
గాకుత్స్థుం గరుణాపయోధి విలసత్కంజాక్షు శ్యామాంగునిన్
రాకాచంద్రముఖున్ జటాధరు ధనుర్బాణచపాణిన్ హరిన్. 54

క॥ చిత్తమ్మును సీతేశపదా
యత్తమ్మొనరించి తెలిసి యాదిమపురుషున్
దత్తనువును ధన్యముగా
నత్తఱిఁ దలపోయు చెడఁద నతికుతుకమునన్. 55

క॥ లోపలఁ గుతుకము నిండఁగ
బైపైనఁ గటూక్తులాడు వదనమున విభూ!
స్థాపింప ధర్మసేతువు
నీ పుడమిని బుట్టితంట! యిట్టిఁడి నీకున్. 56

తే॥ చెట్టువట్టుఁగ సుగ్రీవుఁ డెట్టి చుట్ట
మెట్టి మార్తుఁడ నేనైతిఁ జెట్టుచాటు
బొంచి పరిమార్ప బోయనివోలె నిట్టు
సర్వసమవర్తి కగునె? నాన్ తెమ్మవిభుఁ డనె. 57

శా॥ తోడంబుట్టినవాని యాలు సుత తోడ్తాఁ జెల్లెలుం గోడలుం
గూడం గూఁతురువంటివార లని రొక్కం ద్రంపేదు నీ వొక్కతెం

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

గూడంగా నిన్నుఁ గూలనేసితిని గన్గోఁ దప్పులే దిందుఁ, దు
న్నాడన్ వచ్చితే? మద్భుజాశ్రితునిగా నాలించియున్ వీనినిన్. 58

చ॥ అనుజుని వీని మద్భుజబలాశ్రితుగా మదిలో నెఱంగియున్
వినక వధూపదేశమును వీఱ్ఱిడివై దురహంకృతిన్ మతిం
దునుమఁ దలంచి తిట్టి నిను దుర్జనునిం దునుమాడఁగా నఘం
దనునది లేదు నా కనఁగ నాత్మ వివేకమునంది వాలియున్. 59

చ॥ చతురుఁడ వీవు నావచనచాతురి నీకడఁ జెల్ల, బోదు నేఁ
బతితుఁడ నాదునే! పతితపావన! యంత్యమునందు నిట్టు నీ
గతియె లభించెఁగాన, ననఁ గమవినమ్ర మృదూక్తియుక్తి కం
దతని శిరంబుఁ జేనిమిరి యర్మిలి నా ప్రభుఁడాడె నీవిధిన్. 60

క॥ మనఁగ మనసయ్యె నేనిన్
మను మచలముఁ జేతు నీదుమను విది యుసురుల్
తనువున నిలిపి, యనంగనె,
వనచరవిభుఁ డాడె నిటులు వనచరసఖుతోన్. 61

సీ॥ జన్మజన్మములందు సాధించుమునుల కే
రామనామము నోట రాదొ కడకు
నవినాశి శంకరుం డఘనాశి కాశి నే
పేరిబల్కిని ముక్తి వెట్టు జనుల
కంతు నెఱుఁగ మంచు నంతములే దంచు
నే నామమహిమంబు నెంచు శ్రుతులు
పంచానిలంబుల బంధించి మదివంచి
యింద్రియాళి జయించి యాప్ప డించి. 62

తే॥ నిచ్చ లేనామము జపించి నిన్నుఁగాంతు
రట్టి నామాధిదేవతవైన నీవు

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

కంటఁబడితివి నోములపంట వగుచు
నిట్టి భాగ్యము నా కెట్టు పట్టు మగుడ. 64

ఆ॥ సాభిమాని నంచు నరసి నా చందంబు
బొంది నుసురు నిలుపుమందె కాని
పెట్టుచెట్టుఁ గొట్టి చెట్టతుమ్మను బెంచు,
చెట్టయేసి వీడఁ డిట్టి యదను. 65

క॥ కరుణాకటాక్ష వీక్షణ
నరసి ప్రపాదింపు యవ కాంగ్ర్యనుర క్తిన్
వఱలఁగ నెదఁ గర్మగతిన్
దొరకొని యేయోనులందుఁ దొరలినఁగానీ. 66

తే॥ వీఁడు నావాఁడు ననుబోలువాఁడు బలిమి
కలిమి వాఁడిమి పోఁడిమిఁ గన్నవాఁడు
భద్రపద మిడి యోరామభద్ర! వీనిఁ
దనయు నంగదు భటుగఁ జేకొనఁగదయ్య! 67

క॥ అని యీగతి రాఘవపద
వనజంబులఁ బ్రీతి దృఢముపఱచి తురాషా
డైనయుఁడు సుఖముగ మేన్విడె
క్షణమున గరి కంఠసరము జార్చిన యట్టుల్. 68

శా॥ ఆ రాముం డటు వాలికిన్ నిజపదం బర్థిం బ్రసాదింపఁగాఁ
బౌరుల్ బల్విడి వచ్చి రాత్రమున న వ్వార్తన్ విననారయున్
బోరం బాదుక కేశపాశము విడన్ మూర్ఛిల్లుచుం దేరుచున్
శారీరస్సృతిఁ దప్పి నేలఁబడి ఫల్ చందాల వాపోవుచున్. 69

చ॥ ఒడిఁ బతిశీర్ష మంచుకొని యుగ్మలి మోమును గాంచి హా
పెడచెవిఁబెట్టి నా నుడులఁ బృథ్విని గూలితె! ప్రాణనాథ! నే

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

నుడివిన నేరవైతివి కనుంగొనఁ గాలవశుండవౌట, నీ
కొడుకున కేమిసెప్పి సురకోటులఁ జూడఁగఁ బోతి వక్కటా! 70

తే॥ అటులు వాపోవు వనచరార్ధాంగి కపుడు
రామదేవుఁడు మాయ దొలఁగఁ బలికెఁ
బంచభూతప్రపంచ మీ పాడుబొంది
యెదుటఁ బడియుండె, దేని కీ వేడ్త్ర యిపుడు. 71

తే॥ అట్టి జీవుండు, నిత్యుండు నవ్యయుఁడగు
నన వివేకము గల్గి యా యలరుఁబోఁణి
రామపద మంటి భక్తివరంబుఁ గోరి,
చనియె; నోరామ! యారామచంద్రుఁ డెల్ల
వారి బొమ్మల ట్లాడించు భ్రమయఁ బెట్టి. 72

ఉ॥ అంతఁ గృపాంతరంగుఁ డరుణాత్మజుచే జరిపించి వాలి కా
యంతిమకృత్య మంతయు, నిజానుజుఁ బిల్చి ప్లవంగరాజుఁ గా
వింతువుగాక యీ ప్లవగవీరుని వీటికి నేగు మన్న న
త్యంతము భక్తి మ్రొక్కి పురి కందఱు నేగిరి రాముపన్పునన్. 73

:— సుగ్రీవ పట్టాభిషేకము :—

క॥ సౌమిత్రి యంతఁ బౌరుల
భూమిత్రిదశులను బిలిచి భువిఁ గపిరాజ్యం
బా మిత్రసూతి కిచ్చి మ
హామైత్రిని యౌవరాజ్య మంగదున కిడెన్. 74

ఉ॥ వాలిభయంబు శూలమయి బ్రామిడి దండడివెట్టఁ డెంద మా
మూలమునన్ మనోవ్యథల మున్గి యహర్నిశ లార్తిఁ గూలుచా
శైలములం జరించు వనచారిని గద్దియ నిల్పె నద్దయా
శాలి సుశీలి, రాఘవుని సాటికివచ్చు హితైషు లేరిలన్! 75

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

చ॥ గురు పితృ మాతృ బంధుహిత కోటుల రాఘవుఁ బోల రెవ్వరీ
ధరణి హితైషులం దలఁపఁ, దక్కు సురర్షినరాదు లాచరిం
తురు హితమెందు స్వార్థమునె తోరముఁ గోరుచు, నట్టిస్వామిగా
నెఱిగియు రామువీడి నరులేటికొ యీ విపదబ్ధి మున్గుటల్॥

ఉ॥ పిమ్మట మైథిలీపతి కపిప్రభుఁ బిల్వఁగఁబంచి రాజధ
ర్మమ్ముల నుపన్యసించి యిటు క్రమ్మఱఁ బల్కు సఖా! చతుర్దశా
బ్దమ్ములదక్క నేఁ బురిఁ బదంబిడ, నెండలుపోయి వానకా
లమ్మరుదెంచె, నిచ్చటి యిలాధరమందు వసింతు మే మిఁకన్. 77

క॥ అంగదసహితుఁడవై నా
యంగద లోమఱవ కెపుడు నరసికొనుచు రా
జ్యాంగములఁ, బురికిఁ జని నీ
యంగనతో హాయి నుండుమయ్య యనంగన్. 78

క॥ సుగ్రీవుఁ డంతఁ జనె రా
మాగ్రంబున సెలవునంది యాత్మపురికి, దే
వాగ్రణి ప్రవర్షణోద
గ్రగ్రావమ్మున వసించెఁ గడతమ్మునితోన్. 79

క॥ అంతకుమున్న నిలింపుల
సంతున కిది కొంతకాల మాలయ మౌనం
చంతయుఁ గని భావిగతిఁ ద
మంతన సవరించియుంచి రా గిరిగుహలన్॥ 80

చ॥ అటు సుమనోమనోజ్ఞ మగు టావసినన్ సుమనోమనోజ్ఞమున్
బటుసుఖదాయకం బయిన భద్రవిధాయి ప్రవర్షణాద్రిన
చ్చొటనిలువన్ మఱింత యది సొంపలరెన్ ఫలపుష్పపూర్ణమా
విటపములన్ మరందమునుబీల్చెడు బంభర హ్రుంకృతిధ్వనిన్॥

CC-0, Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తే॥ భద్రరూపుఁడు శ్రీరామభద్రుఁ డద్రి
మెట్టినంతనె సర్వసమృద్ధిగాంచె
నమరులెల్లరు ఖగమృగాంగములఁ దాల్చి
యా విభుంగొల్తు రనయ మయ్యద్రి కరిగి. 82

క॥ స్ఫటికశిల నుండి యయ్యె
క్కటిదేవర యొక్కనాడు గని తమ్మునిఁ న
క్కటికను వచించి వానికి
స్ఫుటభక్తి వివేక విధము భూప నయంబున్॥ 83

శా॥ ప్రావృణ్మేఘము లావరించుకొని యభ్రంబెల్ల గర్జింప నా
రావమ్మున్గని యా మొగిళ్లఁగని బర్హామ్ముల్ నటించుం గనుం
గోవే తమ్ముఁడ విష్ణుభక్తులను గన్గొన్నంత నంతఃప్రమో
దావిర్భావముఁ గాంచు జ్ఞానులగు గార్హస్థ్యా శ్రమస్థుల్ వలెన్

—: వర్షర్తు వర్ణనము :—

క॥ వల్లభ నెడబాసిన నా
యుల్లము జల్లను మొగిళ్ల యురుములు వినఁగా
నల్లదె కను, మబ్బున వి
ద్యుల్లత క్షణభాసుర మగు దుర్మైత్రియటుల్॥ 85

సీ॥ వంగివంగి వసుధ వర్షించు మేఘముల్
విద్యావినమ్రుఁడౌ విబుధునియటు
జడివానదెబ్బల సైఁచు శైలంబులు
కటుపరుషోక్తులన్ సాధులటులు
జల్లువానల నీటఁ బిల్లవాఁగులు పొంగు
నల్పసిరుల కుబ్బు ఖలులయట్లు

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

లిలఁ బడినంతనే మలినమౌ జలధార
మాయఁగప్పిన జీవుమాడ్కి జగతిఁ

తే॥ జేరి సెలయేఱు లొండొండు చెరువు నించు
సద్గుణంబులు సజ్జనున్ సమకొనునటు
నదుల జీవనమెల్ల సంద్రానఁ జేరు
శ్రీహరిని జేరి వగుడని జీవులటులు. 87

ఉ॥ మెంటుగఁ బచ్చికల్ బలుపు హెచ్చె పథంబులు మాయు దుష్టపా
షండవివాదముల్ ప్రబలి సాధుమతంబులఁ గప్పురీతి, భూ
మండలమెల్ల సస్యగరిమం జెలువారుఁ బరోపకారి శ్రీ
మండితుఁడైన యట్లైనయు మండూకనాదము వేదనాదమున్.

ఉ॥ భేకనినాద మందు వటుబృందము వేదమువల్లెనైచున
ట్లూఁగొననయ్యె నెయ్యెడల, నొయ్యనఁ గ్రొన్ననలెత్తె ప్రాకులం
జేకొని యోగసాధకుల చిత్తములందు వివేకమట్టు, లెం
దేకడ ధూళి కంటఁబడ దీసుకెలంకున ధర్మమట్టుగన్॥

క॥ చీకటి రేయిని మిణుఁగురు
మూఁకలు పాషండజనసమూహంబటు లెం
దేకడను మిణుకుమిణుకనెఁ
బ్రాకటవర్షర్తుశోభ బహురమ్యముగాని॥

సీ॥ ఆకురాల్చియుడుంగు నర్కియవాసముల్
సుమతిపాలన ఖలోద్యమముల్ట్టు
మొత్తికురియఁ జౌట మొలకెత్త దేవిత్తు
సాధులమదిని గామాదులట్టు
కలుపుఁదీయుచు గాఁపు పొలము శుభ్రమొనర్పఁ
గామాదు లెదఁ ద్రోలు ఘనులయట్టు

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

జక్కవపిట్ట ల వెక్కడఁ గనరావు
ధరఁ గలిం గనరాని ధర్మమట్టు
లతివృష్టి భ్రష్టంబులయ్యె మళ్లన్నియు
స్వైరవృత్తిఁ జరించు వనితలట్టు.

తే॥ వివిధ జంతుసమాకుల మవుచు నవని
ప్రబలెను సురాష్ట్రమున మీఱు ప్రజలయట్టు
పాంథు లెందుఁ బథశ్రాంతి బడలి నిల్తు
స్థిగ వివేకోదయమున నింద్రియము లట్టు. 90

ఉ॥ ఒక్కెడఁ జండమారుతము లుద్ధతిమైఁ జెలరేగి మబ్బులం
దుక్కతునెల్ పౌనర్భును సుకుం డనయుండయి ధర్మసంపదన్
ప్రుక్కఁగఁబుచ్చుభంగి, నొకచో రవిబింబము కారుమబ్బులం
జిక్కను వెల్వడుం జెలిమిఁ జేసి వివేకవికాసమహాగతిన్. 91

—: శరదృతు వర్ణనము :—

ఆ॥ అరిగె వానకాలు శరదాగమంబయ్యె
జూడు మనుజ! యెంతొ సొగసుఁ గులికె
వార్ధకంబుఁ దెలుపు వానకా అనఁగను
తెల్లుపూఁతఁ బుడమి దెల్లనయ్యె. 92

తే॥ దారి నీరింకిన దగ స్వ్యతాగ పొడువ
నాత్మసంతృప్తిచే లోభ మణఁగుభంగి,
తేరి నీ రమలమగు నదీనదముల
మదవిదూరులౌ సాధుల హృదయములటు. 93

సీ॥ శరదాగమ మెఱింగి యరుదెంచె ఖంజన
మదనెఱింగి సుకృత మాద్రునటులు

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

విగతాంబుదం బయి విమలమయ్యెను దివం
బాశఁబాయు భగవదాశ్రితు నటు
మెల్ల మెల్లనఁ దీసెఁ గల్లోలినీవారి
మహి వివేకిహృదిని మమతయటులు
నిర్ధూతధూళియై నిష్పంకయగు ధాత్రి
నయవిదుండగు జేని చెయిదమట్టు 94

తే॥ లంబుసంకోచ వికలంబు లయ్యె మీలు
దీనుఁడై క్రుసుక్క సోమరివానియట్టు
లరిదిఁ గురిసె శరద్వృష్టు లచటనచట
వందకొక్కఁడు మద్భక్తి వడయునటులు. 94

మ॥ హరిభక్తిం జతురాశ్రమంబుల జనం బాత్మాశ్రమోన్ముక్తతా
వరుసన్ శారదవేళఁ దత్తదుచితవ్యాపార పారీణులై
పురముల్ వెల్వడి రాప్తి భిక్షువులు భూపుల్ దాపసుల్ బేఁగ తే
కరణిన్ గోఁతునకేగి మోదిలు మదేకైకాశయుంబోలి మీల్.

క॥ విలస త్సరసీరుహములఁ
గొల నలరును నిర్గుణాత్మకంబగు బ్రహ్మం
బిల సగుణాకృతిఁ గొనె నన
నళికుల మజ్జముల మూఁగ నలువ ఖగంబుల్. 96

మ॥ ఒరుసంపత్తును సైఁపలేని ఖలుల ట్లుండెన్ నిశన్ జక్కవల్
హరవిద్రోహులు సౌఖ్యదూరులగు న ట్లా చాతకంబుల్ పిపా
స రగులొక్క నలచున్ శరద్దివసజ్యోష్ణంబున్ హిమాంశుండటుల్
హరియించున్ నిశ సాధుదర్శనము పాపాళిన్ నులింగొన్నటుల్.

మ॥ హరిభక్తుం డనిమేషదృష్టి నెకుటన్ సాక్షాత్కృతుం డైన యా
హరిఁ గన్గొన్నటు చంద్రుఁ గన్గొనెఁ జకోరాళుల్; ద్విజద్రోహము

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

దర వంశక్షయము౦ బొనర్చుఁగతి శీతత్రాసమివ్వేళలన్
వరదంశీమశక క్షయం బొనరుచున్; నానావిధంబుల్ క్రిముల్
గురుపాపాత్కృతి శకలంబలెఁ దొలంగున్ ధాత్రి నికాయమునన్॥

ఆ॥ అరిగె వానకాలు శరదాగమంబయ్యెఁ
గాని సీతజాడ గానరాదు
యెఱుఁగ వచ్చెనేని యీగడ యింతేని
మిత్తినేని యొత్తి మెలఁత దెత్తు.

ఉ॥ జీవముతోడ నున్న యెడ సీతను దెత్తు నెచోటనున్న సు
గ్రీవుఁడు ప్రాప్తరాజ్యుఁడయి కేరుచునుండెను శ్రీమదాంధుడై
భావమునందు నేమఱిలి, వాలినిఁ గూల్చిన వాఁడిఁ గోలనే
జీవముఁ గొందు నీ ఖలుని స్త్రీజనసక్తుని దుష్టచిత్తునిన్. 100

క॥ ఎవ్వనికృప మదములు దెగు
నవ్విభునకుఁ గ్రోధమున్న యరయం గలనే,
నివ్విధి దచ్చరితరతిన్
మవ్వపుఁ బ్రేముడి యొనర్చు మాన్యుల కెఱుకౌ. 101

ఉ॥ ఆవిధి జానకీపతి యినాత్మజుపైఁ గినియన్ సహోదరుం
డావరుసం గనుంగొని రయమ్మున నమ్మొకఁడెక్కువెట్ట దీ
నావనుఁ డంత వాని యలు కాదట మానిపి తేఁగదన్న సు
గ్రీవుని బీతుచూడ్కి బెదరించు చెవో వెఱపింపు మాటలన్. 102

చ॥ అన విని యాతఁడేగె, నిట నంతకుమున్న సమీరసూతి నె
మ్మనమున విస్మరించెను రమాపతి యాతఁడు రామకార్యమం
చని తలపోసి వేచని తదంతికభూమికి నంఘ్రులంటి తె
ల్పెను భయభక్తులన్ జతురుపాయములన్ రవిసూతి భీతుఁడై॥ 103

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

—: సుగ్రీవుఁడు రామకార్యార్థము కపులఁ బిలువఁబంపుట :—

క॥ పవమానసూతి కని నే
నవివేకినయితి యింత కతివిషయరతిన్
ప్లవగవరులున్న నెలవుల కవిరళగతి భటులనంపియందఱఁబిలువుమా

క॥ మాసార్ధంబున రానగు
నా సెలవున కపులు రానినాఁడు వనౌకో
గ్రేసరు లీ సుగ్రీవుని
చే నమసెద రనుచు నాజ్ఞ సేయుము హనుమా!

ఉ॥ అంత సమీరసూతి భటులందఱఁ బిల్చి బహూకరించి య
త్యంతముఁ భీతినీతుల భయంబును భక్తియుఁ జూపి యంత వృ
త్తాంతముఁ దెల్ప నేగిరి పదంబుల నౌదలలాన మ్రొక్కి వా,
రంతట లక్ష్మణుండును సమాగతుఁడై రుషమేను గొన్నటుల్.

ఆ॥ మొగము జేవురింప మొగిచి విల్లెక్కిడి
బుగ్గిఁ జేతుఁ జూడు పురి నటంచుఁ
గినిసి పలుకఁ గాంచి వనచరుల్ పాఱిరి
వారివనటఁ గాంచి వాలిసూతి॥

క॥ అంగదుఁ డా పురివారల
యంగడఁగని యుత్తమాంగ మతని పదములం
టంగ నెరఁగి యంగదుఁ డీ
ర్ష్యాంగదె యంగదుఁడ, నన్ను బ్రోపిడె సతఁడున్.

ఉ॥ అవిధిఁ గిన్క మేన్గొని సమాగత మయ్యెనొ నాఁగఁ గోసలే
యావరజుండు రా విని యినాత్మజుఁ డాత్మ భయంబు నొంది య
ప్పావనిఁ బిల్చి ముందు చని "పావని! నీ విటఁ దారతోఁడుతన్
వేవిధులం బ్రభూత్తముని వేఁడి ప్రశాంతు నొనర్పుమీ! యనన్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తే॥ తారఁ గొనిచని పవనకుమారుఁ డంత
రాఘవానుజుఁ బలుమఱుఁ బ్రస్తుతించి
ప్రభుయశోగాన మొనరించి భవనమునకుఁ
దోడితెచ్చి పదంబుల వేఁడి కడిగి. 110

తే॥ తల్పమున నుంచె నత నా తగుచరేశుఁ
డరుగు దెంచి పదంబుల నంటి మ్రొక్క
మిత్రుపట్టిని బట్టి సుమిత్రపట్టి
యెత్తి యెదనత్తఁ జేర్చఁగ నెలమి నతఁడు. 111

క॥ దేవర! విను మో సీతా
దేవర! క్షణమందు మునిమతిస్థితినేన్ మో
హావిల మొనర్చు విషయము,
లా విషయాధిక మదం బ దవని గలదే! 112

—: సుగ్రీవాదులు ప్రవర్షణాద్రినున్న రామునికడ కేగుట :—

ఉ॥ నావుడు నా వినీతవచనంబులకున్ ముదమంది లక్ష్మణుం
డా విధమెల్లఁ దెల్పె నపు డా పవమానసుతుండు బంట్లఁ దా
నే విధినంపె నా విధ మ దెల్లవచించిన నేగె నంత సు
గ్రీవుఁడు రాముపాలికిఁ బురిన్ విడి సాంగ సమాజయుక్తుఁడై.

చ॥ కనుఁగొని రామదేవుపదకంజము లాదలమోవ మ్రొక్కి యా
యినసుతుఁ డాడె నా దోసఁ గొకింతయు లే దిట నీదుమాయ యే
యనితరసాధ్యముం బ్రబలమౌ నది నీ దయలేక వీడదో
యనఘ! సురాసురర్షిముఖు లా విషమైషలఁ జిక్కి రన్న నే
ఘనుఁడనె కోఁతిజాతి నతికామిని నాతర మౌనె మూఢుఁడన్.

తే॥ ఘోరమోహతమిస్ర మేల్కొనిన వాఁడుఁ
జాన చూపుతూపున గుఱిగాని వాఁడు

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025 Grant

లోభపాశము మెడఁ దగుల్కొననివాఁడు,
వారు నీయట్టివారె సూ! పరమపురుష! 115

ఉ. అయ్యది సాధనన్! బాడమ దద్ది తదీయకృపైకలభ్యమా
నయ్యె! యనన్ రఘూద్వహుఁ డిటాడె సఖా! భరతాధికుండ వా
దయ్యె! ప్రియంబునందు జనకాత్మజ జాడఁ గనుంగొనన్ విధం
బయ్యె దదేదొ చూడు మనునంతటిలోఁ జనుదెంచెఁ గీశముల్. 116

క. తండోపతండములుగా
దండకు నరుదెంచి రామధాత్రీపతికిన్
దండ పణాను మిడి యు
ద్దండ పరాక్రమము మెఱయఁ దరుచరవీరుల్. 117

క. నానాదేశాగతులయి
నానావర్ణములఁ బొల్తు నాగబలాఢ్యుల్
వానరకోటు లగమి య
ద్దాని గణింపఁగ నెవఁడు దక్షుఁడు ధరణిన్. 118

ఉ. సేనమెఱయంచు రామవిభుచే నడుగంబడనట్టివాఁడు లేఁ
డామెయి మూఁక నొక్కఁడు, న దబ్బుర మెట్లగు విశ్వరూపుఁడా
స్వామికిఁ, దన్ముఖంబుఁగని జన్మము ధన్యముగాఁ దలంచి శా
ఖామృగముఖ్యు లెల్లరు సుఖంబున నిల్చిరి సౌరియాజ్ఞచే. 119

— సుగ్రీవుఁడు సీతను వెదుక నన్నియెడలకుఁ గపుల నంపుట —

ఉ. అమ్మెయి భానుసూతి కపులందఱఁ గన్గొని పల్కె రామకా
ర్యమ్మన నా యనుజ్ఞఁ జనుడయ్య! కపుల్ నలుదైపులందు సీ
తమ్మనురోయ నొక్క నెలయంత నెలంతను జూడఁగాంచి రం
డి మ్మెయి మేఱమీఱి యెటకేగిన వారికి మృత్యుదండమా. 120

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తే. అనిన సుగ్రీవు నాజ్ఞ విన్నంతఁ గ్రోఁతి
బలగ మెల్లను బఱచెను నలుదెసలకుఁ,
జనెడు నంగదు హనుమంతు జాంబవంతు
నీలముఖ వీరులను వెన్కఁ గోలిఁ బిలిచి. 121

చంపకమాలిక :—

రవిసుతుఁ డాడె నో వనచరప్రముఖుల్! వినుఁ డీరలెల్లర
య్యవని తనూజ జాడఁ దెలియంగను దక్షిణదిక్కు కేగి యా
రవికులు కార్యసిద్ధి యొనరన్ జతనంబుఁ బ్రదిశుద్ధి సల్పుఁడీ.
రవివెనునుండి పావకు నురంబున నా పరలోక మొం దకై
తవగతి సర్వభావముల దంభము వీడి, విభున్ భజింప వి
భవదురిత వ్యధల్ దొలఁగు, బంధము లూడ్చి యనన్యభావులై
తివురుచు రాముఁ గొల్చె పె క్షితిం దనువూను ఫలంబగుం గదుత్
స్థవిభు పదానురక్తిఁ గలధన్యుఁడె మాన్యుఁడగణ్యపుణ్యుఁడున్. 122

మ. అని యీ చొప్పునఁ జెప్పి పంచినఁ బ్లవంగాధీశుఁ డా రాము నె
మ్మనమందుం దలపోసి వా రరిగి, రమ్మన్న వాయుజుం డేగి ప్రమొ
క్కిన రామప్రభుఁ డక్కుఁ గూర్చి యతనిం గేలన్ శిరంబంటి యా
తనిచే గాఁగలకార్యముం దెలిసి చేతందీసి యుంగరం బిడెన్. 123

కం. అని యీ గతిఁ గరముద్రిక
హనుమంతునిచేతి కొసఁగి యాప్రభుఁడనె నీ
మన బలపరాక్రమంబులు
జనకజకుం దెలిపి వేగఁ జనుదెమ్ము సుతా! 124

ఉ. నావుడు గాలిచూలి జననంబది సార్థకమయ్యె నంచుఁ దా
భావమునందు దాలిచి కృపానిధి నేగెను, రామదేవుఁ డిం
దే విధి రాజనీతిని గణించె నతం డఖిలాత్ముఁడైన నో
దేవి! యటంచుఁ దెల్పెను సతీమణి కీశుఁడు రామవృత్తమున్. 125

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తే. రామకార్యాచరణదీక్ష నామెయిఁ గపు
లెల్లరుం దనుసుఖంబుల నెల్ల మఱచి
వనుల గనులను వాఁగులన్ వల్లులందుఁ
బొందల గిరులను దరులను వెదకి వెదకి. 126

తే. కంటఁబడిరేని యే వెంట వెంటనంటి
యొక చపటమున నసురుల నుసురుఁగొనుచు
ఋషులు గనవచ్చిరేని వారి వలఁగొనుచు
నిచ్చ వెదకుదు రడవులనెల్లఁ దిరిగి. 127

చ. తనుచరవీరు లంత నొకదట్టపుఁ గానఁ జరించు చందునం
దెనువును దప్పి దప్పిఁగొని తీరము నీరము గాన కెందునన్
దురపిలుచుండ మారుతసుతుం డెద నప్పాలులేమి దప్పితో
హరి! హరి! చావఁగావలసె నక్కటా యుంచగ మెక్కి యొక్కెడన్.

క. తిలకించి నలుకెలంకుల
నెలమి నిలన్ బిలముఖంబు నీక్షించె నటం
బలుబకములు పై నెగురఁగ
జలార్ద్ర ఘటము దూరుచుండ జలవిహగంబుల్. 129

— కపివీరులు స్వయంప్రభాశ్రమముఁ జేరుట —

ఉ. అగ్గిరినుండి డిగ్గి మరుదాత్మజుఁ డగ్గుహఁ జూప వారికిన్
డిగ్గున డిగ్గి యగ్గుహ వడిన్ మునుముం దతఁ డేగుదేర వా
రగ్గలమైన ప్రీతి గని రం దొక తమ్మికొలంకు దానికిన్
దగ్గఱ తోటలో నొకధామమున దాన నొకర్తుఁ దాపసిన్. 130

ఉ. దూరమునందె మ్రొక్కెడి వధూమణికిం దమ దప్పిఁ దెల్పుచున్
వారి యుదంతమంత వినఁబల్కిన నామెయు ద్రావ నీరమా

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

హార మొనర్పఁ బండ్లునిడె, నప్పుల నప్పుడ స్నాన పానముల్
దీరిచి యాగగించి పలుతీయని పండ్లు యథేచ్ఛ వారు రాన్. 131

క. వారికిఁ దనచరితముఁ దని
వారఁగ వినిపించి యామె యా రాఘవపా
దారాధన సేయుదు నే
మీగుు గనుఁగొనఁగలారు మిథిలేశసుతన్. 133

క. కన్నులు మూయుఁడు మీ రిదే
క్రన్నన నీ బిలము దాఁటఁగాఁగల రన్నం
గన్నులు మూసినయంత నె
క్రన్ననఁ గని రబ్ధితటముఁ గపివరు లంతన్. 133

ఉ. అమ్మెయి నాస్వయంప్రభ యినాన్వయుపాలికి నేగి తత్పదా
బ్జమ్ములు నౌదలన్ మొగిచి పల్మఱు వేడ నతం డనన్య ల
భ్యమ్మగు భక్తిభావమిడె నామెయు నంతఁ బ్రభూక్తి నుత్తమాం
గమ్మునఁ దాల్చి యాబదరికా వనభూమి దపింపఁగాఁ జనెన్. 134

.... హనుమదాదులు సీతను గానమికిఁ జింతించుట ....

ఉ. ఇందుఁ గపీంద్రులుం బనియొకింతయు దీరకె తీరె భానుమ
న్నందనుఁ డిచ్చు సీగడువునా మదులం దలపోసికుంద చం
దందలు గుమిగూమె వగిపోవుదు రక్కటా మహీ నొక్కచోట
నందన జాడఁ గానక యొనర్చెదు కార్యమదేమి?యియ్యెడన్. 135

చ. అనవిని కంటనీరిడుచు నంగదుఁ డాడె మహీజజాడ గ
న్గొనమిఁ జిరంబుసుండి మనకున్ మరణంబు కపీంద్రుచేతఁ మ
జ్జనకుని నట్ల నన్నతఁడు చంపుతలంపిడెగాని రాము ప్రా
పున నిలువంగనై తిని నెటువోయినఁ జా వికసిద్ధమేసుఁడీ. 136

మ. అను న య్యంగదు భాషణమ్ములఁ బ్లవంగాధీశు లాలించి క
న్గొనలన్ నీరిడి శోకమగ్నులయి వాఁగోజాల కొక్కింత సీ

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

పునకుం దేరి "మహీజజాడఁ గనకేపోమయ్య! యచ్చోటి కం
చని యయ్యబ్ధితటంబుఁ జేరియట దర్భాసీనులై రందఱున్. 137

ఆ॥ అంత జాంబవంతుఁ డంగదునంగదఁ
దీర్చె బహువిధోపదేశములను
తనయ! రామవిభుని మనుజుఁగాఁదలఁపకు
మగుణరూపుఁడజుఁడు నజితుఁ డతఁడు. 138

క॥ సగుణ బ్రహ్మోపాసకు
లగు దూతల మందఱము మహాభాగ్యులమే
సుగతుల సుగములఁ బోవిడి
సగుణబ్రహ్మానురక్తి సలుపుదు మిట్టుల్. 139

క॥ భూసుర భూ సుర హిత
మేసరణిని గోరి భువి నిజేచ్ఛ జనించెన్
వాసిగ నా పరమేశ్వరుఁ
డీసరణి నటంచుఁ బలుక నీనుడు లెల్లన్. 140

—: సంపాతి వృత్తాంతము :—

మ॥ విని సంపాతియనన్ విహంగపతి భూభృత్కందరంబందు నుం
డినెటి వెల్వడివచ్చి చూచి కపులన్ డొందంబునం దుల్లసి
ల్లెను వీరిం గడుపారఁదిందు మెతుకే లేకుండె నిన్నాళ్లకున్
ఘనకారుణ్యముతోడ దైవమని పెంగాఁబోలు నాపాలికిన్.

క॥ ఆఁకట మలమల మరగెదు
నాకిటఁగడుపారఁగుడుపు నలువుగ దొరకెన్
సాఁకెను విధి యిన్నాళ్లకు
నేకముగా నొక్కతడవ యిడి భోజనమున్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

చ॥ అని ముదమొందుచుండ విని యవ్విహగోత్తముఁ గీశశేఖరుల్
మనకిటఁ జావునిక్క మనుమానము లేదణుమాన మంచు లే
చి నిలిచి గృధ్రరాజుఁగని చింతిల జాంబవదాదు లెల్ల రా
యనువున నంగదుండనె నహా! ఘనుఁడన్న జటాయువే కదా.

చ॥ ఘనుఁడు జటాయువెందుఁ బ్రభుకార్యమునందను వెల్లధారవో
సెను గడకున్ దివంబుఁగనెఁ జిత్తము రామపదంబులందు ని
ల్పిన జనుఁడే జనుం డతని లెక్కఁగుఱువత్తురె వారు ధాత్రిలో
నను నుడి హర్షశోకయుతమై మదిఁగాడఁగ వృద్ధగృధ్రమున్.

తే॥ డగ్గఱం జేరఁగ పులును బెగ్గడిల్లి
పాఱిరపు డొట్టువలికి సంపాతి వారి
నెట్టకో నిల్పి యభయంబు నిచ్చియడుగఁ
దెల్పిరంతయుదంతంబుఁ దేటపడఁగ. 145

క॥ సంపాతి యంత సోదరు
తెంపును శ్రీరామమహిమఁ దెలియఁ బొగడుచున్
గొంపొండయ్యలు! మీరను
కంపను నన్నబ్ధితటికిఁ గపివరులారా! 146

తే॥ ఆ జటాయువుతోఁ బుట్టువయ్య! నాకు,
నతనికీఁదగు నిపుడు తిలాంజలులను
దోడఁగొంపొడు మీకు వాఁదో డొనర్తుఁ
దెలియ వినిపించి జానకీదేవిజాడ. 147

ఉ॥ నావుడుఁ గీశులా విహగనాథుని వార్ధికి మోచి తేఁగన
చ్చో విధిరీతిఁదీర్చి యనుజోత్తరకర్మము, లాతఁడాడెని
ట్లో వనచారివీరు! లిదెయూఁకొనుఁడాడెద నస్మదీయ గా
థావిధమేన్ జటాయువును దర్పము మీఱ నొకప్పు డుద్ధతిన్. 148

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ రవిబింబ మంట నెగసితి
మవిసి సెగకు మంటకోర్వ కాతఁడు మగిడెం
దివియక సాహంకృతినే
రవిడాయఁగ నెగిరి గఱులు గాలఁగఁ బడితిన్.

క॥ ఖరకరు ప్రఖరకరోష్ణత
కెఱక లవియ నేలఁగూలి యేడ్చెడు నన్నుం
గరుణఁగని చంద్రమాఖ్యుం
డరిమిలిఁగా పాడ నమ్మహామునిపేర్మిన్.

చ॥ వివిధ విధంబులన్ నను వివేకిని జేసి విదుల్చి దేహజం
బవు నభిమానముం, బలికె నాతఁడు త్రేతను బ్రహ్మమిందు మా
నవతను ధారియై నసురనాయకుఁ డాతనినాఁతి మ్రుచ్చిలం,
బ్లవగులఁ బంపు నా ప్రభువు భామను రోయఁగఁ జూతు వారలన్.

క॥ ఆ కపులఁ గాంచునంతట,
నీ కపుడెఱకలును మొలచు, నిర్మలినుఁడవై
భూకాంతకూఁతుఁ పొడకడ
నా కపులకుఁ జెప్పఁ గలుగు దడలకుమనియెన్.

శా॥ నాటంగోలెను, నేటి కాఁగతిని గన్పట్టెన్ రఘుస్వామికై
బాటన్ వేచుచు నేటి కానుడుల సాఫల్యంబుగ న్గొంటి వృ
క్షాట్రా గేసరులార! రామవిభు కార్యంబాచరింపుండు నా
మాటన్ వీనులఁ బెట్టి, లంకయను నామాన్నం త్రికూటాద్రిపై. 153

మ॥ పుర మొక్కండు చెలంగు రావణుఁడనం బూర్వామర ధీశుఁడా
పురమేలుంగలదొం, డశోకవనమన్ బూదోఁట, యాతోఁటలో
గరముం జింతమునింగి కానఁబడెడున్ క్ష్మాజాత మీరిట్టు నా
కరణింగానరు దూరదర్శులు విహంగంబుల్ గనున్ దవ్వులన్. 154

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

చ॥ అని ముదమొందుచుండి విని యవ్విహగోక్తులఁ గీశశేఖరుల్
మునకిటఁ జావునిక్క మనుమానము లేదణుమాన మంచు లే
చి నిలిచి గృధ్రరాజుఁగని చింతిల జాంబవదాదు లెల్ల రా
యనువున నంగదుండనె నహా! ఘనుఁడన్న జటాయువే కదా.

చ॥ ఘనుఁడు జటాయువెందుఁ బ్రభుకార్యమునందను వెల్లధారవో
సెను గడకున్ దివంబుఁగనెఁజి త్తము రామపదంబులందు ని
ల్పిన జనుఁడే జనుం డతని లెక్కకు వత్తు రెవారు ధాత్రిలో
నను నుడి వార్షశోకయుతమై మదిఁగాడఁగ వృద్ధగృధ్రమున్.

తే॥ డగ్గఱం జేరఁగ పులును బెగ్గడిల్లి
పాటిరపు డొట్టువలికి సంపాతి వారి
నెట్టొకో నిల్పి యభయంబు నిచ్చియడుగఁ
దెల్పిరంతయుదంతంబుఁ దేటపడఁగ. 145

క॥ సంపాతి యంత సోదరు
తెంపును శ్రీరామమహిమఁ దెలిసుఁ బొగడుచున్
గొంపొండయ్యలు! మీరను
కంపను నన్నబ్ధితటికిఁగపివరులారా! 146

తే॥ ఆ జటాయువుతోఁ బుట్టువయ్య! నాకు,
నతనికీఁదగు నిపుడు తిలాంజలులను
దోడఁగ్గొంపొడు మీరు వాఁడో డొనర్తుఁ
దెలియ వినిపించి జానకీదేవిజాడ. 147

ఉ॥ నావుడుఁ గీశు లావిహగనాథుని వార్ధికి మోచి తేఁగన
చ్చో విధిరీతిఁదీర్చి యనుజోత్తరకర్మము, లాతఁడాడెని
ట్లోవనచారివీరు! లిదెయూకొనుఁడాడెద నస్మదీయ గా
థావిధమేన్ జటాయువును దర్పము మీఱనొకప్పు డుద్ధతిన్. 148

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ రవిబింబ మంట నెగసితి
మవిసి సెగకు మంటకోర్వ కాతఁడు మగిడెం
దివియక సాహంకృతినే
రవిడాయఁగ నెగిరి గఱులు గాలఁగఁ బడితిన్.

క॥ ఖరకరు ప్రఖరకరోష్ణత
కెఱక లవియ నేలఁగూలి యేడ్చెడు నన్నుం
గరుణఁగని చంద్రమాఖ్యుం
డరిమిలిఁగా పాడ నమ్మహామునిపేర్మిన్.

చ॥ వివిధ విధంబులన్ నను వివేకిని జేసి విదుల్చె దేహజం
బవునభిమానముం, బలికెనాతఁడు త్రేతను బ్రహ్మమిందు మా
నవతను ధారియా నసురనాయకుఁడాతనినాఁతి ప్రముచ్చిలం,
బ్లవగులఁబంపు నా ప్రభువు భామనురోయఁగఁజూతు వారలన్.

క॥ ఆ కపులఁగాంచునంతట,
నీ కపుడెఱకలును మొలచు, నిర్మలినుఁడవై
భూకాంతకూఁతుఁబో కడ
నా కపులకుఁజెప్పఁగలుగు దడలకుమనియెన్.

శా॥ నాటంగోలెను, నేటి కాగతిని గన్పట్టన్ రఘుస్వామికై
బాటన్ వేచుచు నేటి కానుడులసాఫల్యంబుగన్గొంటి వృ
త్తాంట్యాగ్రేసరులార! రామవిభు కార్యంబాచరింపుందు నా
మాటన్ వీనులఁబెట్టి, లంకయను నామాన్నం త్రికూటాద్రిపై. 153

మ॥ పుర మొక్కండు చెలంగు రావణుఁడనం బూర్వామర ధీశుఁడా
పుర మేలుంగలదొం, దశోకవనమన్ బూదోఁట, యాతోఁటలో
గరముం జింతమునింగి కానఁబడెడున్ తామ్రజాత మీరిట్టు నా
కరణింగానరు దూరదర్శులు విహంగంబుల్ గనున్ దవ్వులన్. 154

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తే॥ పెద్దవాఁడను జేయలేనెద్దిసాయ
మెవఁడు శతయోజనాయత లవణజలధి
దాటు నాతఁడె ప్రభునికృత్యమ్ముఁ జేయు
దంట ధన్యజీవుఁడన నతండె జగతి. 155

ఉ॥ రామకృపన్ మదంగమెటు రాజిలుచున్నదొ కాంచుఁడియ్యెదే
పామరుఁడైన రామవిభు భావన సేసిన మాత్రనీభవాం
భోమయరాశిఁ బాసిదరిఁబొందు నటంచును దత్మహత్త్వమెం
క్షేమదిఁదాల్చి తద్భటుల మేమని కార్యమొనర్పుఁడుక్కునన్. 156

తే॥ రామదూతలు వెనుకాడనేమి మీకు
జిత్తములఁ జేసి ప్రభుపదాయత ములను
గార్యమొనరింపుఁడంచు నాగ్రద్దపెద్ద
గొబ్బునన్ లేచెఁ గపులెల్ల రబ్బురపడ.

--: కపివరు లబ్ధిదాటఁ దమతమలావుకొలందు లాడుట :--

క॥ తమతమ లావుకొలందులఁ
దముదా మాడుచును జలధిదాటఁగ సంది
గ్ధమనస్కులుగాఁ బ్లవగులు
దమినిటులనె ఋక్షవిభుఁడు తరుచారులకున్.

మ॥ బలిబంధింపఁ ద్రివిక్రముండఖిల విశ్వవ్యాప్తుఁడైనప్పుడే
నెలఁబ్రాయంబుననుండి, రెండుగడెలందీరేడు మార్లా విభున్
వలఁగొంటిన్ మును దొంటిబల్మి యిపుడీవార్ధక్యమందింతలే
దిలనా నంగదుఁడాడె దాఁటుదునుగాకేఁ దిర్గి రా జంకుదున్

ఉ॥ నావుడు జాంబవంతుఁడనె నాశపపాత్రునిఁగాంచి సర్వథా
యీ వనినంతవాఁడ వగుదేసుమి కాని నియంత వీవు మా

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

కేవిధిఁ బంపువారమయ! యిందిటు నిన్నని కాంచి పావనిన్
బావని! యారకుందె బలవంతుఁడవున్ సువివేకరాశివై. 160

ఉ॥ ఈవు మహాబలాత్మజుఁడ వెట్టు మహాజలిగాళియుం దిలన్
బావని కెట్టు పావనత బ్రాఁతి? సదాగతిసూతి వెట్టుమా
కేవిధనేన్ సదా గతివి యీవసువయ్య! యసాధ్యమెద్ది నీ
కో వనచారివర్య! తనువూనితి రాఘవకార్యసిద్ధికై. 161

తే॥ అనుడుఁ గొండంతయగుచు నాయనిలసుతుఁడు
పసిఁడిచాయను మైచాయ మిసిమిఁగులుక
నొండొకఁడు గొండఱేఁడనన్ గందుమీఱి
పలుమఱున్ సింహనాదంబు సలిపె పలికె. 162

క॥ తరియింతు లీల జలధిని
పరమార్తుని జేసి మార్తుఁ బరివారు నిదే
గిరి బెకలించి త్రికూటముఁ
బరివారముతోడఁ దెత్తుఁ బంక్త్యాస్యు పురిన్. 163

చ. అడుగుదు జాంబవంత! తెలియన్ వినిపింపు మదీయకృత్య మ
య్యెడ నన నాతఁడిట్లనె మహీసుతజాడ నెఱింగి వచ్చి యా
యొడయనికిన్ వచింపుము రఘూత్తముఁడాతఁడెతక్కు కార్యమున్
గడె నొడఁగూర్చుకోఁగలఁడు కౌతుకియై కపిసేన తోడ తాన్. 164

ఉ. వానరకోటి తోడ రఘువర్యుఁడు దైత్యుల రూపుమాపి యా
జానకిఁ దేఁగలండు సుయశంబదినిందుఁ ద్రిలోకపూతమై
దానిని నారదాదిముని దైవశిఖామణులుగ్గడింతు ర
ద్దానిఁ బఠించినన్ వినినఁ దంగెటిజున్నగు మోక్షలక్ష్మియున్ 165

ఉ. కానని జానకీశపదకంజ లసన్మధుపాయమానుఁ డి
ద్దాని నతించె నీతులసిదాసు భవామయ భేషజంబు శ్రీ

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

జానకి నాథు సద్యశము సమ్మతిమై నరనారు లెవ్వరేని
బూవి పఠించినన్ వినినఁబూర్ణముసేయుఁ బురారికోర్కెలన్. 166

తే. సుందరేందీవర శ్యామశోభిత తనుఁ
గోటికందర్ప కమనీయ కోమలాంగుఁ
బాతకపతంగ వాగురీ భూత పూత
నాము రాము గుణస్తుతిఁ బ్రేమ వినుఁడి. 167

ఇది శ్రీమద్భారద్వాజసగోత్ర పవిత్ర సుబ్బమాంబా
రామనార్య తనూభవ, సుజన విధేయ సూర్యనా
రాయణ నామధేయ ప్రణీతంబును, సకల
కలికలుష విధ్వంసనంబు నగు శ్రీమదాంధ్ర
తులసీ రామాయణంజను శ్రీరామచరిత
మానసాంధ్రీ కరణంబున విమలవైరాగ్య
సంపాదన నామకంబగు చతుర్థ
సోపానము కిష్కింధా కాండము
సమాప్తము

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

శ్రీమదాంధ్ర
తులసీరామాయణము
సుందరకాండము

—: మంగళాచరణము :—

శా. శాంతున్ దాంతు ననంతు శాశ్వతుఁ గృపాస్వాంతున్
సురారాధ్యు వే
దాంతార్థ ప్రతిపాద్యు నాద్యు హరి మాయామానుషాకారు వా
కాంతానంతగిరీశసేవ్యు ననఘున్ క్ష్మాకాంతమూర్ధన్యు నే
నెంతే భక్తి నుతింతు శాంతిదుని లోకేశున్ రఘుశ్రేష్ఠునిన్. 1

తే. అన్యవాంఛా ప్రవృత్తినా యాత్మ సరయ
ననృతమాడను సర్వాంతరాత్మ వీవు
భక్తవత్సల! నీపూర్ణభక్తి నొసఁగి
నా మనముఁ గామరహితం బొనర్పు దేవ! 2

తే. అతులబలధాము స్వర్ణశైలాభిరాము
నఖిలగుణగణ్యు జ్ఞానిలోకాగ్రగణ్యు
దనుజవనవీతిహోత్రు నయ్యనిలపుత్రు
రామదూతను గపినేతఁ బ్రణుతిఁ జేతు.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

.... హనుమంతుడబ్ధిదాఁటుచుండ మైనాకుఁడు శ్రమాపరిహారియై వచ్చుట ....

తే. అంతట జాంబవంతు పలుకాదృతిమై విని గాలిచూలి గొం
డంతగఁబొంగి పల్కె, సఖులార! మహీసుతఁగాంచి వచ్చు ప
ర్యంతము వేచియుండు డిట నందఱు గందఫలాశులై కడున్
వంతలఁదోర్చి యంచుఁగపివర్యుల కౌదల మోడ్చి మ్రొక్కుచున్. 4

క. చిత్తము సీతేశపదా
యత్తం బొనరించి కాంచి యబ్ధితటాద్రిం
దత్తఱమునఁ బైకుతికెడు
సత్తఱి గర్జించి రాము నాత్మఁ దలఁచుచున్. 5

చ. అల పవమానసూనుఁ డటు లా గిరి మెట్టినతోడనే రసా
తలమునఁ గ్రుంగె నయ్యది, యతం డెగిసెన్ వెస రామబాణ మ
ట్లల వినువీధిఁబర్వ పవనాత్మజుఁ గన్గొని రామదూతగన్
జలనిధి మేనకాసుతునిఁ జయ్యనఁ బంచె శ్రమాపహారిగన్. 6

క. మున్నీటి పనుపుఁ బూని ప్ర
సన్నుండయి లేచినిలిచి శైల సుతుం డా
మిన్నున మనుమనికి నెరఁగెను
గ్రన్నన మేన్ బులకరింప గాటపుబత్తిన్.

క. హనుమంతుఁడంత మైనా
కునిఁ గేలన్ నిమిరి కేలుగూర్చి మఱియు
ట్లనె రామకార్య మొనరిం
రింపనిదే నా కేటి సుగము వడయుట యనఘా! 8

.... సురసా వృత్తాంతము ....

ఆ. అనుచు మింట నెగయు హనుమఁ గన్గొని వేల్పు
లతని బుద్ధిబలము లరయ నెంచి

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

వేగ సురసనాఁగ నాగమాతను బంచి,
రాము యతని మ్రోల కరుగుదెంచి. 9

ఉ. వేలుపు లిందు నాకొఱకు విందిడి, రీతని నారగింతు నాన్
గాలికొమారుఁ డా సురసఁ గన్గొని జానకిజాడ రామభూ
పాలునకున్ వచించి ప్రభువర్యుని కార్యముఁ దీర్చి వత్తు నీ
పాలికి, నమ్మ నానుడి ధ్రువమ్ముగ నన్ జననిమ్ము తల్లిరో! 10

తే. వత్తు మగుడను నీమోముఁ జొత్తునమ్మ
నమ్మ నామాటఁ జననీఁగదమ్మ యంచు
నెన్నొ విధుల వేఁడిన జననీయకున్న
మ్రింగుమని యాతఁ డా మ్రోల వంగి నిలిచె. 11

ఉ. ఆమడమేర సాచె ముఖ మాయమ; యంత సమీరసూనుఁడుం
దా మెయిఁ బెంచె నిమ్మడిగ దానికిఁ గ్రమ్మఱ మోమునుం బదా
ఱామడలంత బెంప నపు డాయమ దానికి నిమ్మడింప నా
మోముకొలందిఁ బెంచె నిజమూర్తిని నిమ్మడి ముమ్మడిన్ వడిన్. 12

తే. అంత నూఱామడల మేర కామె మోముఁ
జాప మతిమంతుఁ డతఁ డల్పరూప మూని
వేగ వాఁజొచ్చి క్రమ్మఱ వెడలివచ్చి
మ్రోల కరుదెంచి తలవంప నాలతాంగి. 13

క. ఇందుల కెందులకున్ నను
బృందారకు లనిచి రట్టి నీ బుద్ధిబలం
బిందుఁ గనుఁగొంటె నిఁక భూ
నందనఁ గనుఁగొందు వనిల నందన! యనుచున్. 14

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

....: హనుమంతుఁడు ఛాయాగ్రాహినిఁ జంపుట ....:

క. ఆశీర్వదించి చన నా
యాశీవిషమాత; మారుతాత్మజుఁ డపు డా
కాశగతిం జనె నందొక
యాశరి ఛాయఁ గొని మ్రింగు నంబరచరులన్. 15

క. అంబరమునఁ జను జీవుల
బింబము లంబువులఁ గాంచి వే పట్టిన జీ
వంబు లనెంతో దివి నిరా
లంబములై యెగయకున్న లలిఁ గ్రక్కగొనున్. 16

ఉ. మాయలమారి యద్దిపవమానసుతున్ సయితంబుఁ బట్టఁ ద
చ్ఛాయ గ్రహించె, నాతఁ డది చయ్యనఁ గాంచివధించియామె నా
తోయధి నుత్తరించి యొకతోఁపుఁ గనుంగొనె నందుఁ బూవులం
గాయల నిండు మ్రానుల ఖగంబులుఁ దుమ్మెదపిండుజుమ్మనన్. 17

తే॥ వివిధ ఫలపుష్పములఁ జెట్లు వేడ్కఁ జేయ
ఖగమృగాళి కులంబులఁ గాంచి యలరి
మ్రోలఁ గన్గొని యొక్క విశాలశైల
మందుపై నెక్కె నతఁ డెద నళుకుదక్క॥ 18

—: లంకాపురవర్ణనము :—

తే॥ ఇంతి! కపివర్యు నాధిక్య మింత గలదె!
మిత్తినేఁ మొత్తు రాము మహత్తు గాక
గిరివరము నెక్కి యతఁ డంత నరసె లంక
నలఘుతరదుర్గ దుర్గమం బైనదాని. 19

చ॥ కనకపుఁ గోటగోడ మణిఘట్టితమై నలువైపులన్ వలం
గొను జలరాశి నొప్పు వెలుఁగున్ సుమణిస్థగితంబు సౌధమం

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

దున వివిధాపణంబులఁ జతుష్పథవీధులఁ జెన్నుమీఱుఁ బ
త్తనమది తెక్కుమీఱు హయదంతి పదాతి రథాళి యందునన్. 20

శా॥ వాపీకూప తటాకవాటికల శోభన్ మీఱు నవ్వీటఁ బల్
రూపుల్ దాల్చి మహాబలుల్ దనుజవీరుల్ దిర్గుచుం డ్రందు నా
సాపర్వాణ వరాహి కన్యలు మునిస్వాంతంబులేన్ బ్రుచ్చలిం
ద్రేపున్ మీఱుచు సింహనాద మొనరిం త్రెప్పాట మల్లుల్ పురిన్.

ఉ॥ ఒండొరుఁ దాఁకి తాఁబెనఁగుచుందురు మల్లులు గండుమీఱి యే
యండను జాగరూకు లయి యప్పురిఁ గాతురు దైత్యయోధు లు
ద్దండతఁ జంపి తిందు రొకతావున గో మహిషాజ మర్త్యులం
గండలఁ గోసికోసి యనుకంప యొకింతయు లేని కర్కశుల్. 22

క॥ రామశర తీర్థమందున
నేమొయి మెయివీడి కాంతు రిద్ధగతి నటం
చీ మహితాత్ముల చరితం
బీమెయి సంక్షిప్తరీతి నిటు లాడితి నేన్. 23

—: హనుమంతుఁడు లంకిణిం జంపి లంకలోఁ బ్రవేశించుట :—

శా॥ పీటం గావలివారిఁ బెక్కుర నటన్ వీక్షించి లోనెంచి రే
ప్రూఁటం జొత్తుఁ బురంబునం దలఁతిరూపుం దాల్చి యం చంత వృ
క్షాటాగ్రేసరుఁ డాత్మ రామనరహర్యక్షాకృతిన్ సిల్పి య
ప్పాటం జొచ్చెఁ బురంబులోన మశకాభంబైన దేహంబుతోన్.

క॥ లంకానగరీ ద్వాస్స్థలి
లంకిణినా నొకకలంకి లంకించుచు ని
శ్శంకఁ బవమానసూనుని
నంకిలి యిడి పలికె నేడ కరిగెద వింకన్. 25

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ లంకాపురిఁ జొచ్చినక్రము
చ్చింకను నానోటఁబడక యెందేగు నటం
చంకిలివెట్టిన శౌర్యా
లంకారుఁడు హనుమ గ్రుద్ది లంకిణి నణఁచెన్. 26

క॥ అత్తఱిఁ బిడికిటిపోటున
నెత్తురుఁ గక్కుచును నామె నేలంబడి యా
మత్తును దేరి యొకింతయు
న త్తెమ్మెర కొడుకుఁ గాంచి యతివినయమునన్. 27

ఉ॥ అంజలియొగ్గి పల్కె మనుజాశి ప్రభంజనసూతి కన్న! మున్
గంజజుఁడా దశాస్యునకుఁ గామ్య మొసంగి పురంబుఁజేరు చం
దుం జరియించు నన్నుఁగని తొయ్యలి! యెప్పుడు కోఁతిబంటు నిన్
భంజనముం బొనర్చు నటుపైఁ గను దానురనాశ మంచనెన్.

మ॥ వసినిన్ గంటెని రామదూతను బళీ! భాగ్యంబు స్వర్గాపవ
ర్గసుఖంబుల్ సరితూఁగఁ బో వల సుసాంగత్యంబుతో లేశమున్
బొసఁగన్ నెమ్మదిఁ గోసలేశు నిడి యా ప్రోల్ సొచ్చి గావింపు మిం
పెసఁగం గార్యములెల్ల చక్కవడుఁ, జేఁదే స్వాదుపీయూషమౌ.

క॥ మేరువె రేణుసమంబగు
వైరియె సఖుఁడౌను వహ్ని వడిఁ జల్లవడుం
బారావారము గోష్పద
మౌ, రామకృపైకపాత్రుఁడౌ మహితునకున్.

—: హనుమంతుఁడులంకనుసీతనువెదకుచు విభీషణునిఁగలియుట :—

ఉ॥ అంత సమీరసూతియు దయానిధి నాత్మఁ దలంచి వీట న
త్యంత లఘుస్వరూపమును దాల్చి ప్రవేశ మొనర్చి జానకీ

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

కాంతను గోయఁగాఁ బ్రతినికాయముఁ దిర్గుచు యోధకోటి నా
రంతటఁ గాంచుచుం జని దశాననుసౌధముఁ జొచ్చి నెమ్మదిన్.

శా॥ వన్నింపం జనరాని వైభవమునన్ భాసిల్లు నమ్మేడలోఁ
బన్నుండన్ దనుజేంద్రుఁ గాంచి యచటన్ వైదేహి గన్పట్టరా
కున్నం గమ్మలు చందు రమ్యభవన మ్మొక్కండు గాంచెం గడున్
విన్నాణంబగు దేవమందిరమునన్ బృందావనిన్ జొప్పడన్. 32

ఉ. లంక నిశాటవాస, మెటులాగున సాధునివాస మొప్పు నీ
వంక నటంచు శంక నిడ భావమునం గపిమౌళి రామనా
మాంకిత మాగృహంబుఁ గనుగొంతట, లేచె విభీషణుండు ని
ష్పంక చరిత్రుఁ డయ్యెడ జపం బొనరించుచు రామనామమున్. 33

క. ఆవిధిఁ గన్గొని వానిన్
బావని భావమున మెచ్చి వైదేహివిధం
బీ విబుధు నెఱుక నెఱుఁగుదుఁ
గావింపఁడు సుకృతి కార్యఘాతం బెపుడున్. 34

చ. అని మదినెంచి యాతఁడు ద్విజాకృతితోఁ దనుఁ దెల్పుకో దశా
నన సహజుండు వేచని ప్రణామ మొనర్చి శుభంబు సడ్గి యో
యనఘ వచింపు నీ చరిత మా హరిభక్తులలో నొకండవో
ననుఁ గరుణింప వచ్చు రఘునాథుఁడవో ముదమయ్యెనిన్ గనన్ 35

క. దీనానురాగివో భగ
వానుఁడ విటు ధన్యుఁ జేయ వచ్చితొ నన్నున్
బూని వచియింపు మన హను
మానుఁడు నిజకథను రామమహిపతిచరితన్

మ॥ వినిపింపం బులకింప మేను నిరువురున్ వేర్వేర్లఁ దన్నామ కీ
ర్తనముం జేయుచు నెంచ సద్విభుగుణగ్రామం బిటుల్ కొంతసే

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

పునకుం బల్కె విభీషణుండు సఖ! యిట్లో ప్రోలన్ మదావాస మెం
చిన దంతంబులమధ్య మందుఁగల యా జిహ్వాగతిం బోలెదున్.

క॥ ననుఁబోటి ననాథునిగాఁ
గని కరము గనికరమునఁ గనునే యెపుడే
దినకులతిలకుఁడు తామస
తను విది సాధన యొకింత దనరదు దీనన్.

చ॥ మది భగవత్పదాబ్జముల మక్కువ లేదొక సాధనంబు లే
దొదవదు సాధుదర్శన మదూరక రాము ననుగ్రహంబు లే
కెద ననితోఁచె నమ్మిక కపీశ్వర! తద్దయనే సుమయ్య! నేఁ
డొదవెను నీదుదర్శన మిటొండొకఁ డుండునె హేతు విందనన్.

చ॥ అనిలసుతుండు పల్కె వినుమయ్య! విభీషణ! దాసులన్ సదా
చన వునరించు టాతనికి సాజము నా కులగౌరవంబు వా
కొను మది యేకొలందియదొ కొంచెపువాఁడను గోఁతివాఁడఁ జే
రొకన మముఁ బ్రొద్దునం గుడువ గూడును బుట్టదుగా దినంబునన్.

తే॥ ఇట్టి నాయట్టి హేయాతిహేయునం దె
చన వొనర్చును రఘువీరు సాజగుణముఁ
గంటివే! యంచుఁ దద్గుణగ్రామ మెంచి
కనులనీరిడి కరువలి యనుఁగుపట్టి. 41

గీతమాలిక :— ఎఱిఁగియెఱిఁగియు నాస్వామి నిట్టిడనుచు
దొఱఁగి యాతని నన్యంబు మరగినట్టి
మందమతు లెందు వెతఁగుందకుందు రెట్టు!
లనుచు వీనులవిందుగా నమలగుణము
లాడి వినిపింప జానకి యందునున్న

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

హిత మదెల్లను వినిచె విభీషణుఁడును.
జూతు సీతమ్మయునికి నేఁ జూపు మన్న!
యని విభీషణు నడిగి యయ్యనిలసూనుఁ
డాతఁ డనుపంగఁ జనె జాడ లన్ని తెలిసి
చిన్నిరూపూని సీతమ్మయున్న వనికి.

—: హనుమంతుఁ డశోకవనమున సీతనుగాంచుట :—

చ॥ అటుచని కాంచెఁ బావని కృశాంగి జటాధర నేకవేణి హృ
త్పుటమున రాఘవాంఘ్రులను బూని నిజాంఘ్రులఁజూపు నిల్పి లో
నటమటఁ జెందు దాని మది నాహృదయేశు గుణవ్రజంబె యే
కట జపియించుదాని నతికార్శ్యము రూపగుదాని జానకిన్.

తే॥ కాంచి లోలోనఁ బ్రణుతించి కాంచనాంగి
కార్శ్యముం గని కడుఁగడుం గటకటపడి
యేమి సేయుదు నింక నిం కే నటంచు
నల్ల తరుపల్లవంబుల నణఁగియుండె.

—: రావణుఁ డశోకవనమునకు సీతను జూడవచ్చుట :—

ఉ॥ అయ్యెడ కేగుదెంచి యపు డయ్యసురేశుఁడు రావణుండు తోఁ
దొయ్యలు లెందఱో కొలువఁ దోయజనేత్ర ధరిత్రిపుత్రితో
నొయ్యన సామదానభయ యుక్తుల నన్నిటఁ జూపి పల్కెఁ
దొయ్యలి! యొక్కసారి గను తోరపుఁ బేరిమి బాసఁ జేసెదన్.

క॥ మందోదరి మునుగాఁగల
సుందరులను జెలులఁ జేతుఁ జూడు మనంగన్
డెందమున రామవిభు నిడి
ముందరఁ దృణ మడ్డుపెట్టి భూసుత పలికెన్,

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

చ॥ మిలమిల లాడుచున్ మినుకుమిన్కు మిణుంగురు కాంతి విచ్చునే
నళిని దశాస్య! యాత్మ రఘునాయకసాయకముం దలంపవో
తులువతనానఁ గన్మొఱఁగి తోకొని వచ్చితి వొంటిపాటు నన్
గలుగదె సిగ్గొకింత యనఁ గర్బురనాథుఁడు గ్రాగు చెంతయున్.

ఉ॥ భానుసమానుగాఁగ రఘువర్యు మిణుంగురుపోల్కిఁ దన్నటుల్
బూనివచింప నాపరుషముక్ సయిరింపక మేను గ్రాగ న
ద్దానవనాథుఁ డాడె వనితా! యవమాన మొనర్చినావు ని
న్నీ నిశితాసిధార వధియింతు నొడంబడవేని నా నుడిన్. 49

చ॥ సుదతిరొ! ప్రాణహాని యగుఁజుమ్మి మదుక్తి నొనర్చవేని నా
నెదిరి మహీజ పల్కు వినుమీ! దశకంధర! నాదు నిశ్చయం
బదె పడుఁగాక నా యతుల, శ్యామసరోరుహ దామరమ్యముల్
మదకరిహస్తసామ్యములు మత్పతి బాహులొ నీ కృపాణమో!

చ॥ అడఁపుమడంపు రామవిరహానల తాపముఁ జంద్రహాసమా;
పుడమిసి నీ నిశాతగతి పున్నమరాతిరిగా మదార్తి వే
విడివడఁజేయు మన్న విని వే కరవాలముఁ గేలఁ బూని య
ప్పడఁతి వధింపఁబోవ నదిగాంచి మయాత్మజ యడ్డునిల్చినన్.

శా॥ దైతేయాంగనలం గనుంగొని యనెన్ దైత్యేశుఁ డే రీతి నేన్
సీతన్ భీత నొనర్పఁ డొక్క నెలలోఁ జేపట్టదేన్ నా నుడిన్
శాతాసిం దునుమాడువాఁడ ననుచున్ సౌధంబుఁ జేరెన్, మహీ
జాతం జుట్టుక పెక్కురూపములతో జంకించి రా రక్కసుల్.

—: త్రిజటాస్వప్నవృత్తాంతము :—

ఆ॥ రాఘవ చరణానురాగిణి త్రిజటనా
నసురభామ యొకతె యటకు వచ్చి

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

పిలిచి వారినెల్ల వినిచి స్వప్నోదంత
మవనిజాతఁ గొలఁదు శివముఁ గనఁడు.

మ॥ కలఁగంటిం గపివీరుఁ డొక్కరుఁడు పెక్కండ్రఁడన్ మహాయోధులన్
నులియం జేసి పురంబుఁ గాల్చినటు, నగ్నుండై దశగ్రీవుడం
దలఁతెన్ బోడియు ఛిన్నవింశతిభుజుండై రాసభారూఢుఁడై
యల వైవస్వతుదిక్కు కేగినటు రాజైనట్టు తద్భ్రాతయున్. 53

ఉ॥ రాజయినన్ విభీషణుఁడు రామమయం బయినట్టు లంకలో
"జై జయ రామ" రావము లెసంగినయట్టులు రాముఁ డత్తఱిన్
త్వాత్మజను బిల్వబంచినటు, స్వప్నము గాంచితి రేపొమాపొ కా
నౌఁజుమి నిక్కువంబది యటన్న భయంబున నా సురాంగనల్. 54

క॥ వైదేహీ పదమూలము
లాదలలంటంగ నెరఁగి యరిగిన వారన్,
లో దురపిల్లెని టామెయు
నీ దుష్టుం డణఁచు నన్ను నీనెల గడువన్. 55

చ॥ అని త్రిజటంగనుంగొని ధరాత్మజ యిట్లనె గష్టకాలమం
దున సఖ! యిట్టు తోడయితి దుస్సహమౌ విరహార్తి సైఁప నో
ప నోడలు వీడెదన్ వెస నుపాయ మొనర్చి చితిన్ రచించి ని
చ్చునుదగిలింపు, మీ శ్రవణశూలములన్ సయిరింపనోప నేన్. 56

తే॥ సకియ! నా కోర్కె సత్యమున్ సలుపుమమ్మ
యనఁగఁ ద్రిజటయు నాయమ యంఘ్రులంటి
ప్రభు బలప్రాభవంబును బ్రస్తుతించి
రాత్రి నిప్పట్టులభియించు రాకుమారి!

తే॥ అనుచు నిటుపల్కి గృహమునకరిగె నంత
సీత వాపోయె విధి విపరీతుఁడాయె.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ననలమబ్బదు విడదు శోకానలమ్ము
మంటలటు మండు తారలేన్ మహినిబడవు.

సీ॥ అంగారములభంగి నింగివెలుంగు నా
తారలొక్కండును ధాత్రిఁ బడవు
మింటఁ బెన్మంటనాఁ గంటఁబడు శశియు
హతభాగ నన్ గని యగ్గిఁగురియఁ
డణఁచి నా శోకంబు సార్థ మొనర్చఁ గో
నీ పేరశోకమే నిజమయేని
నీ క్రొంజిగుళ్లగ్నినిం బోలునవి కాన
నగ్నిదాన మొనర్చి యంతు సేయు

తే॥ మంచు విరహార్తయై కుందు నామెఁ గుందుఁ
గాంచి క్షణమొండు గల్పంబుకరణిఁ గడపి
కపివరేణ్యుఁడు క్రింది కుంగరము విసరె
విసరె నంగారము నశోకవృక్ష మనఁగ. 59

—: హనుమంతుఁడు ముద్రికాముఖమున సీతకుఁ దన్నెఱిఁగించుట :—

ఉ॥ వేఁడ నశోకవృక్ష మది పేరిమి నగ్నికణంబు రాల్చెనాన్
వేడుక లేచివచ్చి పృథివీసుత కన్నను గేలఁదీసి యా
నాఁడెపుటుంగరంబు విభునామ సమన్వితమాటఁ గాంచి యా
జాడనె దాని గుర్తెఱిఁగి సమ్మదవిస్మయముల్ బెనంగొనన్. 60

మ॥ మదిఁ జింతించు, జయించువారెవరు రామస్వామి, మాయాకృతం
బిది యన్నన్ రచియింపఁగా దొరుల కిం దీరీతి నంచూహలం
గదలాడన్ మధురోక్తిఁ బాడఁదొడఁగెం గామత్స్థు నా గాలిమా
లి, దిగంబాటె వినంగనే జనకజాక్లేశమ్ము లొక్కుమ్మడిన్. 61

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ననలమబ్బదు నిడదు శోకానలమ్ము
మంటలటు మండు తారలేన్ మహినిబడవు.

సీ॥ అంగారములభంగి నిగిగివెలుంగు నా
తారలొకండును ధాత్రిఁ బడవు
మింటఁ బెన్మంటనాఁ గంటఁబడు శశియు
హతభాగ నన్గని యగ్గిఁగురియఁ
డణఁచి నాశోకంబు సార్థ మొనర్చుకో
నీ పేరశోకమే నిజమయేని
నీ క్రొంజిగుళ్లగ్నినిం బోలునవికాన
నగ్నిదాన మొనర్చి యంతుసేయు

తే॥ మంచు విరహార్తయై కుందు నామెకుందుఁ
గాంచి క్షణమొండు గల్పంబుకరణిఁ గడపి
కపివరేణ్యుఁడు క్రింది కుంగరము విసరె
విసరె నంగారము నశోకవృక్ష మనఁగ. 59

—: హనుమంతుఁడు ముద్రికాముఖమున సీతకుఁదన్నెఱిఁగించుట :—

ఉ॥ వేడ నశోకవృక్ష మది పేరిమి నగ్నికణంబు రాల్చెనాన్
వేడుక లేచివచ్చి పృథివీసుత క్రన్ననఁ గేలఁదీసి యా
నాడెపుటుంగరంబు విభునామ సమన్వితమాటఁగాంచి యా
జాడనె దాని గుర్తెఱిఁగి సమ్మదవిస్మయముల్ బెనంగొనన్. 60

మ॥ మదిఁ జింతించు, జయించువారెవరు రామస్వామి, మాయాకృతం
బిది యన్నన్ రచియింపఁగా దొరుల కిం దీరీతి నంచూహలం
గదలాడన్ మధురోక్తిఁ బాడఁదొడఁగెం గామత్స్థునా గాలిచూ
లి, దిగంబాఱె వినంగనే జనకజాక్లేశమ్ము లొక్కుమ్మడిన్. 61

©CC-0 Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ వీనులవిందుగ నా
హనుమానుఁ డుదంతం బ దంత మదినిల్పి ధరి
త్రీనందన వినవినిచిన
నా నెలఁతయు రామ గుణకథా ఖ్యాత కనెన్.

ఉ॥ వీనులవిందుగా నిటులు విన్చ మహాత్ముఁడ వేలరావొకో
నా నయనంబు మ్రోలక నినం బవనాత్మఁజు డేగుదెంచి యా
జానకి మ్రోల కామెమది సంశయ మూరసి పల్కె నిట్టులో
మానిని! రామదూతనుజుమా! రఘు నాధుని యాన నమ్ముమా!

క॥ నీ యానవాలు కొఱకయి
యీయుంగర మాతఁడనుపనేఁ దెచ్చితిఁజు
మ్మోయమ్మ! నమ్ము మిదియం
చాయమకా కపుల తోడు ప్రాప్తించుటయున్.

క॥ నరవానగ మైత్రియుఁ వా
నరవీరుండటు వచింప నమ్మిక గలుగన్
ధరణిజ త్రిశుద్ధిఁ బరగిన
హరిభక్తుం డితఁడనుచు నాతని నమ్మెన్.

ఉ॥ రాముని బంటితండని కరంబు ప్రియంబున మేన్ గగుర్పడన్
ప్రేమజలంబు గన్గవ స్రవింప ననెన్, విరహాబ్ధి మున్గునా
కీమెయిఁ దెప్పవై తెలిసుమీ యనుజాన్వితుఁ డార ఘూద్వహుం
డేమెయి క్షేమయుక్తుఁ డగునే! యనఘా! వినిపింపుమంతయున్. 66

ఉ॥ కోమలచిత్తుఁ డాతఁడు రఘు ప్రభుఁ డేటికిఁ గ్రూరుఁ డయ్యె మ
త్స్వామి శ్రితానురక్తుఁ డుగదా సహజంబుగ నన్ దలంచునే

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

శ్యామలకోమలాంగుఁ గని చల్లవడంగను వెన్నఁ డీకనుల్
స్వామికి నస్నిటుల్ మఱవఁబాడియె యంచును గంటనీరిడెన్. 67

క॥ ఆవిధి విరహవ్యాకుల
యా వసుధాసుతను గాంచి యనిలజుఁడనె వా
పోవకు మమ్మరో! రఘుపతి
భావుకముగ నున్నవాఁడు భ్రాతృయుతుండై. 68

చ॥ అలఁతివిగాఁ దలంచుకొనకమ్మరో! యారఘుకాంతుఁ డెమ్మెయిన్
వలచును నిన్ను నిమ్మడిగ వంతలఁ గుందును సీతలంపుతో
నల విభుఁ డంపినట్టి పలుకాదటమై విను స్వస్థచిత్తవై
పలికెద నంచు గద్గదిక పార గళంబు గనుల్ జెమర్పఁగన్. 69

క॥ ఆ మారుతి యిటులనె నా
రాముఁడు విరహార్తిఁ బలికె రమణీ! నిన్నుం
దీమొయి నెడసిన నాకీ
భూమినిఁ గ్రొంజిగురు లగ్గివోలెనె దోఁచెన్.

క॥ సీత! నినుగనక యెట
రీతములై తోఁచె సీధరిత్రిని సకలం
బేతరువు దరికి నరిగిన
నా తరువే యేర్చఁదొడఁగె నయ్యయొ నన్నున్.

ఆ॥ శశికరాంశువయ్యె, నిస కాలనిశ యయ్యె
నయ్యెఁ దప్తతైల మంబుధార
చిలువయూర్పులాయె మలయమారుతములు
కుంతవిసర మాయెఁ గుముద సరసి,

ఉ॥ చేనికి నేనొకింత వినిపించిన వంత యొకింత తగ్గునె
వానికి విన్నవియ్యది యెవండెఱుఁగున్ మన ప్రేమతత్త్వమీ

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2023-Grant

మానస మొందుఁగాదియు మానిని! నీకడనుండు నెప్పుడి
జ్ఞానిని నీవెగా తెలియుదానవు నామది ప్రేమతత్త్వమున్.

క॥ అనవుడు విభుసందేశము
విని జానకి ప్రేమ మునిఁగి విస్మృతిఁగొన్నన్
హనుమ యనె దిటముఁగొనుమో
జననీ! మదిఁదలఁచి దాససౌఖ్యవిధాతన్. 74

చ॥ పడఁతిరో! రామదేవశరవహ్నికి నప్పులదిండిమూఁక పెన్
మిడుతలదండు సుమ్మది శమించిన దేయని నిశ్చయించి నా
నుడువులు స్వామి ప్రాభవమునుం దలపోసి కలఁకు మాను మా
యొడయఁడు జాడగాన కిటులుండెను గాకిఁక జాగుసేయునే!. 75

క॥ కాకుత్స్థ శరార్కోదయ
మేకరణి నణంచకుండు నిమ్మహిలో నా
రాకాసిమూఁకయన్ బెను
చీఁకటి నోయమ్మ! ధీరచిత్తవ్రగమ్మా!

మ॥ నినుఁగొంపోఁగలవాఁడ నొక్కరుఁడఁగానీ నేను రామాజ్ఞలే
మిని శంకింతును గొద్ది ప్రొద్దులిఁకఁ దాల్మిం దాల్పు మోయమ్మ! వే
చను దెంచున్ విభుఁ డవ్వానాటతతితోఁ జక్కాఁడు నైరృత్యావళిన్
నినుఁగొంపోవును నారదాదులది వర్ణింపం ద్రిలోకంబులన్. 77

చ॥ అనవిని యమ్మహీజ తనయా! నినుబోలెడు వారెకా జగం
బునఁగపులెల్ల రద్దనుజపుంగవు లన్నినొ మేటివీరులం
చును మది శంకగూరెనన జూపె నిజాద్భుతకాయమప్డు కాం
చన గిరిసన్నిభంబతఁడు సంగరభీమము శక్తిసీమమున్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ మానిని యనుమానం బది
మానెను బవమానసూను మానితమూర్తిం
గానఁగ నపుడాతం డా
మానితరూపముఁ దొరంగి మఱియెప్పటివై.

తే॥ చెట్టుఁ ద్రిమ్మరి జాతికి నెట్టి బుద్ధి
బలము లుండును మాయమ్మ! బలము రామ
దేవునిదె కాక, యాతని దివ్యమహిమ
గఁగడమునె మ్రింగు నురగార్భకంబు జగతి.

మ॥ అనుడున్ జానకి భక్తిధామబలతే జోన్వితముల్ వాయుసూ
తి నుడుల్ వించు ప్రమోదమొంది యతనిన్ దీవించె రామప్రియుం
డని వత్సా! బలబుద్ధిశాలివి యనంతాయుస్సమేతుండవై
మనుమీ! నిచ్చలు రామదేవు ననుకంపాపూర్ణపాత్రంబవై.

మ॥ అనుడున్ ఱేఁడనుకంపఁ గాంచునను పల్కాలించి సామీరి హ
ర్ష నిమగ్నుండయి యామె పాదసరసీజంబుల్ శిరంబంట వ్రా
లి నుతించెం గృతకృత్యుఁడన్ జననీ! మేలీలం ద్వదాశీస్సులెం
దు నమోఘంబు లటంచు నంతఁ దనక్షుత్తుం దెల్పనాయమ్మయున్.

ఉ॥ రక్కసి యుక్కుబంట్లు వనరక్షకులై కలరిందుఁ బెక్కురీ
వొక్కఁడ వెట్టు లాభటులనోర్చి ఫలంబులఁ గొందువన్న! నా
యుక్కరిబంట్ల లెక్కఁ గొననో జననీ; మదినొప్పితే నటం
చక్కపివర్యుఁ డాడ మది నాతని ధైర్యబలంబు మెచ్చుచున్. 83

క॥ వినుమా! కపికులతిలకా!
చనుమా! మదినిల్పి రామచరణాబ్జములం
దినుమా! మధురఫలంబుల
నను మానినినుడుల విన్న హనుమానుండున్. 84

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

—: అశోకవన విధ్వంసనము :—

చ॥ వినమిత శీర్షుఁడై చని ప్రవేశ మొనర్చి యశోకవాటికం,
దిని ఫలముల్ తరుల్ విఱుగఁదీయుచుఁ గావలివారి మోఁదినం
జని మొఱలెట్టిరంత దనుజప్రభు ప్రోలను వార, లో విభూ!
విను పెనుగోఁతి యొండు మనవీటఁ జొరంబడి తోఁటసొచ్చియున్.

క॥ కొఱుకుచుఁ బండులు తరువులఁ
బెఱుకుచు నారామమెల్ల వీడ్వఱచి మమున్
దొరకొని మోదుచు మొత్తుచు
నుఱఁ డబ్బలుఁ గోఁతి వింటె! యొడయఁడ! యనినన్.

—: హనుమంతుఁ డక్షకుమారుని వధించుట :—

చ॥ పలువురఁ బంట్ల నంపె దశవక్త్రుఁడు మారుతి వారి నెల్లరిం
బొలివఱిచెన్ నిమేషమునఁ బోర నుదంత మదంతఁ గాంచి బి
ట్టులుకను గ్రమ్మఱం బనిచె నక్షకుమారు భటాళితోడ నం
దల బొలదిండి రాయఁడపు డవ్వన భంజన భంజనార్థమై.

ఉ॥ అందున వాయునందనుఁడు నట్లను దెంచు సురారి సేసలన్
సందడిఁ గాంచి కేల నొక సాలముఁ గైకొని కూల్చె యక్షునిం
గొందఱి మోఁది కొందఱిని గూల్చుచు వందురఁ జేసి కొందఱిం
జిందఱఁ జేసి మంటి నిడి చిందఱ వందఱఁ జేసె నందఱిన్.

క. వందురి హతశేషులు వా
రందఱు దశకంధరాసురాగ్రణి దరికిం
జిందఱ వందఱఁ జని త
న్నందనవధఁ దెలిపి వాయునందను బలిమిన్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క. ఎన్నఁగ నారక్షఃపతి
ఖన్నుండయి యక్షవధకుఁ గినుక పెనగొనన్
మన్నిఁగొనక తోఁదెమ్మా!
యన్నా! యాకోఁతి మెవఁడొ యరయుదుఁగాకేన్ 90

ఆ. అనుచు మేఘనాదు నాజ్ఞ సేపిఁ దండ్రి
యాతఁడింద్రజేత యతులయోధ
యనుఁగుదమ్ము చావునాలించి బిట్టల్గి
పట్టితే సరిగెను ప్లవగవీరు. 91

మ. అటులేతెంచు మహాభటుంగని ప్లవంగాధీశుఁ డుంకించుచున్
విటపంబొండు పెకల్చి వే విరథుఁగావించెం దదాత్మీయులున్
బటుకోపం బెదఁగమ్ముకో నులిమి యవ్వారిన్ నిజాంగమ్మునన్
దిట మొప్పారఁగ రావణిం గదిసె దంతిన్ దంతిడీకొన్నటుల్.

క. పిడికిటిపోటున వానిని
బడఁబొడిచి ద్రుమాగ్రశాఖపై కెగసిన స
వ్వడితోఁక మొకము, రావణి
యొడ లెఱుఁగని మూర్ఛఁగుంది యొక్కింతవడిన్.

—: మేఘనాదుఁడు హనుమంతుని బ్రహ్మాస్త్రనిబద్ధు నొనర్చి సభకుఁ దెచ్చుట :—

క. ఆ సొమ్మఁజేరి కొంత కుఁ
జేసెన్ బహుమాయలైనఁ జెనకంగాఁబో
వాసామిరారిన వంతట
నేసెన్ బ్రహ్మాస్త్ర మసుర హెచ్చగు కినుకన్.

మానిని :-

అమ్మయి నమ్మనుజాశనుఁడేయు మహాస్త్రముఁగన్గొని పావనియున్
వమ్ముపకూడదు దీని మహత్త్వము వశ్యుడనౌదును దీనికినే

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

నిమ్మాయినంచుఁదలంచి బలమ్ముల నెక్కుడు గూర్చి రావణి బ్రా
బ్రమ్మసరమ్మున గట్టువడెన్ ఫణిపాశనిబద్ధుఁడునై తనుదాన్.

క. ఎవ్విభుని నామసంస్మృతిఁ
ద్రెవ్వునొ భవబంధములు తదీయభటుండే
యివ్విధి బంధంబులఁబడె,
నవ్విభుకార్యార్థియై తనంతటఁ దానే. 96

శా॥ ఈలీలం గపిబంధనంబు విని వే యేతెంచి యప్పౌరులా
బాలంబుం గుతుకంబునం గపినిడన్ బౌలస్త్యనగంబునం
దాలోకించెఁ దదీయ వైభవము లోకాతీతమైయుండది
క్పాలుల్ గేలు మొగిడ్చి నమ్రములయి. తత్కారుణ్యమాశించుచోన్.

ఆ॥ కరయుగంబు మోడ్చి కనుబొమ పాటొంపు
వేచియుండు కడలవేల్పులఁగని
శంకనొందకింత లంకేశు సభనుండె
నురగకోటి మధ్యగరుడునట్లు. 97

—: హనుమద్రావణ సంవాదము :—

ఉ॥ అమ్మాయి నాకపీశుఁగని నంతసురారివిభుండు నవ్వి యు
ల్లమ్మునఁ బుత్రుచావది దలంపున రావెఁగుందిపల్కె మా
న్దిరిమ్మరి! నీ వెవండవుర! తెంపరివై యిటు వేవిబల్మి ధ్వం
సమ్మొనరించితీ వని నశంకుఁడవై వినలేదొ నన్నిలన్. 99

క॥ ఉసురుల సరకుంగొన కిట
నసురులఁ గసిమసఁగి తెట్టుల తిదుర్మతివై
వెసఁ దెల్పు మోరికపి! యన
నసురపతీ! విను మటంచు నా హనుమ యనెన్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

సీ. ఎవ్వాని లావున సీవిశ్వమునిదెల్ల
నమరుచు నొకనిమేషమున మాయ
ఎవ్వానిబల్మిని మువ్వురు మూర్తులు
సేతురు జనన సంస్థితిలయంబు
లెవ్వాని సత్త్వవ నవ్వాసుకి ధరించు
భూభృద్వనసమేత భూతధాత్రి
నెవ్వాఁడు బహుమూర్తు లివ్వసుంధరఁ దాల్చి
నినుబోటిఖలులకు నీతిఁ గఱప

తే. వినుము నీతోడి నృపులెల్ల నెఱఁగుసెంది
విఱువనోడిన హరువిల్లు విఱిచె నెవ్వఁ
డెవడు ఖరదూషణ త్రిశీర్షేంద్ర సుతుల
నతుల బలయుతుల నొకండు హతులఁ జేసె.

క. ఎవ్వని బలలేశమ్మున
నవ్విధుధరుఁడిడెఁ జరాచరాఖిల జగతిన్
నొవ్వక గెల్చు వరము నీ
కవ్విభు భటుఁడను జుమయ్య యసురాధీశా! 102

క। ఎవ్వని జవ్వనిఁ గ్రొవ్వున
నవ్వని ముచ్చిలితో యతని యనుఁగు భటుఁడనే
నెవ్విధి నీబల మెఱుఁగుదుఁ
జివ్వకుఁదలపడితి వేయిచేతుల నొరతోన్. 103

తే। కార్తవీర్యునిఁ దలకొన్నవార్త వింటి,
వింటివేఁగంటికొడుకు డీకొంటి వంచు,
వింటివేఁగంటిసూడ! నీవిధము,గంటిఁ
దింటి ఫలముల మిగుల నాకొంటఁగాన. 104

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ ఆఁకొని పండులఁదింటిని
ప్రాఁకులఁబడఁగూల్చినాఁడ మర్కటబుద్ధిన్,
డీకొనినను గాఱించిన,
యాకుమతుల నాత్మరక్షణార్థ మడఁచితిన్. 205

శా॥ కాయంబన్న మహాప్రియంబుగద! లంకానాథ! యెవ్వారికేన్
వాయంగొట్టిన మాఱుగొట్టిన ననున్ బంధించె నీపుత్రుఁడీ
చాయంగట్టిన మానభంగమునకే శంకింప స్వాపత్యముం
జేయంబూనుటె యొందుగా. కయిన నాక్షేమోక్తు లాలింపుమా!

ఉ॥ నాయుపదేశమియ్యది వినంగదయ్య! సురారిచంద్ర! నే
దోయలినొగ్గి వేఁడెద విదుల్చి మదంబు మదిన్ విచారముం
జేయుము భ్రాంతులెల్లఁ దెగఁజించి భజింపు రాముం జరా
పాయదమైన మృత్యువు నెవాని భయంబున కంజలించునో.

ఉ॥ ఆయనఘాత్ముతోడి కలహంబది మానుము మానినీమణిం
బోయి యొసంగితేని కృపఁబూని శ్రితార్తిహరుండు సేకొనున్
నీ యపరాధమున్ సయిఁచి నిన్ శరణాగతుఁగా నవశ్యమున్
నీయమలాన్వయేందునకు నిచ్చలు మచ్చవుగాక యుండుమా.

క॥ లంకేశ్వర! రాఘవపద
పంకేజము లెంచుచు నిరపాయంబుగ నీ
లంకారాజ్యము నేలుము
లంకాలంకార! కులకలంకమ దేలా?

క॥ భూషణ భూషితమైనను
యోషామణి నగ్నమైన నొప్పనిగతి నా
భాషామణి రామాంఖ్యా
భూషితగాకున్న శోభఁబొందదు జగతిన్. 110

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ఆ॥ రామవిముఖునకును రాజ్యభోగంబు ల
వున్న వేని లేవి, వొదవేనేని
నొదవట్టిన యట్టు నుదకమూలముగాని
వాఁగువాన లెడయ పట్టినట్లు. 111

ఉ॥ మానుము మోహమూల నభిమానము మాను సురారి! జానకీ
జానిపదాంబుజాంబుల వెసన్ శరణొంది భజింపు మేఁ బణం
బూని వచింతు రామరిపు నోమఁగ నోప రజాంబుజేశుఁడే,
శూలులు వేవురైన నిను సాకఁగలా రెవరింకఁ జెప్పుమా! 112

మ॥ అనుచున్ భక్తి వివేకముల్ నయముఁ బొల్పారన్ మరుత్సూనతి వ
ల్కిన బోధంబది విన్నవాఁడయి దశగ్రీవుం డహంకారియై
వనసంచారి! మహాగురుండవయి సంప్రాప్తించి బోధింతు నా
కనయంబున్ వినయంబు, నోపలువ; దాపై వచ్చెనో కాలమే?

చ॥ అనవుడు వాయుజుండను దురాత్ముఁడ! నీనుడి నిన్నెడాయు న
న్ననియెదవే మతిభ్రమణమైనదొ నాఁ, గినుకన్ దశాస్యుఁడుం
బనిచెను బంట్ల నా ప్లవగు ప్రాణముఁ దీయఁగ వారలంత వే
చనుడు విభీషణుండటకుఁ జయ్యన వచ్చె నమాత్యయుక్తుఁడై.

ఉ॥ వచ్చి శిరంబు వంచి నయపద్ధతిగా దిటుబంటుఁ జంపు చే
యచ్చున నొందు శిక్షయెదొ యారయుఁడన్న వచించి రందఱున్
"మచ్చిక పుచ్ఛమందునతి మాత్రము మర్కటజాతి కద్దిపోఁ
బుచ్చిన నంగభంగమయి పోయినఁ బోవుఁ బ్లవంగ దూతయున్,

ఉ॥ పుట్టముఁ జుట్టి పుచ్ఛమును ముంచుఁడు తైలమునందు మంటవే
పెట్టుఁడి యంగభంగమయి పీఁడరుగంగని తోడవచ్చు రా
పట్టియుఁ, గోఁతిబంటెతఁడు వల్కిన బీరములందు నిక్కపం
బెట్టిదొ! వాని ప్రాభవము దెట్టిదొ చూతముగాక" యంచనన్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ ఆలీల రావణోక్తుల
నాలించుచు హనుమ సాయమాయెను నాకీ
లీల సరస్వతి యంచును
లోలోఁదలపోసి నగు వెలుంగ మొగానన్. 117

ఉ॥ అంత సురారు లెల్లరు దశానను నానతిఁజేసి యానభ
స్వంతు కుమారు వాలమున వల్వాల వీటఁగలట్టి వన్నిటిన్
వంతునఁదెచ్చి చుట్టి నెయివానల నూనెలముంచి రూర నొ
క్కింతమిగుల్చకుండఁగఁ గపీశుఁడుఁ బెంపఁదొడంగె వాలమున్. 118

క॥ అహ దెచ్చి నగరవాసులు
కరమరుదగు వింతఁజూచి కరువలిపట్టిం
గరచరశాఘాతము లఁబ్ర
హరించుచు నతనిఁద్రిప్పి రప్పురినంతన్. 119

క॥ భేరీకరతాళధ్వను
లూరంతటఁజెలఁగఁ దరుచరోత్తముఁగొని యా
యూరంతఁద్రిప్పి తోఁకకు
ఘోరాగ్రుప్పల నంటఁగొలుపఁగొనకొని యతఁడున్. 120

—: లంకాదహనము :—

చ॥ అతిఘురూప మూని యసురాంగన లెల్లవడంక నామరు
త్సుతుఁడొకభర్మ హర్మ్యమున దూకె నలుంగడ సప్తసప్తమా
రుతములువీచె నంత నవిరోధమునన్ హరిప్రేరణంబునన్
క్షితితలమెల్ల నిండఁ బెనిచెం బవనాత్మజుఁ డాత్మరూపమున్. 121

ఉ॥ లావగుమేను దాల్చియును లాఘవమొప్ప నతండు దూకె లం
కావసథాగ్రభాగముల నంటె మహానలకీల లొక్కటం

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

బ్రోవులు బ్రోవులై ప్రదలు పొక్కి రచెంతయొ యుక్కుదక్కి య
య్యో విధి యెంతచేసె, ఫల మూరకపోవునె సాధ్వ్యాజ్ఞకున్. 122

ఉ॥ అక్కట దిక్కుమాలిన యహంకృతి నిప్పరరాజ వగ్గికిం
దక్కని బుగ్గిగావలసె దైవమ! యేవిధి సాధ్వవజ్ఞకుం
దక్కకయుండు దుష్ఫలము? త్రాతయెవండిట మాకు నక్కటా!
యి కపిరూపుఁగొన్న ఘనుఁడెవ్వఁడొ వేలుపుగాక కోఁతియే?

క॥ దిక్కేదిన నగరి యనం
దిక్కేదియులేక కాలె దితిజేశుని ప్రోల్
దిక్కేది లంక కింకని
యుక్కేది తపించుచుండ నూర సురారుల్.

క॥ అఖిలతనూజుం డిటుల
య్యనిమిషరిపు రాజధాని నగనిముసమునం
గొనకొని బుగ్గియొనర్చెను
దనరు విభీషణగృహంబుదరికిం జనకే.

క॥ విను మెవఁ డనిలానలములు
మునుగల నప్పంచభూతముల సృజియించెన్
ఘను నాఁతని భక్తుని న
య్యనలుండు దపించువాఁడె యరయుము గిరిజా! 126

ఉ॥ లంకదహించి యట్టు లకలంకచరిత్రుఁ డతం డటుల్ నిరా
తంకగతిం బయోధిఁ దనుతాపము దీరఁగ నీఁదులాడి జ్వా
లాంకితవాల మార్పికొని యశ్రముఁడై లఘురూప మూని ని
ష్పంకచరిత్ర ధాత్రిసుతపాలికి వచ్చి కృతప్రణాముఁడై. 127

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2023 Grant

―: హనుమంతుఁడు సీతను వీడ్కొని యబ్ధిదాఁటి వచ్చుట :―

క॥ తల్లీ ! సతీమతల్లిక!
యుల్లంబున నమ్మకమున కుంగరమిడె నీ
కెల్లీలను నాచే రఘు
వల్లభుఁ డట్లీవు నానవా లిమ్మనినన్. 128

క॥ చూడామణి నిచ్చి సతీ
చూడమణి యా ప్లవంగచూడామణి కి
ప్పోడిమిని శల్కె నా కే
ల్మోడుపుగా మ్రొక్కె నృపతిమూర్ధన్యుచకున్. 129

ఉ॥ నా నుడిగా వచింపు మిటు నందన! దేవర! పూర్ణకామి వౌ
దైనను దీనురాలిదెస నారసి దీనదయాపరుఁడ వన్
నీ నిజ శౌర్యనామమును నెమ్మది నెంచియునేన్ హరింపు నీ
దానను నాదుబాధలని తద్దయుఁ బల్కె జయంతు వృత్తమున్. 130

క॥ అనిమిషపతిసుత చరితం
బు నమోఘాస్త్ర మహిమమును వాకొని యిం
కను మాసం బను నా మను
వనుమా!" పతి తాను మాసమందున రాఁడేన్. 131

క॥ మేనం బ్రాణము లేవిధిఁ
బూసి నిలుతుఁ జెప్పు మన్న! పోయెద ననె దీ
మానసము చల్లవడి నిను
గానఁగ మఱి యెప్పటటులె గా నీ వరుగన్. 132

తే॥ అనుచు వాపోవు రాఘువార్ధాంగి నపుడు
పటుతరోక్తుల నూఱార్చి దిటముఁగొలిపి

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

కేలుఁగీలించి వెడలె నా గాలిచూలి
దానవీగర్భ నిర్భేదమాన టఱచి. 133

చ॥ కిలకిలనాద మొప్ప నటు కేసరిపుత్త్రుఁడు వార్ధిదాఁట న
వ్వలఁగల వ వ్వలీముఖులు ప్రాణము లప్పుడ వచ్చినట్లు య
బ్బలియుఁ గృతార్థసిద్ధుఁ గని భావములన్ ముదమంది రంశుమ
త్కులవిభు నర్థసిద్ధి నొనగూర్చి కరంబుఁ బ్రసన్నచిత్తుఁడై. 134

క॥ తేజమునఁ దనువు మిగుల వి
రాజిల నా హనుమ కీశరాజిని గని పెం
పొ జవడఁ గలిసె నందఱు
రాజలి క్రొన్నెట మీలు గాజిల్లునటుల్. 135

ఉ॥ చెప్పెను లంకవింతలు విశేషము లెల్ల నెఱుంగ నంచు ముం
ద ప్పవమానసూను నిడి యంగదముఖ్య వలీముఖాళి రా
మప్రయు వానితమ్ముఁడు నహన్వాసుతి గలట్టి చక్కి కిం
పొప్పఁగ వచ్చుచున్ మధువ నోర్వికి వేగి కలంచి రవ్వనన్. 136

క॥ మధుఫలములఁ దినితిని యా
మధువన మా యంగదాది మర్కటవీరుల్
విధువన మొనర్చి యడ్డిన
మధు వనరక్షకుల మోఁది మర్దించి రటన్.

—: హనుమదాదికపివీరులు రామాగ్రమునకు వచ్చుట :—

ఉ॥ అంతటఁ దోఁటకాఁపరు లదంతయుఁ దెచ్చి వచింప నా విప
న్నాంతుహనూమతోడ గపిచైదము లారసి యాతఁడున్ మహీ
కాంతుని కార్యసిద్ధిఁ బ్లవగప్రభు లీరలు గూర్చియుందు రా
కాంత మహీతనూజఁ గని కాక కలంచఁగలారె యివ్వనిన్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

మ॥ అనుచున్ లోఁదలపోయుచున్న యెడఁ గీశాధీశుఁ, డేతెంచి య
వ్వనచారోత్తముఁ డవ్వనాలతతితో వందించెవారందఱిన్,
దినినాథాత్మజుఁ డందఱిం గదిసి ప్రీతిన్ దన్ముదం బడ్గ వా
రును మాకెల్ల ముదంబె రామవిభు కారుణ్యంబుచే నంచొగిన్.

తే॥ రామకృపఁ దీర్చి రామకార్యమును మాదు
ప్రాణముల నిల్పె నీ జగత్ప్రాణసూను,
డనిన సుగ్రీవుఁ డందఱి నాదరించి
యపుడె దోడ్కొనిచనియె రామాగ్రమునకు.

క. స్ఫటికశిలనుండి యయ్యె
క్కటిదేవర తమ్ముఁగూడి కపులఁగని త
త్కటముఖశోభలఁ గొనసా
గుటఁ దెలిసి నిజార్థసిద్ధిఁ గుతుకమునొందెన్. 141

చ॥ తనుచరవీరులెల్లరుఁ బదంబుల నొదిలలూన్చి మ్రొక్కి న
త్తరణికులావతంసుఁడు ముదమ్మున వారల సేమమడ్గఁగా
నరుదగునయ్య! సేమము శివాస్పదమైన భవత్పదద్వయిన్
నిరతము గాంచుమా కని వనేచరు లాడిరి, జాంబవంతుఁడున్. 142

ఉ॥ ఏనిపయిన్ దయాళుఁ డగు దీ వతఁడే కుశలుండు నిచ్చల
వ్వానిపయిం బ్రసన్నులగువారు సురర్షి నరాదు లెల్లర
వ్వానియశంబె మజ్జగము భాసిలఁ జేయు మహాప్రకాశ మా
మానితమూర్తియే సుగుణమండనుఁ డాతఁడె సర్వశక్తుఁడున్. 143

ఉ॥ దేవర! సర్వకార్యములు దీరె, భవత్కృప ధన్యమాయె మా
జీవితముల్, మరుత్సుతుని చేసిన చేతలు వేమొగంబులం
గావునుతింప నం చతనిగాథ వినంబలుకం గృపాబ్ధి యా
పావని నక్కఁగూర్చి జనపావని యున్కి వచింపు మో సుతా!

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

—: హనుమంతుఁడు రామునకు సీతావృత్తాంతముఁదెల్పుట :—

ఉ॥ కూటనిశాటకోటి పెనఁగో నలుగోనల నేలకూఁతు రా
నాటను బ్రాణరక్షణ మొనర్చిన దెట్లన వాయుజుం డనెం
బాటిగ సి తలంపౌక కవాటము నీ పదదృష్టి బీగ మే
బాటను బ్రాణమేగు నీక వాకటికావలి తారకాఖ్యగాన్.

క॥ అంతఁ జనుదేంచువేళ జ
యంతునఁ దంతంబుఁ దెలుపుమనుచున్ మీకున్
గాంత శిరోమణిసడె మీ
స్వాంతం బిదినమ్మ నం చొసంగిన దాసిన్. 146

క॥ చూడామణిఁగొని యా నృప
చూడామణి యక్కఁ కద్దుచో వెండియు నా
గాడుపుకొడు కనెఁ దనకే
ల్మోడుపుగా మ్రొక్కు మనుచు ముద్దియ మీకున్. 147

మ॥ కనులన్ నీరిడి జానకీసతి కడుం గాసిల్లి పల్కెం బ్రభూ!
యనుజోపేతుని నీకు మ్రొక్కి యిటు లాహా! దీనబంధూ! విభూ!
తనువాఙ్మనసశుద్ధి నీ పదములేతక్కన్ మఱొం డాససే
యని న న్నే యపరాధమెంచి విడడితో యార్తార్తినిర్వాపణా!

మ॥ ఎడబాయన్ నినుఁ బాయఁబో దుసు ర దొండే నాదు నేరంబ యా
దుడుకుం గన్గవ చేసినట్టిద, తనూతూలంబు శ్వాసానిలం
బదరం ద్వద్విరహాగ్ని కాల్పఁ గను లీ యాలోకనాకాంక్ష నాఁ
బడు స్వార్థంబునఁ గన్నునీ ర్వడసి తజ్జ్వాలాగ్ని చల్లారెడున్. 149

తే॥ కాక క్షణమొండుపట్టునే కాయజాగ్ని
నామె దహియింపఁబడుటకై యచట నరయ

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ఋణము నొంటొండు కల్పంబుకరణిఁ గడుపు
నువిదపాటులు వాకొనకుంటె మేలు. 150

చ॥ నిజభుజశక్తి నీచ రజనీచరులం బరిమార్చి వేగ భూ
మిజఁ గొనిరఁ డటన్న విని మెల్తుకదుస్థితి రాఘవుం డటుల్
నిజ తనువాఙ్మనోగతుల నిచ్చలు నా గతి సమ్మదాని కీ
గజిబిజి రాఁగనౌనె యని కంజదళాక్షుల నీరునింపుచోన్. 151

కం॥ హనుమానుండనె నో విభు!
వినుమా! నీ భజన మొందు విడుటె విపత్తై
ననుమా! లెక్కయె రక్కసు
లనుమానము మాని చనుము! యరి నరిగొనుమా! 152

కం॥ అనవుడు రాఘవుఁడనె నేఁ
గనుఁగొన నీ సరి మహోపకారిని దివిష
న్మనిమానవ తనుధారుల,
నొనరింపఁగలాఁడ నెట్టియుపకృతి నీకున్.

కం॥ ఒనరుతు నేఁ ప్రత్యుపకృతి
నని మది తలయెత్తదాయె హనుమా! నీ ప్రేమా
లను, నీఋణమును దీర్పం
జననే నని రామవిభుఁడు సజలాక్షుండై.

చంపకమాలిక :-

పులకితగాత్రుఁడై సలిలపూర్ణ విలోకములన్ మరుత్సుతుం
బలుమఱుఁ గాంచునంత భగవంతుఁ డతండు తదేకదృష్టి ని
శ్చలుఁడయి "త్రాహిత్రాహి" యనిసాగిలి మ్రొక్కు చుఁ దత్పదాంబుజం
బులఁ బడఁ, దీయుఁజాలఁడయె మోదవిచేష్టితుఁడౌచు భక్తవ

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

త్సలుఁడతఁ డాతనిన్ నిమిరి దక్షిణహస్తముఁ దచ్ఛిరంబునం
దలరిచె, నంచుఁ బ్రేమవశుఁడై శివుఁ డవ్విధి సంస్మరించుచున్
దెలిసి యొకింతకుం దెలివిదేఱిన చిత్తముతోడఁ బల్కెఁ న
వ్వాలికథ సిట్టు లా యుమ యలుపట్టిని నక్కునఁ బట్టి రాముఁడున్. 155

తే॥ పలుకు మకలంకచరిత! యేవంక లంకఁ
జొచ్చి కాల్చితి రావణాసురవరేణ్య
దోస్సురక్షిత దుర్గమదుర్గ దాని
నన నహంభావ మెడలించి హనుమ యనియె. 156

ఉ॥ కొమ్మలనుండి కొమ్మలకుఁ గ్రుమ్మరుచున్ దుముకాడుచుండు బిం
కమ్మగుఁ గొమ్మ దిమ్మరుమెకమ్ముల కెమ్మెయి నబ్ధిదాఁటి నీ
కొమ్మను రోసిపట్టి వనిఁ గూల్చి పురమ్మునుగాల్చి మార్తుబిం
కమ్మణఁగించి వచ్చుటిది గన్గొన నీ మహిమంబెగా విభూ! 157

క॥ అనుకూలుఁ డగుదు వేని క
తని కొండగమంబు లేదు ధారుణి బడబా
గ్నిని దూలంబె దహించెడు
ననఘాత్మ! భవత్కటాక్ష మనుకూలింపన్. 158

చ॥ అనవిని రాఘవుండు పవనాత్మజుఁ నాత్మను నాత్మశుద్ధి గ
ల్గిన నిజదూతగా నెఱిఁగి కేరుచుఁ గోర్కె వచింపవన్న! నీ
మనసయినట్టి దన్న ననె మారుతి శంభుమనోవికాసి శో
భనమయి సౌఖ్యదాయి ననపాయి భవత్పదభక్తి నీఁగదే!

మ॥ అని కాంక్షించిన నేవమస్తనె విభుం, డంచున్ భవుం డద్రిరా
ట్తనయం గన్గొని దేవి! రామవిభుతత్త్వం బాత్మఁ గన్గొన్న యా
తనికిం దద్భజనంబుదక్క మది మోదం బొందు, గావింప, దె
వ్వని కివ్వారల భాషణం బలరుఁ దత్పదభక్తి వాఁ డొందెడున్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ వినుః మంచుకొండ కూఁతుర!
విను మం చవ్వలిచరిత్ర వినిపించె నిటా
విన పించెపు దేవర లో
వినుతించుచు విభు పదారవింద యుగమ్మున్.

చ॥ జయజయ రామచంద్ర! సుఖసాంద్ర! మహేంద్ర! ది
గ్జయ మగుఁగాక యంచుఁ గపిసైన్య మటన్ జయవెట్టె నంత న
మ్మాయి నిజమిత్రు మిత్రసుతు మిత్రకులుఁ డటఁ బిల్చి మిత్రమా!
పయనము వేగ నేర్పఱచి పంపు బలమ్ముల జాగిఁకే లగెనెన్. 162

—: వానరసైన్యము యుద్ధసన్నద్ధమై సింధుతీరము వచ్చినిల్చుట :—

క॥ నరనాథుని యానతి వా
నరనాథుఁడు పంపువెట్ట నలుగడఁగల వా
నర యూథనాథు లందఱు,
వరయూథము వెంటఁగొనుచు వచ్చిరి పిలుచన్. 163

మ॥ తరుచారుల్ గిరిచారి భల్లుకభటుల్, తండోపతండంబుగా
నరుదెంత్రా విభు పాదమూలముల, కత్యంతాప్తి శీర్షంబు వం
తురు గర్జింతు మహాబలంబున నసుద్ద్యల్ చోద్య మీక్షించుచున్
విరివానల్ గురిలుంత్రు వేడ్క మెయి విస్ఫూర్తిన్ విమానస్థులై !164

జ॥ నానావర్ణాకారులు
నానావిధ బలాన్వితులు నఖాయుధ యుతు లా
వానరభల్లుక వర్యుల
జానకిపతి ప్రేమపూర్ణ చక్షువులఁ గనెన్. 165

క॥ రామ కృపాబలమును గొని
భూమిసహాటులు సపక్ష భూమీధరిముల

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ప్రేమెయి నలరిన సీతా
భామాపతి వారిఁగూడి పయనం బాయెన్.

చ॥ శుభశకునంబు లంతఁ బొడసూపెఁ శుభప్రదు మార్గమందునన్
శుభమయమన్నఁ దద్యశమె, చోద్యమొకో శుభమూలమాట యా
ప్రభుపథ మిమ్మెయిన్ శకునవర్ణన మొండొకరీతిగాక, యా
ప్రభుపయనంబుఁ దెల్పెనట వామవపుశ్చలనంబు సీతకున్.

క॥ అవనిజ కటు శుభశకునము
లవుకొలఁదిని దోఁపఁదొడఁగె నవశకునంబుల్
దివిషద్ద్వేషికి నంద
య్యవసరమున బుఱువాన రానీకంబుల్.

క॥ ఖరనఖరాయుధయుతులా
గిరితరువరములను దాల్చి కేసరినాదం
బురవడిఁ జేయుచు స్వేచ్ఛా
చరులు వనేచరులు వారు చరియించిరటన్.

క॥ ఖేచరమై భూచరమై,
యా చతురవనేచరాళి యగణిత సంఖ్యా
గోచరమై గర్జించిన
భూచక్రము దద్దరిల్లె భూధ్రము లదరెన్. 170

ఉ॥ మ్రొగ్గెను దిగ్గజంబులు సముద్రములెల్ల గలంగె నగ్గిరుల్
పగ్గె ననంతుఁ డా గిరిభరంబును వేతలలూని తాల్పఁగాఁ
దగ్గి యడంచెఁ గోఁటలను దత్కమఠోరుకఠోర పృష్ఠమం
దగ్గతి రామదిగ్విజయ యాత్రను శాశ్వతరీతి వ్రాయునాన్. 171

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

చ॥ వెలిఁగిరి సూర్యచంద్రులు లవింట నలంతఁద్రొఱంగి వేడ్కలం
జెలఁగిరి దేవవర్గ్యులు, ఋషివ్రజముం బఱవెత్తె నంత న
బ్బలియురు కోతిబం ట్లెలుఁగుబంటు లటన్ జయవెట్టె రాము బి
ట్టెలుగున నంబరంబదుర నెంతయు నార్చుచు బొబ్బరించుచున్.

క॥ ఈవిధి రామకృపానిధి
తో వనచరసేన డిగ్గి తోయధితటి స్వే
చ్ఛావిధిఁ దిరిగి ఫలంబుల
నేవిధిఁ గొని తెచ్చి తిందు రిచ్చను వారల్. 173

చ॥ కరువలిపట్టి యట్టు పురిఁగాలిచి చన్నదిగోలె లంకలోఁ
బరిపరిఁ భీతిఁజొక్కి పురవాసులు బం టరుదెంచియే పురా
బఱవఱసేసె నిట్టు, ప్రభువాతఁడె వచ్చిన నేమిది కింకఁ గం
చటిముఱిఁ జొక్కి రిండ్ల దనుజాన్వయ నాశము తప్పదం చెదన్.

—: మందోదరి రావణునకు హితోపదేశము సేయుట :—

క॥ మందోదరి పురవాసుల
కుం దీ విధి విని యెడందఁ గుంది హృదీశున్
వందించి యెరఁగి యంఘ్ర్యర
విందంబుల నొరఁగి పల్కె వినయము మెఱయన్.

తే॥ భావమున నిల్పి నా పలుకుఁ బ్రాణనాథ!
పరిహరింపుము హరితోడ వైరబుద్ధి
దానవీ గర్భనిర్భేదమౌ నెవాని
దూతచెయ్దము లావిభునోతి నతని
పాలి కనుపుడు సచివుచే మేలిబుద్ధి.

ఉ॥ శీతతమిస్ర సీత దశశీర్ష! భవత్కులపద్మజాతి కా
సీత నొసంగవేన్ హితముసేయదు నీ కజకాంక రాదులే

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

నాతత రామబాణ భుజగాళి సురద్విష ఖేఃకోటి వ్యా
ఘాత మొనర్పకుండఁగనె కాంచు ముపాయము, వీడి మౌఢ్యమున్.

తే॥ అనినవిని యా జగద్విదితాభిమాని
మానినీమణి కిటు లనె లేనగవున,
భామ! సతులన్న భీరుస్వభావలు కదే,
జంకఁగొంకొంద మానరు, సమ్మదముల. 178

ఉ॥ కోఁతిబలంబె రాన్ దనుజకోటులు లీలగ నారగింత్రు ది
జ్ఞేతలు సైత మేని మహనీయబలంబుఁ దలంచి భీతిమై
కాతరు లౌదురో యతని కాంతవునై వెఱపొంద నవ్వఁగా
దే! తగునే యటంచు సతఁ డింతి నురంబునఁ జేర్చెఁ బ్రేముడిన్.

మ॥ సభ కేతెంచె మహావలేపమున రక్షస్స్వామి, తద్దేవియున్
విభునందు బ్రతికూలుఁడాయె విధి నా భీతిల్లె నప్డాతఁడున్
సభఁగూర్చుండి రఘూద్వహుండు కపిఋక్ష స్తోమముంగూడి తా
రభసంబొప్పఁ బయోధి దాఁటె ననువార్తన్ విన్నవాఁడై యనెన్.

క॥ ఉచితమతం బెనో తెలుపుఁడు
సచివవరుల్! మీర లన్న సన్మతులై త
త్సచివు లని యిటు చరాచర
నిచయము న శమను గెలుచు నీ కిది ప్రాఁతే.

చ॥ సచివుఁడు వైద్యుఁడున్ గురుఁడు సాధ్వసవృత్తి ముఖప్రియంబులౌ
వచనము లాడిరేనిఁ జెడుఁ బాడఱి రాజ్యము దేహధర్మముల్
సచివులచే దశాస్యునకు సాయ మదట్టిద కూడె వేవిధుల్
రుచిపడగా నుతించి రసురుల్ జనుదెంచె విభీషణుండు తాన్.

క॥ అటు లదె నెఱిఁగి విభీషణుఁ
డటకుం జనుదెంచి భ్రాతృనంఘ్రులఁ దల మి

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

కృటపుం దమి వంచుచు నె
ప్పటి తనపీఠమున నిలిచి ప్రభువున కనియెన్.

*విభీషణుఁడు రావణునకు హితబోధ మొనర్చి తిరస్కృతుఁడై రామసన్నిధికేగుట:

చ॥ అడిగెదవేని నాదుమది నారసినట్టి విధం బెఱుంగనే
నుడివెద దేవ! నీమది సమానసుఖంబుల భద్రకీర్తులం
బడయఁ దలంతువేని కులభద్రము నిచ్చలుఁ గోరుదేనెద
న్విడువు చతుర్థిచంద్రుసరణిం బరభామిని మోముఁ జూడగన్ 184

క॥ పదునాల్గు భువనముల నెవఁ
డెదురని యేకైకవిభుఁడయేనియు లోకా
పదఁ గావించి నిలంబడఁ
డదవదగాకుండ, దానవాధిప! వింటే. 185

క॥ లోకవిభుం డగు నా సు
శ్లోకునితో వైర మద్ది లోకద్రోహం
బేఁద! యెవ్వఁ డలరెడు
నా కారుణికునకు ద్రోహ మటు కావింపన్. 186

క॥ చతురుఁడు గుణనిధి యైనన్
మతి నించుక లోభమూన మహిజను లెవరుం
జతురుఁడన రాతనిన్ఁడు
గ్గతికిన్ మార్గములు సూవె కామాదికముల్. 187

క॥ కామము క్రోధము లోభము
నా మదమును నరకగతు ల వన్నిటి విడి యా
రామపదంబులఁ గొలువుమని
వేమఱు ఘోషించుచుండు వేదాదికముల్. 188

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

సీ॥ అన్న! రాఘవుఁడన్న నన్యుఁడా నరపతి
గాఁడయ్య! భువనైక కాంతుఁ డతఁడు
అజుఁడు ననామయుఁ డజితుఁ డనంతుఁడుఁ
గాలకాలుఁడు ఖలఖండనుండు
వ్యాపకబ్రహ్మ స్వరూపుఁడు కరుణాబ్ధి
గోదేవ భూదేవకోటి హితుఁడు
శ్రితజన సుఖదాత శ్రుతిధర్మ సంత్రాత
మానుషతనుధారి దానవారి

ఆ॥ ప్రణతుఁడగు మతనికిఁ బ్రణతార్తి భంజనుఁ
డతనితోడి వైర మయ్యె దుడిగి
నెలఁత నొప్పగించి నిర్హేతుకకృపాళు
నతని రామదేవు నాశ్రయింపు.

క॥ శరణన్నవారి విడఁడా
దారి విశ్వద్రోహినైన దారకొని కాచున్,
అరయుము తాపత్రయహర
పరిపూతాఖ్యాతుఁడాచుఁ బ్రబలిన వారిగన్. 190

క॥ పలుమఱు వేఁడుదుఁ జరణం
బులఁబడి దశశీర్ష! నాదు బోధము వినుమా!
తొలఁగి మదమాన మోహం
బులఁ గొలుమా! కోసలేశుఁ బూర్ణకృపాబ్ధిన్. 191

తే॥ మును బులస్త్యుఁడి దాత్మశిష్యునకుఁ జెప్పె
యనుప నీ వార్త యియ్యది యదనెఱింగి
నీకుఁ జెప్పితిఁజుమ్మన్న! నిశిచరేశ!
యనఁగ మాల్యవంతుఁ డనెడు నసురమంత్రి. 192

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ఆ॥ అతని పల్కులకును హర్షించియనె నీ వి
భీషణుండు, నయవిభూషణుండు
ఇతని పలుకు హితము లెల్లను జేఁజేర్చి
విను దశాస్య! యనఁగఁ గనలు చతఁడు. 193

ఉ॥ బంటుతనంబుఁ బోవిడిచి వైరిమగంటిమి మేటిఁజేసి మేల్
దంటగ వాని మెచ్చెదరు తాళఁగవచ్చునె! బంటు లేరిరా!
గెంటుఁడి యాచెనంట్ల నని గెంటసమాడిన సాల్యవంతుఁడా
వెంటనె యింటికేగెనఁ విభీషణుఁడున్ గయిమోడ్చి యిట్లనెన్.

చ॥ శ్రుతులు పురాణముల్ పలుకుచొప్పిదిఁ సర్వహృదంతరంబులన్
మతి సదసద్గతిం బరఁగుఁ మానితసంపద కెల్ల తావు స
న్మతియ విపన్నిదానమగు సమ్మమము దుర్మతి, యెంతు వీవు దు
ర్మతి యెద నుంటఁజేసి హితు పార్తుగ, మార్తు హితైషినట్టులే.

తే॥ రాత్రిచర కాళరాత్రి యి ద్ధాత్రిపుత్రి
సీతఁ గోరుదు నీ విపరీతబుద్ధి
నే మనెడువాఁడఁ నంఘ్రుల కెరఁగువాఁడఁ
గొమ్మ రామునకిమ్మ! కైకొమ్ము శుభము.

చ॥ పదముల బట్టి వేఁడెదను బల్మఱు నానుడిఁ దక్కఁజేయు మీ
ముదితను రామదేవునకు మోదముతోడుత నొప్పగించి స
మ్మదమును గాంచు మంచు శ్రుతిమాన్యగతిం బలుకన్ విభీషణుం
డదయత రావణుండనె దురాత్ముఁడ! కాలము డాయవచ్చెనే! 197

తే॥ ఏను మనిచిన మన్న నీ కింతలోన,
వైరిపక్షము తీఁపయ్యెనోర! చెనఁటి!
బాహుబలమున నాకు గెల్వంగరాని
పోటుబం టెవ్వఁడుండెరా? భువనములను. 198

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ఉ॥ నా పురమందుఁ గాపుర మొనర్చుచు లోఁ బరపక్షమూని యా
తాపసుఁ బ్రీతిఁ జేసెదవు త చ్ఛరణంబు నెపొచ్చి వానికే
యీ పరమార్థ మిద్ది వచియింపు మటం చొకతాపుఁ దాఁచగా
నా పినతమ్ముఁడుం బదములంటి పదంపడి వేఁడెఁ బల్మఱున్. 199

చ॥ నగసుత! సాధుపూరుషుల సైజముఁ గంటివె? మేలొనర్త్రు వా
రగడొనరించిరేనిఁ బరు, లంత విభీషణుఁ డాడె నన్న! నేఁ
బొగుల నొకింత నీపనికిఁ బూజ్యుఁడవుం బితృతుల్యుఁ డీవు తాఁ
చఁగనుఁ భవద్ధితంబు రఘుచంద్రుని సేవనమం దెయుండెఁజూ. 200

మ॥ అనుచున్ మంత్రిసమేతుఁడై చనుచు నట్లాకాశమార్గంబునం
దనె నీ యీ సభయిద్ది కాలవశమా నా సత్యసంకల్పు రా
మనరేంద్రున్ శరణంబుఁజొత్తు నిదె నన్ మాటాడఁబోకుం డటం
చని యాతం డరుగన్ సురారు లట క్షీణాయుష్కులై రందఱున్.

క॥ పోనాడె విభీషణుఁ దా
నేనాఁ డనాఁడె పోయె నిద్రారిసిరుల్;
వేనికి సాధుతిరస్కృతి
పూనికిఁ గల్యాణహానిఁ బొనరుపకుండున్!

ఉ॥ అంత విభీషణుండరిగె నబ్జహితాన్వయపాలి కాశ్రితా
త్యంత ముదావహంబులును దాపసయోషి దఘాపహంబు లా
కంతువిపక్ష హృత్సరసికంజము లారఘురామ పాదముల్
గాంతు నటంచు నుత్కలిక గార్కొనఁ గోర్కులు నెమ్మనమ్మునన్

ఉ॥ ఏ పదముల్ స్పృశించి తరియించెనొ గౌతమునాతి, సీత లో
నే పదముల్ మదిన్ నిలుపు నెప్డుఁ గురంగము వెంబడించి యెం
దే పదముల్ జనెన్, భరతుఁ డే పదపాదుక లాత్మఁజొన్ప నే
నా పదముల్ గనుంగొనుదు నక్షిఫలం బొడగూడఁగా నెదన్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ ఈవిధి భావించుచు ర
క్షోవిభు సోదరుఁడు సింధు కూలంబునకున్
రా వినువీథిని గప్పు లట
భావించిరి వైరిదూత వచ్చెడు నంచున్. 205

ఆ॥ వైరిదూత యెవఁడొ వచ్చె నటంచును
వాని నంద యడ్డి వానరపతి
కెఱుఁగఁ జెప్ప నతఁడు వినకులుఁ దిలకించి,
యరుగుదెంచె రావణానుజుఁ డనె. 206

ఉ॥ అంత రఘూద్వహుండు ప్లవగాధిప! నీమత మేమనన్ వివ
స్వంతుసుతుం డనెం బ్రభు! నిశాచరమాయ యెఱుఁగఁబోల దొ
క్కింతయుఁ గామరూపధరు లెందుల కిందున వచ్చినారొ! వృ
త్తాంత మిదంత యిందుఁ దెలియం జను దెంచెడు నంచుఁ దోఁచెడిన్

చ॥ అనుడు రఘుప్రభుం డనె నయంబనయంబు దలంచి తైన నో
యనఘుఁడ! నా ప్రతిజ్ఞ శరణార్థి జనావన మాట, వింటివే!
యనుడు మరుత్సుతుండు శరణాగతవత్సలుఁ డీ రఘూద్వహుం
డని ముద మొందె నాత్మ శరణార్థి నిజాహితచింత వీడినన్.

క॥ ఆ పాపమయునిఁ జూచిన
చూపులకుం బాపమంటు సుకృత మడంగున్
బాపల వేవురఁ జంపిన
పాపియు శరణార్థియైనఁ బాయను వానిన్.

ఉ॥ నా కెదురైనఁ గోటిజననంబుల పాపము వాయు జీవికిన్;
నా కొలువన్నఁ బాపులకు నైజముగా మది నొప్పకుండుఁ దా
నాకడ కేగుదెంచు నెటు నన్ మది రోసెడు పాపియైన? నన్
జేకొను నిర్మలుండె; ఖలచిత్తులు నగ్గనఁజాల రెమ్మెయిన్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ మనమర్మ మెఱుఁగఁగోరియె
యనిచెను బో రావణుం; డైనఁ గలంగన్
దనుజుల నెల్లరఁ గూల్ప మ
దనుజుఁడు లక్ష్మణుఁడె చాలు నగచరముఖ్యా!

క॥ భీతుఁడయి శరణుఁజొచ్చిన
యాతనిఁ బ్రాణంబులట్టు లారసి ప్రోతున్;
వేతోతె మ్మెటులే నన
నాతఁడె జయవెట్టి రెల్ల రాతరుచారుల్.

తే॥ ఆదరంబున ముందిడి యంగదాది
కీశవరు లందుఁ దేర లంకేశునను జు,
నాతఁ డంతట దూరమునంద కాంచె
భ్రాతలన్ లోచనానంద దాతల నట. 213

తే॥ ఆమెయిన్ రాము ఛవిధాము మోముఁగాంచి
యనిమిషాలోకుఁడై నిల్చి యనిమిషారి
యంబుజారుణనేత్రుఁ బ్రలంబబాహు
ఛవిజితానంగు స్నిగ్ధసుశ్యామలాంగు. 214

తే॥ స్కంధవిజితహర్యక్షు విశాలవక్షుఁ
బ్రణతభయహారి సాధుహృద్వనవిహారిఁ
గాంచి కన్నీరు లుబుక రోమాంచ ములరఁ
గడకు మది దిట్టమొనరించి నుడివె నిటులు. 215

—: విభీషణు శరణాగతి :—

ఉ॥ పుట్టినవాఁడఁ బుణ్యజన పుణ్యకులంబున నద్దశాస్యుతోఁ
బుట్టినవాఁడ నోయనఘ! పుణ్యజనావన! మాకుఁ బుట్టుతోఁ

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

బుట్టిన నైజమా దురితముల్ ప్రియమాట దివాంధజాతి యే
తట్టు తమః ప్రియంబగు విధంబునఁ దామసి పాపకాంక్షియా.

క॥ వీనులవిని వచ్చితి భగ
వానుఁడ వీ వఖిలదుఃఖ భయహారి వటం
చే నిను శరణము వేఁడఁగ
దీనావన కావుమయ్య! దీనానను నన్.

మ॥ అనుచున్ దండమొనర్చు చోఁ గని మహాహర్షంబునన్ లేచి యా
తని దీనోక్తి లెడందరుం దగుల నత్యంతప్రియంబారఁ జే
కొని యాజానుభుజంబులన్ విభుఁడు రక్షోనాథునిన్ జూచి యి
ట్లని సౌమిత్రిసమేతుఁడై యతనిఁ బీఠాసీనుఁ గావించుచున్.

క॥ కట్టిడి కుదేశవాసం
బెట్లోనరించెదవు, నిర్వహించెదు ధర్మం
బెట్టు, ఖలమండలిన్ మను
దెట్టులు రేవగలు, సేమమేకద! నీకున్.

క॥ నీరీతినెల్ల నెఱుఁగుదు
నేరీతి ననీతి నొల్ల వీ వెయ్యెడలన్
ఆరయ నరకనివాసమె
పౌరగు, దుర్జనులతోడి సంగతికంటెన్

చ॥ అనుఁడు విభీషణుండనెఁ ద్వదంఘ్రి విలోకనభాగ్య మబ్బఁగా,
నను నిజదాసుగాఁ గృపఁ గనంగను నీవు, శుభంబు లందితిన్
ఘనతర శోకధామమగు కామముఁ బాసి, రఘూత్తమున్ భజిం
పనిదనుజన్ సుఖంబనెడు పల్కులు స్వప్నమునందె జీవికిన్. 221

మ॥ శరచాపంబులఁ దాల్చి తూణముఁ గటిన్ సంధించి రామప్రభుం
డురమం దొలకు నిల్వఁ డంతవరకే యుండున్ మదామర్ష మ

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

త్సర మోహాదులు నెమ్మదిన్ భ్రమమహాధామార్కుఁ డాసన్నుఁడౌ
వఱకే రాగదివాంధ సాఖ్యమమతాధ్వాంతమ్ము లోఁగార్కొనున్

ఉ॥ కంటి భవత్పదాబ్జములఁ గంటి మహాకుశలంబు దుఃఖముల్
గెంటితి నో కృపాజలధి! క్లేశము లీ వనుకంపఁ జూచుచో
నంటవు దైత్యజాతి నధమాచరణుండ ఖలప్రవృత్తి న
కంటఁగఁ గూర్తు మానిహృదయుంబుల కందనివాఁడ వయ్యు నన్

క॥ కంజజశివసేవ్యము లఘు
భంజనములు భూరిదివ్య భవ్యసుఖ కృపా
పుంజంబులు నగు నీ పద
కంజంబులఁ గంటి భాగ్యగతి నా కొదవెన్. 224

క॥ అనుడు సఖ! మత్స్వభావము
గనుఁగొందు రుమామహేశ కాకభుశుండ.ల్
నను శరణము వేఁడిన ర
మ్మనుచుఁ జరాచరవిరోధి నైనను గాతున్.

సీ॥ విను చరాచర భూతవిద్రోహి యయ్యును
శరణార్థియై మదాశ్రయముఁ జేరఁ
దత్కాలమున వాని దంభమోహ మదాది
కములనుండి విముక్తుగా నొనర్చి
పితృమాతృ సుతసతీ బంధు తనుధన
ధామాది మమకార తంతువులను
బ్రోవిడి పెనవెట్టి పురివడ్డ యా త్రాటఁ
దనమనమ్మును మత్పదములఁ గట్టి

తే॥ సాధు సమదర్శి నిష్కామి సర్వసముని
జేతు నట్టిడు నాలో వసించు నెపుడు

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

లోభిచిత్తమునన్ విత్తలోభమటులు
పృథివి నినుఁబోలు సాధులె పియులు నాకు.

తే॥ వారికయి మేనుదాల్చితిఁ బరులవేఁడి
కొలువం గాదు నయవిధి పాలకులయి
నీతినిర్మల ద్విజపద స్నేహ మూను
సగుణసముపాసకులె ప్రాణసములు నాకు.

క॥ సుగుణవిలసితుఁడ వగుటను
మిగులఁ బ్రియుఁడ వైతి వీవు మిత్రమ! నాకీ
వగ ననఁగఁ బ్లవగులందఱు
మొగి జయవెట్టిరి కృపాసముద్ర! యటంచున్ 228

క॥ వీనులవిందుగ నా భగ
వానుండు సుధామయోక్తి పలుక విని దశా
స్యానుజుఁడు దనివిగ నని
మానసమున నడుగులంటె వాటికి విభునిన్. 229

ఉ॥ ప్రేమ మపారమై హృదయవీధిని బర్వ ననేం జరాచర
స్వామిని గాంచి యో ప్రణతపాలన! యోసకలాంతరాత్మ మున్
గామమొకం డ దుండెడిది గాని య దిప్డు భవ త్పదాంబుజ
ప్రేమ తరంగిణిం బడి తరించె భవత్పదభక్తి నిమ్మికన్. 230

చ॥ కరుణను శంభు హృద్వనవికాసి భవత్పదభక్తి నిమ్ము నా
నరుణకులావతంసుఁడు తథాస్తనుచున్ జలరాశి తోయ మా
దరమునఁ దేరఁబంచి. యొడఁదం దలఁ పొండొనరింపకుండె నే
నురవడి నా కృపాఫలము నొందుము పట్టముఁగట్టుకొ మ్మికన్

క॥ అని లంకారాజ్యము నా
యనఘునకును ధారవోసె నమరులు వినువీ

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ధిని విరులవానఁ గురియఁగ
ఘనదుందుభి నిస్వనములు ఘనగతి మొరయన్.

క॥ తనయూర్పు గాడ్పు దోడ్పడ
దనుజేశ క్రోధవహ్ని దరికొనెడు దశా:
ననసహజు రామచంద్రుఁడు
ఘనలంకారాజ్య మొసఁగి కరుణను బ్రోచెన్.

క॥ బెడిదపు టడిదమునఁ దలల్
పుడమిఁ బడన్ నఱకి శంభుఁ బూజింప నతం
డిడె నే సిరుల దశాస్యున
కిడె నా సిరులెల్ల రాముఁ డితని కలయకే.

ఉ॥ ఇట్టి విభున్ భజింప కొరు నెంచినఁ బుచ్ఛవిషాణ హీనుఁడౌ
కట్టిడి వింతగొడ్డుగదె కన్గొన నట్టిడు, నాతఁ డర్మిలిం
బట్టి కవుంగిలించి తనవాఁ డని చేరఁగఁ దీసె వైరి తోఁ
బుట్టును గూర్మి నమ్మెయిఁ గపుల్ వినుతింపఁ బ్రభు స్వభావమున్.

క॥ సర్వవిదుఁడు సర్వేశుఁడు
సర్వాంతర్యామి హేతుజన్ముం డతఁడా
పూర్వసుపర్వ కులాంతకుఁ
దుర్వీజామాత నయపథోక్తి వచించెన్. 236

శా॥ ఓ లంకేశ్వర! కీశభల్ల భటవర్యుల్ పల్కనాలింపుఁడా
భీలవ్యాల ఘులీఝుషాకులము నబ్ధిం బారముంగాంతు మెం
దే లీలం జెపుఁడన్న దైత్యుఁ డనఘా! యింకించుఁ గోట్యంబుధుల్
వాలాయంబుగ నీదు బాణ మయినం బ్రార్థింపు మంభోనిధిన్ 237

క॥ నీ కులగురుఁ డా సాగరుఁ
డే కపిభల్లుక దళంబు లెల్లఁ దరింపన్

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

వాకొనెడి నుపాయం బెదో,
నా కెదలోఁ దోఁచినట్టి నయమార్గ మిదే. 238

ఉ॥ నావుఁడు రాఘవుండు నయనైపుణి మీఱఁగఁ దెల్పె తో సఖా !
యీవిధి మేలి సూటి మన కిందున దైవసహాయ మున్ననే
లావునఁ జేయువార మన లక్ష్మణుఁ డీ నుడికొప్పు కాత్మ వా
పోవుచు నన్నమాటకుఁ బ్రభూ! యిటు దైవబలంబె యెంతువే.

క॥ భావరుషావేశంబున
నావారిధి నింకఁ జేయ కలసులబలెనే
దైవము దైవం బనెదే
దైవ మధీరులకె కాదె తావల మన్నా.

ఉ॥ నావుడుఁ దోడఁబుట్టు వచనంబుల లేనగవొప్ప మోమునం
దీ విధిఁ బల్కె రాముఁ డటులే యొనరింతము కాల నెమ్మదిం
జేవఁ దొరంగ కన్న! యని సింధుతటంబును జేరి యా విభుం
డా వరుణాలయంబునకు నంజలి నొగ్గి కుశాసనస్థుఁడై.

—:రావణుఁడు కపిసైన్యములోనికి గూఢచారులనంపుట:—

మ॥ అరుదేరంగ విభీషణుం డతనితో నంపించె వెన్వెంటఁ వా
నరసైన్యంబులలో మఱుంగు లెఱుఁగన్ నాడే దశాస్యుండు వే
గరులన్ వారును గృత్రిమాకృతి వనౌకశ్రేణినిం జేరి యా
శరణార్థిప్రతిపాలు రాఘవుని నైజం బెంచి రత్యంతమున్. 242

మ॥ సకలంబుం గనుగొంచు స్వామిగుణముల్ సంప్రీతిఁ శ్లాఘించుచుం
బ్రకటంబొప్పఁగ దంభమున్ మఱచినన్ వారిం బ్లవంగేశు ప్రో
లకుఁ గొంపోయిరి దైత్యదూతలని వాలాయమ్ము గుర్తించి భ
ల్లుక కీశాగ్రణు లంగభంగమును సల్పుండం చనెన్ రాయఁడున్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ ఆ కీశాగ్రణి యానతిఁ
గ్రైకొని రాకాసిబంట్లఁ గట్టి ప్లవగు లా
మూఁకకు ముమ్మఱముఁ ద్రిప్పుచుఁ
జీకాకువడంగ మోఁదఁ జింతిలి వారల్. 244

క॥ మా ముకుసెవులం దఱిగిన
రామవిభుసి యాన యన్న రక్షోభటులన్
సౌమిత్రి జాలిఁ గనుఁగొని
ప్రేముడి విడిపింపఁ జేసె చేవే యపుడే. 245

చ॥ అటు విడిపించి వేగరుల కందొకపత్ర మొసంగి పల్కె నో
భటులిదె మీ దశాస్యునకుఁ బత్ర మి దిచ్చి మదుక్తిగా ననుం
డిటు కులపాంసనుండ! గణియింపుము లక్ష్మణుబోధ రాముని
క్కటికకు భాజనంబ వయి కాంత నొసంగుము చావు దప్పెడున్.

క॥ అనవిని చరణానతులై
దనుజభటుల్ వీడుకొనుచుఁ దత్సౌమిత్రిన్
గొనియాడుచుఁ బ్రభుగుణగా
థను లంకాపురికి నేగి దనుజేశాంఘ్రుల్

—:గూఢచారులు రావణునకు రామప్రభావముదెల్పుట :—

క॥ తమతమ యాదల లంటఁగఁ
దమకమ్మున వ్రాలి మ్రొక్కి దనుజభటుల నా
యమరాహిత కులపతి సే
మము నడిగెన్ సాభిమాన మానసుఁ డగుచున్.

తే॥ మిత్తి దలద్రొక్కి రాఁగ నమిత్రుఁ గలసె
పోయి లంకాధికారము సేయుటుడిగి

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

కటకటా! విభీషణుఁడు మర్కటకటకముఁ
గూడి నురుముగావలసె నీనాఁడు చూడ.

క॥ కాలప్రేరితమై యా
భాలూకప్లవగదళము పఱతెంచెఁ గదా
యేలీల నుండెఁ దత్స్థితి
తాళి జలధి యుండిపోయెఁ దద్రక్షకమై. 250

ఉ॥ లోపల నా భయం బడర లోఁగిన తాపసబాలు రాజి నె
ట్లోపఁగలారు వారు సెపుఁడోయి, సమాగమ మయ్యెనయ్య! యా
తాపసుతోడ మీకు, మ దుదారయశం బది విన్నయంత వెన్
జూపి తొలంగిరో నెఱచి, సూడులపోఁడిమిఁ దెల్పుడీ! భటుల్. 251

చ॥ తెలుప రిదేమి వైరిబలతేజము లిమ్మెయి నాకులాత్ములై
కలవల మందనేల పలుకంగద రన్న! యనన్ శుకుండ నెం
బలభుగీశ! యెవ్విధిఁ గృపామతి నడ్గితి వట్టె కిన్కలోఁ
దలఁపవయేని, దెల్పెదము తద్విధమెల్ల నటంచు నిట్లనెన్. 252

క॥ చని కలసినపుడె నీ యను
జనకుం బట్టంబుఁ గట్టె క్షోణీశుఁడు చ
య్యన లంకారాజ్యమునకు,
విను మింక మము మాదు కపటవేషవిధంబున్.

క॥ ఆరసి రావణదూతలు
వీరని మముఁ గట్టి కొట్టి వృషోటభటుల్
గాసింపఁ దఱిగి మునుసెవు
లారాముని యాన వలుక ననిచిరి సెటులో.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

సీ॥ అగచరానీకంబు నడిగితి తత్సంఖ్య
శతకోటిముఖములఁ జనదు పొగడ
భూరిభయంక రాకారులు వికటాస్యు
లమితశౌర్యులు భల్లుకాగచరులు
నానాభిధులు యోద్ధ లానాగబలయుతు
లతులతేజస్కులు రంద అందు
నీ పుత్రుఁగూలిచి నీ పురిఁగాల్చిన
వాఁడె సామాన్యుఁ డవ్వారిలోన

తే॥ ద్వివిద నలనీల జాంబవద్గవయ మైంద
దధిముఖాంగద కేసరి ప్రథితు లతుల
బలయుతులు వారు సుగ్రీవుపాటివారు
వేనవే లుండి రెన్న నెవ్వారితరము.

ఉ॥ రామకృపం గపుల్ పటుపరాక్రమలీలఁ దృణంబటుల్ గణిం
త్రేమొయి ముజ్జగమ్ము బదునెన్మిది పద్మములంచు వీటి మా
భూమిరుహాటసంఖ్య. దశమూర్ధ! నినుం గెలువంగ లేనివాఁ
డా మొగి లేఁడొకండుఁ బ్రభు వానతి నియ్యమి నిల్చి రింతకున్. 265

ఉ॥ జం కొకయింత లేక కపిసైన్యము గ్రుక్కఁగొనం దలంచెనో
లంక ననంగ గర్జనములం బొనరింతు భయంకరంబుగన్
జంకక యుప్పయోధి జలజంతు సమేతము నింకఁజేతు మ
ట్లింకదొ బూడ్చివైతుము మహీధ్రములం బడఁగూల్చి యంచనున్.

క॥ మోఁది మనుఁగలుపువారల
మా దనుజుల నంచు రా సహజశూరులు వా

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

కాదల రాముఁడు తోడ్పడ
సాదుగ తత్కాలకోటినైన జయింపన్. 253

సీ॥ వేనోళ్ల పాములు వేమార్ల కేన్ రామ
బలబుద్ధి తేజముల్ పలుకఁదరమె?
శతయోజనాయత శతసరిత్పతులనే
నంప నొక్కటన యింకింపఁజాలు
నట్టిఁడయ్యు విభీషణానుమతంబున
నుదధిఁ బథము వేఁడె నుచితమెఱిగి
యనవుడు, దనుజేంద్రుఁ డనె నట్టి డౌటనె
చెట్టు దివ్మారిమూఁకఁ జెట్టవట్టె

తే॥ సహజభీరు విభీషణు సచివుఁ జేసి
విని తదుక్తివి సంద్రమ్ము వేఁడఁబూను
వెడఁగు బీరపు లగ్గింత్రె వీరుఁ డనుచు
వానిబింకము నా కిందె గానవచ్చె.

ఉ॥ భీరువిభీషణుండు తగుప్రెగ్గడయౌటనె కానవచ్చెడి
స్వారి జయం బదెట్టిదో యనన్ బరుషోక్తుల వాలకించి యిం
ద్రారికి నీయఁగా రఘువరానుజుఁడుం దమ చేతసంపు చీ
టీ రహిఁ జేతికిచ్చిరి పఠింపుఁ డటంచును జారు లయ్యెడన్.

క॥ లేనగ వీను మొగంబున
దానవపతి లేఖనంది దాపటికేలన్

CC-0, Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

దాని నమాత్యశిఖామణి
చేనిడి పరియింపఁ బంపుసేయఁ బరించెన్.

ఉ॥ మాటలతోన తృప్తిపడి మానసవీథిఁ గులాంతకుండ వా
డేటికి; బ్రహ్మవిష్ణు పరమేశ్వరులున్ మనుపంగనోప ర
ప్పాటను రామవైరిఁ, గులపాంసన! నీ యనుజన్ముఁబోలె నీ
పాటికి రామపాద శతపత్ర మధువ్రత వృత్తిఁ బూనుమా! 262

చ॥ ప్రభు విశిఖాగ్నికీల శలభంబవు గాకు కులంబుతోఁ; ననన్
సభయమనస్కుఁడై వెలికి సస్మితుఁడౌచు సురారి వింటి రొ
క్కొ! భటులు మీర లా తపసికూనలపల్కులు, నేలవ్రాలి చే
నభము స్పృశింపఁజూచెడి ననం గనవచ్చె నుదంత మంతయున్. 263

చ॥ అనవుడు నా శుకుండనె దశానన! నీ నుడులెల్ల నిక్కమే
యను మయినన్ మదప్రకృతి నాత్మఁ దొరంగి యరోషివై యిదే
వినఁగదవన్న! పల్కు, రఘువీరునితో బగఁబాయు, మాతఁడె
న్నను భువనైకనాథుఁ డయినం గడుఁగోమలచిత్తుఁడౌఁజుమీ. 264

క॥ అపరాధ మెదఁదలంపక
కృపఁగను నిన్ గలియుమాత్ర కీశసహాయుం
డుపదేశ మిదియ నాదొన
రుపుమా! జానకిని రఘువరున కిడి మనుమా!

చ॥ అని యిటు సీతనిమ్మని, నయంబుపదేశమొనర్చు నా హితై
షిని నొకతాఁపుఁదాచె దశశీర్షుఁ డమర్షమునన్ శుకుండు నం

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తను మనుజాదు నంఘ్రులకు దండమొనర్చి కృపాబ్ధి రామభ
ద్రుని దరియంగ నేగి ప్రణతుండయి చెప్పె నుదంత మంతయున్.

ఉ॥ ఆది నగస్త్యశాపవశుఁడై మనుజాదకుల ప్రభూతుఁడై
యా దశశీర్షుఁ గొల్చుచు దయామయదృష్టికిఁ బాత్రుఁడై శుకుం
డాది తపోధనాకృతి న టంది నిజాశ్రమభూమిఁ జేరె సీ
తాదయి తాంఘ్రిపద్మములఁ దద్దయు మ్రొక్కుచు న త్తస్వామియున్.

—: సముద్రుఁడు రామప్రభువునకుఁ బ్రత్యక్ష మగుట:—

క॥ మూన్నాళ్లాయెను జడునీ
మున్నీటిని వేడఁబూని పూనఁడు కృప లో
మన్నింపఁడు నా విన్నప
మన్నా! ప్రియమొదవునే భయంబది లేదేన్.

సీ॥ అనుచు నెమ్మది నెంచి యన్న! లక్షణ తెమ్మ!
యంపఁబ నబ్ధి నింకింపఁ జేతుఁ
కృపణవృత్తికి నయం బుపదేశ మిడుటయు
జడునితోడిమనవి చెడుగుచెలిమి
మమతాంతులతోడి మహితసుజ్ఞానోక్తి
యతిలోభికి విరక్తి నంటనిడుట
సంతతక్రోధికి శమదమబోధంబు
చవుట విత్తును విత్తు చందమవు న

తే॥ టంచు విల్లెక్కువెట్టుడు నా రఘుపతి
యనుజు సౌమిత్రి మదికిఁ బ్రహర్ష మెసఁగ

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

వెడలె నాభీలకీలలు గ్రక్కఁ గడలిలోన
రాఘవామోఘతర శరశరలాఘవమున. 269

చ॥ కలవలమందె నందలి సెగన్ జలజంతువులెల్ల దాని న
జ్జలధి యెఱింగి త్రుళ్లుదిగజారిచి బంగరుపళ్లెరంబునం
బలుమణులుంచి తెచ్చె నట బాపనిరూపున నీరువోసినన్
బలుజతనాలఁ గంటిడక పండని యట్టి యరంటివోలికం
బలువలు మర్దనంబునను వంగినయట్టులు వంగ రొండిటన్. 270

ఉ॥ అంతట సాగరుం డినకులాధిపు నంఘ్రుల వ్రాలి మ్రొక్కి లో
నెంతయు భీతిఁ బల్కె సఖలేశ! క్షమింపుము నాదునేరమ
త్యంతజడంబులౌ క్షితిజలానిల వహ్నివియత్ప్రవృత్తు లిం
దింతకు నీదు మాయ సృజియించెను సృష్టికినై త్వదాజ్ఞచేన్. 271

క॥ దేవర! నీయానిచినయటు
జీవుండు చరింప సుగముఁజెందును గడుమేల్
గావించి బుద్ధిఁగఱపితి
వీ వానరించినవెసుమ్మి! యీ నా మేగల్. 272

తే॥ దుష్ట పశు మూఢ ఘోల వధూగణములు
తాడనార్హములౌఁగాదె ధర ని వెల్ల,
దేవు మహిమను నే వట్టిపోవ్రు మీఁద
దండు డిగిచన, నా మేటితన మదేమి? 273

మ॥ శ్రుతి నీయాజ్ఞ యమోఘమంచు వచియించుంగాదె దేవేశ! నీ
మతి నిచ్ఛానుగతిం బొసర్పు మనినన్ మన్నించి మున్నీటి స

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

నున్నతివాక్యంబుల నాకించి కదుఁ జెన్నుంజూపు లేనవ్వుతో
క్షితిజేశుం డనెఁ, బల్కు మూఁక జలరాశిన్ దాఁటు త్రో వెద్దియో.

క॥ నావుడు సాగరుఁ డిట్లనె
దేవా! నలనీలురను క్షితిరుహాటులు బా
ల్యావసరమునఁ గొనిన మ ని
దీవన వారంటుశిలలు తేలును జలధిన్.

క॥ ఆ మున్యాశీఃఫలమును
నీ మహిమను నతిశయింప నీరధిఁ దేలున్
భూమీధ్రంబులె నేనును
స్వామిప్రాభవము నెంచి శక్తికొలందిన్. 276

ఉ॥ సాయము నొసఁగు దేవర! యశం బవి నిండ ధరిలోఁ పూతమై,
యీ యెడ నీటికట్ట రచియింపఁగఁ బంపు, మమోఘమహా శరం
బీయది గాడనేసి హరియింపు మదుత్తర తీరవాస దై
తేయగణంబు నన్ను నుదధిన్ వెతఁదీఱచి తేర్చె రాముఁడున్. 277

క॥ ఆ యబ్ధి దయాబ్ధి బలా
మేయప్రాభవముఁ గని యమితమోద వశుం
డై యఖిలకథల వినుచుచు
నా యనఘపదాన తోత్తమాంగుం డగుచున్. 278

మ॥ సెలవుంగైకొని స్వామి నీశ్వరుని చనెన్ సింధుం డటం చీ కథన్
దులసీదాసు యథామతిం బలికె నిర్ధూతాఖి లాఘంబుగన్
వి స్ర్తామ యశోగుణాళి సుజనుల్ నిష్కాములై నమ్మి మి
క్కిలిఁ గొండాడుదు రాలకింతు రెద సంకీర్తింతు రశ్రాంతమున్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

చ॥ కలికలుషాపహం బురుసుఖప్రద మార్తిహారంబు సర్వమం
గళకరమైన రామగుణగానము నాదర మేదురంబుగాఁ
బలికిన విన్నఁ దత్సుకృతభాగులు తెప్పయుఁ దేడ్డు లేక యే
సులభముగాఁ దరింతు రెద ప్రసుక్కక సోలక యీ భవాంబుధిన్

ఇది శ్రీమద్భారద్వాజ సగోత్రపవిత్ర రామనార్య సుబ్బ
మాంబాతనూభవ, సుజన విధేయ సూర్యనారాయణ
నామధేయ ప్రణీతంబగు, ఆంధ్రతులసీరామా యణ
మను రామచరితమానసాంధ్రీ కరణంబున,
సకల కలికలుషవిధ్వంసనము, విమల
వైరాగ్య సంపాదన
నామకంబు నగు

సుందరకాండము
సమాప్తము
శ్రీ శ్రీ శ్రీ

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

శ్రీమదాంధ్ర
తులసీరామాయణము
లంకాకాండము

మంగళాచరణము

శా॥ కందర్పారినుతున్ భవామయహరుం గాలేభకంఠీరవుం
గందర్పోజ్జ్వలదేహు నిర్గుణు నృపాకారున్ సరోజాక్షు గో
విందున్ యోగిసమాధిగమ్యు నవనీబృందారకైకప్రియున్
వందింతున్ రఘునందనున్ గుణనిధిన్ వందారుమందారమున్. ।

ఉ॥ ప్రబ్బినవేడ్కఁ మ్రొక్కుదును వ్యాలకపాల విభూషణాంచితున్
బెబ్బులితోలుదాల్పుఁ దెలివేల్పు నెలం దలఁగొన్నజోదు నా
గుబ్బలికాఁపు మారు బలిగొన్న వలంతి గొనాలదిట్ట చేల్
గిబ్బపటాణిరౌతుఁ గలికీడు లడంచెడి దుగ్గసామినిన్.

ఉ॥ సంకు శశాంకుఁబోలు మెయిచాయగలాని శశాంకు దేవకూ
లంకషఁ దాల్చువాని నకలంకచరిత్రునిఁ గాశికావిభుం
బంకరుహోదరాప్తు భవు భద్రసురద్రుము భద్రమూర్తిఁ ద
చ్ఛంకరు లోకశంకరు శశాంకరి నెంతు వశంకరుండుగాన్.

తే॥ పరమదుర్లభమైన కైవల్యపదము
సాధుజనులకు, దండ మసాధుజనుల

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

కిడెడు కల్యాణ కల్పమహీరుహంబు
శంకరుం డగు మాకు వశంకరుండు.

తే॥ లవ నిమేషంబులుం బరమాణువులు నేండ్లుం
గల్పయుగము లేని ప్రచండ కాండతతియొ
కాల మెవ్వాని ఘనకార్ముకంబొ యట్టి
రామవిభుం గొల్వరావేల నో మనంబ!

—: సేతుబంధనము, రామలింగేశ్వర ప్రతిష్ఠ :—

ఉ॥ అంత రఘూద్వహుండు వరుణాలయుపల్కులు నాలకించి వే
మంతిరిం బిల్చి యీప్లవగమండలి యవ్వలియొడ్డుం జేరుకో
వం తెనం గట్టం బంపు సచివా! తడయం బనియేమి నావుడున్
సంతసమంది పల్కె రఘుచంద్రునిం గాంచి యెలుంగుత్రేం డిటుల్. 6

తే॥ అనఘ! నీనామసేతువు నాశ్రయించి
భవమహాంభోధిం దరియింప నవని
నీ లఘూదధిం దరియింప నెంతవట్టు
ననుడు హనుమానుం డనియె రామయ్యం గాంచి. 7

చ॥ అనఘ! భవత్ప్రతాప బడబాగ్ని నె తోయధినీర మెల్ల వ
ట్టెను మునుమున్న, నిండినెగడెన్ మగుడన్ భవదీయ శాత్రవాం
గనల దృగశ్రుపూరములం గైకొని, దాననె నీకు క్షారమా
యె ననం దదుక్తికిం విభుండు నెంతయు సంతసిలెన్ స్మితాస్యుండై. 8

ఉ॥ అమ్మెయి జాంబువంతుం డపు డానలనీలురం బిల్వంబంచి చి
త్తమ్మున నా రఘూత్తము ప్రతాపము నెంచి రచించుండయ్య సం
ద్రమ్మున సేతువొండు మహితమ్ముగ నంచు వచించి కీశసై
న్యమ్ములం గాంచి స్వామి మనసారంగం గౌతుక మొందొనర్పుండీ. 9

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ రెండయ్యా! కపివరుల్ గొని
రండయ్యా! తరుల గిరుల రామాంఘ్రియుగం
బొండు మదినిల్పి యన నా
గండులు చెయవెట్టి రాముఁ గదలిరచోటన్. 10

లయగ్రాహి :-

వాళిమెయి రామనరపాల! జయ భూరికరు
ణాళు! యని గర్జిలిడి శైలచరవీరుల్
కేల నవలీల సువిశాల తరుజాలముల
శైలముల నెత్తి నలనీలురకు నీయన్
లీలనవి కందుకము వోలె వల కేలఁ గొని
కేళిమెయి వారధిని లీల రచియింత్రా.
లీలఁగని రామనరపాలుఁ డెలనవ్వలర
శైలచరులం గని కృపాళుఁడయి పల్కెన్.

చ॥ పరమరహస్య మొండు వినఁబల్కెద నో కపివీరులార! యీ
పరమపవిత్ర ధాగుణి యవర్ణ్య మహామహిమ ప్రభావ మిం
దురుతర శంభులింగ మొకఁడుంచి ప్రతిష్ఠయొనర్ప వేడ్కఁ లో
దొరకొనె నన్నుఁ దద్జ్ఞులను దోడ్కొనిరా భటునంపె సౌరియున్.

మ॥ భటు లంతన్ బుధకోటిఁ దెచ్చిరి బహు ప్రాంతంబులందిర్గి వా
రట రామప్రభుచే యథావిధి మహేశార్చా ప్రతిష్ఠాదులం
బటుదీక్షం జరిపింప నాతఁడసౌ దైవం బొండులేఁ డెందు నె
క్కటిచే ల్పా శివుఁబోల్ప నా మదికి నెక్కొండా శివద్రోహియున్.

తే॥ శంకరద్రోహియాచు మతి..ంకరుఁడనఁ
బరగు నతఁ డొప్పఁబోఁడు నా భావమునకు

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

నీశవిద్రోహ మొనరించి మెద మదీయ
భక్తి వాంఛించువాఁడెవో బాలిశుండు. 14

తే॥ ఈశుదాసులు నాతోడవీసడింప
నీసడించిన నాదాసు లీశుతోడఁ
గల్పములునిండ ఘోరదుర్గతులఁ బడుచు
నరకవాసం బొనర్తు రానరులు దారు. 15

శా॥ ఈ రామేశ్వరు నెవ్వ రిందు దరిసిం శ్రీ రామలింగేశు నె
వ్వా రర్చిం త్రభిషేకముల్ సలుపుచున్ భాగీరథీవారితో
వారున్ వారును దేహముల్ విడిచి మద్వాసంబుఁ గైకొంద్రు సం
సారాంభోధిఁ దరించి ముక్తులయి మ త్సాయుజ్యముం గాంతురున్.

క॥ ఈ రామేశ్వరలింగము
కోరికవిడి కొలువ నొసఁగు గురుతరభక్తిన్
వారిధి నా నిర్మించిన
వారధిఁ గని ప్రజ తరించు భవవారినిధిన్. 17

తే॥ అనుడు రామోక్తి కెల్లరి మనసు లలరె
మునిజనంబులు స్వాశ్రమంబులకుఁ జని ర
టనుచు భవుఁడాడె నుమ! కంటె యాశ్రితులను
సంతతప్రీతి సల్పు తత్సహజగుణము!

ఉ॥ నీరధిఁ గట్టఁగట్టి నలనీలురు పేరుప్రతిష్ఠఁ గాంచి రా
భూరికృపాళు నక్కటిక, మున్ని యొకళ్లనుముంచు రాలునున్
వారిధిఁ దేలెఁ దెప్పలటు, వార్ధి ప్రభావ మనంగరా ది దా
భూరుహచారి కౌశలముపొల్ప నరా, దనరాదు రాలనున్.

క॥ వారధి రాలుం దేలెను
భూరికృపానిధి ప్రభావముననే యన నా

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

శ్రీరాము విడి తదనుజ్యలఁ
జేరి కొలుచువాఁడు మూఢచిత్తుఁడు గాఁడే?

—: రాముఁడు ససైన్యుఁడై యబ్ధిఁదాటి సువేలాద్రిని విడియుట :—

మ॥ కడుదిట్టంబగు కట్టకట్టుఁగని యా కాకుత్స్థుఁ డింపొందు న
య్యెడ నవ్వారధిపైఁ జనం దొడఁగె న ప్డింతింతనన్ రాని య
క్కడు లెక్కం బలు కోఁతిబంటులు నెలుంగుంబంట్లు గర్జించుచుం
గడలిం గన్గొన సేతు నెక్కిన విభుం గాంచుంగ మీ ల్వెల్వడెన్.

క॥ మీలు మొసళ్లును వ్యాలము
లోలిం జనుదెంచి యా కృపోదధిని దదే
కాలోకనములఁ గాంచుచుఁ
దూలిచినం దన్మయతను దూలకయుండెన్. 22

క॥ ఒండొండుఁబట్టి మ్రింగఁగ
నుండె ననన్ గండుమీల్ పయోరాశిపయిన్
నిండుకొనె జలము కన్బడ
కుండఁగ వేఱొండు సేతువో యదనంగన్. 23

చ॥ జలచరబృంద సాంద్రమగు సంద్ర మదెల్లను నిర్నిమేషదృ
ష్టుల హారిరూపమట్లు కనుచుం బ్రమదాంబుధి మగ్నమా నెడన్
వెలలిరి ఋక్షవృక్షచరవీరులు లెక్కకుమీఱి పెక్కు ర
క్కొలఁది వచింప నేరకను, గొందఱు వారధి గుంపుగూడియున్.

ఉ॥ ఎం దెడలేక క్రిక్కిరియ నెంతయు వారధి నుప్పరంబునం
గొందఱు మీలపైని మఱిఁగొందఱు గండుమొసళ్లు నెక్కియుం
గొందఱు నేగ, వారి తెఱఁగుం గనినవ్వుచు నా రఘూత్తముల్.
సందడి వారితో మకరసాంద్రము సంద్రము దాఁటె, రవ్వలన్. 25

CC-0 Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ఉ॥ సేనఁగూడి రాఘవుఁడు సింధుతటిన్ డిగి యాజ్ఞ సేసె నీ
కానకు నేగి యిచ్ఛమెయిఁ గందఫలంబుల నారగించిరం
డో నగచారులార! యన నూకొని యప్పలు కంత మూఁక ల
మ్మైనరిగెన్ ఫలించె వని మాని ఋతుక్రమముం దశర్థమై.

తే॥ ఋతువిభేదంబు దక్క యాక్షితిరుహంబు
లన్నియు ఫలించె రామహితార్థ మంతఁ
వనచరాళియు వడిఁజొచ్చి పండ్లుగుడిచి
వృక్షములఁదూల్చి వనిఁగూల్చి వీటవిసరి.

క॥ కట్టిఁడిరక్కసు లెం దే
పట్టునఁ గనుపట్టిరేని పట్టుచు వారిం
జుట్టుంజుట్టుక యాడిం
త్రట్టే ముకుసెవులుఁ గోటికి యనుతురు పురికిన్.

క॥ ఆడించి రామయశమును
బాడించియుఁగాని విడరు వారిని గపు లా
పోఁడిమిని మూఁక విడువడి
పోఁడిమిసెడి వార లధిపుపొంతకుఁ జనుచున్.

చ॥ విదిత మొనర్ప వారు కపివీరు లొనర్చిన భంగపాటు నా
యుదధిని సేతుబంధనము, నూకొని యప్పలు కంత రావణుం
డదవద నొంది వాచఱచె నప్పదిమోముల నొక్కపెట్టునం
బదపడి గట్టిరే వనధి వారధి నీరధిఁ గ ధి నబ్ధి న
య్యుదధిఁ బయోధిఁ దోయధి నయో జలధిన్ సరిదీశు నంచొగిన్.

—: మండోదరి రావణునకు హితోపదేశము నొనర్చుట :—

ఉ॥ ఉమ్మలికమ్ముదోఁప వినియున్ విననట్టు నటించి యాస్యబిం
బమ్మున లేతనవ్వొసగఁ బంక్తిముఖుండు గృహంబుసేరఁగా

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

నమ్మెయి నమ్మయాత్మజ యినాన్వయుఁ డంబుధిఁ గీలఁ గట్టి శ్రీ
రమ్యున కేగుదెంచెఁ గపిరాజి భజింప నలంచు విన్నదై. 31

చ॥ పతికడ కేగుదెంచి తమిఁ బాణితలంబులఁ బట్టి తెచ్చి యే
కతమున నిల్పి కాళ్లఁబడి కమ్రవినమ్ర మృదూక్తియుక్తి నా
సతి ప్రబతిమాలె నంచలముసాచి మనోహర! కిన్కవాసి నా
హితవచనంబులెల్ల వినవే మనవేపగఁ బాసి రాముతోన్. 33

తే॥ బుద్ధిజలముల గెలువంగఁ బోలునట్టి
వానితో వైర మొనరింపరాదు గాని
రామునకు నీకు సామ్య మదేమి చెపుమ!
అరయఁ బ్రద్యోతఖద్యోత నాంతరంబు
గలదు వానికి నీకు లోఁ దలఁచిచూడ.

క॥ మధుకైటభుల నెవం డిల
మథియించె, మథించె దితికుమారుల నెవఁడో,
వధియించె గార్తవీర్యుని,
నధోజగతి కెవఁడు బలిమహాసురు నణఁచెన్.

ఉ॥ ఆ విభుఁడీ యిలాభరము నాఱుపఁ బుట్టెను గాలకర్మ మో
దా విభు చేతనుండు విభుఁ డాతనితోఁ బగ నీకిదేల యా
దేవిని రామదేవునకుఁ దియ్యముమీఱఁగ నొప్పగించి పా
దావనతుండవై కొలువు మవ్విభు, రాజ్య మొసంగి పట్టికిన్.

క॥ శరణనుచు నెదురుపడినను
దరిరా దన వ్యాఘ్రమైనఁ, దత్కరుణాళుం
డగుదె శరణాగతాభయ
వరదుఁ డగుట కెందుఁ బ్రాణవల్లభ వింటే!

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ఉ॥ చేసినవేవొ చేసితి వజేయుల గెల్చితి దేవదైత్యులన్
ఈ సచరాచరాళి జగమెల్ల జయించితి, ప్రోడ్ల కాటవీ
వాసము వేదచోదితమె వార్ధకమందునఁ, గాన నె
వ్వాసిని గొల్వుమా! భువనభర్తను హర్తను విశ్వకర్తనున్. 37

ఉ॥ రాసిరు లెల్లరోత యనిరాగమువాసి విరాగులై నృపుల్
గాసిలుచుం దపోనియతిఁ గానలఁబట్టుదు రేనికై మునుల్
వేసరుచుండ్రు సాధనల వేనికినై, యతఁ డిందువచ్చె నా
కోసలరాజపట్టి దయఁగూడఁగ నిన్, శరణొందు మవ్విభున్. 38

చ॥ ప్రణతజనానురాగి రఘురాముని నిర్మమతానురాగివై
ప్రణుతియొనర్పుమా! భువనపావన సద్యశమంటు నీకు మ
త్ఫణితగతిం బొనర్ప ననిపల్కి కనుంగవ నీరునింపి మేన్
వణఁకఁగ, నాదునైదువతనంబు దిరంపడఁ గొల్వు మవ్విభున్.

మ॥ అనివాపోవుచు నంఘ్రులంబడిన యర్ధాంగిన్ సురారాతి చ
య్యనఁ బైకెత్తి మహాభిమానమునఁ దా నాత్మప్రతాపం బిటుల్
వినిపించెన్, విలపించె దేలనె వృథా భీతిన్ సతీ! పాకశా
సన కాలానల పాశి గంధవహ యక్షాధ్యక్షులన్ గెల్చితిన్. 40

చ॥ సకల సురాసురాళిని వశంబొనరించితి దోర్బలంబునం
దొకఁడు గలండె నన్నెదురుయోధ భయంబది యేటికే సఖీ!
వికలవుగాకు మంచుఁ బలువీఁకల బోధమొనర్ప నన్నెలం
తుక పతి కాలవశ్యుఁడయి దుర్మదుఁడయ్యె నటంచు నెంచె లోన్.

—: రావణుఁడు మంత్రులతోఁగార్యాలోచన మొనరించుట :—

చ॥ కొలువునకేగి రావణుఁడు కూరిమి మంత్రులఁబిల్చి మార్తు నె
క్కొలఁది నెదుర్చువార మనఁ గూటనిశాటులి ట్లాడి, రయ్యా! నీ

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

వలఁతులవోలె మాటికిటు లగ్గదవే లడ లేల? మా కెదం
దెలియ నెలుంగులుం గపులుఁ దిండిగదా పొలదిండి వారికిన్.

తే॥ అనుడుఁ బ్రెగడబాగడ్తల విని ప్రహస్తుఁ
డాడెఁ గేల్దోయి మోడ్చి దైత్యాధిపునకు,
నయవిరోధ మొకింత యోచనర్పకయ్య!
కొంచెపున్ బుద్ధివార లీ కొలువువారు.

చ॥ పలికి ముఖప్రియోక్తుల నృపాలుర కిం పొడఁగూర్తురి మంత్రు ల
ప్పలుకులు నిండ వంతటన, వార్ధిఁ దరించి కపీంద్రుఁ డొండు ము
న్నల మన వీడుఁ గాల్చిచన నాఁ డొనరో మనవారు నాఁడ య
బ్బలియునిఁ బట్టిమ్రింగఁ బురభగ్న మొనర్చెదు వేళ నో విభూ! 44

ఉ॥ వీనుల విందుఁ జేసి వినిపించిరి దుష్ఫలమౌ మతంబు ని
ద్దానిఁ బ్రధానులీ రుదధి దాఁటఁగ వారధి లీలఁ గట్టి యా
వానర సేనతో డిగెనవందు సువేలము నందతం డెటుల్
మానవమాత్రుఁడౌను మనమంత్రులు గ్రుక్కఁ గొనం దలంపిడన్.

గీతమాలిక :—

పెడచెవిం బెట్టఁబోక మానుడువు నుడుపు
లాదరింపుము భీరుగా నరయకు నను
బ్రియములాడను వినఁగను బెక్కు రుందు
రప్రియంబయ్యుఁ బథ్యమై యమరు పలుకుఁ
బలుకువా రెందొయుందురు పలుచపలుచ
తొలుతొలుత దూతనంపి యవ్వాలమహీజ
నర్పణముఁ జేసి విభునితో ననుగు సేఁత
నీతి గావున నటుసేయు తాత! నీవు. 46

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ ఆ నారీమణిఁ గొనియును
భూనాథుఁడు పోరుమాని పోవఁడ యేనిం
బూని బవరంబొనర్చెద
మీ నా మత మిచ్చగింపు మిటునటు యశమా. 47

ఉ॥ నావుడు నా ప్రహస్తువచనంబుల కల్గి దశాననుండు నీ
కీవిధి బుద్ధినింగఱపి రెవ్వరు సెప్పుమురోరి! యిట్టు శం
కావిల మానసుండయితి వద్దె నిజాన్వయ వేణుకుంజమం
దీవిధి వేఱుపుర్వయితివే యన దాని సహింప కాతఁడున్.

శా॥ కాలాసన్నున కౌషధంబుకరణిం గన్పట్టె మద్బోధ మిం
దీ లంకేశున కెంతొ చేఁదగుచు నం చేగెం బ్రహస్తుండు, లో
నాలోచించుచు నాత్మవింశతిభు జాత్యంతప్రతాపంబు న
ష్టాలో నంతిపురాన కేగె నసురాధీశుండు సాయంబునన్.

క॥ లంకాశిఖరంబున నక
లంకద్యుతి మెఱయు నొక విలాసగృహం, బా
వంక వినోదంబులు నే
ణాంకముఖుల గాననర్తనాదులు జరుగున్.

చ॥ అటఁజని కూరుచుండెను దశాననుఁ డయ్యెడ నప్సరోంగనల్
నటన మొనర్పఁ దద్గుణగణంబులఁ గిన్నరు లాడిపాడఁగం
బటు బలవత్తరుండగు విపక్షుఁడు దాఁ దలమీఱి వచ్చినన్
దటవటగా కటుల్ శతశతక్రతు భోగవిలాస యుక్తుఁడై. 51

ఉ॥ ఇందు రఘూద్వహుఁడు కపిబుక్ సమూహముతోఁ దరించి య
బ్ధిం దిగె నా సువేలగిరి, వీరుఁడు లక్ష్మణుఁ డంత నొక్కెడన్
సుందర శైలశృంగమునఁ జూచి సమస్థలమొందు వేడ్క నం
దుం దలిరాకుపా న్పొకఁడు దోరపుఁ జేర్మి రచించి దానిపై. 52

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ సుందర కృష్ణాజిన మొకఁ
డందుపయిం బఱువ రాముఁ డాసీనుం డ
య్యెం దల సుగ్రీవాంకము
నందిడి, విల్లమ్ముపాదుల నటునిటు వెలుఁగన్. 53

మ॥ ఇరుగేలన్ విలు చక్కఁబట్టి యసురాధీశోక్తులన్ వీనులా
గ్గి రహిన్ వించ నిలాత్మజాంగదులు భక్తిం బాదముల్ బట్ట స
ప్ప్రియుఁడన్ లక్ష్మణుఁ డస్త్రశస్త్రధరుఁడై వీరాసనాధ్యాసిగాన్
గరుణాధాముఁడు నిల్చె నందుఁ గపిబృంద వ్రాత మధ్యంబునన్. 5[illegible]

తే॥ అట్టి ప్రభురూప మెదఁ జక్కఁబట్టి యెవరు
చక్కఁగాంతురో హృద్వీథి సంతతమును
ధ్యానరతులౌచు నా కృపాధాము రాము
ధన్యతములన వారెగా! ధరణిలోన.

—: రామవిభుఁడు కపులఁగూడుకొని చంద్రుని వర్ణించుట :—

క॥ ఆ రాముఁ డంతఁ గన్గొని
తూరుపుదెసఁ బొడుచుచున్న తోయజవైరిన్
భూరుహచారుల కిటులనె
మీ కీ మృగరాజు శేవ మీఱు మృగాంకున్.

ఉ॥ కాంచిరె పూర్వదిక్కుధర కందరవాసి విహాయ సాటవీ
సంచరసింహ మంధతమస ద్విపకుంభ విదారి, చంద్రమః
పంచముఖంబు, వెల్వడ కుపావని తాభరణంబు లౌచు మి
న్నుంచెను చుక్కలన్ మెఱుఁగుముత్తియముల్ వెదజల్లినట్టుగన్.

క॥ [illegible] చందమామయందలి
యీచందపుఁ గందుఁ గంటిరే మీ రెవరే

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

నీ చందము నేమందురో
దాఁచక మీమీ తల్లుఁచ్చుతలఁపులఁ జెపుఁడీ.

క॥ నావుడు సుగ్రీవుండు ధ
రావిభు! భూచ్ఛాయ యిట్టు ప్రతిబింబింపన్
జైవాతృక బింబంబున
నీవిధిఁ జెనుమచ్చ తోఁచె నిదే ష్వాత్తు వనెన్. 59

ఉ॥ చందురుఁబట్టి రాహు వడఁచం బల్లుమూఱులు వానిమేన మున్
గందిన కందుసు మ్మి దనఁగా నొకఁ డొండొకఁ డాడె, మున్ రతీ
సుందరి మోము నాకమలసూతి రచించుతఱిన్ గ్రహింప నీ
చందురు సారభాగ మిట సౌరుగ నాయెను రంధ్ర మివ్విధిన్. 60

క॥ ఆ రంధ్రము వెంబడి నీ
తారాపథ నీలిమంబు దా వెలువడి యా
తారాపతిలో మచ్చగ
నారూఢం బయ్యె ననఁగ నా విభుఁ డనియెన్. 61

తే॥ అనుఁగు తోఁబుట్టువౌ హాలహలము నక్కఁ
బట్టి దోషాకరుఁడు విషజ్వాల లెగయ
విరహిలోకంబు నెల్లను వేఁచుచుండె
న కక్కటిక, యక్కటికదక్క యక్కటకట!. 62

క॥ అనవుడు హనుమఁడ నిట్లో
యనఘ! సుధాంశుఁడు భవత్ప్రియానుచరుఁడౌ
గనుకనె నీ శ్యామాకృతి
మనసున వెలుఁగొంది మచ్చమచ్చునఁ దోఁచెన్. 63

తే॥ అనుడు సామీరిచతురోక్తి నాలకించి
యలరి రాఘవుఁ డౌలనగ వంకురింప

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

దక్షిణపు దిక్కుఁ గన్గొని తద్విశేష
మరయఁగోరి విభీషణు దరికిఁ బిలిచి.

—: రాముం డొక్కకోలను రావణు ఛత్రతాటంకములఁ బడఁగూల్చుట :—

చ॥ దనుజకులావతంస! యటు దక్షిణపున్ దెసఁ గాంచినావె! యా
ఘన నినదంబుడంబును బ్రగాఢ తటిద్ద్యుతి మేఘముల్ మృదు
స్వనమున భూరిగర్జనము సల్పు హిమోపలవృష్టి దారుణం
బున నగురీతిగా నన విభుఁగని పల్కె విభీషణుం డిటుల్.

సీ॥ అనఘ! నీవన్నది ఘనమాలయును గాదు
స్తనితముం గాదు నీవినినయద్ది
నీవన్న సౌదామినీకాంతి యదిగాదు
కల తెఱఁ గెఱిఁగింతుఁ గాంచుమయ్య!
లంకాశిఖరిపై విలాసభవనమొండు
గల దందు నర్తనగాన కళలఁ
గేళీవిలాసాలఁ గ్రీడించు నసురారి
తచ్ఛిరంబున జలధర నిభమయి

తే॥ శ్యామలచ్ఛత్ర మొండుండె నయ్యదే ఘన
మాలయటు తోఁచె మందోదరీ లతాంగి
శ్రవణతాటంకములె తటిత్ప్రభగఁ దోచె
నుఱుము లటుతోచె మృదుమృదంగోరురవమె. 66

మ॥ అనుడుం దద్రిపువైభవంబులకు నీర్ష్యాయత్తుఁడై రాముఁడం
తను విల్లెక్కిడి యొక్కకోలఁ దునుమం దచ్ఛత్రతాటంకముల్
దనుజుల్ గన్గొనుచుండ నేలఁబడెఁ దత్కాండంబు నా మర్మ మె
క్కనికిం గన్బడకుండఁ దున్మి చని వేగం దూఱెఁ దూణంబునన్.67

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

శా॥ ఆ కాకుత్స్థశరానఁ ద్రుంగిపడఁగా నా ఛత్రతాటంకముల్
రకాసుల్ మదిఁ గీలకం బదెఱుఁగన్ రాకాత్ర మొప్పం గనన్
రాకుండెం జటులాస్త్రశస్త్రము లెవేన్ బ్రాకంప నాకంపమున్
భూకంపంబునుగాని లే విపు డటి భూపాత మెట్లయ్యెనో. 68

చ॥ అపశకునంబు లిట్లొదవె నయ్యొ! సుగారి కటంచు నెంచ దా
నవపతి సభ్యు లెల్లరిమనమ్ముల భీతులఁ బోవఁ బెట్టెఁ జి
ర్నవు నటియించి మోమున ననారత మిట్టు శిరంబులే తెగన్
శిరములు హెచ్చువాని కొకచీరయె ఛత్రకిరీటముల్ దెగన్.

తే॥ నిలయములకేగి నిదురింపుఁ డలసినార
లంచు వీడ్కొల్పె వారి దశాననుండు
శ్రవణతాటంకముల్ ద్రుంగి యవనిఁబడిన
దాది మందోదరీదేవి యార్త యగుచు.

—: మందోదరి పతికి రాముని విశ్వరూపవిభవంబుఁ దెలుపుట :—

శా॥ కేలుందోయి మొగిడ్చి సాశ్రుముఖి పల్కెన్ నాథ! నా విన్నపం
బాలింపంగదే! రామదేవుని నరుండంచున్ విచారింపకే
యాలోకింపుము విశ్వరూపుగఁ దదీయాంగంబులన్ లోకముల్
వ్రేలున్ వేలను వేదవాక్యము నెదన్ విశ్వాసముం జేయుచున్.

తే॥ మాను మోనాథ! జానకీజానితోడి
మచ్చర మతండు మానవమాత్రుఁ డనెడు
వెడఁగుఁదలఁపుల నుడుగు మా విశ్వరూపు
రూపు కలరూపు వినుతు నెఱుంగ వినుము.

శా॥ పాతాళంబు పదంబు, శీర్ష మరయం బద్మాసనావాసమా
నా తత్కుంగలలోకముల్ వెలయు నంగాంగంబునన్, నేత్రమే

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

యా తేజోమయమూర్తి, కేశములు శ్యామాంభోధరశ్రేణి, భ్రూ
పాతంబెన్న మహోగ్రకాలమగు, స్వర్వైద్యాశ్వు లా ఘ్రాణముల్.

సీ॥ శ్రవణముల్ దశదిశల్, శ్వాసంబు పవనంబు,
పల్కు ప్రాఁబల్కులు, పవలు రేలు
నగణితనిమిషంబు, లధరంబు లోభంబు,
యమరాజు దంతముల్, హాసము మాయ,
బాహువుల్ దిక్పతుల్, వక్త్రంబు వహ్నియు,
జిహ్వ యహంపతి, చేయుచేఁత
సృష్టిస్థితిలయంబు, లష్టాదశవనస్ప
తులు రోమరాజి, యస్థులు శిఖరులు,

తే॥ నుదధి యుదరంబు, నరములు నదులు, నార
కము గుదేంద్రియంబు, దదహంకార మీశుఁ,
డజుఁడు తద్బుద్ధి, యమృతాంశు వతని మనసు,
వాసమెన్నఁ జరాచరవస్తుకోటి. 74

ఆ॥ అట్టిరూపరాశి యాభగవంతుని
తోడిచల మిదేల తొలఁగు నాథ!
నలువుమీఱ మనుము నాదు సౌభాగ్యంబు
చెక్కుచెదరకుండ శ్రీశుఁగొలిచి.

చ॥ అనుడు సురారి దేవిపలు కాదటమై విని సస్మితాస్యుఁడై
మనసున నెంచె, మోహమహిమం బదహో బలవత్తరం బగున్,
అనృతము సాహసంబు భయ మజ్ఞత లోభము మాయ మచ్చరం
బును నశుచిత్వ మన్నగుణముల్ సహజంబవు నాఁడుజాతికిన్.

క॥ అనియెడు నీ కవికీర్తిత
వనితా సహజములు నిక్కవంబు లివెంతేన్

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

వనితామణి! రిపురూపము
వినిపించి య దెల్ల యెంతో వెఱపించితి నన్.

ఆ॥ తెలియఁగంటిఁ గంటుఁదెలిగంటి నీకృప,
సహజవశము నాకు జగ మిదెల్ల
నీమిష వచియించి తీవు నా విభవమున్
గంటి సిదు వచనకౌశలంబు. 78

తే॥ శ్రవణసుఖదంబు భయవిమోచనము నౌను
మర్మగర్భంబు నీపల్కు మాన్యచరిత!
నాఁగ మందోదరి తలంచె నాథుఁ డిట్టు
కాలవశుఁడౌచు మతిచెడి కలఁగె నంచు. 79

క॥ ఈగతి నా రే యెల్లను
వ్రాఁగుచు వేగించుచుండ వాఁ రొకవడికిన్
వేగె, దశగ్రీవుం డపు
డేగె సభాస్థలికిఁ గలఁ కొకింతయు లేకే.

ఆ॥ శరద మమృతవృష్టిఁ గురియించినంగాని
విరులుఁ దలిరు లేని పేముభంగి
మూఢచిత్తవృత్తి మొలవదు జ్ఞానంబు
సరసిజ భవతుల్య గురుశతమున. 81

— :అంగదుని రాయబారము :—

ఉ॥ వేకువ మేలుకాంచి రఘువీరుఁడు మంత్రులఁ జేరఁబిల్చి వీ
ర్వాకొనుఁ డయ్య! నా యొనరుపంగల కార్య మదేమొ! యంచనన్
వాకొను జాంబవంతుఁ డిటు పాదములం దలమోవ మ్రొక్కి యి
ట్లో కరుణాలవాల! విను మో విభు! పల్కెదు నే యథామతిన్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ సకలాంతర్యామి వీయును
సకలజ్ఞుఁడ వీవు బుద్ధిసత్య నిధానుం
డకపటివి ధర్మరాశివి
యిఁక వాలికుమారు నంపుమీ దూతనిగన్.

ఉ॥ నావుడు భల్లుకేశు వచనంబుల వందఱ కాత్మ నొప్పె సీ
తావిభుఁ డం దుదారగుణుఁ దారకొమారుని జేరఁబిల్చి వ
త్సా! వరబుద్ధిశాలివి విశాలబలుండవు ప్రోడ వాడు, పో,
గావలె నన్న! నాదుపనికై యొకమాఱు సురారిపేటికిన్.

క॥ అతిచతుర మతివి నీ కీ
గతిఁ జెప్పెడి దేమి కల దిఁకన్ నెఱపుము త
ద్ధితమును మనకార్యము సఫ
లత గనులాగున నటన్నఁ బ్లవగవరుండున్.

శా॥ రామాజ్ఞం గొనుచుం దదంఘ్రిశతపత్రద్వంద్వముల్ మ్రొక్కి యో
రామా! మీకృపఁ గన్నవాఁడ ఘనపారావారమా ధాత్రిపై
నీ మీకార్య మిదెల్ల చక్కపడఁగా నిమ్మెన్ స్వయంసిద్ధమై
స్వామీ! యాదృతిఁ జూపినా విటులు నాపై నంచు హృష్టాత్ముఁడై.

ఉ॥ వందనమాచరించి విభువైభవమున్ మదినిల్పి యేగి సం
క్రందనపౌత్రుఁ డంగదుఁడు గండుమగండు ప్రభుప్రతాప ని
ష్పందిత తేజుఁడై సహజ శత్రుభయంకరుఁ డాహవోగ్రుఁ డా
చందమునం జొరంబడి యశంకను లంక నెదిర్చె రావణిన్. 87

చ॥ పురిఁ జొరఁబాఱి దైత్యపతిపుత్రుఁ డొకం డట నాడుచుండఁగా
దురుసున వానితోఁ గినిసి తాఁకొని పోరికిఁ గాలుదువ్వ నా
సురరిపు పుత్రుఁడుం బ్లవగశూరుని సూరెలఁబట్టి తన్నఁ ద
చ్చరణముఁబట్టి త్రిప్పుచు రసాస్థలిఁ గూలిచె నాతఁ డాతనిన్. 88

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తే॥ అంతఁ బొలదిండిదండు నత్యంతభీతి
నా మహాయోధు నీక్షించి యా మృతివిని
యందు నొండొరుఁ బిలువ నోరాడకున్న
గుసగుసలుగూడ నాడ రద్దెసఁ దలంచి.

చ॥ అలజడినిండ నెల్లయెడ లప్పురిలో మును వీడుగాల్చి య
జ్జలనిధి దాఁటెచన్న కపిచంద్రుఁడు గ్రమ్మఱ వచ్చెనంచు లోఁ
బలు వగలం గలంగుచును భాగ్య మెటున్నదొ యంచు మార్గముం
దెలుపుదు రడ్గకుండఁగనె దృష్టినిఁబడ్డఁ గృశింత్రు వానికిన్.

ఉ॥ రామపదాంబుజంబు లనురక్తి స్మరించి మృగేంద్రుఠీవి నా
ధీమహితాత్ముఁ డిట్టటులు దృష్టి నిగుడ్చుచు దైత్యరాట్సభా
ధామముఁ జేరఁబోయి యొక దైత్యభటుం దనరాక నద్దశా
స్యామరవైరికిం దెలుప నంపిన వాఁ డెఱిఁగించె తేనికిన్.

మ॥ అపు డా దానవనాథుఁ డేఁడి! కొనిరం డా కోఁతి వాఁ డెందువాఁ
డో పరీక్షింత మటన్న బంట్లు సని తోడ్తోఁ దెచ్చి ర య్యంగదుం
గపియున్ జంగమ కజ్జలాద్రికరణిం గాంచెన్ సురారాతిఁ బా
దపముల్ బాహులు,రోమముల్ లతలు, మూర్థంబుల్ మహాశృంగముల్
విపులాస్య శ్రుతినాసికా బిలము లుర్వీభృద్దరుల్ గా నటన్.

ఉ॥ అంగదుఁ డంత రాఘవు మహామహిమంబుఁ దలంచి మత్తమా
తంగములన్ మృగేంద్ర మటు దర్పితదానవయోధ యూథముం
బొంగుచుఁ జొచ్చినం బలలభుక్కులు లేచి కరంబులొగ్గి రా
భంగి సురారి కెంతొ బలవత్తరకోపముఁ బెంచె నత్తఱిన్. 93

—: రావణాంగద సంవాదము :—

క॥ తారాసుతుఁ డంత సభా
స్తారాసురవరుల కర్థిఁ దలవంచి యటం

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

గూఁకుచునుండిన రావణుఁ
జోకీ! యెవ్వారివాడవో నీ వనియెన్. 94

కం॥ అయ్యసురకు నంగదుఁ డనె
నయ్యెడ రామయ్యదూత నయ్యా! మును మా
యయ్యకు నీకును నెయ్యముఁ
దియ్యముగల దంచు వచ్చితిని హితమాడన్. 95

సీ॥ ఇట్టిట్టి దని వ్రేల నెంచరాని పులస్త్య
నుత్తమాన్వయమందు నుద్భవించి
హరు విరించిగురించి యుగుతపం బొనరించి
వరము లార్జించి దిక్పతుల వంచి
జగము లేకచ్ఛత్రముగ నేలుచసురాభి
మానముననో మోహ మూనుకతనో
జగదేకజనయిత్రి జనకపుత్రిని బల్మి
హరియించి తెచ్చితీ వక్కటకట!

ఆ॥ యిప్పుడైన నాదుహితబోధ మాలించి
శరణు వేఁడఁజనుము సైఁచు విభుఁడు
గడ్డినోటఁగఱచి గొడ్డలి మెడఁబూని
యూఠివారితోడ నుఖదతోడ.

కం॥ జనకజను ముందునిడుకొని
చని ప్రణతావన! కృపాళు! శరణంటి విభూ!
ననుఁగావు చరణ మంటితి
ననుమాఁ కుయ్యాలకించి యతఁడభయ మిడున్.

చ॥ అనుడు దశాస్యుఁడాడుఁ బ్లవగాధమ! నీనుడిఁ గట్టిపెట్టిఁకన్
వినవొననున్ సురారియనఁ బేర్చినవాఁడ, సఖుండ నంటి నీ

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తే॥ అంతఁ బొలదిండిదండు నత్యంతభీతి
నా మహాయోధు నీక్షించి యా మృతివిని
యందు నొండొరుఁ బిలువ నోరాడకున్న
గుసగుసలుగూడ నాడ రద్దెసఁ దలంచి.

చ॥ అలజడినిండె నెల్లయెడ లప్పురిలో మును వీడుగాల్చి య
జ్జలనిధి దాఁటిచన్న కపిచంద్రుఁడు గ్రమ్మఱ వచ్చెనంచు లోఁ
బలు వగలం గలంగుచును భాగ్య మెటున్ననొ యంచు మార్గముం
దెలుపుదు రడ్డగుండఁగనె దృష్టినిఁబడ్డఁ గృశింత్రు వానికిన్.

ఉ॥ రామపదాంబుజంబు లనురక్తి స్మరించి మృగేంద్రుఁడీవి నా
ధీమహితాత్ముఁ డిట్టటులు దృష్టి నిగుడ్చుచు దైత్యరాట్సభా
ధామముఁ జేరఁబోయి యొక దైత్యభటుం దనరాక నద్దశా
స్యామరవైరికిం దెలుప నంపిన వాఁ డెఱిఁగించె తేనికిన్.

మ॥ అపు డా దానవనాథుఁ డేఁడి! కొనిరం డా కోఁతి వాఁ డెందువాఁ
డో పరీక్షింత మటన్న బంట్లు సని తోడ్తోఁ దెచ్చి రయ్యంగదుం
గపియున్ జంగమ కజ్జలాద్రికరణిం గాంచెన్ సురారాతిఁ బా
దపముల్ బాహులు,రోమముల్ లతలు, మూర్ధంబుల్ మహాశృంగముల్
విపులాస్య శ్రుతినాసికా బిలము లుర్వీభృద్దరుల్ గా నటన్.

ఉ॥ అంగదుఁ డంత రాఘవు మహామహిమంబుఁ దలంచి మత్తమా
తంగములన్ మృగేంద్ర మటు దర్పితదానవయోధ యూథముం
బొంగుచుఁ జొచ్చినం బలభుక్కులు లేచి కరంబులొగ్గి రా
భంగి సురారి కెంతొ బలవత్తరకోపముఁ బెంచె నత్తఱిన్. 93

—: రావణాంగద సంవాదము :—

క॥ తారాసుతుఁ డంత సభా
స్తా రాసురవరుల కర్థిఁ దలవంచి యటం

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

గూఁకుచునుండిన రావణుఁ
జోరీ! యెవ్వారివాడవో నీ వనియెన్. 94

క॥ అయ్యసురకు నంగదుఁ డనె
నయ్యెడ రామయ్యదూత నయ్యా! మును మా
యయ్యకు నీకును నెయ్యముఁ
దియ్యముగల దంచు వచ్చితిని హితమాడన్. 95

సీ॥ ఇట్టిట్టి దని ప్రేల నెంచరాని పులస్త్య
నుత్తమాన్వయమందు నుద్భవించి
హారు విరించిగురించి యుగుతపం బొనరించి
వరము లార్జించి దిక్పతుల వంచి
జగము లేకచ్ఛత్రముగ నేలుచసురాభి
మానమునవో మోహ మూనుకతనో
జగదేకజననయిత్రి జనకపుత్రిని బల్మి
హరియించి తెచ్చి తీ వక్కటకట!
ఆ॥ యిప్పుడైన నాదుహితబోధ మాలించి
శరణు వేఁడఁజనుము సైఁచు విభుఁడు
గడ్డిపోటఁగఱచి గొడ్డలి మెడఁబూని
యూరివారితోడ నువిదతోడ.

క॥ జనకజను ముందునిడుకొని
చని ప్రణతావన! కృపాళు! శరణంటి విభూ!
ననుఁగావు చరణ మంటితి
ననుమాఁ కుయ్యాలకించి యతఁడభయ మిడున్.

చ॥ అనుడు దశాస్యుఁడాడుఁ బ్లవగాధమ! నీనుడిఁ గట్టిపెట్టిఁకన్
వినవొనునున్ సురారియనఁ బేర్చినవాఁడ, సఖుండ నంటి నీ

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

జనకున కే నదె ట్లతనిజాడ వచింపు మదేదొ యన్న ని
ట్లనెఁ బురుహూతసూతికొడు కంగదనాముఁడ వాలిపుత్త్రుఁడన్.

శా॥ ఆ వాలిం గనినాఁడవయ్యెఁ యెపుడే నంచన్న శంకన్ దశ
గ్రీవుం డిట్లనె వాలినాఁగలఁడు మున్ గీశేశుఁడొక్కం డహో
యీ వా వాలిసుతుండవే? చెఱపి తెంతే వంశమూలంబునన్
దావాగ్నింబలెఁ బుట్టి వంశముఁ బ్రసూ తారుణ్య విచ్ఛేదివై. 99

ఉ॥ తాపసదూత నంచు బిరుదంబులు వల్కిన నిన్నుఁగన్నవాఁ
డాపువుబోఁడిచూ లవిసి యారకపోయెనొ యేలపుట్టి తీ
వీ పుడమిన్ వృథా, పలుకుమీ కుశలంబాకొ! వాలి కన్న నీ
వే పదినాళ్లలోఁ జని రహింగుశలంబు నెఱుంగు దాపయిన్. 100

ఉ॥ ఆ పురుహూతసూతి నిను నక్కునఁబట్టి కవుంగిలించి సీ
తాపతివైరి చేకొనెదు తత్సుఖ మెట్టిదొ తెల్పువాఁడు లం
కాపతి! నీకు, నేనిమదిఁ గన్పడుచుందునొ భేదవృత్తి వాఁ
డా పరమాత్మ రామునకు నర్హుఁడుగాఁడు వసింప నమ్మహా! 101

సీ॥ కులపాలకుఁడవీవ కులఘాతకుఁడనేన
నిజ మిట్టువలుకఁగ నీవ నేర్తు
చీకుఁజెవిటిగావు జెవులుఁగం డ్లిరువది
కల, వాచెవిటి చీకుఁ బలుకునె యిటు
హరవిరించ్యాదులు సురముని ప్రకరముల్
నిచ్చ లెవ్వనిసేవ నిచ్చగించు
నా చరాచరనాథు ననుఁగుబంటగు నన్నుఁ
గులఘాతకుఁడవంటి కుఱ్ఱింగ దేమది

తే॥ యనుడు నంగదు బిరుసుప ల్కాలకించి
చూపులన్ భీతిఁజూపుచు సురవిరోధి

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025 Grant

పల్కెఁ బల్గాకి! నీపల్కు పలుకులెల్ల
విని సహించితి నయధర్మ విదుఁడఁగాన.

చ॥ అనవిని రామదూత దనుజాధిప! నీనయధర్మ శీలముల్
గనుఁగొనినాఁడ మున్నె పరకాంతను ముచ్చిలిపోవు టందు, దూ
తను జనవిచ్చి పోచుటను ధర్మదృఢవ్రత ధారివౌచు మున్
మును పయిరించుటన్ భగిని ముక్కుసెవుల్ దెగి వచ్చినప్పుడున్.

చ॥ పురిసెడునీటఁ బ్రుంగి చనఁబోలదొకో వరధర్మకేతు! నీ
చరితము ధర్మశీలము యశంబును దిక్కులఁబిక్కటిల్లె ని
త్తఱి నిను ధర్మమూర్తిఁగని ధన్యుఁడనైతి నన సురారి యో
పిఱికి! దిగీశవిక్రమ రవిగ్రసనోన్ముఖ రాహుబాహులన్. 104

క॥ కనినావె యభ్రిసరసిన్
ఘనతర మద్భుజసరోజ కాండముమీఁదం
ద్రిణయనయుత కైలాసం
బొనరారె మరాళమట్టు లూహింపంగన్. 105

ఉ॥ నన్నెదిరించు యోధను గనంజుమి మీ కటకంబునందు మ్మీ
మన్నియ స్త్రీవియోగమున మక్కెనవాఁ, డనుఁ దోడుసేడమై
యన్న కలంతతోఁ గలఁగు నాతనితమ్ముఁడు, నీవు భానుజుం
డెన్నఁ దటద్రుమంబు లేక నెల్గులరాయఁడు వృద్ధుఁ డెంతయున్.

క॥ మా యనుజుం డతిభీరుఁడు
సేయగ నలనీలు రాజ శిల్పు లేకన్ మున్
మాయూరుఁగాల్చి పోయిన
యా మెక్కటికోఁతియొకఁడె యగ్గొను మీలోన్. 107

ఆ॥ అనుడుఁ బక్కునగి యంగదుం డిటులనె
నిజము పల్కుమయ్య! నిశిచరేశ!

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

నగచరుం డొకండు నగరిపు రిపుఁడేలు
నగరుఁగాల్చె ననఁగ నగరె జనులు.

క॥ ఆ పిన్నకోఁతి నిజముగ
నీ పెన్నగరును దహించెనే! బంటని నీ
వీపగిదిని బొగడిన కపి
నేపాటి గణింప రినజు నెక్కటిమూఁకన్.

చ॥ అతఁ డొకశీఘ్రగామియని యంపితి మాఁని నంతమాత్ర న
ప్రతిహతశూరుఁ డౌనె! యిట వార్తను దేఁజనుదెంచి తేని యా
నతి గొనకుండఁ గాల్చి పురి నక్కినవాఁ డెటనో భయాన న
క్కతమున నేను మా విభుని గన్గొనరాఁ డతఁ డింతకేనియున్.

ఉ॥ అయ్యరొ నిక్కమాడి తెద నల్ల నొకింతయు నిన్నుబోఁటితోఁ
గయ్య మొనర్చి పేర్పరువు గాంచెడు నెక్కటి లేఁడు మా మొనన్,
నెయ్యము గయ్యమేనియు గణింపనగున్ సరివారితోడఁగా
కెయ్యెడ మండుకంబును మృగేంద్ర మడించిన దాని మెత్తురే!

ఆ॥ చిన్నతనమ కాదు చెనఁటె నిన్ జంప మా
దొరకు దోసమెంతొ దొరకొనుఁగద
అయిన నో దశాస్య! యాతుత్రకోపంబు
గడ్డయినదిచుమ్ము కాచుకొమ్ము. 112

తే॥ అనిన దశశీర్షుఁ డనియె నో యంగద! యొక
దొడ్డగుణ ముండె మీదుకోఁతుల కులాన
సిగ్గువిడి వీథివీథుల, జిందుద్రొక్కి
యాడియో వేఁడియో ప్రజ వేడుకనిడి. 113

తే॥ ఎట్లొ తముఁ బెంచునాతని పొట్టగడపు
స్వామిభక్తిని గలది మీ ప్లవగజాతి

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

యధిపుగుణ మెట్లి టీవు గొండాడకుందు
సద్గుణగ్రాహకుఁడఁ గాన సైఁచినాఁడఁ
బెడసరపుఁబల్కుఁ బెడచెవిఁ బెట్టినాఁడ.

ఉ॥ నావుడు నంగదుం డసురనాథ! వచించెను నీగుణజ్ఞతం
బావని మున్నె నాకు సుతువంచి వనిన్ విదళించి వీడు నా
పావకుపాలు సేసినను వాని కొకింతయుఁ గీడుసేయవై
తీ వల సాత్త్వికప్రకృతి నెంచియొ నీయెడఁ బట్టువట్టితిన్.

క॥ అక్కపి పలికిన పలుకుల
నిక్కవముగఁ గంటె నిప్పుడు నీయందున లే
దొక్కింత లజ్జ రోషముఁ
దక్కవపా టింత యనుచుఁ దరుచరఁ డిట్టుల్.

క॥ తన వక్రోక్తి శరాసన
మున వాక్ఛర విసరములను మొనపి రిపు నెదన్
దునుమ నసుర ప్రత్యుత్తర
మను పటుకారుసఁ బెకల్చె నా వాక్ఛరముల్.

మ॥ జనకుం బాట్టనుబెట్టుకొంటివిర దుస్స్వాంతంబుతో నంచు న
వ్విస రక్షఃపతిఁ గాంచి యంగదుఁ డనెన్ వింటే దశగ్రీవ! ముని
జనకున్ మ్రింగితి నిన్నుమ్రింగుదు నీఁ కీనా డెట్టులేగాని మ
జ్జన కాత్మోజ్జ్వల కీర్తికారణుఁడ వన్ జాలిన్ వధింపన్ నినున్.

ఉ॥ ము న్నొకరావణుండు బలిముట్టఁగ నేగి రసాతలంబునన్
గున్నలచేతఁ గట్టువడి గుఱ్ఱపుసాల, బలిప్రముక్తుఁ డ
య్యె న్నెటి నొక్కరావణుఁ డకేక్రమిబుద్ధి సహస్రబాహుచే
త న్నలయో పనీతుఁడయి తాత పులస్త్యునిచే విడంబడెన్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ఉ॥ సిగ్గగు నొక్కరావణునిఁ జెప్పఁగ వాలి భుజాంతరంబునన్
గ్రుగ్గిన నిందుఁబేర్కొనిన రావణులిందఱిలో నెవండవో
సిగ్గఱి సెప్పు మా వసురశేఖర! రావణు లెందఱుండిరో,
ముగ్గురిమాత్ర వింటి నన, ముమ్మరపా నలుకన్ సురారియున్. 120

ఉ॥ ఎవ్వడ వందువోఁ! నను నెవ్వఁడనో కనుఁగొందు వింక నెం
దెవ్వని దోర్విలాసము గిరీశగిరీశ మెఱుంగు సాహసం
బెవ్వని దీశ్వరుండెఱుఁగు నీ నిజపాణిశిర స్సరోజముల్
నవ్వుచుఁ ద్రుంచి యర్చల నొనర్చుచు నుంట నిచ్చలున్. 121

ఉ॥ ఎవ్వని విక్రమక్రమము నెంత్రు దిగీశులు ప్రక్కబల్లెమ
ల్లివ్విధి నెంచి నేటికిని యే బలధాముని బొమ్మబల్మి వా
క్రువ్వఁగనేర్చు దిక్కరులు క్రొవ్వున దాఁకినఁ దమ్ము నెన్నఁడుం
ద్రెవ్వని వాఁడికోఱలవి తేలిక బెండుఁవోలెఁ ద్రెవ్వటన్. 122

ఉ॥ ఎవ్వనిపోక ధాత్రి కరియెక్కిన దోనెగ నూగులాడునో
య వ్విబుధారి విశ్వవిదితామితవిక్రము రావణాఖ్యు న
న్నివ్విధి నాలకింప వరెరే నరమాత్రుని బెద్దసేసి వా
క్రువ్వఁగఁబోదు వోరి! కనుగొంటి నిఁకన్ గటువాది! నీపసన్. 123

చ॥ అనవిని యంగదుండటు రుషావిల చిత్తముతోడ నా సురా
రినిఁ గని పల్కె నాల్క సవరించుక పల్కు మరే మదాంధ! లోఁ
గనుము సహస్రబాహు భుజకానన శాతకుఠారుఁ డెవ్వఁ డె
వ్వని పరశూదధి ప్రబలవాహిని మున్గి రసంఖ్యులౌ నృపుల్. 124

క॥ ఆ మహితుండా భార్గవ
రాముని యభిమానమే తొలంగెను మున్నే
రామునిఁ గనఁగనె దవ్వుల
కా మహితుని మర్త్యమాత్రుఁ డనఁగాఁదగునే!

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

శా॥ గాముండున్ నరమాత్రుఁడే కుసుమనారాచుం డగణ్యాస్త్రియే?
వ్యోమప్రోదిని యల్పమానదియె! వేల్పుంజెట్టునుంజెట్టె యా
వేమోహముల్ గలశేషుఁ డల్పఫణియే? పీయూషముం దోయమే?
గోమాత్రంబొకొ కామధేను వలతార్క్ష్యుం డల్పమా పక్షియే? 126

శా॥ దానంబే మహితాన్నదానమును జింతారత్నమున్ రత్నమే
యా నాకంబును గొంచెపున్ జగమె! రామాంఘ్ర్యుల్ల సద్భక్తియుం
గానన్ లాభమె! నీ వనింజెఱచి మూఁకంగూర్చ ప్రోల్గాల్చి నీ
సూనుం జంపినయట్టి కీశుఁడును నెచ్చోఁ గీశమాత్రుండొకో; 127

తే॥ ఏచ రజనీచరాధమా! నీ చతురతఁ
మాను రఘురాముఁ గృపానిధానుఁ గనుము
పూని కావరు తద్ద్రోహి వైనయెడల
నా చతుర్ముఖ పంచముఖాదులేని. 128

చ॥ వదరకుమోరి! రిత్తగను బాటిలు రామవిరోధికీ గతుల్
కదనున రాముఁ డల్గి శితకాండ పరంపరఁ గాడనేయ నీ
పదితల లూడి నేలఁబడు వానిని గీశులు భల్లుకేశులున్
బదపడి బంతులాడెదరు, భావములన్ ముద ముల్లసిల్లఁగన్. 129

తే॥ వనచరుల్ బట్టి నీతలన్ బంతులాడు
నాఁడు సాగునె నీ వచనంబు లివ్వి
యనుచు మదినెంచి సేవింపు మా రఘుపతి
ననిమె, నానుడి యగ్ని ఘృతాహుతివలెఁ
గనలుపెంపఁగఁ బలికె న ద్దనుజవిభుఁడు.

మత్తేభమాలిక :—

అనుఁగుందమ్ముఁడు కుంభకర్ణుఁడు సుతుండా! పాకజిజ్జేతయు
న్ఘనతన్ బేర్చినవాఁడు నా బల మిఁకం గన్గొంటివో లేదో మా

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

రొక్కని లీలన్ సచరాచ రాఖిలజగ త్కూటంబు నిర్జించితిన్
వనసంచారులఁ గూర్చినల్వురను న వ్వారాశిఁగట్టించినం
తనె కట్టన్ ఘనుఁడౌనె మీ విభుఁడు గృధ్రధ్వాంక్షముల్ దాఁటవే
వనధిన్ దాటినమాత్ర వీరులని సెప్పంబోలునే వాని మ
ద్ఘన బాహూదధి వింశతిన్ బలజ లాగాధన్ మహాయోధులౌ
మనుజుల్ వేల్పులు బ్రూగి రెందఱొ తరింపం దీనిజో దేవ్వఁడౌ?

ఆ॥ కడలదొరలచేతి యుడిగంబులం గొంచు
నీరుఁదే బనుతును వారిచేత
నట్టి జెట్టిమ్రోల దిట్టని యగ్గింతె
రాచపట్టి నొకని కోఁచకోఁతి.

ఉ॥ మాటికిఁ చోటుబం టనుచు మన్ననసేసిన మీ నృపాలుం డా
పాటిసమర్థుఁడేనిఁ బరిపంథిని సంధికిఁగోరి దూత ని
క్లేటికిఁ బంచు! సిగ్గొదవదే పగతుంబడి సంధిసేత కు
త్పాటిత శంకరాద్రులగు బాహువులం గని యెంచు మీ ప్రభున్.

క॥ శంకయొనర్పక నిజకర
పంకరుహంబునను నఱకి పలుమఱుఁ దలలన్
శంకరతుష్టిగ వేల్చితిఁ
గొంకక సంప్రీతి నగ్నికుండమునందున్, 134

శా॥ ఆ కుండంబునఁ గ్రాలు పుట్టియల న య్యబ్జాస నాలేఖ్యమా
లోకింపంబడె మర్త్యచేతి మృతి నాలోకించి యాత్రాఁత యె
వ్వీఁకన్ నిక్కముగాషి నవ్వుకొనుదున్ వృద్ధై మతిభ్రాంతిచే
నా కంజోద్భవుఁ డిట్టు వ్రాసెనని లో నాత్మన్ భయంబొందకే.

క॥ ననుబోలు యోధుమ్రోలను
ఘనుఁడని సిగ్గఱి నుతింపఁ గడఁగితె యొకనిన్

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

వనచర! యన నంగదుఁ డనె
విను మసుర! కన నినుబోలు వ్రీడావంతున్. 136

ఉ॥ సిగ్గ స్వభావసిద్ధమె కా! చెప్పవు స్వాతిశయంబు నోట, నీ
వగ్గిరి శీర్ష గాథల నె యాడుదు వేమఱు బుద్ధినిల్పి పో
టొగ్గి సహస్రబాహుఁ బురుహూతసుతున్ బలి గెల్చినట్టి లా
వెగ్గతి నుగ్గడించుకొన, వెక్కటివే తలఁగొట్టుకొన్న నే!

తే॥ కొసర కైంద్రజాలికుఁడు మేన్ గోసికొనఁడె,
మిడిసిపడి యగ్గిఁ గూలదే మిడుతదండు,
నురుభరంబును మోయవే ఖరము లవ్వి!
యంత మాత్రన వీరవిఖ్యాతిఁ గనునె.

క॥ పలుపలుకులఁ బెంపకు మిఁకఁ
బలువా! నా పలుకుపలుకు భావించి మదిన్
దొలఁగింపుము మదమోహము
లల మా దొర రాయబార మంపెను నాచే.

ఉ॥ సారెకు జెప్పిపంచె దొర, సామజవైరికిఁ బేరువచ్చునే
ఫేరవముల్ వధింపనని బిట్టుఁ దదుక్తి మదిం దలంచి యే
సైరణఁ జేసినాఁడ, బరుసంబు లివెల్లను గాకయున్న దే
వారిమొగంబుఁ దన్ని నిను నా జనకాత్మజఁ గొంచుఁబోవనే. 140

తే॥ రామశూన్యాశ్రమముఁ గాంచి రామ మ్రుచ్చి
లించి తెచ్చితి నీ బలలీలఁ దెలిసె
దానవేశ్వర! మెండు నీ మాన మరయ
రామవిభు దాసదాసుఁడ రావణాఖ్య! 141

శా॥ ఆ కాకుత్స్థున కప్రతిష్ఠయగు నం చాత్మన్ విచారింతునే
కాకీ నీ పురిఁగూల్చి నిన్ను ధర ద్రొమ్మగ్గందన్ని నీ మూఁకలం

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

జీకాకుంబడఁజేసి రామవిభు గాజ్ఞిన్ సీత మందోదరీ
రాకాబ్జాననతోడఁ గొంచుఁజననే రామాగ్రసీమం గనన్ 142

మ॥ మదిరాపాయులు నిత్యకామవశు లామ్నాయార్థ విద్వేషులున్
ముదుసల్లున్ నిరుపేద లార్తులును లోభుల్ క్రోధి కుక్షింభరుల్
మదమత్తుల్ పరనిందకుల్ ఖలులు రామద్రోహులున్ దుష్టలీ
పదునల్గురు మనియున్నఁ జన్న నొకఁడే వారెల్ల జీవన్మృతుల్. 143

తే॥ అట్టి జీవచ్ఛవంబును బట్టి నిన్నుఁ
జంపుట మగంటిమే యని చంపకుంటి
గింకఁ బుట్టింప కిం కన, లంకదొరయు
నోడు గఱచి వచించె బిట్టలుక నిట్టు.

ఆ॥ చావఁ దలచితొక్కొ! శాఖామృగాధమ!
పెద్ద నుడువులేల! పిన్న నోట
నెవని ప్రాపునొంది యిటు కారు లాడెదో
యతఁడు బుద్ధిశక్తి యుతుఁడు గాఁడు.

చ॥ అగుణుఁ డమానుషుం డనుచు నాతనిఁ దండ్రి వనోర్విఁ ద్రోచెనా
వ్యాగిపున నంగనా విరహబాధను నే బలవద్విరోధి నన్
దిగులున రేవగల్ బొగులుఁ దీరుగ వేరిబలంబుఁగాంచి యీ
వగ గరువంబు నొందెదవు వా రళనంబులు మాకు రేవగల్.

క॥ అని యిటు నిశాటనాథుఁడు
వినిచిన నా రామనింద విని యంగదుఁడుం
గినుక యొడలూనుగతిఁ గనెఁ
గన విన హరినింద గోఘ్నకలుషం బవుఁగా.

చ॥ కటకట పండ్లునూఱు చలుకన్ భుజదండము నేలగ్రుద్ద మ
ర్కటకటకేశ్వ రాత్మజుఁడు తెన్నస్థలిఁదూగెసభాస్థిత ప్రజల్

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తటుకున బోరగిల్లి పడి తద్భయవాతపరీతచిత్తులై
యటునిటు పాఱి రయ్యెడ సురారియుఁ దూలి బిరాన లేచుచున్. 148

ఉ॥ భూపతితంబులౌ మకుటముల్ గొనఁ బోవవి కొన్ని దీసి సీ
తాపతిపాలికిన్ విసరెఁ దారకుమారుఁడు, వానిఁ గాంచి యు
ల్కాపతనంబొ రావణుని గాడఁగ నేసిన వజ్రపాతమో
యీపగి దే మి దంచుఁ గపు లెల్లరు భీతిలి పాఱి రయ్యెడన్ 149

తే॥ ఏగి ప్రభుమ్రోల నావింత నెఱుఁగఁ జెప్ప
నా విభుం డనె నెలనగ వంకురింప
రాహుకేతులు గావు వజ్రములు గావి
వసురు మకుటమ్ము లిటురువ్వె నంగదుఁ డని. 150

క॥ హనుమ యపు డెగసి చేకొని
దినమణిశత భాసమాన దీప్తి వెలుఁగు నా
ఘనమణిమయ మకుటంబుల
మనుకులపతి కిడినఁ గాంచె మర్కటసేనల్. 151

ఉ॥ అమ్మెయి బిట్టుకిన్క నసురాధిపుఁ డిట్టనెఁ బట్టికట్టుఁడీ
తిమ్మనిఁ బాఱకుండ, జగతింగల కోఁతుల నెల్లుగొడ్డులం
గ్రుమ్మరి క్రుమ్మి క్రుమ్మి చవిఁగొం డవనిం గపిహీనఁ జేసి ప్రా
ణమ్ములతోడ నా తపసినందనులం గొనితెండు బంట్లనెన్.

ఉ॥ అత్తఱిఁ బల్కెఁ బిట్టలుక నంగదుఁ డిట్లని గొంతుఁ జించుకొం
దిత్తె అగొప్ప సిగ్గొదవదే మెడఁగొట్టుక చావరాదొ నా
సత్తువఁ గాంచి వ్రయ్యదొకొ స్వాంతము కామి! కుమార్గగామి! దు
ర్వృత్తుఁడ! పాపచిత్తుఁడ! యరేఁ వనితాజనచోర! ప్రేలెదే!

తే॥ ఓరి! మనుజాద! దుర్వాద మూనితి విటు
సన్నిపాతమొ! కాల మాసన్న మగునొ

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

యిట్టి కాకుల నఱచిన చెట్టఫలముఁ
బడయుదువుగాక కపిబుక్షు భటులచేత.

క॥ రాముని నరమాత్రుండని
వేములు వాకొన్న జిహ్వ పృథివిం బడదే!
యేమాడ్కి జిహ్వ యొక్కఁడె
భూమినిబడుఁ బడును గలన మూర్ధముతోడన్.

ఆ॥ వాలి నొక్కకోలఁ గూలిచిన ఘనుండు
మనుజుఁ డెట్టు లగును దనుజనాథ!
కన్ను లిరువదున్నఁ గాననివాఁడవై
తే మనందు నిన్ను హీనచరిత। 156

క॥ ఆ రామ శరపరంపర
నీ రక్తపిపాస సేయు నిచ్చలు నాపై
నా రాముఁ డనుమతింపఁడు
వే అయినన్ నీదుకోఱి విఱువఁగ లేనే; 157

సీ॥ నీ దశశీర్షముల్ ఛేదించి నీలంక
నుదధిఁ గల్పుద మన్న యూహపుట్టె
నసురజంతు సమేతమా జంతుఫల మిద్ది
యామా కపులు మ్రింగ నెంతవట్టు
బెళపెళ గోఱులన్ విఱువంగలేనె రా
మయ్య యానతి నీయఁడయ్యె గాని
యనుడు దశాననుం డనె నిన్ని బీరంబు
లెందు నేర్చితి! తండ్రి యెఱుఁగఁ డిన్ని

తే॥ తాపసులఁగూడి నేర్చితో దబ్బఱ లన
వాలిసుతుఁ డనె దనుజ! నీ నాలుకలను

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

బెఱుక నయి తేనిఁ బిలువు దబ్బఱగ నన్ను
నంచు రామప్రతాపంబు నాత్మఁ దలఁచి.

—: రావణు సభలో నంగదుఁడు పాదమునేలఁ గ్రుచ్చి ప్రతినసేయుట :—

ఉ॥ పాదము నేలనద్ది సురవైరిసభ౯ శపథంబొనర్చె మ
ర్యాద! విదుల్చితే నిటు పదఁబిది నాయది సీతనోడి సీ
తాదయితుండు దా బలయుతంబుగ వెన్కకుఁ బోవువాఁడు నా
నా దనుజేశుఁ డాజ్ఞనిడె నంగదు పాదముఁబట్టి త్రోయఁగ౯.

ఉ॥ ఇంద్రజి దాదియోధ లపు డేత్తెఱ లేచి బలంబునం బ్లవం
గేంద్రతనూజు పాదము మహిం గదలింప బహుప్రయత్నముల్
సాంద్రతఁ జేసిచేసి విఫలంబులుగా నవి మోమువాంచి కూ
ర్చుంద్రు నిజాసనంబుల నహో! యని వందురు చోటుపాటున౯.

చ॥ మొనసి కుయోగిచిత్తమున మోహ మహీరుహముంబలెన్ మహి౯
వనచరు పాద మ య్యెదుటివారికిఁ ద్రోవఁగరాని దయ్యె స
జ్జనుఁడు విపత్తు లెన్నియొ బొసంగిన నీతిఁ దొఱంగనట్టు లా
తని పదముం జలింప దటు త ద్వసుధాస్థలి యత్నకోటిచే. 161

మ॥ పలలాశుల్ కపివీరుజల్మి కెద నోట్పాటున్ విచారించి లోఁ
గలఁగ౯ రావణుఁడేగి యంగదుఁ బరీక్షంజేయఁ దత్పాద మ
ల్లల నాడింపఁగఁబో నతం డిటనె నేలా నా పదంబంట నే
ఫలమా రామపదంబుఁ బట్టుమురి! కావంజాలు ని న్నాతఁడే. 162

చ॥ అనునుడి వీనులం బడినయంతన గ్రక్కునఁదగ్గి వెన్కకున్
ఘనమగు లజ్జపెంపున వికాసమడంగిన మోముతోడ నా
దినమణిమౌళి జాబిలిగతి౯ వెలఁబాఱుచు నా సుగారి గ
ద్దెను జనికూరుచుండెఁ దలదించుక రాసిరు లోడినట్టుగ . 163

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తే॥ భవుఁ డనె భవాని కిట్టు లే ప్రభుని భ్రుకుటి
లీల జగములు జెను పొందు లీన మొందుఁ
దృణము కులిశంబు గులిశముం దృణమునగునో
తొలఁగు నెవ్విధి నవ్విభుదూత ప్రతిన!

చ॥ కపియువరాజు దాను బలుకందగు నీతివిధాన మెల్ల బో
ధపడ వచించి కాలవశతన్ వినకున్కి రిపుండు, రామరా
డ్విపులయశంబుఁ జాల వినిపించి రణాంగణమంద నాదు నే
రుపు గనుఁగొందుగా కిపు డెఱుంగ వచింపఁగనేల మోమునన్.

క॥ అనియిటు రిపుమద మథనం
బొనరిచి చనె హరికులోద్వహుఁడు రామాగ్రం
బునకున్ మనసున మోదముఁ
గనులం గన్నీరు మేన గగుకుం బొడమన్.

క॥ అంగదనిహతుం డయినని
జాంగజుఁ దలఁపునకుఁ దెచ్చి యసురేశుఁడు లో
నంగదఁగొనఁ దక్కుఁగల
నంగబలంబులును జొక్కె నంగదుభీతిన్.

—: మందోదరి పతికి హితమునుపదేశించుట :—

ఆ॥ సంజమైనఁ గొలువుసాలించి సురవైరి
యాత్మభవనమునకు నరిగె నంత
మగనికలఁతఁ దీర్చు మందోదరీదేవి
తేర్చె బహువిధోపదేశములను.

తే॥ కాంత! శ్రీకాంతుతో నిట్టు కంటుఁగొంట
పోలదిది నా కటంచు దుర్బుద్ధి విడువు

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

కంటు, తమ్ముఁడు గీచిన గీఁటెగిరి
దాఁటలేవైతి వేటి నీ దంటతనము. 169

ఉ॥ ఆ విభుదూత, మర్కటమహాశయుఁ డొక్కఁడు వార్ధి దాఁటి, వే
యివ్వాలి కేఁగుదెంచి మది నించుక కొంకక, దోఁటకాఁపులన్
నొవ్వఁగ మోది యవ్వని మనుంగలిపెన్ సుతు నక్షు జంపె! బాఁ
లి వ్యాధి బుగ్గిసేసె నపు డీబలగర్వ మి దెందుఁబోయెనో. 170

ఆ॥ వేనిబంటు యిట్లు మానుషచరితుఁడౌ
యా విభు నని గెల్వ నీ వశంబె
నమ్మి నాదుపలుకు నెమ్మదిఁ దలపోసి
వదరకుండు మిట్టి ప్రల్లదములు. 171

కం॥ దనుజపతి! మనుజపతిగా
మనమునఁ దలపోయ కతని మనుకుల పతిగాఁ
గనుము చరాచరపతిగాఁ
గనుఁగొనె మారీచుఁ డతని కాండమహిమమున్.

శా॥ ఆ మారీచుని బోధమైన వినఁబోవై తింక నిన్నేమనన్
స్వామీ! మున్ జనకాలయంబున మహాసంఖ్యన్ నృపుల్ నిల్వ నా
దా మధ్యంబునఁ బోయి నిల్చితిగ గర్వాఖర్వుఁడౌ నీవుగున్
రాముండున్ విలువిర్చి సీతఁగొనఁ బోరన్ గెల్చితే యాతనిన్.

ఆ॥ కనఁగఁ జావుదప్పి కను లొట్టవోయె నా
దనరు సామెతకు నిదానమై
యింద్రసుతుఁ డెఱుంగు నినకు లాస్త్రబలంబు
గన్నొసంగి మేను గాచుకొంట.

సీ॥ చూచితి కనులారఁ జుప్పనాతి విధంబు
నెడఁద సిగ్గోదవదే యింతయైన

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ఖరదూషణ విరాధ ఘన కబంధాదుల
లీలఁ దునిమి యొక్కకోల వాలి
నేలఁగూల్చిన దంట నృపమాత్రుఁడౌనంటె
వారధివిరచించి వార్ధి దాఁటి
యగ నగాటులతోడ డిగి సువేలాద్రిని
రాముఁడు కరుణాభిరాముఁ డగుచు

ఆ॥ నీ హితంబుఁగోరి నెమ్మి దూతను బంప
నంగదుఁ డిభరాజ సింగమటులు
నిండుకొలువు సొచ్చి నీ మదమథనంబు
సలుపఁడొక్కొ సత్త్వశాలి యతఁడు. 175

ఆ॥ వాలిపట్టి, గాలిపట్టి, చేపట్టిన
యుక్కుబంటు లతని కురుబలాఢ్యు
లతని మాటికి నరుఁడందు నిన్నె మందు
మానమోహ మగ్నుఁడై నవాని. 176

ఉ॥ కాలవశుండవైతి రఘుకాంతునితోఁ బగ దెచ్చుకొంట నా
మూలమునన్ హితోక్తిఁ గరముం జెవిఁజేర్పవు దండమూని యా
కాలము మొత్త దేవ్వనిఁ బొకారుచుఁ ద ద్బలధర్మ ధీవిశే
షాళిని, మిత్తి పైఁబడినయందఱు నీవలెనే భ్రమింత్రుసూ! 177

మ॥ వనిఁగూల్చెం బురిఁగాల్చెఁ జీల్చెఁ దనయద్వంద్వంబుఁ గీశద్వయం
బనఘా! యింతకునేఁ బరాంగనను వే యర్పించి రాముం గృపా
వనిధిం జేరి భజించి సద్యశము సంపాదింపుమా! దింపుమా!
ఘన మోహావృతి నాత్మనుండి, యన నా కాంతోక్తి ముల్కుంబలెన్
మ॥ విని దేవారి బిరానలేచి సభకున్ విచ్చేసి కూర్చుండె గ
ద్దె నహంకారమున సుదిన్ మఱచి భీతిన్ లోన నుప్పొంగు, చం

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

దున రామప్రభుఁ డంగదుం బిలువఁ జేతుల్ మోడ్చి యాతండుప
ద్వనజాతంబుల వ్రాలె, స్వామి యపు డవ్వానిన్ దరిం దీయుచున్.

—: రాముఁడంగదునిచే వార్త దెలిసి ససైన్యుఁడై లంకపైదాడివెడలుట :—

ఉ॥ లేనగవొప్ప నిట్లనె వలీముఖముఖ్య! వచింపుమయ్య! నా
లో నొక వింతశంకొదవె లోకనుతుండగు దోర్బలుండుగా
దానవమాళి రావణుఁడు, తన్మకుటంబు లి వెట్టులబ్బె నీ
కీ నిజమెద్ది యన్నఁ బ్లవగేశతనూజుఁడు స్వామి కిట్లనిన్.

చ॥ విను విభు! సామదానములు భేదము దండమునన్ గుణాలుగాఁ
గనుఁగొను మివ్వి యా బామడికంబులుగావు నృపాలు నాత్మనె
కొ్కొనినిలుచున్ గుణంబులివి క్షోణిపు నీతికి నాలు గంఘ్రులం
చను శ్రుతు లివ్వి కాలవివశాత్ము దశాస్యుఁ దొఱంగి చేరె నిన్.

తే॥ వీతధర్ముని హరిపద విముఖు నతనిఁ
గాలవివశుని దశశీర్షుఁ గాలఁదన్ని
వచ్చి నినుఁ జేరెఁ జతురుపాయము లనఁ
జతురమతి మెచ్చె రాముఁ డచ్చతురమతిని. 181

క॥ ద్వీప సమాచారము లా
భూపతి కెఱిఁగించె వాలిపుత్త్రుం డపు డా
భూపతియు బగతుబలిమిని
నాపగిదిని విని ప్రధాను లందఱితోడన్. 182

క॥ లంక నభేద్యములై నలు
వంకల ద్వారములు గలవు వానిని మన మే
వంక నెదుర్కొనవలె నక
లంకమతిం జెప్పుఁ డొకతలంపుగ ననినన్. 183

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

చ॥ ఇనజ విభీష ణాచ్ఛవిభు లెంతయు రామ పదాంబుజంబులన్
మనసులనిల్పి ముఖ్య రొకమంత్రమొనర్చి ప్లవంగకోటి నం
తను నలువంతు లేర్పఱచి తత్తదనీకిని కం దొకొక్కనిం
బొనరిచి దండనాథునిగఁ బోలినటుల్ దఱిఁబిల్చి వారలన్. 184

శా॥ స్వామిప్రాభవ మగ్గడించి కపిఋక్షవ్రాతముంగూడ యా
రామాంఘ్రుల్ దలలంట మ్రొక్కుచు మృగేంద్రధ్యానముల్ సేయుచున్
భూమీధ్రోన్నత శృంగముల్ గొని కరమ్ముం బర్వి రొక్కుమ్మడిన్
స్వామీ! జై జయ కోసలేశ! యనుచుం బల్మాఱు జేపెట్టుచున్.

ఉ॥ లంక యభేద్య మంచెదఁ దలంచియు నెంచి ప్రభుప్రతాపమున్
జంకును గొంకులేక తరుచారు లొకుమ్మడిఁ గ్రిమ్మి లంక న
ల్వంకల ముట్టడించి ముఖవాద్యములున్ వర దుందుభి ధ్వనుల్
పొంకపుశబ్దముల్ సలిపి ముట్టిరి జై జయ రామ యంచొగిన్.

క॥ జయజయ! రామ! సలక్ష్మణ!
జయజయ! రఘువంశమౌళి! జయరాణ్మౌళీ!
జయజయ సుగ్రీవా! యని
జయవెట్టుచు గర్జిలుచు సాగిరి వారల్.

తే॥ లంక నేవంకఁ గోలాహలంబు హెచ్చె
హుంకరించి సురారి యహంకరించి
దివిషదరి సేనఁ బిలిపించి నవుడుఁ బలికెఁ
గంటెరే కోఁతిబంటుల గరువ మిద్ది. 188

క॥ ఆ కాలప్రేరిత కపు
లాకొన్న సురారిసేన కాహారముగా
నీ కరణి వచ్చె నింటనె
రాకాసుల కారగింపు శ్రమపడ కొదవెన్. 189

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తే॥ పట్టుపట్టుఁ దిరిగి యో బంటులార!
పట్టి చలపట్టి మిన్నింగుఁడీ భల్లకపుల
నని దశాస్యుఁడు పలికె సహాంకరించి
నింగి పైఁబడ్డఁ గాలూని నిల్వనెంచి
వెలికిలఁ బరుండు లకుముకిపిట్టవోలె. 190

ఉ॥ అంత సురారిసేన విభు నానతిఁ గైకొని కీశులన్ గరు
త్మంతము చంచుభంగ మది తల్పక జేగురురాల మాంస మన్
భ్రాంతిని దాఁకిన ట్లడరి పైఁబడె వాలము భిండిపాలముం
గుంత పరశ్వధంబు లగకూటములన్ గదలూని యేగుమన్. 191

తే॥ పరిఘ తోమర ముద్గర శర శరాస
నాది నానాయుధంబుల నూది కేలఁ
గోటబురుజుల నెక్కి నిశాటభటులు
మేరుకూటములం గ్రమ్ము మేఘములటు.

తే॥ ఒప్పుమీఱిరి రణభేరు లొక్కమొగిని
యోధకోటి రణోత్సాహ ముల్లసిల్లఁ
దద్దయుం దద్దరిల్లఁ గాతరజనంబు
మ్రోసె దివిభుని మార్మ్రోయ మొగ్గరమున.

ఉ॥ కొండలఁబోలు మేన్గొనిన కోఁతు లెలుంగులు లెక్కపెట్ట రా
కుండిరి మిట్టుపల్లముల నొండు గణింపరు వారు పర్వుచోఁ
గొండయు నడ్డమైనఁ బడఁగూల్చి సుమార్గ మొనర్త్రు మార్గమున్
గండునఁ బండ్ల నూఱుదురు గర్జ లొనర్తురు దూకుచుండ్రొగిన్.

చ॥ జయజయ రామచంద్ర! యని శైలచరుల్ జయ రాక్షసేంద్ర! జై
జయరవ ముప్పతిల్ల దనుజ వ్రజమున్ జయ వెట్టి పోరి క

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

మ్మెయి నిగుడ్వాఁగులుం దొడరె మించి నిశాటులు శైలకూటముల్
పయిఁగొని వేయఁ గేలఁగొని వానరు లవ్వి మఱుద్రు వారిపైన్.

సీ॥ అతిభయంకరలీల నద్రిశృంగంబుల
నసురదుర్గంబుపై విసరి విసరి
మెగసిపట్టి సురారి మెపఁడేనిఁ జేపడఁ
బాదంబుఁగొని నేల మోఁది వాని
కోటబురుజులెక్కి మేటిసత్త్వఁ ద్రొక్కి
యుంకించి దూకుచు నుప్పరిగల
నొక్కొక్కరక్కసి నుప్పరిగలనుండి
మేదినిఁ బడఁద్రోసి మీఁదఁబడుచు

తే॥ రామయశమును పాడుచు గాఢగృహంబు
లెక్కి త్రొక్కుచు నాభల్లుకేశ కీశ
భటులు రామప్రతాపమ్ము బలిమి దైత్య
భటుల మర్దించి లంక నల్వంకలందు.

తే॥ బలిసి రామప్రతాప దివాకరునకు
జయముజయమని జయవెట్టె శైలచరులు
దనుజపతి దుర్గమెక్కఁ ద ద్దనుజభటులు
పాఱిరి మొఱుల్లు పెనుగాలిఁ బఱచునటులు.

క॥ ఆలంక నిండెఁ నెల్లెడఁ
గోలాహల మార్తులగుచుఁ గుయ్యిడి జను లా
బాలము రావణు దూఱిరి
కాలముఁ గొని తెచ్చుకొనె సుగంపడ కనుచున్.

ఉ॥ అక్కడ నా దశాస్యుఁ డటు లాలమునన్ వెనుజూపి వచ్చు న
మ్మొక్కటి బంట్లపైఁ గినిసి యిట్లనె నా ధనమెల్లఁ గుడ్చి ము

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

న్నెక్కుడు భోగముల్ వడసి యిప్పుడు ప్రాణము తీపుఁగల్గఁగా
నక్కఱరాక నక్కుదురె యాజి జయింగ నిటుల్ సయింపఁజూ.

ఉ॥ నావుడు తేని యుగ్రవచనంబుల బెగ్గిలి కిన్కఁదోఁగి ల
జ్జావనతాస్యులై మగిడి రాజికి యోధులు ప్రాణలోభమున్
భావములన్ గణింపక సెబాసని మెచ్చఁగ నాఁడు జచ్చుటే
లావరిబంట్ల కొందున నలంకృతి యాంచుఁ దలంచి యాత్మలన్.

క॥ వివిధాయుధధరులయి యా
దివిజారిభటుల్ పెనంగఁ దివిరి కడంకన్
వివశుల నొనర్చి తరిమిరి
ప్లవగుల బరిఘముల మోఁది బవరమునందున్.

క॥ ముం దొకపుడు దారె జయిం
పందగువా రైన వెఱచిపఱచిరి కపులే
కెందుండి రంగదానిల
నందను లే రెందుఁగలరు నలనీలురు నాన్. 202

మ॥ తమ సేనల్ వికలంబు లౌ టెఱిఁగి తత్స్వామారి యం దింద్రజి
త్సమన శ్శ్రుతుపుతోడఁ బశ్చిమదిశన్ దూటాడు చాద్వార మ
గ్గముగామిన్ బెనుకిగిన్క నొక్కమొగిఁ దా గర్జించి లంకేసు దు
ర్గముపై దూఁకి నగంబొకండుగొని పోరందూకె నవ్వానిపై. 203

తే॥ రథము భంజించి, త్రుంచి సారథిని, రనిధి
విరథుఁగావించి మెదఁదన్ని వికలుఁజేయ
హనుమఁ డొండొకసారథి యరుగుదెంచి
వీటఁ గొనిచనె రథమునఁ బెట్టి వాని 204

మ॥ చెనకెం బావని మేఘనాదునిఁ బ్రతీచీద్వారమం దొక్కరుం
డని విన్నంతనె దూకి యుట్టిపడి దుర్గాగ్రంబుపై కంగదుం

CC-0 Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

డనిలప్రోద్భవుఁ గూడె నంతఁ గపివీరాగ్రేసర ద్వంద్వ మ
య్యినవంశోత్తముఁ గోసలేను మది నెంతే నెంచి జేపెట్టుచున్.

క॥ బిట్టలుకమీఱఁ బోరుచుఁ
గట్టిడి రక్కసులఁ బట్టి కాఁడ్వఱచుచు నా
పట్టపుదొర సౌధము నొక
పెట్టున నుంకించి దుమికి వీడ్వఱచి రటన్.

చ॥ కలశయుతంబుగా ధర నగారములం బడఁ గూల్చుచుండ లో
నలఁదురి రా పురాంగన లహా! యని రొమ్ముల మోఁదుకొంచు నా
కులమునఁ దొంటి దుండగపుఁ గోఁతులు క్రమ్మఱ వచ్చెనంచు ని
ట్టులు కపిలీలఁ జూపుచుఁ గడున్ వెఱపించిరి వారి నా కపుల్.

క॥ రాముల నిటు వెఱపించుచు
రాము లస దృశము వినిచి రక్షఃపురిఁ బో
రాము లొనర్పఁగ డఁగి రా
రామభటుల్ పెఱికె బంగరపుఁ గంబములన్.

ఉ॥ ఒక్క మొగిన్ మొగిన్ దుమికి యొక్కొకనిం గొని యుక్కడంచి రం
దొక్కనిఁ జెంపకొట్టి మఱియొక్కనిఁ దన్నిపొకార్చి చీల్చి వే
ఱొక్కని రొమ్ముఁ గ్రుద్ది మఱియొక్కని శీర్షము శీర్ష మంటఁ గాఁ
ద్రెక్కొని మోఁది యా తలలఁ జేని కడం బడరువ్వి వైచుచున్.

చ॥ పగిలిన పెర్వుకుండలటు, పంక్తిముఖాగ్రమునందు వైకు రా
తెగినశిరంబులన్ విసరి, తెంపరులౌ వరయోధు లెవ్వరే
నగపడఁ గాలువట్టి విభునగ్రమునం బడరువ్వి వైతు రిం
పుగ విన వారిపేరు పరువుల్ వినిపించు విభీషణుం డటన్. 210

క॥ తన్నామధామముల నా
తెన్నున విని భానువంశ తిలకుఁడు వారే

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తెన్నునవో వగనో పగనో
తన్నదఁ దలపోసి రనుచు దయనిడె సుగతుల్. 211

ఉ॥ ఆ పలుగుల్ నరాదులు ద్విజామిషభోజులు యోగిదుర్లభం
బౌ పదమున్ గ్రహించిరి కృపాంబుధి రామకృపైకపాత్రులై,
ఆ పరమాత్మ రాము నెనయంగలయట్టి కృపాళుఁ డెవ్వఁ డా
పాపవిదూరునిన్ భ్రమలఁబాసి భజింపని వాఁ డభాగ్యుఁడా. 212

క॥ సందరముం దటిచెడినో
మందరముల్ రెం డనంగ మనుజాదపురిన్
దండడివెట్టి కలంచిరి
దుందుడుకిడి హనుమ దంగదులు వా రుభయుల్.

క॥ భంజించి కడిమి శాత్రవ
పుంజము సంజవడు డెటిఁగి పోయి యధిపు ప
త్కంజముల మ్రోలవ్రాలి రఁ
టంజనకొడు కంగదుండు నలయ కొకింతన్.

ఉ॥ ఆ విభు పాదపద్మముల కొదలలంట నెరంగ రాఘవుం
డా నరవీరులన్ నిజ దయామయ దృష్టులఁ దన్పి తచ్ఛ్రము
బోవఁగఁజేసె నా సుభటపుంగవు లట్ల నిమాని రా వనా
టావళులున్ దురంబువిడె నంత నిశాటులు సజ్జబల్మిచే.

క॥ దానవవిభు జేపెట్టుచు
వానరసైన్యమును దఱుమఁ బఱువిడి రా నా
దానవులఁగాంచి వానర
సేనలు దురమునకు మగిడెఁ జెచ్చెరఁ జెనకన్.

క॥ పటపటయని పలుగొఱుకుచు
నిటునటు దలపడియె ననికి నిరువాఁగు లటన్

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

దటవటగా కపామమిక
భటు లొండొరు లోటులేక బవర మొనర్చన్. 217

మ॥ అసురుల్ మేచకవర్ణు లావివిధవర్ణాకారులౌ వానరుల్
బసమీఱన్ బెనుగాడుచుండిరి దివిన్ బ్రావృడ్భర న్మేఘముల్
శ్వసనప్రేరితమై చుడీకొనుగతిన్ బైఁ గ్రమ్ముకొం చొండొరుల్
కసిమీఱన్ వసివాడ కిట్టులిరుమూఁకల్ దండిమైఁ బోరుచోన్. 218

ఉ॥ అక్కసుమీఱ రక్కసుల నద్దళవాయులు గొంద ఱంపు లోఁ
జొక్కి బలంబులెల్ల వెనుజూపుటఁ గన్గొని మాయచీఁకటిన్
గిక్కురువెట్టి స్వీయపరకీయ జనంబుల భేద మేరికిం
జిక్కకయుండఁ జేసి గనిఁ జీల్చెదుగూల్చెఁ డటంచునార్చుచున్.

క॥ కన్నును మిన్నుం గానని
తెన్నున దశదిశల గప్పి తిమిరము నాపైఁ
గ్రొన్నెత్తుటఁ బలు ఱాలను
మన్నుం గురియించి రసురమాయను వారల్. 220

తే॥ కటికచీఁకటి నొండొండు గానలేక
యెందువా రందు నిలిచి కూయిడిరి కీశు
లా విభీషణుఁ డా మర్మమంతఁ దెలిసి
హనుమ దంగదులన్ బిల్చి వినిచె దాని.

క॥ ఆ యూథనాథు లంతట
నా యోధనమునకుఁ బఱివి రలిగి కడిమిమై
నాయెడ రఘుపతి నగుచా
గ్నేయాస్త్రము నేసి తమము గెంటెన్ గడలోన్.

క॥ జ్ఞానోదయంబుగా నను
మానంబులమాడ్కిఁ దమము మాసెను రఘురా

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

మానలశర ప్రయోగము
చే నెలెడ వెలుగు వచ్చి చెలువార దిశల్.

లయగ్రాహి :-

పొంగి పలువిత్తైను వెలుంగును గనుంగొని గ
ణాంగము చెలంగఁగ నెలుంగులు ప్లవంగుల్
సింగములభంగి నడరుంగొలుపు రక్కస పె
లుంగునను గర్జిలిడ నంగద జగత్ప్రా
ణాంగజులు, రక్కసు లెదం గమరి పాటి రణ
రంగముఁ దొరంగినఁ బ్లవంగ భటు లవ్వా
రిం గరమునన్ గిరగిరం గడలి రువ్వి రట
మ్రింగఁగఁ దిమింగిల భుజంగ మకరంబుల్. 224

ఉ॥ కొందఱి రువ్వి సంద్రమునఁ గొందఱి నేలకుఁ బెట్టి కొట్టియుం
గొందఱిఁ బ్రోలికిం దఱిమి కొందఱి గాయపడంగఁ జేసియుం
గొందఱి మ్రందఁ జేసి యిటు కొందలమందఁగఁ జేసి యాజిన్
సందెపడంగఁ జూచి రఘుచంద్రునిపాలికి వచ్చి రా కపుల్ 225

తే॥ సింహనాదంబొనర్చి త త్సింహబలులు
రక్కసుల నక్కసునఁ ద్రొక్కి యక్కకుత్స్థ
కులునిపాలికి రాఁ గనుగొనె నతండు
సదయామయదృష్టిఁ దచ్ఛ్రమము లణఁగ. 226

ఉ॥ అందు సురారిమాళి సచివాగ్రణులం బిలిపించి యిట్లనెన్
మ్రందిరి మందిలో సగముమంది నిశాటులు పోర నిప్పుడే
మందురుపాయమేదొ యొకఁ డారయుఁ డన్నను మాల్యవంతుఁడన్
ముందటి వృద్ధమంత్రి దశమూర్ధుని తాత వచించె నీగతిన్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

—: మాల్యవంతుఁడు రావణునకు హితోపదేశము సేయుట:—

ఉ॥ పట్టిరొ! సీత నీవు గొనివచ్చిన దాది పురంబులోనఁగ
న్పుట్టె నవాచ్య దుష్టశకునంబు లనారత మిప్డు డేన్ జెపిం
బెట్టుము నాహితోక్తు లివి వేదపురాణ సుగీత కీర్తియా
న్పట్టిఁడి రాముతో నెదిరి నాత్మ సుఖంచినవాని నేఁ గనన్.

క॥ అనుజోపేతు హిరణ్యా
క్షుని నా మధుకైటభులను గూల్చె నెనం డా
యనుకంపాసింధువు హరి
యనఘుఁడు బోధస్వరూపుఁ డవని జనించెన్

మ॥ ఖలకాంతార దవానలుండును గుణాగారుండు గాలాత్మకుం
డలికా క్ష్మామరముఖ్య సేవితుఁడు బోధాత్ముండునౌ వానితోఁ
జల మేలా చ్ఛమోడి వేఁడుము విభున్ క్ష్మాజాత నర్పించి వ
త్సలుఁడై కాచెడు నిన్ను రామవిభుఁ డుత్సర్జించి మాత్సర్యమున్.

మ॥ అన నా పల్కులు ముల్కులౌచుఁ జెవిడాయన్ బల్కె దైత్యుం డిటుల్
నిను మన్నించితిఁగాని పెద్దవని మన్నింగొందు నొండైనచోఁ
జను వే మోమును జూపకుండఁ బ్రతిభాషల్ పల్కకన్నం గృపా
ఖని రాముం డితనిన్ వధింపఁదలఁచెం గాఁబోలు నంచున్ వగన్.

తే॥ పరుసులాడుచు నా మాల్యవంతుఁ డేగె
నంత న య్యింద్రజేత బిట్టలుకఁ బలికెఁ
గౌతుకం బొండొనర్తు నే గనుము తండ్రి!
చెప్ప నిపు డేటి కీవె చూచెదవు కాక. 232

ఉ॥ నావుడు నాత్మసూను వచనమ్ముల నమ్ముచుఁ జేరఁదీసె నా
రావణుఁ డాతనిం,గడిచె రాత్రియు నంతఁ బ్లవంగసేన నల్

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

గ్రేవలముట్టడించె నగరిం దఱుచయ్యెఁ గలంత లంత నా
నావిధశస్త్రముల్ గొని రణంబున దూకెను సోఁకుమూఁకయున్.

గీతమాలిక :—

కోటపైనుండి కూటనిశాట కోటి
కూటకోటిని శాఖాట కోటిపైని
రువ్వసాగెను గుండులు మ్రోఁగసాగెఁ
బ్రళయకాలాభ్ర రసితముల్ వజ్రపాత
నినదముల్ నాఁగ ఘోర గర్జనములడరెఁ
బెఱుతివియ కందు మర్కట వికటభటులు
నొడలు చిల్లులుపోయి జల్లెడలభంగి
నైనఁ బోరిరి ఱాల్ రువ్వుచు సురపురిని.

—: మేఘనాదుని యుద్ధవర్ణనము :—

ఉ॥ కొండలఁ గేలఁబట్టి కయికొండని వేసినఁ గొండఁద్రిమ్మరుల్
కొండలు పైఁబడన్ నలిగి కూలిర చెందలివారలందెయ
గ్గండరిసోఁకు లవ్విధము గన్గొని డిగ్గెను గోటనుండి యా
ఖండలు గండడంచిన యఖండ బలాఢ్యుఁడు మేఘనాదుఁడున్.

శా॥ భేరీరావము లుప్పతిల్ల ననికిన్ విచ్చేసె నా వేల్పుసూ
డేరీ! కోసలరాజనందనులు లోకైకశ్రుతేష్వాసు లా
వీరాగ్రేసరు లర్కజానిలసుతుల్ వేఁగంటిమన్నండు నె
డేరీ! యేఁడి విభీషణాధముఁడు భ్రాతృద్రోహి యం చార్చుచున్.

క॥ ఏఁడా భ్రాతృద్రోహిని
నేఁడాజిని గూల్తు ననుచు నెక్కొనుకసి విల్
త్రాడాకర్ణము లాగుచు
వీడె సపక్షాహు లటులు విరియ శరాళిన్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ఉ॥ అవిధి మేఘనాదుఁడని నంపఱవానను ముంప నొక్కఁడుం
జేవను నిల్వఁడాయెఁ గపిసేనల మొదలి వంద మ్రందె ము
ద్ధావనిఁ బోరునాస విడి యందఱు వీఁగిరి వేయు నేటికిన్
జీవనకాంక్షఁ బర్వని వజీరుఁడు లేఁ డొకఁడుండు నమ్మునన్. 238

క॥ అమ్మెయిఁ బదేసి యమ్ముల
బొమ్మలఁ గాడంగ నేసి క్రోఁతుల భల్లూ
కమ్ములఁ బుడమిం గూలిచి
యమ్మనకాఁ డాజిఁ బట్టె హరినాదంబున్. 239

క॥ అనిలసుతుఁ డంతఁ దమ మొన
వెనుకాడుటఁ గాంచి క్రోధవివశుండయి కా
లునిపోల్కిఁ బఱివి యొకగిరిఁ
బనివిడిఁ గొని తెచ్చి యసురపైఁబడ విసరెన్. 240

క॥ హనుమత్ప్రయుక్తమా గిరిఁ
గనుఁగొనఁగనె మింటకేగ సెఁ గ్రవ్యాదుం డం
దునె వీడి హయరథంబుల
మొనసి పిలువ మాటి కతనిదరికిం జనకే.

శా॥ రామాగ్రంబున కేగి పల్లంతుల దుశ్శ్వాపదలబుల్న దూఱి చే
ష్టా మాయాపి సురారి పెక్కులుఁగు లేయన్ వానిఁ దూటాడెనా
రామస్వామియు లీలఁ దన్మహిమ కింద్రద్వేషియున్ విస్మితుం
డై మాయల్ పొనరించి పెక్కిటిని మాయాధీశు వంచించెఁ దాన్.

చ॥ విధియు హరుండు మున్నయిన పిన్నలు పెద్దలు వేని మాయ నె
వ్విధి వివశాత్ములౌదురొ భువిన్ విభుఁడాతని నా సమీరభు
క్పృథుకముచే సుపర్ణు జళిపించినటుల్ జడిపింపఁజూచె నా
యధమసురారి యక్కటకటా! తన మాయబలంబు పెంపునన్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ఉ॥ నింగికి నెక్కి యొక్కపరి నిప్పురవల్ గురిసెన్ ధరాస్థలిం
బొంగి జలంబులుబ్బఁగను భూతపిశాచము లాజి నెమ్మెడన్
మ్రింగుఁడు మ్రింగుఁ డంచ దఱచి క్రీడలొనర్పఁగఁ జిమ్మచీఁక టొం
దుం గొనసాగఁగాఁ గురిసె దుమ్ము నెమ్ములుఁ జీము నెత్తురుల్.

ఉ॥ చాచినచేయి గన్పడని సాంద్రతమం బట నావరింపఁగా
బూమలు జిందు దొక్క రణభూమి శిలల్ గురియించి వాఁడు దో
బూచుల నాడు చూడె రఘుపుంగవు కోడను బెగ్గిల్లి శా
ఖాచరకోటి చావొదవెఁగా యని చింతిల నంత రాముఁడున్. 245

మ॥ ఒకకోలన్ దనుజేశు మాయలవి సూర్యుం డంధకారంబు మా
డిక్కిఁ జెండాడి దయామయాంబయిన దృష్టిం గాంచినం గీశ భ
ల్లుకసేనల్ జనె నం దవర్ణ్యగతి లోలో సంగరోత్సాహ మెం
తో కొనల్సాగ సుమిత్రసూతి కపివీరోపేతుఁడై వచ్చెఁ దాన్. 246

క॥ అన్నయనుజ్ఞం గొని చనెఁ
బన్నగరాజాంశుఁ డలిగి బలరిపురిపుపై
సన్నిశితాస్త్రంబులఁ గొని
వెన్నడిరా నంగదాది వృషాట భటుల్. 247

శా॥ రాజీవాక్షుఁడు పీనవక్షుఁ డలహార్యక్షుప్రతాపుం డతం
డాజానుప్రవిలంబ బాహుఁడు హిమాహార్యాభ గౌరాంగుఁ డా
రాజత్కీర్తి సుమిత్రబిడ్డఁ డటు లింద్రద్వేషి డీకొఁనన్
జేజేసూ డపు డాజిక న్పె వివిధాస్త్రిశ్రేష్ఠులన్ వేవురన్.

క॥ ఖరనఖ రాయుధధగులయి
తరులు ధరాధరము లూని తరుచర బలముల్
ఖరకర కులశేఖరు నా
ఖరహారు జయవెట్టి పఱుఁవఁగడఁగె గెల్పికిన్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ నాకేశరిపు బలమ్ములు
నాకీశబలమ్ము దొడరి యన్యోన్యవినా
శాకాంక్షు లగుచు నీడం
బోక హుటాహుటిఁ బెనంగి పోరిరి కడిమిన్.

తే॥ కొంతవడి కా వనేచరకోటి కొసర
కసుర విసరంబుపైన ఱాల్ విసరివిసరి
కాలఁ దాఁచియు గ్రుదియుఁ గఱచివిఱచి
మూఁకఁ జీకాకొనర్చె నవ్వీఁకఁ గలన

ఉ॥ భండనభూమిఁ బట్టుఁ డిదె పట్టుఁడు కొట్టుఁడు కొట్టుఁడీ తలన్
జెండుఁడు పట్టి బాహువులఁ జీల్చుఁడి యన్న భటారవంబుది
ఙ్మండలి మ్రోసె నిండె నరఖండము లందుఁ బ్రచండ రుండముల్
మెండుగ మ్రోసెఁ గాంచియది లేఖులు మోదవిషాదముల్ గొనన్.

తే॥ రజముపడి గోతఁ బేర్కొన్న రక్తమెల్ల
నిగురుగప్పిన నిప్పులపగిది నొప్పె
నాజి క్షతగాత్రముల వీరరాజి యొప్పెఁ
దొగరుపూలను బూఁతమోదుగుల పగిది. 253

—: లక్ష్మణుఁడు మేఘనాదునితోఁ బోరుచు నతని శక్తిచే మూర్ఛిల్లుట :—

శా॥ ఆ రామానుజ మేఘనాదు లపు డన్యోన్యాహవోత్సాహ మెం
తే రేకెత్తఁగఁ దాఁకి బిట్టలుక వెన్నికుండఁ బోరాడి రా
పోరన్ రావణి యెన్నొమాయ లనయంబున్ జల్పెఁ గ్రోధాతురుం
డై రామానుజుఁడున్ మడంచెను దదీయస్యందనం బమ్మెయిన్.

క॥ రథమడఁచి సూతునొడిచియు
రథి విరథునొనర్చి నిలుపఁ బ్రాణమ్ములతోఁ

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

బృథుశక్తి నేసి లక్ష్మణుఁ
బృథివిన్ మూర్ఛిల్లఁ జేసెఁ బిశితాశనుఁడున్. 256

తే॥ వీరఘాతిని శక్తి యవ్వీరు బొమ్మఁ
జొరఁబడం బడె నాతఁడు పొమ్మసిల్లి
యంత నిర్భయవృత్తి నా యఘనాదుఁ
డాత్మసమ యోధకోటితో నతనికడకు.

ఆ॥ అరుగుదెంచి వీరు నతనిఁ గొంపోవఁ జూచి
యోధకోటితోడ నొక్క మొగిని
దలఁగి మెత్తనోడి తలమెత్త నేరక
యేగె సిగ్గుపడుచు నింద్రజిత్తు.

ఉ॥ ఎవ్వని కోపపావకము దేర్చు జగంబుల నన్నిటిన్ సతం
బెవ్వనిఁ గొల్తు రాసురనగోరగసిద్ధగణమ్ము లవ్విభు
జివ్వ జయింపనేరకు? నేస్తురే? గాంచఁ దదీయలీలలెం
దెవ్వరు, నా దయామయు దయామయు దృష్టినె వానిఁ గానన్.

ఉ॥ సందెవడంగ నా యుభయసైన్యములున్ బవరంబుమాని చే
రం దమ పొందుపట్టులను రామపరాత్పరుఁ డా దయాబ్ధి లో
నం దనతమ్ముఁ బేర్కొని కనంబడఁడే మనునంత నంజనా
నందనుఁ డేగి తెచ్చెను రణక్షితిఁ బడ్డ సుమిత్రబిడ్డనిన్. 259

ఆ॥ అంతనను జపాటు నారసి పలువంత
నందురు భగవంతు పాటుఁ గాంచి
చెప్పె ఋక్షపతి సుషేణుఁడనన్ వెజ్జు
దివిజపురిని గలఁడు తేఁ బనుపుము. 260

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

—: హనుమంతుఁడు సంజీవకరణిని దెచ్చుటకు ద్రోణాద్రికేగుట :—

ఉ॥ నావుడు నా సుషేణు భవనంబుసమేతముగాఁగఁ దెచ్చి యా
పావని స్వామి మ్రోలనిడ, వచ్చి యతం డట రాఘవాంఘ్రి రా
జీవములన్ శిరంబిడి వచించె తదౌషధనామముం జికి
త్సావిధ మల్ల మందుమల తావును, దెమ్మెరపట్టిఁ దెమ్మనెన్. 261

క॥ అంజనకొడుకుం బ్రభుపద
కంజము లెదనిల్పి యేగఁగా నీవార్తన్
సంజుడుదిండులదొర కొకఁ
డంజలి యొనరించి తెలిపె, నపు డాతండున్. 262

—: కాలనేమి వృత్తాంతము :—

ఆ॥ వెడలెఁ గాలనేమి కడకునుఁ దనవచ్చి
నట్టికతముఁ దెలిపె నపు డతఁడనె
నీదు కనులకెదుట నీపురిఁగాల్చిన
వీరుఁ డతని నడ్డువా రెవారు?

వంశస్థ వృత్తము :—

భజింపుమా రాము శుభంకరుండవై
త్యజింపుమా! నెమ్మది వ్యర్థకల్పనం
బజున్ హరిం దామరసాక్షు శ్యామలాం
బుజాసితాంగున్ మదిఁబూని రాఘవున్.

క॥ మేలుకొను మోహమయ నిశ
మేలు కొను మదాభిమానమిథ్యామమతల్
దూలిచి, మెవ్వం డవ్విభుఁ
దూలుచుఁ? గాలాహి కాలు దురమునఁ గలనేన్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ అనవుడుఁ గడునల్గిన న
మ్మనుజాశనవిభునిఁ గాంచి మడిపెడు న న్నీ
చెనఁటి తనపన్పు సేయమిఁ
దునుఁగుట మేల్గాదె రామదూతునిచేతన్.

మ॥ అని లో నెంచుచుఁ గాలనేమి నిజమాయన్ వాయుజుం డేగు తె
ర్వున సృష్టించి సుఖాశ్రమంబు మదుఁగుం బూఁదోఁటఁ గూర్చుండె నం
దున మాయాముని వేషముంగొని, మగుతూ్సనుండు నా తెర్వునం
జను చాయాశ్రమముం గనుంగొని ప్రయాసల్ వాయ నీ ర్ద్రావఁగన్.

తే॥ తలఁచినంతన య మ్మాయదారి తపసి
కపటమెంచెను బెనుమాయకాని దూత
వానితోడనె, యంత నా పావనియును
మ్రొక్కె, మాయావి పాడె రాముని చరిత్ర. 268

తే॥ రామరావణ ఘోరసంగ్రామ మిపుడు
జరుగుచున్నది రాముఁడె జయముగాంచు
శంకవలవదు తెలిసితి జ్ఞానదృష్టి
ననుచు నీ రడ్గినం గుండి హనుమ కిచ్చె. 269

క॥ ఆ కుండిలోని జల మా
పొకున్న దనంగ నతఁడు పొ మ్మా సరసిన్
నీ కడుపార జలంబులఁ
గైకొని మునుఁగాడి రమ్ము కైకొను దీక్షన్.

ఉ॥ దీక్షనుగొమ్ము మంత్ర ముపదేశమొనర్తు ను జ్ఞానసిద్ధిగా
వృక్షచరేశ! యన్న మునివేషి, కొలంకునడిగ్గి కీశహా
ర్యక్షుఁడు దాన నక్రి యొకఁ డంఘ్రినిబట్ట విదుల్చి కూల్చెఁ, బా
పక్షతి మానిశాప మదివాసి వెలింగెను దివ్యభామమై.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తే॥ దివ్యతను వూని దివిని దేదీప్యమాన
య్యై విమానంబు నెక్కి యిట్లనియె హనుమ!
నిన్నుఁ బొడగంటి నిడగంటి నిఖిలపాప
చయము గడఁగంటి న మ్మౌనిశాపమునకు.

ఉ॥ నిక్కపుమౌని గాఁడు రజనీచరుఁ డీతఁడు నాదుపల్కులన్
నిక్కముగాఁ దలంపుము వనేచరశేఖర! యన్న నాతఁ డా
తెక్కలి జోగిపాలి కరుదెంచి సుబోధ మొనర్తు గానిలే
తక్కక పుచ్చుకొమ్ము గురుదక్షిణ ముం దని పట్టె యాతనిన్.

ఉ॥ తోఁకను జుట్టి తచ్ఛిరముఁ దూకొని లాఁగిన రామరామ! యం
చా కిరుగాళ్ళుఁ బేర్కొని నిజాకృతితోడ గతించె నాతఁడ
ప్డా కపి యేగి మందుమల నారయలేక త దౌషధంబురూ
పా కుధరంబె తెచ్చె మొదలంటఁ బెకల్చి యయోధ్యమీఁదుగన్.

—: వినువీధి నేగయు హనుమంతుని భరతుఁడు గాంచుట :—

శా॥ ఆ కొండంగొని తన్నిశీథిని నయోధ్యారాజ్యసీమన్ వడి
న్నాకాధ్వమ్మున నేగు నా యనిలజుం డై తేయుఁడన్ భ్రాంతి నా
కై కేయీసుతుఁ డెంచి యల్లునిడకే కాండంబొకం డల్లె తా
డాకర్ణాంతములాగి వైచెఁ గపి రామా! యంచు మూర్ఛిల్లఁగన్.

ఉ॥ ఆవిధి రామనామ మనయంబు జపించుచు నేలఁబడ్డ నా
పావనిపాలి కాతురతఁ బర్విడివచ్చి నృపాలనందనుం
డా వివశాత్ముఁ దీసి యెదనంటఁగ లేపిన లేవకున్న బా
ష్పావృతలోచనుండు మలినాననుఁడై కసిగందు మేనితోన్. 276

క॥ మున్నే విధి రామున్నకు
నన్నీవిధి విముఖుఁ జేసినాఁ డావిధియే

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

యున్నాఁడీ వెతఁ గూర్చి. సి
న్నెముపున్నెము నెఱుఁగనట్టిఁడ నేఁన్. 277

తే॥ ఎడ నుడి నొడల్ల రాఘవునడుగులందుఁ
గొల్చు మెడలేని మచ్చికఁ బూను దేని
మెన్న మాయన్న రామన్నకన్న మిగుల
న్నెముంబున్నె మెఱుఁగనియతఁడ నేని.

తే॥ అతఁడు నాపయి ననుకూలుఁ డౌనయేనిఁ
డలికలు వాయుఁగాక యీ ప్లవగవర్యుఁ
వఁగ రాఘవు జయవెట్టు చలఁతవాసి
లేచి కూర్చుండె నప్డు డా వలీముఖుండు.

ఉ॥ అమ్మయి రాఘవావరజుఁ డాతనిఁ గౌఁగిటఁబట్టి కన్గవం
గమ్మగ బాష్పవారి పులకల్ గగురన్ మెయి మేరమీఱి లో
నుమ్మడి గ్రమ్మఁ బ్రేముడి ప్రభుం దలపోసి వచింపవయ్య! సీ
తమ్మకు రామచంద్రునకు హర్షమె? హర్షమె తమ్ముగుఱ్ఱనున్.

చ॥ అన హనుమయ్య సంగ్రహమహార్థము రామచరిత్రమెంచి చె
ప్పన భరతుండు లోఁ బరితపించె విధాత సృజించెనేల నన్
నివడకుండ నిట్లు రఘువర్యున కక్కఱఁ గానివాని నం
మను దగువేళ గాదిదనుచున్ మది బింకముఁ బూని క్రమ్మఱన్.

క॥ డవగుఁజుమి నీ వరుగఁగ
డసినఁ గార్యంబు బుడియుఁ దనయా! నిన్నున్
డిఁజేర్తుఁ గొండతో రవి
డవకమును బాణశక్తి భూపతికడకున్. 282

మ॥ నుడుం బావని నా భరం బలుఁగు మోయంజాలునే యంచు నా
త్మ నహంభావముఁ బూని క్రమ్మఱ సమాధానంబుఁ గావించె రా

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ముని లోకోత్తరశక్తి నెంచుచుఁ గరమ్మున్ మోడ్చి యిట్లాడెనో
యనఘా! నీమహిమంబునం జనుదునయ్యా! శాణవేగాననే. 283

చ॥ అని భరతుండు వీడ్కొలుప నాతనియంఘ్రుల శీర్షమంటఁగా
వినతియొనర్చి యేగెఁ గపివీరుఁడు మాటికిఁ దత్ప్రభావమున్
ఘనభుజశక్తి రామపదకంజ సమాహిత చిత్తవృత్తి నా
యనుపమ శీలసంపదను స్వాంతమునందున మెచ్చు చెంతయున్.284

—: రాముఁడు మూర్ఛితుఁడైన తమ్మునిగూర్చి విలపించుట :—

ఉ॥ ఇందు రమూత్తముండు ప్లవగేశ్వరుఁ డానడిరేయి కేని రా
మిం దలపోసి తమ్ముని సుమిత్రకుమారుని నక్కుఁబట్టి తా
నందఱివోలెఁ బ్రతిలె నరానుకృతిన్ బొనరించు చన్న! నా
కుం బొకవేళనైన గనుఁగో సయిరింపనివాఁడ వౌదుగా.

క॥ తొల్లి మదీయ హితార్థము
తల్లిని దండ్రిం దొఱంగి దారుణవనులం
దల్లాడి శీతవాతము
లెల్ల సహించిన యనుంగ దిపు డెందేగెన్?

ఉ॥ ఈమెయి నార్తవాణి విని యేలొకొ! లేచి వచింపవన్న! యీ
నీ మృదులస్వభావమును నెయ్యముఁ దియ్యము నెందుఁబోయెనో
యీమెయిఁ దమ్ము గోల్పడుదు నిట్లు వనంబున కేగి యున్న తీ
రే మది ము న్నెఱింగిన భరింతునె యాపితృవాజ్ఞఁ దీర్పఁగాన్.

తే॥ సుతసతీ బంధుజనములు సొత్తులెల్ల
పలుమఱున్ దేశదేశాల వచ్చు విచ్చు
ననుఁగు తోఁబుట్టువాఁ డొకఁ డబ్బఁడెందుఁ,
దమ్ముఁడా లెమ్ము కన్గొమ్ము సొమ్మువాసి. 288

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ఉ॥ నిన్నెడబాపి నన్నిటవవిన్ బ్రతికించినయేన్ విధాత నా
కన్నతిమన్కి యా గఱులుగాలిన పక్షిని రత్నహీనమౌ
పన్నగముం, గరంబు దెగిపడ్డ గజంబును బోలు నయ్యయో
మిన్నక తమ్ముఁ జంపుకొని మెల్తు నుసై మెటయోధ్య కేగుదున్.

శా॥ ఆలుంగోల్పడి గానలం దను నపఖ్యాతిన్ సహింపంగనౌ
నాలింబాసిన వంత యంతటిదిగా దా లోకపారుష్య మొం
డీ లీలన్ భువి నీవు కూలుటకునౌ నీ వంత యీ చెడింటిం
జాలున్ సైఁపఁగ నిష్ఠురాత్మ యిది యో సౌమిత్రి! నిన్నే మనన్.

చ॥ పరమహితుండు సోదరుఁడు భద్రవిధాయి యటంచు నమ్మి నా
కరమున నీకరంబునిచి గారవుబిడ్డని నెట్లొ చూతో! యం
చిరవుగ నొప్పగించె నని కేగెడు వేళ సుమిత్ర, యామె కే
పెరవున నేమొగాన వినిపింతును నీ కుశలమ్ము దమ్ముఁడా! 291

తే॥ అనుచు నీరీతి భక్తదుఃఖాపహారి
కన్నుదమ్ముల నశ్రువుల్ గ్రమ్ముకొనఁగ
నరునిలీలను సచ్చిదానందమయుఁడు
వందురుచుఁ జూపె శ్రితకృపాపరత నందు.

తే॥ అకలమ్ములఁ దిను నవ్వనాటకులము
లాకులము లయ్యె విభుఁడట్లు లాకులపడ
మందుమలతోడ మారుతి యందు డిగ్గె
కరుణరసమున నుత్సాహ మరిగొనినటు.

—: సుషేణుఁడు సంజీవనిచే లక్ష్మణుని మూర్ఛఁబాపుట :—

చ॥ పరమకృతజ్ఞతం దెలిపె పావని కా విభుఁ డంత నా భిష
గ్వరుఁడు సుషేణుఁడుం బలునుపాయములం బొనరించి రాఘవా

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

వరజుని సొమ్మఁదేర్ప నరపాలుఁ డెదన్ గదియించెఁ దమ్మునిన్
దరుచర భల్లుకావళి ముదంబును గాంచె, మరుత్తనూజుఁడున్.

క॥ ఎందుండి తెచ్చె నదుల
కందుననే డించివచ్చె నపుడు సుషేణుగ్,
డెందమడల రావణుఁ డీ
చందమువిని పరితపించి స్వాంతం బెరియన్.

—: రావణుఁడు కుంభకర్ణుని నిద్రమేల్కొలుపుట :—

ఉ॥ వ్యాకులచిత్తుఁడై చని నిజావరజాతుని కుంభకర్ణుఁ బల్
పోకల నిద్ర మేల్కొలుపఁ బూని ప్రయత్నము లెన్నొ సేయఁ
డాకడ కెట్లొ మేలుకొని యాకృతిఁదాల్చిన మిత్తియో యనన్
భీకరుఁడై దశాస్యుఁగని నీ మొగ మేలొకొ! వాఁడె నంచనెన్

క॥ ఆ దశశీర్షుఁడంత జనకాత్మజ ముచ్చిలి లంకఁ దెచ్చు నాఁ
డాదిగ నాటికిన్ జరిగినట్టి యుదంత మదంత తెల్పి మ
త్ర్యాదభటాగ్రణుల్ మడిసి రన్న! యనేకులు కోఁతిబంట్ల చే
సోదర! యేమనందు నిఁకఁ జూడఁగ లే దవకాశ మింతయున్. 2 7

మ॥ అతికాయుండు మహోదరుండు మనవాఁడక్షుండు ధూమ్రాక్షుఁడ
దితిజశ్రేష్ఠు లకంపనప్రముఖ యోద్ధృగ్రామణుల్ సంగర
క్షితిలో నీలిగి రెందఱో యనఁగ నెంచెం గుంభకర్ణుం డయో!
క్షితిజాతన్ జగదంబఁ దెచ్చి యితఁ డాసించున్ శుభం బింకను.

చ॥ అని యిటు రావణానుజుఁడు వ్యాకులుఁడై యనె నన్నకిట్లు వే
లానరుపవైతి వో నిశచరోద్వహా! నన్నిటు నిద్రఁ బాపితే
పని కనిలాత్మజాదులనె బంటులుగాఁగొని యేలు స్వామినే
మనుజునిఁగాఁ దలంతె! యభిమానము మాని భజింపు మావిభున్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ మున్నె నిదురమేల్కొల్పక
సన్నిగతిఁ జేటు తెచ్చినా విప్పుడన్నా!
అన్నలినభవ భవామర
సన్నుతగుణుఁ గంటగించి జడమతి వగుచున్.

క॥ వివరింపఁ దెలిపి లేదిఁక
దివిషన్మని నారదోపదేశము నేనిన్,
గవ్వుఁగిటఁ గొను నన్నొకపరిఁ
గవియుదు నాశ్యామలాంగుఁ గని ధన్యుఁడఁ గాన్.

తే॥ శ్యామలామల కోమల చారుగాత్రు
నమల శతపత్రపత్రాయ తానవద్య
నేత్రుఁ దాపత్రయలతాలవిత్రభూత
పూతచారిత్రుఁ గన్గొనఁ బోవువాఁడ.

క॥ కనుఁగొని ధన్యుఁడ నయ్యెద
నని రామాకారగుణము లాత్మఁ దలఁచు చా
యనఘుఁడు తన్మయుఁ డయ్యెను
మనుజాదవిభుండు పనిచె మదిరామిషముల్.

మ॥ మదిరాపానము మాంసభక్షణముతో మత్తిల్లి గర్జించు చ
య్యదనం బోరికిఁ గుంభకర్ణ రణయోధాగ్రేసరుం డేగె దు
ర్మదుఁడై తోడు నెవానిఁ గైకొనక యమ్మేఁ గాంచి తోఁబుట్టు నం
దెదురం బోయి విభీషణుం డెరఁగి యెంతే భక్తిఁ దన్ దెల్పుకోన్.

చ॥ అనుజుని రామభక్తుఁ డనుహర్షమునన్ ముదమారఁ దీసి య
క్కున గదియింప వాఁడుఁ పెనుగూర్మి విభీషణుఁడాడె నన్న! నేఁ
దనకు హితమ్ము వల్కునెడ దానవనాథుఁడు పట్టి తాఁచఁ గ్రా
ననదతనంబునన్ శరణమంటిని, మంటిని రాముసన్నిధిన్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ దీనాననుఁ ననుఁ గని యా
దీనావనదీక్షితుండు దిక్కయి కాచెన్
దానవశేఖర! యన నా
దానవుఁ డనె, నీవచుమ్మి ధన్యుఁడ వనుజా.

సీ॥ రవికులభూషణుఁ త్రైలోక్యభూషణుఁ
గొలిచి విభీషణ! కులవిభూష
ణుఁడవైతి వీవ ధన్యుఁడవు మాన్యుఁడ వీవ
సకలదానవకు లోజ్జ్వలుఁడ వీవ
తెలివిఁ దెచ్చితి వీవు కులమున కెల్లను
గొలువు త్రిశుద్ధిఁ గాకుత్స్థవిభుని
మిత్తి తలమునెక్క మెత్తని మాటల
నాలించునెట్టు ల య్యసురవిభుఁడు

తే॥ నేనునుం గాలవివశుఁడ నైనవాఁడఁ
దొలఁగు మిఁక వత్స! నా కేమిదోఁపకుండె
మనుము శ్రీరామవిభుఁ గొల్చి మాన్యుఁడ వగు
మన విభీషణుఁ డేతెంచి యధిపుకడకు.

తే॥ ధూమ్రధరాకారుఁ డా కుంభకర్ణుఁ డనికి
నేగుదెంచెను దేవరా! యవధరింపుఁ
డనఁగ నానుడి విన్నంత హనుమదాది
వనచర బలంబు లసురపైఁ బఱచె నంత. 308

—: కుంభకర్ణుని యుద్ధము :—

క॥ పటపట పలుగొఱుకుచు మ
ర్కట భల్లబలమ్ము లొకట గ్రమ్మిచు నేయన్

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

బటు గిరికూటముల మదో
త్కట మర్కటఫలోపహతుల గణియింపనటుల్. 309

ఉ॥ వాఁడవి చీరికింగొనమి వాడి భువింబడ గాఢ్వపట్టి పెన్
వాఁడిమి గ్రుద్ద నయ్యసుర వానినెదుర్కొని మాఱుగ్రుద్దె, న
వ్వాఁడును నేలసొమ్మసిలఁ బట్టి యనిన్ నలనీలముఖ్యులా
వాఁడిమగండ్ల నందఱను బాదముఁబట్టి పొకార్చె నయ్యెడన్. 310

చ॥ ఎదురయినట్టివారి నిలనీడ్చి పొకార్చ బలం బదెల్ల లో
నదవదలొచుఁ బాఱెను భయాకులమై యెదురంగ నోడి య
య్యదనున నంగదాది సుభటావళి నెల్ల కపీశుతోడఁ తన్
విదులిచి కుంభకర్ణ రణవీరుఁడు చంక నడంచె భానుజున్.

క॥ ఎవ్విభు వక్రభ్రూకుటిఁ
ద్రెవ్వునొ కాలంబు నతఁడు క్రీడించెడి నా
చివ్వ నరలీలఁ జూపుచు
నవ్విధి నహులందు గరుడుఁ డాడినయట్టుల్.

తే॥ మిత్రికే మిత్రియగునొ యే మేటిభ్రుకుటి
భంగ, మాస్వామి కీభంగి సంగరంబు
వన్నెదెచ్చునె? త్రైలోక్యపావనంబు
భవజలధిపోతమౌ కీర్తిఁ బఱపఁగాక.

ఉ॥ అమ్మెయి సొమ్మఁదేరి యనిలాత్మజుఁ డేగెఁ గపీశు గోయ నం
దఖిహిరాత్మజుండును స్పృహంగొనుచుం దన చావుమూఁడుటన్
నెమ్మది నిశ్చయించి రజనీచరు కక్షమునుండి జాఱి క
ర్ణమ్ములు ఘ్రాణముల్ గొటికి గ్రక్కునఁ బై కెగయంగ నాతఁడున్.

ఆ॥ అడుగువట్టి యీడ్చి యవనిపైని బొకార్చ
లేచి మగుడ నా వలీముఖేశుఁ

2020. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

డా సురారి మోఁది యధిపుఁ జేపెట్టుచుఁ
బఱచె నొక్క మొగిని బ్రభునికడకు.

క॥ ముక్కుసెవులు దెగుటఁ గన్గొని
వికటభటుం డాతఁ డలిగి విరిసి పయిఁబడన్
వికటాకృతి నాతనిఁ గని
వికలాకుల మయ్యె ఋక్ష వృక్షచ రాళుల్. 316

క॥ జయజయ రఘురామా! యని
జయవెట్టుచు హుంకరించి చని మార్తు పయిన్
బయికొని విసరిరి తరుగిరి
చయమును గపిబలము లొక్కసారి పొదువుచున్. 317

ఉ॥ సంగరరంగమం దసుర శౌండుఁడు క్రుద్ధ కృతాంతుపోలికిన్
మ్రింగఁ బ్లవంగకోటెని దరిం జొరఁబాఱెడు పిట్టలట్టు వా
రంగిలి దాఁటిపోయి శ్రవణాస్యనసా వివరాళినుండి యే
భంగములేక వెల్వడిరి బల్మి నెలుంగులు నా ప్లవంగులున్.

ఉ॥ కొండలఁ బట్టిమ్రింగి మఱికొండలఁ ద్రొక్కి ధూళిఁబోరల్చి కొండఱం
గొండలమొంద మైనలఁచి కూటనిశాటుఁడు విశ్వమెల్ల మ్రింగం
గం దలకొన్నవాఁ డనఁగ గర్వితుఁ డౌనెడ గండుమీఱి నాఁ
డందునఁ బోర నిల్వఁ డొకఁ డడ్డినఁ బిల్చినఁ బల్కఁడొక్కఁడున్.

మ॥ కపిసేనల్ వికలమ్ము లౌటెఱిఁగి రక్షస్సేనలుం బోరికై
యపు డేతెంచిన రామచంద్రుఁ డటు దైన్యంబందు సైన్యంబులం
గృప నీక్షించి విభీషణాదులకు నీ రీతిన్ వచించెం, జనుం
డిపు డాజిన్ మనసేనఁ జక్కపఱచున్ డీక్షింతు వాఁ డెవ్వఁడో.

క॥ ఖల బలదళములఁ గాంచెదఁ
గలవలపడకుండ బలముఁ గాచుఁడు వి

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ల్లలుగులఁ గొని వెన్నున న
మ్ములపొదిఁ గీలించి వెడలె మొగ్గరమునకున్.

—: రాముఁడు కుంభకర్ణునితోఁ బోరి వధించుట :—

ఉ॥ సింగపుఠీవి నేగి రఘుసింహుఁడు మార్తు చెవుల్ చెవుడ్పడన్
ఠంగున టంకరించి తన నారిని సింగిణి నెక్కువెట్టి వే
యంగ నలుంగు లవ్వి గరుడన్విత కాలభుజంగ కోటినాన్
సంగరరంగమున్ విరిసి చంపె నిశాట పిశాచ కోటులన్. 322

క॥ ఆ రాచకొమరుఁ డేసిన
నారాచ పరంపర నటు నరభుజుల తలల్
బోరలు గాల్లుం జేతులు
నారయ వేవ్రక్కలయ్యె నాశరలీలన్. 323

క॥ శతఖండములయి కొండలు
క్షతగాత్రులు కూలి రవనిఁ గ్రమ్మలు లేతుర్
క్షతగాత్రు లయ్యుఁ గొండలు,
క్షతు లోపక పోరువిడిరి కాతరులగుచున్. 324

క॥ తూపొడలన్ గాడఁగనే
యోపక గర్జింత్రు కొండ బోటుపఁ బలువన్
వేపల్లుచు గబంధంబులు
నాపుఁడు కొట్టుందు పట్టుఁ డను రుండంబుల్. 325

మత్తకోకిల :- మానవాద బలంబులం బరిమార్చి యట్టు నిమేషమం
దా నిషంగమునందుఁ దూరెఁ ద దాశుగమ్ములు గ్రమ్మఱన్
దానవావళి యట్టు తీగుటఁ దా మదిర్గ దలపోసి షం
క్త్యాననానుజుఁ డల్గి పైఁబడె నాజి భీషణమూర్తియై.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ఉ॥ బిట్టలుకం బెకల్చి పృథివీధరకోటి వనాటకోటిపై
నెట్టిన నట్టువచ్చు నవనీధరముల్ దునుమాడి రాముఁ డా
పట్టున నొక్క కోల, నరిపై ధనువెక్కిడి యంపవానలన్
ముట్టిన వానిమేన శరముల్ చొరఁబాఱె మొయిళ్ల మించునాన్.

తే॥ శరము లాదయాశరధి దాశరథి శరధి
వెడలి రాకాసియెదఁ జొచ్చి వెలికి వెడలె
వారిదవిలీనమౌ తుణప్రభల పోల్కి
నల్లద్రావుడు నల్ల మై నల్ల కాటుఁ
గజ్జలాద్రిని జేగురుల్ కారినట్లు.

తే॥ వికలుఁడైనట్టు గని ఋక్ష వృక్షచరులు
వాని దరి కేగ నగుచు నవ్వారిఁ బట్టి
పుడమిఁ బడఁద్రోసి యేనుంగువోలెఁ ద్రొక్కి
యన్న జేపెట్టుచో రావణానుజుండు. 329

క॥ వృక్షాటాన్వయసీమను
రక్షోదుర్భిక్ష మిద్ది గ్రమ్మఱఁజొచ్చెన్
రక్షింపు మో కృపాంబుధి!
రక్షింపుము దీనలోక రక్షాదీక్షా! 330

మ॥ అనుచుం గూయిడుచున్ రఘూత్తముని వృక్షాటర్క్ష సందోహముల్
దనుజాధీశున కోడి గాడుపుమెయిన్ దబ్బిబ్బులౌ మబ్బుపో
ల్కిని దబ్బిబ్బయి పాఱె నబ్బలము లా లీలన్ మొఱల్ వెట్టుచో
విని కారుణ్యపయోధి దాశరథి చే విల్లమ్ములం బట్టుచున్. 331

ఉత్సాహ :-

వానరాది సేన వెంటఁబట్టిరా నరాధిపుం
డా నరాదయోధుఁ దాఁకి యల్క యుగ్గలింపఁగన్

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

భూని చాప మెక్కు వెట్టి పూని నూఱుతూపులన్
మేన గాడ నేయు నతఁడు మిగులఁ గినిసి పైఁబడన్. 332

గీతమాలిక :—

కొండలల్లాడ నూఁగాడఁ గువలయమ్ము
పర్వి వాఁడొక కొండను బట్టి తేఁగఁ
దద్భుజం బొండు దూఁటాడి తరణివంశ్యుఁ
డొంటి కేలనె యాశైల మూని యసుర
పఱచివచ్చినఁ ద్రెంచె నపరభుజమును
నిరు బుజాలును దెగఁ బలహీనమైన
మందరముమాడ్కి నా దైత్యమండనుండు
విశ్వమును మ్రింగఁజూచు నాన్ భీమదృష్టి.

మ॥ సుఖధామముం గని బొబ్బరించి వివృతాస్యుండై పయిం బర్వుచో
మఖవన్ముఖ్య సుపర్వసంఘ మది యమ్మెఁ జేసె హాహాకృతిన్
మఖవద్భీతి దయాబ్ధి లో నెఱిఁగి కర్ణంబంటఁగా లాగి విల్
ప్రఖరాస్త్రంబులఁ బెక్కిటిన్ విడిచె దద్వక్త్రమ్మునం గాడఁగన్.

ఉ॥ అంతటితో భువింబడక యప్పిశితాశనుఁ డంపఱిన్ మొగం
బంతయు నిండ జీవయుతమౌ ఘనకాల నిషంగమట్టు ల
త్యంత భయంకరాకృతిని దద్దయుఁ బర్విడి రాఘవూద్వహుం
డెంతయు నల్గి తచ్ఛిరము నేసి శితాస్త్రమునన్ దెగల్చె మేన్. 335

క॥ తలను గబంధమునుండి తె
రలుపఁగ మణిఁ బాయు ఫణి తెఱంగునఁ బాగులన్
బొలదిండి జేని మ్రోలనె
తలపడె మొండెమును బఱువఁ దలపడ నాజిన్. 336

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ఉ॥ మొండెము తుండెతుండెలుగ వ్రాలఁబడం దునుమాడె రాఘవుం
డొండు నగంబు బిట్టువిసి యుర్విని బడ్డవిధంబుఁ దోఁప నా
తుండెల క్రిందునన్ నలిగి త్రుంగిరి
కీశులు గొందఱందు నా, గండరి దైత్యుతేజ మది కన్గొన నవ్విభు
మోమునఁ జొచ్చె దాన్.

శా॥ భేరీరావముతో జయారవముతో విన్వీధి వేల్పుల్ సుమా
సారంబున్ గురియించి హృష్టమతులై శ్లాఘించి వీడ్కోల విభున్
శ్రీరామావిభుఁ బాడుచున్ సురముని శ్రేష్ఠుండు విచ్చేసి దే
వా! రక్షోవధముం బొనర్పవె! దయావారాశి! యంచుం జనెన్.

ఉ॥ కోసలరాజనందనుఁడు కోమలమూర్తి విశాలకీర్తి ని
ర్వాసితవైరివిక్రముఁడు వారిజపత్ర విశాలలోచనుం
డా సమరాంగణంబున శ్రమాంబువులన్ జెమరింప మోమునన్
వాసిని మేన శోణితకణమ్ములు జిమ్మ నెలర్చె నత్తఱిన్.

మ॥ ఇరుగేలన్ విలునమ్ములం ద్రిప్పుచు వడిన్ ఋక్షప్లవంగావళిన్
గరుణాధాముఁ డెలర్చ వేమొగములం గాణోదస్వామిలేన్
దరమున్ మీఱెఁ దదాభ వాఁగొనఁ గృపాధాముండు దేవుం డటుల్
దురితస్వాంతుల నానరాదులనె ముక్తుల్ గాఁ బొనర్చెం గృపన్.

తే॥ నీచ రజనీచరాళికే నిజపదంబు
నొసఁగెఁగద రామచంద్ర దయోదధి యటు
వీడి యావిభు నన్యులన్ వేఁడువారు
మందమతు లనఁదగువారె మహిఁ దలంప

క॥ అయ్యిరువాగులవారును
గయ్యంబులుమాని పంజఁగన్గొని చనఁగా

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

నమ్మై నెలవుల కట రా
మయ్యుదయంగ గపిబలంబు లలసటఁ వాసెన్.

క॥ పావకము తృణము చేవలె
నావిభుఁ గృపఁ గపిబలంబు లంతకు బలియన్
రేవగ, లసురబలంబు ల
ఞావిధి స్వముఖోక్తి ధర్మమట్టు కృశించెన్. 343

ఉ॥ చింతిలె రావణుం డనుజుశీర్షము నక్కునఁ జేర్చి మాటికిన్
స్వాంతములం దదీయ బలవైభవముల్ దలపోసి దైత్య సీ
మంతిను లేడ్చె రాత్రి మెయి మాటికి బొమ్మల మోఁదుకొంచు నా
చెంతకు వచ్చె నంతఁ బితృచింతను దీర్పఁగ మేఘనాదుఁడున్. 344

ఉ॥ వచ్చి బహూపదేశముల వంతలఁ బాపి వచించెఁ దండ్రి కీ
మచ్చునఁ దండ్రి! నా బలము మాదిరి రేపటఁ జూడు తన్నుఁ దా
మెచ్చుకొనంగ నే మగును? మేటివరంబుల సిద్దదైవముః
మచ్చికఁ గొల్చి కంటి నవి మన్నన నీ కెఱిఁగింపనైతి మున్. 345

క॥ ఇటు లీసంభావణములఁ
దటుకునఁ దెలవాఱె, భల్ల తరుచర రక్షో
భటు లిటునటు నిరువాగులఁ
బటపట బలు గొఱుకు చనికిఁ బయికొని రంతన్. 346

క॥ ఆ కాలభీకరాకృతు
లా కపి భల్లూకభటులు నాసురయోధుల్
పైకొను శత్రు జిగీషల
నాకొని రా నట్టు పోరఁ బైకొని రుభయుల్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

—: మేఘనాదుని యుద్ధము- నాగపాశబంధన వృత్తాంతము :—

శా॥ ఆ మాయావి మహేంద్రజేతయతఁడయ్యాకాశమార్గంబునన్
బూమెల్ సేసి రథాశ్వ సూతయుతుఁడై పొంచెం గపుల్ బెగ్గిలన్
భీమారావముఁ జేసి కల్ప జలధి వ్యక్షోభమంబోలె నం
దామై సేసె మహాస్త్రశస్త్ర శర శూలాద్యాయుధంబుల్ వడిన్.

క॥ శర శక్తి పరశు తోమర
పరి ఘూశ్మ కృపాణ ముఖ్య బహ్వాయుధముల్
గురియ శరవృష్టి దశదిశ
లరిది మహామేఘవృష్టియ ట్లలముకొనెన్.

ఉ॥ పట్టుఁడు కొట్టుఁడంచు నుడి పల్కులు విన్పడుచుండె కాని క
న్పట్టకయున్న నా పలుకువాఁ డెవఁడో వెసఁబాటి చెట్టులన్
గట్టుల నేఁబట్టి కపికాండము పైకెగసెన్ నిరాశతో
నెట్టనఁ దిర్గివచ్చెఁ గడు నెంజిలిఁ జిక్కి సురారి మాయచే.

క॥ నిజమాయా బలమున నా
రజనీచరుఁ డస్త్రపంజరంబున నిలిపెన్
గజిబిజి గిరిదరి పథముల
నజయ్యులు కపిభటు లెల్ల రాకులపడఁగన్. 351

తే॥ శక్రు చెఱవడ్డ మందరాచలముభంగి
ననిల జాంగద నల నీల వనచరభట
వరులు లోఁబడఁ జీకాకువఱచి లక్ష్మ
ణార్కజ విభీషణాంగములస్త్రసించి. 352

క॥ వారల జర్జరితాంగుల
వారక కావించి పోరఁ బైకొని యతఁడా

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

శ్రీరామవిభునె కప్పెను
నారసముల సర్పమయ మొనర్చి రణమ్మున్. 353

చ॥ స్వవశుఁ డనంతుఁ డాద్యుఁ డనవద్యుఁ డతం డఖిలాంతరాత్ముఁడై
తవచరితం బొనర్చు వివిధంబుల నిచ్చలు నా నటుంబలెన్
దవిలి భుజంగపాశమునఁ ద ద్భవపాశవిమోచకుండె య
ట్లవశునివోలెఁ గట్టువడె నాహవశోభనుఁడై తనంతఁ దాన్.

కం॥ ఎన్నని పేరుం బేర్కొనఁ
ద్రెవ్వునొ భవపాశ మట్టి శ్రీదేవీశుం
డవ్విభుఁడు విశ్వనిలయుం
డవ్విధి బందాలఁబడు నఁటి వ్యాధి నొరుచేన్.

కం॥ తార్కికులు సగుణచరితము
తర్కింపఁగ నెడకు నుడికిఁ దరముం గామిం
దర్క వితర్కములను విడి
యర్కకులార్కుని భజింతు రల తత్త్వజ్ఞుల్.

ఉ॥ పిమ్మట మేఘనాదుఁడు కపిప్రకరమ్ముల నెల్ల మాటికిం
బిమ్మిటి వోవఁ జేసి వెస వెల్వడి మబ్బులఁ గాలులాడుచో
నమ్మెయి జాంబవంతుఁ డసురాధమ! యాగుమురోరి! కండబ
క మ్మణఁగింతు నం చనుచు గట్టలుకం బలికెన్ సురారియున్.

చ॥ ముదుకఁడ వంచు వీడితివి మూర్ఖ! యిటుల్ బెదరింతె నన్నటం
చదిమిన శాతశూలమును నయ్యది గైకొని జాంబవంతుఁడుం
బదపడి గాడనేసి సురవైరి యురస్థ్సలి మూర్ఛఁ గూరఁగా
నదవదలాడి నేలఁబడ నంఘ్రినిబట్టి ధరిత్రిఁ గొట్టెఁ దాన్. ౩౫౮

కం॥ వరమహిమఁ జావకున్నను
గిరగిరఁ ద్రిప్పుచును వానిఁ గ్రీడను లంకా

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

పురి విసరె, నచటి సురముని
గరుడు ననిచెఁ జిలువత్రాళ్ల కట్టులు ద్రెంచన్. 359

శా. అనాగాంతకుఁడంత రామవిభు డాయన్ వచ్చి చక్కాఁడి యం
దానాగంబుల నెల్ల, నేగె, దుటి మాయాపాశ నిర్ముక్తిగా
నానందించి ప్లవంగకోటి నఖశైలానోక హాశ్మాదులా
నానాచండ శితాయుధాళిఁగొని యింద్రద్వేషులన్ డీకొనెన్.

చ॥ దనుజబల మోడి పఱచెను
దనుజేశ సుతుండు మూర్ఛఁ దేఁగుచు ప్రోలన్
జనకునిఁ గన్గొని సిగ్గఱి
చనె గిరిగుహ జన్న మొందు సలుపు తలఁపునన్. 361

క॥ అంత విభీషణుఁ డావిధ
మంతయుఁగని రామవిభున కనె నిటు విభు! దు
శ్చింతుండు మేఘనాదుఁడు
పంతమున నొనర్చె నొక యపావన మఖమున్.

ఉ॥ ఆ మఖసిద్ధిఁ గాంచ మన కందఱి కాతఁ డజేయుఁడౌఁ బుఁడీ
స్వామి! యటన్న రాఘవుఁడు వాలిసుతానిలజాత ముఖ్యులన్
బ్రేముడిఁ బిల్చి మా కపివరేణ్యులు! మీరు సుమిత్రపట్టితో
నా మఖముం గలంపఁ జనుఁడయ్య యటంచని తమ్ముతో ననెన్.

క॥ చక్కాఁడు మన్న! సురరిపు,
గ్రక్కున సుర లిటు కలంగఁగన్గొన నాకున్
నెక్కొనె వెత యని మొనతో
నక్కపి ఋక్షేశు లుండ నాజ్ఞాపించెన్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

—: లక్ష్మణుఁడు యజ్ఞ విధ్వంస మొనర్చి మేఘనాదునిఁజంపుట :—

ఉ॥ అమ్మెయి రాఘవాజ్ఞఁగొని యమ్మొల నమ్ములపెట్టెఁ గేల వి
ల్లమ్ములఁ దాల్చి యవ్విభు మహామహిమంబుఁ దలంచి లక్ష్మణుం
డమ్మెయి బాసచేసె విభు నానను మేఘగభీర వాణి వే
ము మొమ్మనవాలు దాలుపులు ముమ్మడి బాసట వచ్చి రేనియున్.

ఉ॥ ఇమ్మఖవద్విరోధి సమయింతును రామపదంబు లాన యొం
డెమ్మెయినైన నయ్యనకులేశ పదార్చనఁ దప్పువాఁడ నా
దిమ్మహి నంచు మ్రొక్కి చనియెన్ రఘువీరు పదాంబుజద్వయం
బ మ్మరుదాత్మ జాంగద మయందులు నీల నలాదు లంటెరాన్.

చ॥ అటఁజని రాఘవానుజ వనాటభటుల్ గని మేఘనాదు ను
త్కట నియమవ్రతుండగుచుఁ దత్పరతన్ మఖకుండమందు నే
త్తుట నెనుబోతులన్ బాలనఁ దోరపు దీండ్రను వేల్చుచుండఁగాఁ
దటవటఁజేసిన న్మఖ, మతండు చలింపమిఁ జాల మెచ్చుచున్. 367

క॥ కీశులు కాలం దన్నియుఁ
గేశంబులఁ బట్టిలాగి క్లేశపఱుప నా
కేశరిపుఁ డంతఁ గోపా
వేశంబున శూలమూని వెసఁ బఱతెంచెన్. 368

క॥ రామానుజు మ్రోలకు సు
త్రామరిపుం డంతఁ బఱిచిరాఁ గని యతఁడున్
భీమధ్వని బొబ్బలిడం
గా మాటికి నసుర నేసెఁ గట్టలుకమెయిన్. 369

చ॥ పవనసుతుండు నంగదుఁడుఁ బర్విడిరాఁగఁ ద్రిశూలధారచే
నసు బొకార్చి, శూలమొకఁడా విభుపై విసరన్ సురారి, రా

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ఘువసహాజుండు దానిఁ దునుకల్ బొనరించె బిరానఁ ! గమ్మఱన్
భువిఁబడి లేచి యాకపులు పోటొనరింప గణింపఁ డాతఁడున్.

క॥ తమ మోదిన మోదుల నా
యమరారి గణింపకున్న నరిగిరి వారొ
క్కమొగిన్ గర్జించుచు రా
నమరారిని గుపిత శమనునటు గన్గొనుచున్.

క॥ సౌమిత్రి తీక్ష్ణశరముల
డా మారుతినిపై సి విసర నది వజ్రాభం
బై మీఁదకుఁ బఱతేరఁగ
నా మాయావియును మాయమై నిజమాయన్.

ఉ॥ ఒక్కెడఁ బెక్కురూపముల నూని మఱొక్కెడ మాయమౌచు వే
ఱొక్కెడ లేచుచున్ గవియు చొక్కెడ దవ్వులఁ బాఱు చొక్కెడన్
రక్కసిమాయలం బలు తెఱంగులఁ జూపెఁ గపుల్ దలంకఁగా
నక్కరణిం గనుంగొని యనంతవరాంశజుఁ డెంతొ కిన్కతోన్. 37౩

శా॥ ఈ పాపాత్ముని సైఁపనోప నిఁక నెంతే గుండె రీ కీశు లీ
పాపస్వాంతుని చే, వధార్హుఁ డిపు డివ్వాడంచు లో నెంచుచుం
జాపం బెక్కిడి కోసలేశు మహిమన్ శ్లాఘించి తద్వక్షముం
దూపొక్కంటను గాడనేసెఁ దుదఁ దైత్యుం డెల్ల మాయల్ విడన్.

ఉ॥ ఆ సురమాయఁ బాసి తుద కా సురవైరి మదిన్ రఘూత్తముం
గోసలరాజనందనుని గోమలమూర్తిని బేరుకొంచు నా
త్మాసుచయంబుఁ బాసె ననిలాత్మసు తాంగదు లంత ధన్య సు
మ్మాసుకృతాత్మ నిన్ గనిన యమ్మ యటంచును మెచ్చ చాల్వఁగన్.

చ॥ అనిలజుఁ డప్రయాసమున నా మృతదేహము నెత్తి లంకలో
నునిచి బిరానవచ్చెఁ బురుహూతముఖుల్ పురుహూతజేత చా

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

వునువిని వ్యోమయానములఁ బొల్పుగ నెక్కి ప్రసూనవృష్టులన్
ఘనతర దుందుభిధ్వనులఁ గ్రమవినమ్ర మృదూక్తులన్ విభున్.376

క॥ జయజయ జగదాధారా!
జయజయ! స్వామీ! యనంత! సాకితి దివిష
చ్ఛయము సకలంబు ననుచున్
జయవెట్టిర టన్నకడకుఁ జనె లక్ష్మణుఁడున్. 377

చ॥ సుతుమృతి విన్న సొమ్మసిలి సోలి ధరంబడె రావణుండు, త
త్సతియు నురమ్ము మోఁదుకొని చాల యలందురి యేడ్చెఁ బౌరులున్
వెత మతి వెల్లవాఱ రజనీచర నాథుని నీచుఁడంచు విం
దిషు నొనరించి రంతఁ బొలదిండిమగం డిటు లూఱడించెఁ దాన్.

తే॥ నశ్వరం బీ ప్రపంచ మశాశ్వతంబి
దరసి చూడుడు మీఁదది నంచు జ్ఞాన
మొనర బోధించెఁ బాటింపకున్నఁ దాను,
బరుల కుపదేశ మొనరించు పరమబుధులు
బలువు గున్నను బాటింపఁ బలుచ నుంద్రు.

క॥ ఏడ్పుల నూఱ్పుల నీ
చాడ్పున నెటో తెల్లవాఱఁ జయ్యన ముట్టెన్
గాడ్పుకొమారుండును స్వా
రాట్పుత్రుఁడు మున్న గలుగు గ్రావౌకసులున్.

—: రావణుఁడు తనసేనల యుద్ధసన్నద్ధ మొనర్చుట :—

ఉ॥ అమ్మెయి రావణుండు భటులందఱఁ బిల్చి బలంబులార! క
య్యమ్మున మీ మనమ్ము వెనుకాడెడిచో మునుమున్న పాయుఁడీ
సమ్ముఖమందుఁగా కిపుడె, చౌకసుఁడీ యనిఁ బాఱిరాక, వై
రమ్మును బెంచితిన్ భుజబలమ్మున నెక్కటి వ్రచ్చెదన్ రిపున్.381

CC0: Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

చ॥ అనుచు సమీరు మీఱిన రయమ్మున బన్నగ తాల్చి బూన్చి స్యం
దనము నలంకరించి రణనాదము లొక్కట మ్రోగ నేగెఁ దో
డనె చనఁ గజ్జలాద్రుల బెడంగున మీఱు నిశాటయోధు ల
త్యనుపమ విక్రమాఢ్యు లెదురయ్యెను దుశ్శకునంబు లెంచకే. 182

సీ॥ చెయిజాఱె నాయుధచయ మరదంబుల
నుండి క్రిందకుదొర్లె యోధకోటి
యఱచిపఱచెఁ గాని హయగజ ప్రకరంబు
లని కరదంబుల నంటిచనవు
ఖరరవంబులఁ గూసె ఖరగృధ్ర ఫేరువుల్
మెడలెత్తి కుక్కలు చెడమెఱింగె
భీకరధ్వనిఁ గూసెఁ గాకఘూకంబులు
కాలు దూతలవోలెఁ గానవచ్చి

తే॥ కండక్రొవ్వున నా దైత్యమండనుండు
సరకుగొనఁడయ్యెఁ గాక దుశ్శకునములవి,
రామవిముఖుఁడు మోహియుఁ గామరతుఁడు
భూతవిద్రోహరతుఁడు నౌ నా తులువకు.

క॥ కలనేన్ సుఖసంపత్తులు
గలుగునె శుభశకున మగునె కలనేన్ మదికిం
గలుగునె విశ్రామం బది
యల రామపదాబ్జ విముఖుఁడౌ నాతనికిన్?

క॥ రక్కసుల వెక్కసపు బల
మక్కసునన్ లెక్కమిగిలి, యని కరుదెంచెన్
బెక్కు జతురంగబలముల
జక్కంబడి పెక్కు తేర్లు జక్కులు వెనురాన్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

—: రావణుఁడు యుద్ధమునకు వెడలుట :—

సీ॥ ఘాతావధూతమా ప్రావృట్పయోధర
శ్రేణినా మదగజశ్రేణి నడువఁ
బలు వన్నియలవారు బలు మాయచారి ర
క్కసిబంటు లని వన్నెఁగన్నవారు
వివిధవాహన యాన విపులవర్ణ పతాక
ముల వసంతునితీర్చు మెఱన యనంగ
నతివిచిత్రగతుల నమ్మోన దీరిచి
యరుఁజేరఁ దద్భరంబు బానసోఁడి.

తే॥ దిక్కరులు మ్రొగ్గె నూఁగెఁ బృథ్వీధరంబు
లబ్ధులు గలంగె, రవిఁగప్పె నవనిరజము
గాలిబందమయ్యె లోకముల్ గాసిఁగుందెఁ
బ్రళయకాలాభ్రమటు మ్రోసెఁ బటహరవము. 386

క॥ వీరోత్సాహ వివర్ధన
మా రాగముఁ బాడఁబోడఁగె. నా సన్నాయిల్
భేరులు మ్రోసెను దమతమ
బీరంపుఁగొలందు లాడి వీరులు గవియన్. 387

ఉ॥ కేసరినాద మొత్త భటకేసరులం గని రావణుండు రా
క్కాసులఱేఁడు భల్లకపికాండ మదెందునఁగానవచ్చినన్
వీసరఁబుచ్చుఁడయ్య! యిదె వీచమడంతు నృపాలబాలురన్
నా సరివాఁడెవాఁడని, మొనన్ మొగకున్ నడిపించె నత్తఱిన్.

మత్తకోకిల :—

ఈ యుదంత మిదంతయున్ విని ఋక్ష వృక్షచరావళుల్
సాయకంబుల నొచ్చి పైఁబడు సచ్ఛదాద్రులమాదిరి

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

వే యెదురొక్కనె మార్తురన్ రఘువీరునిన్ జయవెట్టుచుం
బోయెఁ బన్నుల గోరులన్ దరుమూలముల్ పెకలించుచున్.

ఉ॥ జంకొకయింత లేక తరుశైలములం బెకలించి తెచ్చి యా
వంక భయంకరాకృతులు భల్లకపుల్ జయ! రావణేభ నా
శంకర కేసరీ! జయ! విశాంపతి కేసరి! యన్ జయధ్వనుల్
బొంకము మీఱఁ జేసి రనిఁ బోరఁదలంపడి పోఁకుమూఁకతోన్.

తే॥ ఎసఁగె జయజయ రావంబు లిరుదెసలను
బంట్లు దమతమ యుజ్జీలఁ బంచుకొంచు
నిజ నిజాధిప బలము వర్ణించుకొంచు,
బోరఁదలపడి రాజఁ బెన్ బీరమునను. 391

—: రాముఁడు విభీషణునకు విజయసాధకమైన రథము విధమెఱిఁగించుట :—

ఉ॥ అమ్మెయి రావణుండు రథియై, విరథుండయి రాఘవుండుఁగ
య్యమ్మున నిల్చు నావిధము నారసి లో భయభక్తు లొప్పఁగా
న మ్మహిరాన్వవాయమణి యంఘ్రుల నంటి విభీషణుండు నే
స్తమ్మున నిట్లనెన్ రథ పదాతి బలమ్ములు లేక యిమ్మెయిన్. 92

క॥ విరథుఁడవయి సరథుండగు
నరి నేవెరవున జయింతు వనఘా! యనఁగాఁ
గరుణావరుణాలయుఁ డనె
నరదము జయసిద్ధిఁ గూర్చునది వేఱోయీ! 393

సీ॥ శౌర్యధైర్యములను చక్రద్వయంబుతో
సత్యశీలమునా ధ్వజంబుతోడ
సమతా దయా క్షమా సద్దృఢ రజ్జు సుబద్ధ
బల దమ సువివేక పరహితాశ్వ

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE 2025-Grant

ములతోడ, ముక్కంటికొలువునా సాదితోఁ
    దనరు ధర్మమయరథం బొకండు,
వైరాగ్యమను డాలుఁ బ్రహ్మదరూప శితాసి
    దానపర శ్వాయుధంబు మఱియుఁ

ఆ॥ జాడశక్తి బుద్ధి జ్ఞానమన్న ధనుస్సు
సంయమ నియమాళి సాయకాళి
యచలచిత్త మిషుధి, యగ్రజపదపూజ
వర్మ, మివియు విజయ పరికరములు.

ఉ॥ ఈ విజయావహంబయినయట్టి శతాంగము ధర్మరూపమౌ,
నీవిధి నాయుధవ్రజము నెవ్వఁడుదాల్చు నతం డభేద్యుఁడౌ
నే వరవైరికైన, నతఁ డీరిపుమాత్రులఁగాద జయ్యమౌ
నావిధి సంభవద్ద్వేషునినైన జయింపఁగలాఁడు నెచ్చెలీ!

చ॥ అనియిటు ధర్మరూపమగు నావిజయావహ వాహలక్షణం
బును వినిపింప రాఘవుఁడు, మోదముతోడ విభీషణుండు నా
యనఘు పదంబులంటి కరుణాకర! నా కుపదేశ మీా విమం
బొనరిచి తంచుఁబల్కు గడుమున్ దశకంధరుఁ డాజి మాటికిన్.

—: రావణుని యుద్ధము :—

క॥ గద్దింప నిందు రావణుఁ
డద్దెస బవనాత్మజాంగదాది కపీశుల్
గ్రద్దనఁ బోరఁదొడంగిరి
టొద్దికఁ దమదారలపైన నొట్టిడికొనుచున్॥ 397

మ॥ అమరజ్యేష్ఠుఁడు మున్నగాఁగలుగు న య్యస్వప్న బృందంబుతో
నమః నేనుంగనుఁగొన్నవాఁడఁ జుమి యా యుద్ధంబు విన్వాదిల్లో

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

సమరోత్సాహము లుల్లసిల్లఁ గపి రక్షస్సేనల్ లొండొంటు బీ
రములం దాఁకి యదల్చి చీల్చుకొని సంగ్రామస్థలిం గూలుచో.

క॥ అర్కకులీనుని బలసం
పర్కంబున నా జయస్వభావులు వా రా
మర్కట భటవరు లరులన్
మార్కొని ఖండింత్రు దుర్మతు మద ఘనఁగంగన్॥ 399

కవిరాజ విరాజితము :-

మహిఁబడఁగూల్చిరి మానమడంచిరి
మస్తముఁద్రెంచిరి మస్త్రములన్
బ్రహారమొనర్చిరి వక్షముఁజించిరి
బాహులఁద్రవచ్చిరి పట్టుక యా
యహితుపదంబుల నట్టె భుజింబడ
నవ్వల రువ్వి ర టమ్మెయి భూ
కుహరములం బడఁగూర్చిరి పాతఁగఁ
గూటనిశాటుల క్రొవ్వడఁగన్॥

ఉ॥ క్రుద్ధ కృతాంతు పోలికను గోప ర సాకృతులౌ వనౌకసుల్
యుద్ధమునం దసృక్స్రవములోడ నొడల్ల సురారి యోధులన్
విద్ధశరీరులన్ సలిపి నీరదఘోషల గర్జసేయుచున్
యోధులఁ దాఁచియుం గలచియుం బెనుగోరులఁ గోఁటిగీఁటియున్.

ఉ॥ చెంపలు వాయఁగొట్టి రటఁ చీల్చిరి పొట్టలు ప్రేవులన్ మెడన్
సొంపుగఁ దాల్చి రయ్యెడను శూరకపుల్, బహురూప ధారియై
యింపెసలారఁ గేళిఁ జరియించెనటన్ నరసింహమూర్తి, పల్
సొంపుఁదలిర్చె నాజి నలుసూరెల ముట్టఁ గపుల్ సురారులన్॥

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తే॥ పట్టుఁడీ కట్టికొట్టుఁ డన్నట్టి రవము
భూనభంబుల నిండె నపోర్వర నపుడు
తృణము వజ్రము వజ్రముం దృణముఁ జేయు
జానకీజాని కౌఁగాక జయము జయము॥ 403

క॥ రజనీచరవిభుఁ డంతట,
గజిబిజిగా నిజబలంబుఁ గని యొక్కట నా
బుజములఁ బదివిండ్లను గొని
భుజదర్ప మెలర్ప వెడలెఁ బోరికిఁ గినుకన్॥ 404

చ॥ వెలువడుఁ డోడకుం డనుచు స్వీయ బలంబులనెల్ల ద్రిప్పి త్రాఁ
బఱువ సురారి బిట్టలిగి వానరవీరులు హుంకరించుచుం
గఱకుమలల్ శిలల్ తరులు గైకొని పోరికి బాఱుతెంచుచున్
బిరబిర మార్తుపై విసరివేసి రటొక్కట మొగిన్ నగంబులన్॥ 405

ఉ॥ కొండలు పిండిపిండియయి కూలెనె కాని తదంగఘర్షణం
గొండవలెం జలింపకయె కూటనిశాటుఁ డతండు పోరిలోఁ
గొండొక తేరు నాసుకొని కోపరసాకృతియై నిలంబడెన్
దండకు వచ్చు నా ప్లవగతండము గం డడఁగించుచున్ వడిన్. 406

క॥ ఇటునటు లుఱుకుచు దుముకుచుఁ
బటుభీషణవృత్తిఁ బంక్తివక్త్రుం డాను
ర్కటభల్లభటుల నడఁచినఁ
దటవటలై వారు త్రాహి త్రాహి యటంచున్॥

తే॥ పాహిపాహి కృపాసింధు! ప్రణతబంధు!
రామ! రఘువీర! యోజగత్ప్రాణసూను!
మిత్తివలె వీఁడు పైఁబడి మొత్తుచుండెఁ
గావుఁడీ మమ్ముఁ గనువిచ్చి కరుణఁజూచి॥

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

మ॥ అని కూపెట్టెడు కీశసేనఁ గని దైత్యాధీశుఁ డొక్కుమ్మడిన్
దన యీరేను శరాసనంబులను సంధానించి పల్ తూపులం
దనివార్యోద్ధతి నేయఁ భన్నగము లట్లా భూనభోవ్యాప్తిఁ గ్ర
మ్మి నిశాతాస్త్రము లవ్వి మే నలమ నెమ్మే నొచ్చి పర్వెత్తిరా॥

క॥ రాకాసివెట్టు గాసికిఁ
జీకాకై కోఁతిమూఁక చేడ్పడి పఱచెన్
సాకఁగదే యార్తబంధూ!
సాఁకు కృపాసింధు! దాసజనముల నంచున్.

—: రావణునిఁదాఁకి లక్ష్మణుఁడు శక్తినిపాతితుఁడై మూర్ఛిల్లుట :—

క॥ అని కుయ్యిడు తన మొనఁ గని
యని వెన్నిచ్చెడు విధంబు నరసి సుమిత్రా
తనయుఁడు దానవిల్లమ్ములఁ
గొనిచనె రామాంఘ్రులంటి కూరినకినుకన్॥ 411

చ॥ చనిచని చూడుమోరి దనుజాపశదా! ననుఁ గాలరూపునిం,
దునిమెద వేల బేల యిటు తోఁకమెకంబుల నెల్లుగొడ్ల నాన్
దనుజవిభుండు దాయుమురా! దాయ నినున్ సుతహంతఁ గూల్చె నె
క్కొను నుడు కార్చికొందు మదిఁ గూరిన కిన్క నటంచు నుగ్రుఁడై.

సీ॥ చండకాండము లేయఁ దుండెకుండెలొనర్చి
లావునఁ బోవిడె లక్ష్మణుండు
బహుశక్తిశూలముల్ బరగింపఁ గమ్మఱ
వ్రయ్యవ్రయ్యలొనర్చె రాకుమారుఁ
డంతఁబో కతఁడంత నాత్మాస్త్రచయ మేసి
రథము భంజించి సారధిని జించి
నూత్రేసి యమ్ముల నొవ్వనేసి నొసల్ల
నచలాగ్రమునఁ జల్వ లట్టు దూరఁ

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తే॥ బరగ నూఱుమ్మ లేసిఁ ద ద్వక్షమందు
సొమ్మసిలి నేలఁగూలి యా సోఁకుఱేఁడు
కొంత సేదఁ దెల్విఁదోఁచ, మేల్కొని బిరాన
బ్రహ్మదత్త మహాశక్తి వైచె నంత.

ఉ॥ ఆ విధిదత్తశక్తియు ననంతవరాంశజు ఱొమ్ము నాట మూ
ర్ఛావశుఁడై యతం డపుడ క్ష్మాస్థలి బ్రాలెఁ దశాస్యుఁడాత్మరా
జీవభవాండ మెల్ల నొకశీర్షమునం బరమాణువట్లు క్రీ
డావిధిఁ దాల్చు నవ్విభు నెడంగు దలంపునఁ గానలేక యే.

ఉ॥ ఎత్తఁదలంప వానిఁ బలువెత్తుచు వచ్చి కటూక్తి నా నభ
స్వత్తనయుండు దూఱిన నిశాచరనాథుఁడు ఱొమ్ముగుద్దెఁ బెన్
సత్తున మీఱి నమ్మెయి రసాస్థలిఁ గూలక మోకత్రిల్లి శే
కెత్తిన కిన్క నాతని కపీశుఁడు మాఱడఁచెన్ భుజంబడన్.

క॥ పిడుగున మడఁగిన గుబ్బలి
వడువున నప్పిడుగుగ్రుద్దు పడ వివశుండై
పుడమిఁబడి తేఱి కొంతకు
నెడ నతఁ డా కపిబలంబు నెంచఁ దొడంగెన్.

ఉ॥ తెమ్మరబిడ్డఁ డా యడవిదిమ్మరిసింగము వానిఁ గాంచి "శేఁ
ద్రిమ్మరి! నీదు ప్రాణములు దీయని మద్బలపౌరుషంబు లెం
కెమ్మెయిఁ గాల్పనే యనిచుమీ! వెతనొందెద నంచు లక్ష్మణున్
గ్రమ్మన లేవనెత్తుకొని రావణుఁ డబ్బురమొంద నేగెనన్. 417

మ॥ అపుడా రాముఁడు తమ్ముఁ గాంచి యనుజా! యాత్మన్ విచారింపు వే
లుపులం బ్రోచు కృతాంతభక్షకుఁడ వోలోకేశ! ని"వన్న నా
నృపసూనుం డటు సొమ్మ దేఱుకొనియెన్ మిన్నంటె నా శక్తియున్
రిపు మార్గోఁజనె నాతఁ డంతమగుడన్, విల్లమ్ములం బూనుచున్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

—: రావణుఁడు లక్ష్మణ పరాజితుఁడై పాఱియజ్ఞమొనర్చుట :—

చ॥ చనిచని తేరుఁగూల్చి వడి సాది నడంచిన గ్లోఁ గలంగుచున్
దనుజవిభుండు నేలఁబడెఁ దత్సమయంబున నూఱలుంగు ల
క్ష్మునఁ గదియించె లక్ష్మణుఁడు కొండొక తేరునఁ బెట్టి ప్రాలికిం
గొనిచన సూతుఁ డాతనిఁ గకుత్స్థపతిం గన నేగెఁ దమ్ముఁడున్. 419

ఉ॥ కొంతకు సొమ్మఁదెప్పిఱిలి కొండొక జన్నము సేయసాగె దు
శ్చింతుఁడు రావణుం డచట శ్రీరఘువీరున కెగ్గుసేసియున్
స్వాంతమునన్ సుఖేచ్ఛ విడువం డకటా! యతఁ; డా విభీషణుం
డంత యుదంతముం దెలిసి యా రఘువల్లభుఁ గాంచి యిట్లనెన్.

చ॥ అనఘ! దశాననుండిపుడు యాగమొకం డొనరించుచుండె నం
దున ఫలసిద్ధిఁ గాంచఁ గడు దుర్జయుఁడౌఁ జుఁడి యాతఁ డింకిటన్
వనచరకోటి నంపు మఖభంగ మొనర్పఁగ నన్న నా విభుం
డనిచె సమీర జాంగదము ఖ్యాదిచరావళి వేగ వేగునన్.

తే॥ లంక నిశ్శంక నయ్యెకలంక భటులు
సొచ్చి రావణుభవనంబుఁ జూచి మఱియు
యాగదీక్షితు నాతని నరసి యిట్టు
బిట్టు కినుకను బలికె రీ విట్టు లోరి.

ఉ॥ ఆజిఁ బరాజితుండవయి యెదుపదిం బొనరించి యిట్టు లీ
యోజ నటింతె యాజివయి యో బకజాపక! యంచుఁ దన్నిపా
జెజెల జేని నంగదుఁడు సీరికిఁ గై కొనకున్నఁ దన్నుఁ బల్
తేజునఁ గేశముల్ పెఱికి తీండ్రపుఁగోఱలఁ గాటులాడియున్.

ఆ॥ జుట్టువట్టియాడ్చెసురవైరిసతిని జే
శాకుసేసి రాపె కూకు లిడఁగఁ

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

గని దశాస్యుఁ డాలి యనదతనం బది
లేచివచ్చెఁ గాలులీల నపుడు. 424

క॥ వచ్చి పదంబులఁగొని భూ
భృచ్చరులన్ నేలవైచి విసరెడు నాలోఁ
జెచ్చెర మఖభంగము నీ
మచ్చునఁ గావించి చనిరి మర్కటయోధుల్. 425

ఆ॥ క్రచ్చువిచ్చు చేసి క్రతువు నీ మచ్చున
నధిపుపాలి కేగునంతఁ గపులు
కొమ్మద్రిమ్మరీంద్రుఁడఁ గూల్తు గెల్తు నటన్న
యాసఁబాసి యేగె నాసురారి 426

ఆ॥ ఎన్నొ దుశ్శకునము లెదురయ్యె నేగుచో
వ్రాలి తలలపైని గ్రద్దలాడె।
గాలవివశుఁ డతఁడు గణుతింపఁ బో కవ్వి
భేరిఁ గొట్టఁ బనిచెఁ బోరిలోన.

క॥ గజ రథ పదాతి యుతమై
రజనీచర సేన పఱచె రాముని కడకున్
గజిబిజి కృశాను కీలల
ను జొరంబడు మిడుతదండునుంబోలె ననిన్. 427

ఉ॥ అంత నిలింపబృందము లహా! రఘువీర! సురారి వీఁడు మ
మ్మిందఱఁ గాసిపెట్టెఁ దడ వేటి కొనర్చెదు, వీనితోడ నీ
కిందున నాట లేటికి, మహీసుతయుం గడు గాసిఁగుందె, వా
నిం దెగటార్ప గాదె యని నెమ్మినుతిఁ చిన యంత నాతఁడున్. 428

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

మత్తకోకిల :—

ఆ నిలింపుల దేవరిపుల నాలకించి రఘూద్వహుం
డూని కేల శరాసనంబుల నుత్తమాంగమునన్ విరుల్
బూనినట్టి జటాకిరీటముఁ బూని శ్రోణి నిషంగమున్
మానితాస్త్రము లొక్క కేల సముంచితంబుగఁ దాల్చియున్. 429

తే॥ ఘన ఘనశ్యామలామల గాత్రుఁ డరుణ
నేత్రుఁ డంచిత భృగుపదాన్విత విశాల
పీనవక్షుఁ డాజాను లంబిత భుజుండు
రమ్య లోకైక నయనాభిరామ మూర్తి. 431

క॥ ఇరుకేలన్ విల్లమ్ముల
నమరుఁగఁ గొని త్రిప్ప నాతఁ డబ్ధు లవని ది
క్కరి కచ్ఛప శేషాద్రులు
నరవిందభవాండమెల్ల నల్లల నాడెన్. 432

క॥ సుమవర్షంబును గురియుచు
నమరులు తచ్ఛోభఁ గాంచి యతికుతుకముతో
నమలజ్ఞాన గుణాస్పదు
శమితావనభారు విభుని జయవెట్టి రటన్. 433

—: కపిరక్షస్సేన లొండొండు డీకొనిపోరుట :—

తే॥ వచ్చె నంత హుటాహుటి ప్రబల ప్రబల
రాక్షసచమువు లనికి దుర్వారమగుచు
ఋక్ష వృక్షచరానీక మెదురునడచెఁ
బ్రబలకాలాంబుదశ్రేణి ప్రభలఁ బ్రబలి. 434

సీ॥ శక్తిశూల శితాసి శాతాయుధంబులు
దశదిశలం దటిత్ప్రభల మెఱయ

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

హయగజ రథముఖ యానవాహ ధ్వని
ప్రళయాబ్ద నిర్ఘోషభంగిఁ జెలఁగ
నింగినెగసెఁ గీశలాంగూల వక్రిమల్
శక్రధనుర్గతిఁ జాయలీన
నొండొరుల్ రువ్వెడు కొండ లయ్యవి చూడ
దారుణ వజ్రపాతములుగాఁగ

తే॥ బలిచి మిన్నట్టు రజము తుంపరలుగాఁగ
శరపరంపర కుంభవర్షంబుగాఁగ
వలిగి రఘువర్యుఁ డందు దుబ్బట్లుగు వానఁ
గురిసె నాజడి కసుగులు గూలి రవిసి.

తే॥ మేనఁ గాడఁగనే తూపు మిట్టిపడిరి
బొబ్బలిడి గుబ్బలులనుండి పుడమిఁబడెడు
నిర్ఘరంబులమాడ్కి నా నిర్జరారి
జర్జరిత గాత్రములనుండిఁ క్షతజధార
భీరుభయకారియై కాఱె బెట్టిదముగ. 436

ఉ॥ భీరుభయావహంబు రణవీర ముదావహమై యపూర్వమా
నా రుధిరప్రవంతిని నయ్యెరువాఁగులె కూలముగ్నముల్,
దేరులు సైకతంబులును, దేగలకన్నులుసుఁ గ్లసంఖ్యమా
వారణవాజిముఖ్య హయవాహనముల్ జలజంతుసంతతుల్. 437

—: యుద్ధభూమి వర్ణనము :—

ఉ॥ ఘోర శితాస్త్రశస్త్రములు కుండలులున్ ధనువుల్ తరంగముల్
వీరులుతీరవృక్షములు ఫేనము మేదసు డాలుకూర్మముల్
గా రయమారఁబాఱ జలకంబులనాడెను భూతజాలముల్
గేరుచునాడె యోగినులు క్రీడలొనర్చెను గంకగృధ్రముల్. 439

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తే॥ నోట బుజములఁ గఱచుచు దాటుకొనుచుఁ
గాటులాడెను గాకులు కండలకయి
యీ మహాజినినైన నీలేమి, లేకి
గుణమువాయదో యని నందుఁ గొంతొకండు.

క॥ గూండ్రించుచు క్షతగాత్రులు
గండ్రికలయి నెత్తురీటెగట్టులఁ గూలం
దీండ్రపు మక్కులఁ బొడుచుచుఁ
గండ్రికలొనరించి లాగె గ్రద్దలు ప్రేగుల్.

ఉ॥ గాలపువేఁటకాండ్రవలె గ్రద్దలు గట్టులనిల్చి ప్రేవులన్
వ్రీలనిపూన్కి లాగెడు నసృగ్ఘరిఁబాఱు కళేబరంబులన్
హాళిశవాలపై జలవిహారముసల్పు విహంగకోటి భే
తాళము లందుఁ దాళములఁ దప్పెటలన్ మొఱయించుఁ బుత్తెలన్.

ఉ॥ నిండఁగ నెత్రు పుత్తెలనునింపి పిశాచులలంకరింతు రా
దండ నటించు భూతతతి, తాళము వేయుఁ గపాలపాళి, చా
ముండలు బాటఁబాడుదురు, మూగి సృగాలము లారగించు నా
భండనభూమిఁ గూలినశవాలపయింబడి కాటులాడుచున్.

ఉ॥ కోటులకొద్ది మొండెములు క్షోణినిఁగూలె శిరంబులూడి య
చ్చోట జయధ్వనుల్ బలుకుచున్ మహిఁబొర్లె శిరంబు లా పత
త్కోటులు పుత్తెలంబడి తగుల్కొనె బోటరిబంటు లొండొరుల్
పోటునఁ గాటులాడి రలపూర్వసుపర్వ వనాటధూర్వహుల్. 444

శా॥ అంతం గొంతకు నవ్వనౌకసులు దైత్యానీకముం జెండి య
త్యంతాహంకృతి గర్జసేయ రణశయ్యం బండె రామావనీ
కాంతాస్త్రాహతి సోఁకుమూర్ఛ యపు డా క్రవ్యాదనాథుండు వృ
త్తాంతంబంత యెఱింగి మాయ సలుపందల్చెం బ్లవంగావళిన్. 445

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తే॥ ఉక్కడంగిరి రక్కసి యుక్కుబంట్లు
పెక్కు, రొక్కఁడ వారి నెట్లుక్కడంతు
గంటు లుక్కరిబంట్లు పెక్కండ్రు గలరు
మాయ రచియింతు నని యెంచె మాయదారి. 446

—: దేవేంద్రుఁడు రామునకు మాతలిచే రథము పంపించుట :—

క॥ బృందారకు లిందున రఘు
నందనుఁ బదచారిగాఁ గనం గలఁగిరి సం
క్రందనుఁ డా దొర కందున
స్యందన మంపించెఁ దనదు సారథితోడన్. 447

క॥ ఆ తేరును గొని తెచ్చిన
మాతలి రణభూమి కనుపమానము దివ్యం
బై తేజీనెడు రథమును
బ్రీతి నధిష్ఠించె రామవిభుఁ డద్దానిన్.

క॥ అమరములై యజరములై
యమరు మనోవేగ యుతములౌ నశ్వములం
గొమరారఁ బూన్చినట్టి ర
థము నధిరోహింపఁ గాంచి తద్విభునిఁ గపుల్.

ఉ॥ నుమ్మరిమా బలమ్ముఁ గొని ముట్టఁగ వారొక పెట్టుగాఁగ రే
ద్రిమ్మరి రేని వాఁ డడవిద్రిమ్మరి మూఁకలు దాడి లో. నస
హ్యమ్మయి నంగనుం గొని నిజాసురమాయ రచింపఁ దత్ప్రభా
వమ్మున నంగదానిల భానుజు లొండొరు బెక్కురూపులన్.

క॥ కనవచ్చిన నచ్చెరువునఁ
గనవత్తు రిదేమి యెందుఁ గన నంగదు లే

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

యినజులె రామానుజులే
హనుమలె యని చిత్రలిఖితులటు వెఱఁగొందన్. 451

క॥ ఈగతి మాయాపతి యగు
రాగవువిశిఖ తక్కు మొగ్గరంబున కా మా
యాగతి నిక్కముగనె చే
తోగతిఁ గనిపించె నంత ద్యుమణికులుండున్. 452

క॥ తనమొన నివ్వెఱఁ గుందుటఁ
గనుఁగొని లేనగవు తోఁప గడు వాఁడియలుం
గును వీడి మాయ నడఁచెను
వనచర భల్లూకభటులు ప్రమదము నొందన్. 453

—: రామరావణ యుద్ధము :—

మ॥ అపు డా రామనరేంద్రచంద్రుఁ డటు వృక్షాటక్షసంఘుంబులం
గృప వీక్షించి శ్రమించినారిఁక విలోకింపుండి మా ద్వంద్వయు
ద్ధపు నైపుణ్య మటంచు విప్రపదపద్మంబుల్ మది బూని దై
త్యపురాధీశుని మ్రోలకున్ నడపె దివ్యస్యందనం బందునన్. 454

క॥ తర్జన గర్జనములతో
నిర్జరరిపుఁ డంత రాముని గవిసి యనెన్
దుర్జయుఁడ రావణాఖ్యుఁడ
సర్జింపఁగఁ దొంటివారినిం బోలఁజుమీ.

క॥ బందీకృత బృందారకుఁ
డం దాపసి! యెఱుఁగు నా బెడంగు జగంబుల్,
గొంది నడంగి కిరాతుని
చందమునన్ వాలి నణఁచుచందము వింటిన్. 456

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

చ॥ దురమునఁ గూల్చి తీవు ఖరదూషణులం ద్రిశిరుం గబంధు శేఁ
దిరుగుడు మూఁకనెల్లఁ దెగఁద్రెంచితి ద్రెంచితి కుంభకర్ణు నా
సురపతి జేతఁ ద్రుంచితివి శూరుఁడవై యసిఁబాఱకున్న ని
త్తఱిఁ బగఁదీర్చుకొందు నెటు దాఁటఁగలాఁడవు నాదు దాడికిన్.

తే॥ కాలవశుఁ జేతుఁ జూడు నా పాలఁబడితి
బ్రతికిపోఁగల వెందున బహుగుతపసి!
యని పరుసులాడు దైత్యేశు నా దయాబ్ధి
కాలవివశునిగా నెంచి కరుణఁబలికె. 45

ఆ॥ నిక్కమానుగాక నీ ప్రాభవ మిదెల్ల
వదరకుండు వట్టిప్రల్లదముల
వన్నెవాసి తరుగుఁ దన్నుఁదా నెన్నకోఁ
దాల్మి నాపలుకు హితంబు వినుము. 5

ఉ॥ కాచును బూచి మామిడులు గాయవుబూచియుఁ బాటలద్రువుల్
కాచును బూయకే పనస తామ్రస్థలి నట్టులె యుత్తమోత్తమా
రాచితిమీఱ నుంద్రు నరులందునసైతముఁ జెప్పి చేయువాఁ
డాఁచక చెప్పియున్ సలుపనట్టిఁడు, సెప్పకె సేయునట్టిఁడున్. 460

క॥ మనుజుల మనసరితనముం
గనుఁగొందువు గాక యనినఁ గాకుత్స్థుం డా
దనుజపతి నగుచుఁ బలికెను
మును బెగడ వి టిపుడు ప్రాణములు దీ పగునే. 461

ఉ॥ బుద్ధులుసెప్ప వొజ్జవలె మున్ బగఁ బూనెడువేళ జంకుగొం
కెద్దియులేదు, ప్రాణము ల విప్పుడె యింతటి తీపుజూపెనే
యద్దిర! యంచుఁ దెప్పుచసురాధిపుఁ డల్గి నభోంతరాళముల్
గ్రద్దనఁ గ్రమ్మఁకో శరపరంపరలం బరగించె మాపుపై.

CC-0: Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ ఆగ్నేయాస్త్రమ్మున వే
భగ్నంబొనరించె రామభద్రుఁడు వానిన్,
భగ్నాశుండును గోపో
ద్విగ్నాత్ముఁడునై సురారి విసరెను శక్తిన్.

మ॥ ఒకకోలన్ మగిడించె రాముఁ డది దైత్యుం డేసెఁ దాఁ జక్రసా
యకశూలంబులు వేకోలందులు విభుం డన్నింటిఁ దూటాడి గం
డ్రికలం జేసె ఖలాభిలాషములమాడ్కిం దత్సురారాతి సా
యకసందోహ సువిక్రమంబది వృథాయయ్యెం జుమీ నాఁ డనిన్.

తే॥ అంత రావణుఁ డల్గి నూ అల్గు లేసి
సూతు మాతలి నొంచిన నాతఁ డవని
రాముఁ జేపెట్టుచుం గూలెఁ బ్రభుఁడు లేవ
నెత్తె నాతనిఁ గరుణదళ్కొత్త నపుడు.

శా॥ ఆ దైత్యేశుపై విభుం డలుగుచో నమ్ముల్ గలంగం దొనన్
గోదండధ్వని యాలకించి యెద గగ్గోలొందె దైత్యాళి మం
దోదర్యంగనగుండె జల్లుమనియెం దోగాడెఁ గూర్మంబు ది
గ్వేదండంబులు పండ్లఁబట్టి యవనిం గీపెట్టెఁ గూపెట్టుచున్. 466

క॥ తూఁగాడెను దిఙ్నాగము
లూగాడె మహీధరంబు లుర్వియుఁ దాఁబేల్
దోఁగాడె సురలలర విభుఁ
డాగతి ధను వెక్కువెట్ట నాకర్ణముగన్. 467

క॥ ఆకర్ణాంతముగా నటు
కాకుత్స్థుఁడు నారిలాగి కాండము లేయన్
నాకపథంబున నవి ద
ర్వీకరములభంగి ఫూత్కరించుచుఁ జనియెన్. 468

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ఉ॥ అమ్మెయి వాఁడినారసము లవ్విఁ సపక్షమహాహులట్ల రే
ద్రిమ్మరితేనిపై నెగసి తేరిని సాదిని దేఁ జక్కఁ సం
దమ్మహిఁగూల్చినన్ దశముఖాసుగఁ డాంతరసత్త్వ మోడియున్
హుమ్మని హుంకరించుచు మఱొండు రథమ్మున నిల్చి మార్కొనెన్.

ఆ॥ ఒరుల కెగ్గుదలఁచు నరు మనోరథమటు
వాని యుద్యమములు వ్యర్థమైన
మదిని బిట్టుగినిసి పదిబల్లెములఁ గ్రుచ్చి
కూల్చె నవని దివ్యఘోటకముల.

శా॥ రామస్వామియు నా రథాశ్వముల గారామారఁగా లేపి సు
త్రామద్వేషి శిరస్సరోజవని నారాచంబులే మేటి తేం
ట్లై మూఁగంగఁ బదేసి నారసము లేయన్ ఫాలభాగంబునన్
భీమంబౌచు నసృగ్ఝరుల్ పొడమి పర్వెన్ వాని మేన్ గుబ్బలిన్.

ఉ॥ అత్తఱి నెత్తురోడ నమరారి యనిం బఱువెత్తి రాఁగ రే
కెత్తి నకిన్క నా రఘుకులేంద్రుఁడు ముప్పదతూపులేసి యా
జిత్తలమారి బాహువుల శీర్షములం దెగటార్చెఁ గ్రమ్మఱం
గ్రొత్తగఁ బుట్టెఁ దొంటివలెఁ గ్రొత్తలి గల్ బలె నవ్వి వింతగనీ.

ఉ॥ ఆతని బాహువింశతి వరాంగము లబ్బుర మే మొ!పల్మఱుం
గాతుక మొప్ప దాశరథి ధ్వాంస్థలిఁ గూల్చుకొలంది మొల్చెఁ ద
చ్చాతశరంబులం దెగి భుజంబులు శీర్షము లుప్పరంబునం
బ్రాతిగ రాహుకేతువులభంగిఁ జెలంగి వెలింగె నయ్యెడన్. 473

క॥ బిట్టలిగి కురియు రాముని
దట్టంబౌ నంపవానబాడి నలుగురన్
నెట్టన దెగిన శిరంబుల
వట్టె దివిం బఱువుఁ గాని యనిఁ బడ వేఁదున్. 474

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ఉ॥ పెక్కురు రాహుకేతువులు పృథ్వినిరక్తముఁ గుమ్మరించుచుం
పెక్కనభంబునందుఁ జరియించువిధం బలరారె నద్దియం
దొక్కొకతూపు పెక్కుతల లూడిచి వెన్కనిపోవుచుండె లో
నక్కుసునన్ విధుంతుదుల నక్కఱరావళిఁ గుచ్చుచుండె నాన్. 475

క॥ అనవరత విషయసేవన
మునఁ గామవికారమెచ్చి మొనకొనుకరణిన్
మనుజేశుఁడు దునుముకొలం
దినంతము లౌచు మొలిచె దితిజేశు తలల్. 476

ఉ॥ మాటికిఁ గ్రొత్తలై మొలుచు మస్తములంగని మస్తమీటి దో
పాటుఁడు చావెదన్నటచి యల్కమెయిం బదివిండ్ల నొక్కమైఁ
బోటున నెక్కువెట్టి వడి బొబ్బలువెట్టుచు ముంచె నంపఱం
దాటకవైరి తేరహిమధాముని మం చదిముంచు కైవడిన్.

తే॥ మంచుగప్పిన మార్తాండ మండలంబు
పగిది గడెఁ గానరాకున్నఁ బ్రభుని తేరు
సురలు హాహాకృతులుసేసి రసులలరఁగ
నినకులుం డంత బిట్టల్గి ధనువుబట్టి.

క॥ వారించి ఘోరబాణా
సారము దశదిశల విసరె శత్రుశిరంబుల్
దారితశీర్షము లయ్యెవి
“యే రనిలజ భానుసూను లేరీ”! యనుచున్.

శా॥ ఏరీ లక్ష్మణ కీశ రాజసుతు లేరీ! జాంబవ న్ముఖ్యులా
వీరాగ్రేసరు లేరి యంచు దివిషద్విద్వేషి జేపెట్టుచుం
దారామార్గముఁబట్టి పాఱఁ గప్పు లాత్మన్ బెగ్గిలం గాంచి సీ
తారామా రమణుండు ద్రుంచె మసుడన్ దైత్యేశు శీర్షంబులన్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ కాళిక లనఁ గ్రమ్మరెఁ గా
పాలికమాలికలఁ దాల్చి పలు గుంపులుగా
నోలాడుచు రుధిరాపగ
నాలపు నటరాజుఁ గొలువ నరుదెంచి రనన్. 481

—: రాముడు విభీషణుని పైఁబడు శక్తి క్రిందా నడ్డుపడి మూర్ఛిల్లుట :—

ఉ॥ అమ్మెయి రావణుం డెద రుపాకులుఁ ద్రా వరశక్తి వైచెను
గ్రమ్మయి యా విభీషణుని గాడఁగఁ బో నది యాశ్రితావనుం
డమ్మహిరాన్వయాభరణుఁ డడ్డయి యవ్వరశక్తి సైఁచి తా
సొమ్మసిలెన్ సురల్ బెగడిచూడ దివిన్ దన కేళి నెమ్మెయిన్ 482

తే॥ కాల కోదండమును బోలు కఠినశక్తి
తనపయింబడఁ బెడఁ ద్రోచి తన్నుఁ దాఁకి
సైఁచి మూర్ఛావశుం డయ్యె జానకీశుఁ
డని శ్రితావన పరతంత్రతను నుతించి. 483

మ॥ గదఁ జేఁదాల్చి విభీషణుం డలుక రక్షస్స్వామిపైఁ బర్వి యో
రి దురాత్మా! నర నాగమాని దివిష ద్బృందమ్ముఁ బీడించి తాఁ
ద్రిదశోత్తంసు శివుం దలల్ నఱికి భక్తిం బూజఁగావించి త
య్యదియే కోటిగుణమ్ముగా ఫలములీయన్ మంటి వీనాటికిన్. 484

చ॥ నిల తలపూవు వేలుపును నీ తలపూవులఁ బూజసేయ ని
తలఁపులు నిండె నింతకును దాన నె కోటిగుణంబుగాఁగ నీ
తలపువు లిట్టు పూఁచె నిఁకఁ దత్ఫల మేగెను ఱిత్తి వచ్చి నీ
తలలను బందుఁ ద్రొక్కు నిదె తాళు మటం చెద నేసె నాగదన్.

క॥ రామవిముఖుండ వయ్యును
సేమము నాసింతె యనుచుఁ జేగుది విసరన్

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

మోముల నెత్తురు గ్రక్కుచు
భూమిని బోకార్చెఁ బంక్తిమూర్ధుం డలఁతన్.

ఉ॥ చండ గదా ప్రహారముల శాఖాస్థలిఁ గూలి బిరాన లేచి యా
గండరి స్రోకుత్రేఁడు గినుకం బలువెత్తి యెదుర్పఁ దమ్మునిన్
దండిగ మల్లయుద్ధ మది తద్దయు జానుజులందువన్ మహో
ద్దండ పరాక్రమంబునను దద్దయుఁ దారసిలెన్ మహోర్భటిన్.

క॥ ఒండొరులన్ గణుతింపక
గండుమిగిలి పోరి రందుఁ గాకుత్స్థబలం
బాఁ జెడనిల్పి విభీషణుఁ
డొండు గదాహతుల గణుతియొనరింపఁడనిన్.

క॥ ఎంతటివాఁడు విభీషణుఁ
డంతటి రావణుని మ్రోల! నట్టిఁడె సీతా
కాంతుకృపాబలమున నేఁ
డంతకసముఁడై యెదిర్చె నయ్యసురేశున్.

—: హనుమంతుఁడు రావణు నెదిర్చి పోరుట :—

శా॥ అంతం గొంత కతండు లోఁ దలసిన ట్లాత్మన్ విచారించి వి
శ్రాంతింగూర్చ సమీరసూతి యొకగోత్రం బెత్తి మందోదరీ
కాంతుం దాఁకి రథాశ్వసారథులఁ జక్కం బెట్టి వక్షస్సనం
దంతసత్త్వము మీఱఁ దన్నిన నతం డల్లాడుచున్ నిల్చెఁ దాన్.

ఆ॥ రామవిభుని డాసె రావణానుజుఁ డంతఁ
బావని నదలించి పంక్తికంఠుఁ
డొక్కమోఁదు మోఁదెఁ గ్రక్కున విపృత లాం
గూలుఁడగుచు నెగయ గాలిచూలి. 491

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

శా॥ ఆ లాంగూలముఁబట్టి పంక్తిముఖుఁ డయ్యాకాశమార్గంబునన్
లీలన్ వెన్కొని గాడ్పుపట్టి నెదురన్ విస్ఫూది నా జోటికా
ఖేలంబౌ రణలీల సాగె నుభయుల్ బిట్టల్గి మార్కొందు రా
యా లావుల్ గణుతింప నంజనగిరిన్ హైమాద్రినిం బోలుచున్.

తే॥ కనక కజ్జల గిరులు డీకొనినమాడ్కి
నొప్పి మాయాబలంబున నుప్పరమునఁ
బెనఁగులాడిరి కొంత కా యరుమఁ డసుర
ధీబలంబుల పారంబుఁ దెలియలేక.

చ॥ మది రఘువీరు నెంచి రిపు మార్కొని గుద్దె సమీరసూతి సోఁ
కదవదలాడి నేలఁబడి యాదట లేచి యెదిర్చె. వేల్పులా
యదనున నిష్ఠురన్ జయజయధ్వనులన్ జయవెట్టి రంత వే
పొదివిరి గాలిపాలి వెతవొందు చెఱింగి సురారినిం గపుల్.

క॥ అత్తఱి సుధుమత్తుండై
యత్త్రోల వేలుపులరాయఁ డత్తి నకేనుకన్
మొత్తి యల కోఁతి మొత్తము
నత్తరణికులీశుఁ దాఁకి యదలించె వడిన్.

—: రావణుని మాయాయుద్ధము :—

క॥ ఆ రాముఁ గవిసినంతనె
భూరి వనాటర్క్ష సేన పొదలినఁ జుట్టున్
వారి నివారింపఁగ దే
వారి రచింపం దొడంగె నాసురమాయన్.

చ॥ ఒకగడె మాయమై వెడలి యొక్కెడఁ గడెం బలురూపులూని వే
ఱొకగడఁ గానుపింపఁ గపియోధులు కందళి కన్నిరూపులై

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

వికలత రావణాకృతులఁ బెక్కిటిఁ గాంచి వనాటకోటి లోఁ
గకవికలౌచుఁ బర్వులిడి కారుణికున్ రఘువీరుఁ గూయిడెన్, 497

క॥ దశదిశలఁ బరివి క్రమ్మిన
దశముఖరూపములు ఘోర తర్జనములతో
దశరథసుతు శరణని భీ
వశులయి పరువిడిరి త్రిదశవర్గ్యులుఁ గపులున్. 493

ఉ॥ మున్నల రావణుం డొకఁడె ముప్పదికోటులవారిగెల్చె నీ
జన్నపుఁబిండికాం డని యసంఖ్యము లయ్యెను వానిరూపు లి
ట్లెన్న నిఁకేటి గెల్పనుచు నెప్పటి కొండగుహల్ గనుం డటం
చు న్నరభోజికిం గ్రతుభుజుల్ వెతఁబొందుచుఁ బాఱి రయ్యెడన్.

మ॥ భవ రాజీవభ వాదులౌ విభు ప్రభావం బద్ది కన్గొన్న యా
సువివేకుల్ నిలుచుండ లోఁజకియ కచ్చోఁ, గీశసామాన్య మం
దెవఁడో యక్కపురావణుండు గనలే కెంతే మదిన్ దద్దరి
ల్లి విభూ! కావు సురారిబారి నని యాలీలన్ మొఱల్ వెట్టఁగన్

క॥ నల నీల హనుమ దంగద
బలవత్ప్లవగాన్వయ బలభిదు లప్డా
తొలివేలుపు పలురూపుల
పలురూపుల రూపడంగఁ బ్రభు వాతండున్.

ఉ॥ ఆశలఁ బర్వుచుండఁగ జయాశలఁ బాసి కపుల్ నిరాశులై
ఆశరలీలఁ బాపె విభుఁ డా శరలీల నిమేషమందుఁ బూ
ర్వాశ సమేధితుండగు సహస్కరమూర్తి యిరుల్ దొలంచున
ట్లా శరమాయఁ బాప సుర లావిభుఁ గప్పిరి పూలవానలన్.

తే॥ మాయి రావణు రూపముల్ మాయమావె
నిక్కపుం దొంటిరూ పొండె నిలచియుండె.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

గరుణదళుకొత్త భుజమెత్తి క్రమ్మఱించెఁ
దత్కృపామూర్తి కోఁతిమొత్తమ్ము నెల్ల.

క॥ రామవిభు బలముఁ గొని యు
ద్దానుగతిం బోరఁ దూఁకెఁ దనుచరసేనల్
తామస రావణుఁ డమ్మెయి
రామునిఁగని మెంచె నమరరాజిని గనుచున్. 450

ఉ॥ వీరలకంటె కొంటె గనుపించుచు నుంటిని నేఁ డహో మదీ
యోరు భుజాహతిన్ ననయకో మును వీర లటంచు మింటికిం
బారి సురారి బారిఁబడి పాఱెద రింకెట కంచు నార్పుచున్
బారి మొనర్ప వేల్పుగుమి పాఱెఁ గఁకావికలౌచు నత్తఱిన్. 505

క. అంగదుఁ డయ్యెడ వేలుపు
టంగద గని నింగి కెగసి యసుర సిలంగూ
లఁగ గాలువట్టి తిగిచి భు
విం గూలినఁ బట్టితన్ని విభుఁగనఁ జనియెన్. 506

ఉ. కొంకుత లేచి తెప్పిఱిలి కూటనిశాటుఁడు బొబ్బరించుచ
త్యంత భయంకరాకృతిని ధన్వము లొక్కట నెక్కువెట్టి క
ర్ణాంతముదన్క లాగి కురియన్ శరవృష్టిని యోధులెల్ల రుం
గ్రంతలుగా నొడళ్లు భయకాతరులై పరువెత్తి రమ్ముఁన్.

తే॥ తాటకాంతకుఁ డంత నా దానవాధి
నాథుశిరముల భుజముల నఱుకఁదొడఁగ
మగుడ నవి కోటిగుణములై నెగడె నందు
బుణ్యతీర్థకృతాఘముంబోలెఁ బ్రబలి.

క. తల లవనీతలమునఁబడ
తలఁకఁడె తలకొట్లమారి దనుజుఁ డనుచుం

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

దలపడిరి హనుమ దంగద
నలనీల ద్వివిధముఖ్య నగచరు లనికిన్.

మత్తకోకిల :—

ఆ పలాశచరుల్ పలాశుల నా పలాశిని మోదఁగా
నా పలాశియు నా పలాశుల నా ఫలాశులపై విడెన్
గోపులై కపికోటు లా రణకోపిపైఁబడి చించి మే
నేపరించుచుఁదన్ని వే పరువెత్తి గీఱెను గోటిలన్.

క. అమ్మెయి నలనీలులు రేఁ
ద్రిమ్మరిదొర తలల నెక్కి తీండ్రపుగోళ్ళన్
నెమ్మోము నొసలు జీరుడుఁ
జిమ్మిన రక్తమ్ము గాంచి జేజేసూడున్.

ఉ. పమ్మిన కిన్క నా ప్లవగవర్యుల బట్టఁగఁ జేయిసాప వా
రమ్మెయిఁ జేతఁజిక్క కసురాధిపు శీర్షములన్ నటించి రా
తమ్మికొలంకుపై ముసరు దర్పిత భృంగయుగంబుభంగి నా
పిమ్మట వారిఁబట్టి పృథివిం బడఁగొట్టె నిశాచరేంద్రుఁడున్.

తే. పట్టి చలపెట్టి పడఁగొట్టె వారి నిలను
గేలుఁబెనవెట్టి వెతవెట్టి కాలమట్టి
బిట్టుకినుకను జగజెట్టి విల్లుబట్టి
చెట్టునట్టుల శరవృష్టిఁ జిక్కవెట్టె. 518

చ. అనిలసుతాదులైన ప్లవగాగ్రణు లెల్లరు మూర్ఛఘూరఁగా
దనుజుఁడెదం బ్రదోషబల దర్పితుఁడై దళమెత్తె నత్తఱిన్
మనసున జాంబవంతుఁడెద మార్కొనె మల్లులు భల్లుకాగ్రణుల్
గొనకొని చెట్టుగుట్ట లవిగూలిచి పైకొని వెంటఁ బర్విరాన్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ఉ. వెక్కసమైన యక్కసున వెక్కసి రక్కసిఱేనిఁ గోటిలన్
అక్కయుఁ జెక్కియున్ మిగుల రాయిడిపెట్టి నెలుంగుబంటు లా
మొక్కలిబంటు తచ్చరణముల్ గొని త్రిప్పుచు నేలఁగొట్టి నా
కక్కస మద్ది ఋక్షపతి గ్గ్రొసి ఱొమ్మునఁ దన్నె రావణున్.

తే. ఱొమ్ముతాఁపున నాతఁడు సొమ్మసిల్లి
యుర్విఁగూలిన నరదమ్మునుండి దొరలి
యతని కరవింశతిం జిక్కి యామెలుంగు
లజ్జమున సంజఁజిక్కిన యఘులవోలె. 516

చ॥ సొలసిన నట్టు వేలుపుల సూడును దన్ని మెలుంగుఱేఁడు వే
వెలలెను రాముపాలికిఁ గపిప్రవరమున్ వడఁబాసి కొంతకుం
బిలబిలవచ్చి యా విభుని వేడె మొనర్చె రథంబులోపలం
బలలభుగీశుఁ బెట్టి బహుభంగులఁ దెప్పిఱసాఁకె సాదియున్. 175

—: త్రిజట సీతకడకేగి యుద్ధవిశేషములను దెలుపుట :—

క॥ పొలదిండి దండువారం
దలసిసొలసి విభునిఁజుట్టి రతికాతరులై,
యలనాఁడె త్రిజట సీతకుఁ
గలని విశేషములఁ దెల్పఁగాఁజనె వనికిన్. 518

ఉ॥ మొత్తిన మాటు మొల్చు రిపు మూర్ధ భుజాళివిశేష మెల్ల నా
బిత్తరికిన్ వచింపఁ బృథివీసుత నివ్వెఱఁగుంది నెవ్వరే
కెత్తు మొగమ్ము విన్నవడ నిట్లనె నా సురభామఁ గాంచి దు
శ్చిత్తుఁడు లోకకంటకుఁడు చెల్లును వాఁ డెటు తెల్పు మమ్మరో!

ఉ॥ రామశరాహతిం దలలు వ్రయ్యలువాఱియు నిల్చె నేఁడు సు
త్రామవిరోధి వింగడపు దైవపుచెయ్దిని మున్ను నన్ దయా

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ధాము పదాంబుజంబులకు దవ్వొనరించిన నా యభాగ్యమే
యీామెయి నేఁడు వాని మననిచ్చిన దింతకు, వేయు నేటికిన్. 520

సీ॥ కానదనంబున నాఁడు కల్పించె నే విధి
వన్నెవన్నెల చిన్ని పొన్నుమెకము
నద మేలుసెబ్బర లెంచనీ కే విధి
కాఱులాడించె లక్ష్మణునిపైని
పడరానిపాటులఁ గడలేని క్రిడగండ్లఁ
బుడమి నన్నే విధి గుడువఁబెట్టె
నుడుగని రామవియోగాస్త్రముల బారిఁ
బడినఁ నన్నే విధి బ్రతుకఁబెట్టె

తే॥ నా విధియ, నా యభాగ్యమ, యకట నేఁడు
బ్రతుకనిచ్చిన దింత కా పలలభుజుని
మొఱవవోవునె రాఘవామోఘశరము
కటకటా! వేఁడు నా యభాగ్యమునఁ గాక.

క॥ ఈ విధి నా విధిఁ దూఱుచు
నా వసుధాతనయ కోసలాధిపు తలఁపున్
భావమున నిలిపి కడు వా
పోవుదు నా శోకపఁడతి భూజాత కనెన్. 522

మ॥ విను మో రాజకుమారి! కోలఁ గడుపున్ వేయన్ గతప్రాణుఁడౌ
దను జేశుం, డనిశంబు నీ తలఁపునం దాదాత్మ్యముఁ బొందుటన్
వినివేశంబగు నీకుఁ ద జ్జఠరమున్ నీయందు రామప్రభుం
డనిశంబున్ వసియించు వానికడు పిమ్మా నెల్ల లోకాలకున్. 523

తే॥ బొజ్జ నీ రేడు లోకాలఁ బొదలనిలుపు
నొజ్జ నీ బొజ్జ నిలిచె నీవూఁటి వసుర

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

కడుపునఁ దలంపు రూపునఁ గాన వాని
కడుపు గొట్టుట లోకాలకడుపు గొట్టు
టని తలంచియ కాదె రామావనీశుఁ
డింతకుం గుక్షిఁ దూటాడ నెంచఁడయ్యె
ననఁడు నానుడు లాలించి యవనిజాత
గలఁగ మోదవిషాదాలఁ బలికెఁ ద్రిజట. 524

మ॥ తొలుదొల్తన్ రఘునేత తచ్ఛరములన్ దూటాడ నస్వస్థుఁడై
పలాశీశుఁడు నీతలంపు విడు, నాపైఁ గుక్షి దూటాడి వే
పిలుకున్ మాగ్ఛను విశ్వవిద్విషు ఖలున్ విశ్వానపాయస్థితిన్
విలపింపం బనిలేదు తల్లి! యనుచున్ వేరీతులం దేర్చుచున్. 525

క॥ నిజభవనంబున కేగెను
ద్రిజట మహీజాతయుం బతిం దలఁచి మతిన్
గజబిజఁగొని విరహవ్యథ
రజని మహాకల్పమట్టు క్రమియించె నటో.

ఉ॥ వెక్కసమైన యవ్విరహవేదనఁ జిక్కి ధరాకుమారి లోఁ
బొక్కుచుఁ బొక్కుచుం గడువఁ బుచ్చుచు రేయి యుగంబుగాఁగ నా
జక్కవకంటుఁ దిట్టుచును సవ్యభుజాక్షులు సంస్ఫురించుడుం
దక్కక రామదర్శనమె తత్ఫలితమ్మనుచుం దలంచె లోన్. 527

ఉ॥ ఇందు నిశీథినిన్ నిశిచరేంద్రుఁడు మేల్కని సాదిఁ గాంచి యే
మందుర! నిన్ను మందమతి! యాజ్ఞ సనుం దొలఁగించి తెచ్చి తీ
మందిరభూమి కం చలుగ మన్ననఁ బాదములంటి తెల్పఁ దా
నందులఁ దెచ్చినట్టిగతి నా రథసారథి వేగువంతటన్. 528

తే॥ వచ్చెను రథాధిరూఢుఁడై పంక్తిముఖుఁడు
వాని రాకడఁ గనఁగనే వానరములు

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

నచ్ఛభల్లమ్ములున్ వచ్చె నలబలములు
సేయుచుం జెట్టుగట్టులఁ జేతఁబట్టి, 529

చ॥ కటకట పండ్లునూఱు చలుకం బరువెత్తి సురారిఁ జుట్టిమ
ర్కటభటు లొక్కఁ జెట్టుగను గట్టుల జెట్టులఁ బట్టి కొట్టఁగా
నటమటఁజెంది దైత్యభటు లందఱు జెట్టులఁ గట్లఁ బట్టి ర
క్కట దెసమాలి వారు దశకంఠునిఁ గ్రమ్మఱఁ గ్రమ్మ రమ్మెయిన్

—: రావణుఁడు రాక్షసమాయచేఁ గపిసేనలఁ జీకాకుపఱచుట :—

క॥ దశదిశలఁ గ్రమ్మి కపు లా
దశవదనుని గొఱికి పైఁబడి దశనముల విప
ద్దశఁ గూర్చ నాతఁ డంతో వి
వశుఁడై వడి మాయమాయెఁ బలభుజ్జయన్. 531

ఉ॥ ఆ సురమాయఁ జూప నపు డా సురవైరి రణాంగమందు నా
వాసిని బట్టి జంతుతతి పర్వెను భూత పిశాచులంచు బా
ణాసన పాణులౌచుఁ జెరలాడెను యోగిను లొక్కకేల శా
తాసి మఱొక్కకేలఁ బుఱియంగొని యాడెను నెత్రు రానుచున్.

ఉ॥ పట్టుఁడు కొట్టుఁ డన్న వెడపల్కులు నింగిని నేల నిండ నే
తట్టున మోముఁ జూచుకొని తాఁ గబళింపఁగ రాఁ బిశాచు లా
పట్టునఁ జెట్టునట్టు లనిఁ బర్విరి చెట్టుల గట్లఁబట్టి, క
న్పట్టిన వెందుఁబో నచటె భగ్గున మండెడు మంట లెల్లచోన్.

క॥ ఒక్కెడ నిప్పులు గురిసియు
వెక్కసముగ నిసుకఁ గురిసి వేఱొక్కెడ నా
రక్కసి రక్కసిమాయఁ
జెక్కటఁ జీకాకుపఱచె విపినచరాళిన్. 534

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

శా॥ ఆ మాయావి సురారి యట్లు నిజమాయన్ విస్తరింపంగఁ ద
త్సౌమిత్ర్యంగదముఖ్య యోధసముపేతంబౌ బలం బెల్ల హా
రామా! హా రఘునాథ! కావు మని మొఱ్ఱల్ వెట్టిరా నిర్వాణిన్
రామద్వేషియు బొబ్బరించి మగుడం గ్రమ్మించె బల్మాయలన్.

క॥ నిశిచరమాయం బ్రబలి సు
నిశిత శిలల్ గేలఁ బట్టి నింగికిఁ దోఁకల్
విశదముగఁ జాపి ముట్టిరి
దశరథసుతుఁ జుట్టు వాయుతనయులు వేవుర్. 586

ఉ॥ నింగికిఁ దోఁకలెత్తి కొని నెట్టన ముట్టిన వారిమధ్యమం
దంగజసుందరాంగుఁ డల శ్యామల కోమలగాత్రుఁ డొప్పె ను
త్తుంగ తమాలవృక్షమది తోరపు నింద్రధనుః పరంపరన్
రంగుగ నావరింపఁబడి క్రాలినటుల్ కనువిందు సేయుచున్. 587

—: రావణుని యంతిమదివస యుద్ధము :—

క॥ ఆ దృశ్యమా సురాళికి
మోదవిషాదములఁ గూర్ప మ్రోయించిరి ఢ
క్కాదుందుభుల జయోక్తుల
నా దానవమాయఁ ద్రుంచె నంత విభుండున్. 588

మ॥ ఒకకోలన్ దనుజేశుమాయ గడిలో నుంకించి యుగ్గాడె భా
నుకులుం డమ్మెయి మాయ మాయనయినన్ మోదిల్లి శాఖాభ
ల్లుక సైన్యంబులు చెట్లగట్లఁ గొని వేల్పుంగొంగపైఁ బర్వె సా
యకవృష్టిన్ విభుఁడుం దదాస్యములఁ దూటాడంగడంగెన్ వడిన్.

క॥ ఆ రామరావణాహవ
చారిత్రముఁ బాడఁ దొడఁగి శత శేషాహుల్

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant
శారదలు ధీవిశారదు
లేరును దుది గాంచ గన్న నెన్నియుగాలన్. 540

క॥ జడమతి తులసీదాసుఁడు
గడఁగనని చరిత్ర ప్రసిద్ధి గ్రథియింపంగాఁ
దొడఁగె యథామతిఁ దోషయు
నుడుపథమున నెగయఁగాదె యోపినకొలఁదిన్.

క॥ ఆ భానుకులుఁడు శిరముల
నా భుజములఁ ద్రుంచుకొలఁది ననవరతంబున్
లాభప్రాప్తి కొలందిని
లోభం బది హెచ్చునటుల పలుమఱున్ మొలచెన్.

క॥ తలతల భూతలమునఁ బడఁ
దలపడి మాఱ్మొలిచెఁ దలలు దాశరథి యిటుల్
దలపడి తలపడ వేయుచుఁ
దలపాటునఁ దలఁగకునికి దనుజునిఁ గనుచున్.

తే॥ అలిగి నూఱుల్గు లేసి తూటాడి తలలు
క్రొత్తలై మొల్వ న త్తల లత్తఱిఁ గని
యలసి సొలసియు వందురు నమరులఁగని
యా విభీషణుందరిఁ జూచె నా విభుండు

క॥ తనయిచ్ఛఁ గాలునైనన్
దునుమంగల సర్వశక్తి పూర్ణుఁడు శ్రీశా
వనుఁడు చరాచర నాథుఁడు
తనుఁగొంటే! శ్రితపరీక్ష గావించుగతిన్. 545

మ॥ తన మోమును గనుఁగొన్న వావిభునితాత్పర్యమ్ము నూహించి యా
ద్దనుజాధీశుని తమ్ముఁ డాడె విభు! భక్తత్రాణ పారీణ! థే

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ఘన సర్వజ్ఞుఁడవౌదు వీ వనఘ! దైత్యాధీశు వాభిస్థలిన్
ఘన పీయూష ఘటంబు గాళం డలరు దానం జావఁ బోఁ డింతకున్. 546

క॥ అనవుడు విభీషణోక్తుల
విని యాదరమార రామవిభుఁ డరుసమునన్
ఘన శర శరాసనంబుల
గొని నిలువ సురారి కయ్యె ఘోర శకునముల్. 547

సీ॥ కుయ్యొ మొఱ్ఱో యని కూఁపెట్టెఁ గుక్కలు
ఖరఫేరువులు గూసె ఖర రవములఁ
గనుల దుఃఖాశ్రువుల్ గార్చెను బ్రతిమలు
మంట లేమూలలను మండఁ జొచ్చె
నసమయంబులఁ దోఁచె నరుణోపరాగముల్
దోఁకచుక్కలు తోఁచె నాకసమున
నాకంప మందెను సోఁకుల దొరసాని
మదిఁ బుల్గు లఱచె బెట్టిదపు భంగి.

తే॥ గాలి చెలరేగెఁ బిడుగులు నేలరాలె
నేల యూఁగాడె మబ్బులు నెత్రుఁ గురిసె
గని మహోత్పాత తతులను మనుజ దనుజ
విబుధ కోటులు కలఁగి జేపెట్టె విభుని. 548

—: రావణవధ :—

క॥ సభయుల సురనరులం గని
రభసంబున విల్లుఁ గొని శరంబున సీతా
విభుఁ డేకత్రింశత్పవి
నిభ శరముల నేసె నంత నిశిచరపతిపై. 549

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ పాయక చని రఘునాయక
సాయకములు కాలసర్పసరణిని రక్షో
నాయకు బొడ్డుకొలంకును
బీయూషము నింకఁజెట్టి వేఁటాడెఁ దలల్. 505

క॥ ఆ రాచకొమరుఁ డేసిన
నారాచము లసురతలల నఱికి భుజములన్
దారించి కొంచుఁబోయిన
నా రణభువిఁ జిందుద్రొక్కె నా మొండెంబున్. 51

ఉ॥ భీమకబంధ మయ్యది భువిం బగఁ వెత్తిన దద్దరిల్లె నా
భూమియుఁ దుండెతుండెలుగ భూవరుఁ డొక్క నిశాత సాయకం
బామెయి నేసి త్రెంచెను వరాంగచయం బవసానవేళనున్
రాముఁడె పోదుఁ బోయెగనరాఁడది యేమని బొబ్బరించుచున్.

ఉ॥ భూమిఁబడెన్ గుభేలుమని భూమివడంకె నదుల్ పయోధులున్
భూమిధరంబులుం గలఁగె భూమినలింగి కెలుంగులుం గ.ల్
భూమక బంధభారమునఁ బూర్వసు శేషు శిరోభుజాళిఁద
ద్భామకడం బడన్ విసరివచ్చి విషంగముఁ జొచ్చెఁ దూపులన్.

క॥ వేలుపు లచ్చెరువడఁ వ్రాలి
వేలుపు దొరతేజ వచ్చి వేల్పులకెల్లన్
వేలుపుఁజెట్టగు నాతోలి
వేలుపుఁబగవాని మోము వింతగఁ జొచ్చెన్. 554

—: సమరవిజయాభిరాముఁడౌ రాముని దేవతలగ్గించుట :—

జేజేలు పూలసోనలు
తేజునఁగురియించి రామదేవుని పైనన్

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

జై జై నాదంబులతో
నాజయభేరులను గొట్టి రంబరవీధిన్. 555

చ. దివిభువి మాఱుమ్రోఁగ జయ దేవ! యనంత! ఖలాసురాంతకా!
దివిజగణావనా! వసుమతీ భరవారణ! సంశ్రితావనా!
అవని జనించి తీ త్రిభువనావన కేళి రచింప నంచు నా
దివిజులు సంస్తుతించి రిటు దిక్కులు పిక్కటిలన్ జయధ్వనిన్. 556

క. జయజయ కరుణాకందా!
జయజయ స్వామీ! ముకుంద! జయ గోవిందా!
జయ వందిత సురబృందా!
జయ పాటిత దైత్యకంద! బ్రహ్మజానందా! 557

క. తర్పిత విబుధకలాపా!
దర్పిత దనుజ ప్రతాప దారణ! యో కం
దర్ప రమణీయరూప! య
పార్వతి కులదీప! దారితాఖిలపాపా! 558

క. సురసిద్ధ సాధ్యకిన్నర
వరు లింపుగ విరులు గురియఁ బటహధ్వనితో
విరివిల్తు సొబగు దాలిచి
కరమలరె రణాంగణమునఁ గాకుత్స్థుఁ డటుల్. 559

చ. అలరె విరుల్ జటామకుటమందున నీలగిరిం దటిత్ప్రభా
విలసిత తారకాద్యుతిని వేడుకమై నిరుకేలఁ ద్రిప్ప విల్
చిలుకులు మేనఁ జిందిన నసృక్కణరాజి తమాలసాలమం
దలరిన చిత్రచిత్ర విహగావళిఁ బోలి తనర్చె స్వామికిన్. 560

తే. తుష్టిపరచి దయారసవృష్టిఁ బఱపి
యుభయులనొనర్చె విభుఁడా వియచ్చరులను

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

వృక్షచర భల్లవిసరమ్ము వేడ్క యలర
నర్ఘ్యపాద్యము నర్పించె నధికభక్తి. 561

—:మందోదరీవిలాపము:—

మ॥ పతిశీర్షంబులు మ్రోలఁబడ్డఁ గని వే వాపోయి మందోదరీ
సతి శోకాతురయై ధరిత్రిఁబడి మూర్ఛంగూర రాకాసిగు
బ్బెత లందేడ్చుచు ఱొమ్ముమోఁదుకొనుచున్ వేవచ్చి కొంపోయి రా
యతివన్ మెల్లన లేవనెత్తి పతిదేహంబున్న యచ్చోటికిన్. 562

చ॥ పతిగతిగాంచి గోలుమని వాచఱచున్ సతి కొప్పువీడ్వఁడన్
క్షితిఁబడి ఱొమ్ముమోఁదుకొనుఁ జింతిలుఁ దద్బల పౌరుషాదులన్
మతిఁదలపోసి వేమఱును తమ్మస్థలిఁ గూలితె నాయకా! యనున్
గతియెవ రింక నా కనును గాంత మొఱన్ జెవిఁజేర్పవా! యనున్.

ఉ॥ ఎవ్వనిపోక నివ్వసుధ యెల్ల వణంకెడి వేనిభార మెం
దెవ్విధి శేష కచ్ఛపులకే సయిరింపని దయ్యె నెవ్వనిన్
జివ్వ నెదుర్చు సాహసము సేయరు శక్రముఖాసురాళి నేఁ
డవ్విభుఁ డింద నాథునిక్రియన్ సమరావనిఁ బండెనక్కటా! 564

తే॥ శీతరశ్మియు నుష్ణరశ్మియు నెవాని
మహిత తేజము మ్రోలను మందరశ్ము
లైరొ రేవగ లట్టి సురారిసార్వ
భౌముఁ డిటు దుమ్మునం దోఁగి భూమిఁబండె. 565

ఉ॥ నీ బలఁగం బసంఖ్యమని నెమ్మి జగమ్ము లెఱుంగు నిప్పు డీ
వీ బలవద్విరోధ మఖిలేశునితోఁ గొని తెచ్చుకొంట న
య్యో! బలమెల్లఁ జెల్లె సమరోర్విని దానవసార్వభౌమ! నేఁ
డీ బలఁగాన నీకునయి యేడ్చెదువా డొకఁడైన లేఁడుగా. 566

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

చ॥ సకల చరాచరాళిని వశం బొనరించితి సర్వ దిక్పతి
ప్రకట నమస్కృతుల్ గొని ప్రపంచము నేలితి రామదేవునిన్
సకలచరాచరేశుఁ డనుసత్యముఁ గాలవశుండవై తలం
పక నరమాత్రుఁగాఁ దలఁచి భండనభూమిని గూలితే; విభూ! 567

తే॥ రజతగిరి బంతులాడిన భుజము లివ్వె
పశుపతి ప్రీతికై త్రెవ్వఁబడిన శిరము
లక్కడలపేండ్ల మ్రొక్కుల నందుపదము
లాజి నక్కలపాలయ్యె నక్కటకట!
వింగడం బౌనె యిది రామవిముఖునకును. 568

క॥ రామున్ దామోదరుఁడని
నేముం దెలిఁగింపకుంటినే! యది వింటే!
నా మందభాగ్య మిటుఁగా
కేమందును నాథ! నిన్ను నేమందు నోరున్. 569

ఉ॥ పుట్టె స్వయంభువుండు నభవుండును గొల్చెదు నాదివిష్ణు విం
దిట్టు వరాకృతిం గొని మహిం బలభుక్కుల కాననాగ్నివై
పుట్టినదాది పాపములపుట్ట యనందగు నీదు మేని కిం
దిట్టులు యోగిదుర్లభ పవిద్ధఫలం బిడె నాత్మధామమున్. 570

క॥ పుట్టినదాది యఘంబుల
పుట్టెల్లగు నీ యొడలికి మునిదుర్లభమా
నట్టి నిజపదము నొసఁగిన
యట్టి రఘూత్తమకృపాళు నట్టిఁడు కలఁడే. 571

క॥ శరధికృత శరధిని, దా
శరథి దయాశరధి సువిలస త్త్రిదశరథిన్

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

సురథిని నక్షయశరధిని
వరధీరు గభీరశరధి వరదుం గొలుతున్, 572

మ॥ అని మందోదరి రామదేవు మహిమం బారీతి నగ్గించినన్
విని బృందారకకోటి మోడలె విభున్ వీక్షించి కండ్లారఁ బ్రే
మ నిమగ్నాత్ములునై భవాంబుజభవుల్ మౌనుల్ వియన్మౌనులా
సనకాదుల్ పరమార్థవాదులుఁ గదున్ సమ్మోదముం బొందిరా.

ఉ॥ అంత దురంతచింత నవియంగని యంతిపురంపు టింతులం
జెంత సహోదరస్థితిని జిత్తమునం దలపోసి కుందె లో
నెంతొ విభీషణుం, డది మహీశుఁడు గన్గొని తమ్మునంపె న
ప్పొంత కతండువచ్చి పలుపోకల శోకముఁదీర్చె యాతనిన్. 574

తే॥ అన్నపాలికిఁ గొంపోవనన్నయన్న!
యన్నకై కుందెదేల! నీ యన్న కిప్పు
డూర్ధ్వలౌకిక క్రియ లన్నియా చరింపు
మన్న లక్ష్మణు నన్నప ల్కాలకెంచి. 575

-:విభీషణుఁడు దన్న కుత్తరక్రియలు గావించి, రామాజ్ఞను రాజ్యముపట్ట నందుట:-

క॥ విభునాజ్ఞ యథావిధి నా
విభీషణుఁడు దేశకాలవిధిఁ గని రక్షో
విభు క్రియలఁ జేసెఁ దద్వ
ల్లభలు తిలాంజలు లొసంగి లలి నేతేరన్. 576

ఉ॥ క్రమ్మఱ రా విభీషణుఁడు రాఘవుఁ డాగనిఁ జూపి తమ్మతోఁ
దమ్ముఁడ! నీవు నంగదుఁడుఁ దమ్మిల రాకొమరుండు బుక్షుఁడుం
దెమ్మెరచూలి ము న్నడవిఁ ద్రిమ్మరు లందఱుఁ బ్రోలికేగి ప
ట్టమ్మును గట్టుఁ డీతని నటన్ సకలాసుర సార్వభౌముఁగన్. 577

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ అనిపలికి విభీషణునిం
గని క్రమ్మఱం బలికె విభుఁడు క్రవ్యాదమణీ!
జనకాజ్ఞఁ బురిని గాలిడఁ
జన, నా మాటటగఁ బనుతు సౌమిత్రి వనన్. 57

ఉ॥ దద్దయు రాఘవాజ్ఞఁ దలఁదాల్చి వలీముఖు లేగి యత్తఱిన్
గద్దియ నవ్విభీషణుని గారవమారఁగ నిల్పి పాఁడిమె
న ద్దనుజాధిపత్యమున కాతనిఁ బట్టముఁగట్టి మ్రొక్కి వే
యద్దొరపాలికిన్ మగుడ నాతనిఁ దోడ్కొని తెచ్చి రర్మిలిన్. 57

ఉ॥ ఆదరమార రామవిభుఁడా కపులందఱిఁ జేరఁజీరి స
మ్మోదముగూరఁ బల్కె దశమూర్ధ జయించితి మీ బలంబునో
నీ దనుజుండు రాసిరుల నేంగఁ గల్గెను మీ యశంబు లో
పాదపచారులార! కడు వర్ధిలెడుం గలకాల మిమ్మహిన్ 58

ఉ॥ నిచ్చలు గ్రొత్త మీ తెఱు వనేచర నిర్మల కీర్తి నెవ్వరేన్
మచ్చికతోడఁ బాడుదురొ! మ చ్చరితంబులతోడ నింక లా
పచ్చరితుల్ దరింత్రు భవసాగర మ శ్రమ గోష్పదక్రియన్
నిచ్చలుఁ గ్రొత్తలౌఁజుఁడి వనేచరులార! భవ చ్చరిత్రముల్. 59

—: రామవిభుఁడు హనుమంతుచే సీతకుఁ గుశలవార్త నెఱిఁగించుట :—

మ॥ అను నా రామ సుధామయోక్తులకు హర్షావిష్టులై వానరుల్
దనివింజెందక తత్పదాబ్జముల మస్తంబంటఁగా మ్రొక్కిరన్
వినతుల్ జేసిరి రాముఁ డయ్యనిలజున్ బిల్పించి సంప్రీతిఁ గ
న్గొని రమ్మా!జయ వార్తఁ దెల్పి హనుమా! క్షోణీసుతా క్షేమమున్.

క॥ అనవుడు నా హనుమం డటు
చనుచోఁ దాలి వేల్పువీట జడుపునఁ బౌఁషల్

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

వినతులుఁ బూజలొనర్చుచుఁ
గొనిచని చూపించి రవనికూఁతు నతనికిన్. 583

ఉ॥ దవ్వున నుండియే హనుమ దండమొనర్చి చనన్ మహీజలో
న వ్వనచారి రాఘవభటాగ్రణిఁ గాఁ గని రామభద్రుఁ డం
దె వ్విధి భద్రయుక్తుఁ డగునేఁ ద! భ్రాతృ వనాటయుక్తుఁడై
య వ్విభు సేమముం దెలుపు మన్న నతండును దెల్పె నివ్విధిన్.

తే॥ అమ్మహాయోధు దశశీర్షు నాజి గెలిచి
కుశలుఁడై యున్నవాఁ డమ్మ! దశరథసుతుఁ
డా విభీషణుఁ డసురరాజ్యంబు వడసె
ననుడు హనుమని నుడువుల విని మహీజ.

చ॥ ఎద ముదమార మేఁ బులకలెత్త వచించెఁ గనుంగొనన్ జలం
బొదువఁగ వత్స! యేమి యిడనోపుదు నిట్టి ముదావహోక్తి నా
కిది వినిపించినట్టి కృతికెంచఁగ నీవుడిఁ బోలు వస్తు వెం
దొాదవదు ముజ్జగంబులఁ గదోయి, యటన్న వచించె నాతఁడున్.

క॥ వినుమమ్మ రామవల్లభ
నని నమ్మనుజాశిఁ ద్రుంచి యనుజునితోడన్
గని భద్రమూర్తిగాఁ బ్రభు
వన రాజ్యసుఖంబు నెల్లఁ బడసితి నాఁడే.

చ॥ అనవిని భూమిజాత! యనిలాత్మజ! నీమది సద్గుణాళికిన్
మనికియగున్ రఘూత్తముఁ డనంతవరాంశజుఁ గూడి నిల్చు నం
దని పలుదీవనల్ సలిపి శ్యామల కోమలగాత్రు నింక నేఁ
గనుఁగొను సాధనం బదెదో కాంచుమటన్న సమీరసూతియున్.

క॥ చనుదెంచి రాముపాలికి
వినిపించిన క్షేమవార్త విని రఘుపతి యో

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

యినజ! దనుజేశ! మీ రా
యనిలజాతోఁ జని మహీజ నాదరమారన్. 589

క॥ కొందఱం దన వారును జన
దనుజసతీ సేవ్యమాన ధరణిజఁ గని యా
మెను జలకమార్ప నా యం
గనల ననుప వారు నట్లకావించి యటన్. 590

—: సుగ్రీవాదులు సీతను రామునన్నిధికిఁ గొనితెచ్చుట :—

తే॥ కనకమణి భూష లామెకుఁ గట్టనిచ్చి
శిబికనొక్కఁడు గై సేసి చిత్రగతిని
తెచ్చి రంతట రాము మదిం దలంచి
సీత సంప్రీతిమై నధిష్ఠించె దాని.

తే॥ శిబిక వెంబడి సందడి సేయు చెలమి
వేత్రపాణులు నడుచుచు వృక్షచరులు
నెల్లు లా యమ్మఁగాంచఁ బర్వెత్తి రాఁగ
వారి వారింప రాముఁ డవ్వారిఁ గాంచి. 593

చ॥ జనకజ వచ్చుఁగాక పదచారిణియై తరుచారు లెల్లరున్
జననిఁ బలెన్ గనుంగొన ననన్ ముదమంది రెలుంగులుం గపుల్
దనిసి నిలింపు లింపుమెయిఁ దద్విభుఁ గప్పిరి పూల నంత ము
న్ననలుఁ డగ్నినుంచిన మహీతనయా ప్రకటింప నెంచి లోన్. 593

—: రామవిభుఁడు సీత నగ్నిముఖమునఁ బరీక్షించుట :—

చ॥ కటు వచనంబులాడఁ గడు గాఱియనొందిరి దానవాంగనల్
పుటపుట పొక్కె జానకియు భూవిభు నాన మదిం దలంచి ని
ష్కుటిలతఁ బల్కె నీ గతిఁ బ్రవిశుద్ధిని లక్ష్మణ! ధర్మచారివై
యిట ననలంబుఁ గూర్పఁగదవే! యనునంత సుమిత్రసూతియున్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ నయధర్మ వివేకయుతం
బయి నెగడెడు నామెపల్కు నాలించి వెతన్
నయనయుగం బ్రశుసలిల
మయ మయినన్ గేలుమోడ్చి మహిపతి కెదియో! 595

క॥ వచియింపఁబోయి మఱి ప్రతి
వచనం బీలేక యతని భావముఁ గని తా
శుచిఁ బ్రజ్వలింపఁ జేసిన
విచికిత్స యొకింతలేక పృథివీసుతయున్.

ఉ॥ కొంకును జంకులేక మదిఁ గూరినవేడ్క వచించె దేవ! నేఁ
బంకరుహాప్త వంశ్యు పదపంకరుహంబులు దక్క నన్య మే
వంకఁ దలంపనేని హుతవాహా! విభూ! సకలాంతరాత్మ! ని
ష్పంకచరిత్ర నేని హిమవంతుఁడవయ్యెదుగాక నాకు నై. 597

మ॥ అనుచున్ రామపదాంబుజంబుల నెదన్ ధ్యానించి లోకత్రయా
వనముం బావనమున్ భవాంబుజ భవోపాస్యంబునౌ రామచం
ద్రుని పాదాంబుజ ధూళికిన్ జయజయోక్తుల్ వల్కుచుం జిచ్చుఁ జొ
చ్చెను శ్రీఖండసమంబుగాఁ దలఁచి యా సీతమ్మ తే జెట్టిదో. 598

శా॥ ఛాయారూపిణీ మాయసీత యట దృశ్యంబయ్యె నయ్యగ్నిలో
మాయంబాయె జగత్కళంకము నిటీ మాయం గనం జాలరే
మాయావుల్ హరిమాయమోలనె వియన్మానుల్ సురల్ నిల్చియున్
జేయింబట్టి శ్రుతిప్రసిద్ధయగు లక్ష్మిన్ దెచ్చి యా యగ్నియున్.

శా॥ కుక్షిక్షిప్త చరాచరాఖిలునకున్ క్షోణీభుభుక్షాకృతిన్
సాక్షాత్కారమునంది యగ్నియిడె, సాక్షాన్మహాలక్ష్మి ము
న్నాక్షీరోదధి యిచ్చునట్టు లపుడో పెంపారెన్, విభూపాంత మం
దా క్షోణీసుత నల్లదమ్మి కెలనం దా పైడి పూమొగ్గనాన్. 601

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

—: దేవతలు సీతాసమేతుఁడౌ రామవిభుని నుతించుట :—

ఉ॥ అచ్చెలువంబుఁ గన్గొని వియచ్చరు లచ్చెరువంది నెమ్మదిన్
హెచ్చిన వేడ్కఁ బూలుగురియించి రొనర్చిరి దుందుభిధ్వనుల్,
అచ్చరమచ్చెకంటు లపుడాడిరి, పాడిరి కిన్నరాంగనల్
మెచ్చి సతీసమేతు నెలమింగని రాప్రభు నెల్గులుం గపుల్. 601

తే॥ రఘుకులస్వామియాన శిరంబువంచి
మాతలి రథంబుఁ గొనియేగె మఘవుకడకు
సంతత స్వార్థరత లేఖు లంతఁ జని ను
తింత్రు కేవల పారమార్థికులభంగి. 602

క॥ దేవుళ్లఁబడిన యీ మా
దేవళ్లను దయఁదలంచి దీనావన! ర
క్షావిధి యొనర్చితీ వా
దేవారియు స్వకృత దుష్కృతిని దానెసగెన్. 603

క॥ అనఘుఁడ వమోఘశక్తుఁడ
వనుకంపాత్ముఁడ వనాది వవినాశివి నీ
వనుపముఁడ వనామయుఁడవు
ననపాయుఁడ వయ్య! దేవ! యమలిన భావా! 604

క॥ కరకరి మొక్కలిరక్కసు
లరిమురిఁ బెట్టంగ సురల మలసిన వేళన్
వరమీన కమఠ సూకర
నరహరి వ్రతి భార్గవాది నానాకృతులన్. 605

క॥ ధరియించి మాదు వెతలన్
హరియించితి వీవకావె! యసురహరా! య

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

చ్చెరువగు నఘమూలుండగు
సురరిపుఁడు భవత్పదంబుఁ జొత్తెంచె ననన్. 606

ఆ॥ అమరవరుల మేము స్వాధికారులమైన
స్వార్థపరత నీదు భక్తి మఱచి
యీఁదులాడుచుంటి మీఁదరాని భవాబ్ధి
నమరఁ గరుణఁజూడు మమరుల మము. 607

తే॥ అంచు వినుతించి విరమించునంత సురలు
చిత్తమిగురొత్త మేన్ బులకెత్తఁ బులక
లెలమి నానందబాష్పంబు లలమఁ గనుల
సంస్తుతించె విరించి యంజలిఘటించి. 608

కవిరాజవిరాజితము :-

శ్రితసుఖదాయక! శ్రీరఘునాయక! క్షేమవిధాయక శ్రీ క్షితిజా
పతి! క్షితిభార నివారణ! యో భవవారణ వారణ పంచముఖా!
హత ఖరదూషణ!ఆశ్రిత పోషణ!అసుర శోషణ! ఆర్తిహరా!
దితిజ వినాశక! తీక్ష్ణసుసాయక! ధీర ధనుర్ధర! దేవవిభూ! 609

మానిని :-

శ్రీరఘు నాయక!చిన్మయ రూప! యచింత్య గుణాస్పద! క్షేమకరా
దారుణరావణ దర్పవిదారణ! దర్పితదైత్య విదారణ!యో
కారణజన్మ! యకారణ దీననికాయ కృతస్వానుకంప!ప్రభూ!
శ్రీరమణా!కవిసిద్ధ మునిస్తుత శీల!సురాసుర సేవ్యవిభూ! 6,0

మానిని :-

అంజలిఁ జేతు నిరంజనరూప!నిజాశ్రిత రంజన!ఆర్తిహరా!
భంజితశత్రు!ప్రభంజన నందన వందిత సత్పద పద్మయుగా!

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025 Grant

కంజహితాన్వయః శ్రవ్యభు గీశ్వర కంఠవిలుంఠన కౌశలః యో
కంజవిలోచనః కల్మష మోచనః కాలగళార్చిత! కంబుగళాః 611

తోదకవృత్తము :-

శ్యామలకోమల చారుశరీరాః కామశతాధిక కాంతివిలాసా!
రామః పరాస్త పరశ్వధరామాః రామః పరాత్పరః రాజలలామా! 612

తోదకవృత్తము :-

ఈశ! త్వదానన మెప్పుడుగాంచన్ గీశవరుల్ కృతకృత్యులిటీనా
కేశశరీరము లేల! భవాశాపాశములంబడి భక్తిఁ దొలంగన్. 613

తోదకవృత్తము :-

దీను దయంగను దేవ! దయాళూ!
దీనజనావన దీక్షితః గౌరీ
శాన సమర్చిత సత్పదః యీవే
భానుకులీన! భవత్పద భక్తిన్‌ః

సుగంధివృత్తము :-

దేవదేవ! దీనబంధు! దేవతాఘ లావనా!
యీ విభేదబుద్ధి మాన్చి యీశ! నన్ గృపామతిన్
గావు మెందు దుఃఖమున్ సుగంబుగాఁ దలంచి లో
నే విచారముం దొలంగి యింపునం జరింపఁగన్.

క॥ ఎన్నఁగ నా తపమునకున్
భిన్నాభిన్నాత్ముఁడౌ సవిత్ఱగతి నీవున్
భిన్నాభిన్నాకృతివగు
దివ్యాఖిలంబునను నంచు నెంచు నిగమముల్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ భూషకుల భూషణా!రఘు
భూషణ!ఆశ్రితనిశాట భూషణ!నతికృ
చ్ఛేషవిభూషణ!నతజన
పోషణ!శరశోష!భూరిభూధరశోషా!

క॥ జేజేలఁ బుడిమి జేజెలఁ
దేజారం గావఁబుట్టి దివిభువి వారా
జేజే లలరఁగ నత్తాలి
జేజేతే జణ చినట్టి జేజే!జేజే. 618

క॥ అని యనుజా వనిజాయుతు
వనజాప్త కులీను నిట్టు వందించెను న
వ్యవజాసనుండు తన్ముఖ
వనజము మఱిమఱి మగుడమగుడఁ బల్మఱుఁ గనుచున్. 619

—: దశరథాగమనము :—

ఉ॥ అమ్మెయి వచ్చెఁ బంక్తిరథుఁ డాత్మజులంగని ప్రేమబాష్పముల్
గ్రమ్మఁగొనం గను:గొనల రాఘవుఁ డంత సతీసమేతుఁడై
తమ్మునితోడఁ దచ్చరణ తామరసమ్ములఁ వ్రాలి మొక్కి భ
ద్రమ్మగు దీవనల్ వడసి తాత!భవత్సుకృతప్రభావమే
సుమ్మి జయమ్ముఁ గూర్చినది సోఁకులరాయనిపై ననంగనే. 620

క॥ నందనవచనము విని యా
నందంబున మేను వొంగ నయనంబుల నా
నందాశ్రువు లలమ దశ
స్యందనుఁడు సుతానురాగ సంబద్ధుఁడుగాన్.

మ॥ పితృదేవుం డటు తొంటిప్రేముడిని గన్పింపన్ రఘూత్తంసుఁ డా
తత సుజ్ఞాన మొసంగె నాసుకృతి కా ధాత్రీశ్వరుం డింతకున్

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

మతిఁ జొప్పించెను భేదభక్తి నటుగానన్ ముక్తినొందం డ చే
గతి భక్తింగను ముక్తినొందఁ డిల సాకారార్చకుం డారయన్.

—: ఇంద్రుఁడు రాముని నుతించి యమృతవృష్టిఁగురియించుట :—

చ॥ అమలవివేక యుక్తుఁడయి యావిభుఁ డద్దివికేగ నంత హ
ర్షమున విభున్ నుతించుచు సురప్రభుఁడున్ ముదమార జానకీ
రమణు సతీసమేతుఁగని రమ్యముఖచ్ఛవిఁ గంటి విందుగా
నమర నుతించె దుష్టుఁ దెగటార్చె సనాథులఁ జేసి తండ్రిన్.

తరువోజ :—

జయరామ! భవిధామ! సంపూర్ణ కామ;
జయ పరంధామ! యో జలధర శ్యామ!
జయ జయనిఖల నిర్జర సార్వభౌమ!
జయ జయ!జిత నిశాచర సార్వభౌమ!
జయ జితభృగురామ! జయబలోద్దామ
జయజయ గౌరీశ జపితసన్నామ!
జయ భానుకుల సోమ!జయ!రఘుస్వామి!
జయ రూపజిత కామ!జయ!జితకామ! 624

మత్తకోకిల:— శ్యామలామలకోమలాకృతి!స్వామి!నన్ దయఁజూడుమా
భూమిజా హృదయాబ్జ రంజన!భూరిభూభర భంజనా!
రామ!కామశతాధికాభ!సురవ్రజాఖిల రంజనా!
రామ!తారకనామ!కోసలరాజ!మానుషవిగ్రహా. 625

ఉ॥ కొవ్వునఁ గన్నుగాన కసుకుం డహి మానవ దేవ మానులన్
దవ్వులఁ బాఱఁద్రోలియుఁ బధంబుల నడ్డియు ద్రోహబుద్ధి నేఁ

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

డవ్విధిఁ జొంటి క్రొవ్విదము లన్నియు నొక్కటఁ బండ నక్కటా!
త్రెవ్వి భవచ్ఛరంబుల క్షతింబడి త త్ఫలమెల్లఁ గుడ్చెఁగా. 626

ఉ॥ నీ పదకంజముల్ గనిన నేఁ డణఁగెన్ మది నన్నుఁ బోలఁగా
నోప రెవా రటన్న మద,మో విభు!నిన్ గుణకర్మహీనుఁగా
నే పగిదిన్ శ్రుతుల్ పలుకు నిట్టి నిరాకృతి నొందు కొల్పు నే
రూపున దేవ!నీ సగుణ రూపమె నా మది నొప్పు నెప్పుడున్.

క॥ వనజారుణలోచన! నీ
వను జావనిజా యుతుండ వయి మామక హృ
ద్వనజమున నిలిచి త్వత్పద
వనజంబులభక్తి నొసఁగు భవ దాశ్రితుఁడన్.

క॥ కింకరుఁడను దేవర!భవ
పంక నిమగ్నుఁడను నన్ గృపంగను విభు!ని
ష్పంకచరిత్రా!శంకర
పంకరుహాసన సుసేవ్య పద పంకరుహా!

ఉ॥ ఆనతి యిమ్ము దేవవిభు!యార్తదయాళు!దయామతిన్ నేనున్
నా నుడి విన్నయంత సురనాథున కానరనాథుఁ డాడు నో
దానవవైరి!నాకునయి ధారుణిఁ గూలి గతాసులైన యా
వానర భల్లవీరుల నుపాయమునన్ బ్రతికింపు మంచొగిన్. 630

తే॥ వింటె!విహగేశ!విభుని గంభీరవాణి
మునులు జ్ఞానులె దీనిఁ గన్గొనఁగ నేర్తు
ముజ్జగమ్ముల మొత్తి మార్గములఁబెట్టు
కెట్టె యయ్యును హరిఁ బెద్దసేయఁగాదె. 631

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తే॥ అట్టు పల్కఁ సురప్రభుఁ డంత నమృత
వృష్టిఁ గురియించె నని నిరుగ్రేవలందు
బ్రతికి రమశాంశజులు గాన భల్లకపులు
మేనువిడి బ్రహ్మపదము గమించి రసురు
లందఱున్ రామునందుఁ దా దాత్మ్యమంది. 632

ఉ॥ దీనదయాళుఁ డౌరఘుపతిం బురుడించు కృపాబ్ధి యెవ్వఁ డా
దానవు లందఱిం గలుష వాముల ముక్తులఁ జేసి దుష్టదు
ర్మాన పరీత చిత్తు మదమత్తు సతీజనచోరుఁ గ్రూరు నా
దానవనాథు నిల్పె నల తాపసదుర్లభమౌ పదంబునన్. 633

—: శివుఁడు రాముని నుతించుట :—

క॥ సుర లంత విరుల వానలఁ
గురిసి విమానముల నెక్కి కుతుకమునఁ జనన్
హరుఁ డయ్యదనున రఘువరు
దరిసింపఁగ నరుగుదెంచెఁ దద్దయుఁ బ్రీతిన్.

క॥ డగ్గఱి య గ్గిరిజాపతి
గగ్గుఁవొడమంగ నొడలఁ గన్నుల నశ్రుల్
డగ్గుత్తిక వాతఁబడఁగ
నగ్గించెను గరములొగ్గి యవ్విభు నిట్టుల్.

సీ॥ జితదైత్యనాయక! శ్రీరఘునాయక!
ధృతధనుస్సాయక! తే నమోస్తు!
కామలోభామర్ష కైతవమద మద
ద్విరదపంచానన! తే నమోస్తు!!
శతపత్రలోచన! సంసృతి మోచన!

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

దీనార్తి మోచన! తే నమోస్తు!
పటుమోహ జీమూత పటల ప్రభంజన!
త్రిదివేశ రంజన! తే నమోస్తు!

తే॥ త్రివిధతాప నివారణ! తే నమోస్తు!
దితిజకుల కాననానల! తే నమోస్తు
దీనరక్షా విచక్షణ! తే నమోస్తు
జానకీ లక్ష్మణాన్విత! తే నమోస్తు. 636

సీ॥ భ్రమతమో దారుణ వారణ పంచాస్య!
చతురాస్య సముపాస్య! శశధరాస్య!
విషయాభిలాషా రవిందాకర తుషార!
సంశయవిటప సంక్షయ కుఠార!
ఖండితాఖిల ఖలమండల! నిఖిల భూ
మండల మండన! మంజువేష!
సగుణనిర్గుణ రూప! క్షత్రియ కులదీప!
శమితాఖిల పాప! శాంతరూప!

తే॥ కాంపురముసేయు మన్మనః కంజమునను
భవదుదార చరిత్రంబు లవనిఁ గాంచ
నొనరు పట్టాభిషేక మహోత్సవంబు
గానవచ్చెద నీపురి కోసలేశ!

తే॥ అనుచు వినుతించి శంకరుఁ డరిగె నంత
విభునిపాలికి వచ్చి విభీషణుండు
శిరమువంచి పదంబులఁ గరములొగ్గి
మృదుమధూక్తులఁ బల్కె నో మేదినీశ!

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

మ॥ పరివారంబులతోడ నుక్కడఁచి యా పంక్త్యాస్యు, సత్కీర్తి ని
ద్ధర నల్లన్ వెలయించినావు పలుచందాలం గృపం జూచితీ
పరమార్తున్, గులహీను దీను నిఁకఁ ద్వత్పాదాబ్జ సంసక్తి చేఁ
బెరిమన్ మాగృహపావనం బొనరుపన్ విచ్చేయవే! దేవరా! 639

చ॥ అలయిక వాయఁగా జలములాడి సుఖింపుము దాసునింట నీ
యెలుఁగులకుం బ్లవంగులకు నిమ్ము యథేచ్ఛగ నిష్టసంపదల్
వలసిన దేశకోశ పరివారములెల్ల నిజాశ్రితుండు నా
దలఁపున నాదరించి వను ద్వత్పతికిం గొనిపొమ్ము నాప్రభున్. 640

ఉ॥ దీనదయాళుఁ డర్కకుల దీపకుఁ డానుడి విన్నయంతఁ గ
న్గోనల నీరునింపి పలుకున్ దనుజోత్తమ! నిక్కమౌను గా
కీనుడి దేశకోశము లివెల్ల మదీయము లన్నపల్కు మ
న్మానసవీధి నాభరతు మాటఁ దలంప దినంబ కల్పమౌ. 641

క॥ తాపసవృత్తిని బడుగయి
రేపును మా పతఁడు గొల్చు దృఢదీక్ష నమున్
జూపట్టఁ డవధితప్పిన
రూపున నా యనుఁగుసోదరుఁడు రూపఱునో! 642

తే॥ విభవముల రోసి తాపసవృత్తి నిలిచి
యే పగలు లేక సేవగ నెంచుచు నను
నెదురు మాచెడు తమ్ము నే నెపుడు చూతు
నతని వే చూచు సాధన మరయుమయ్య! 643

చ॥ అని భరతానురక్తిఁ గొనియాడుచు వేమఱు స్నేహలోలుఁడై
తనువు గగుర్పడన్ విభుఁడు దైత్యవిభుం గని పల్కె నయ్యెనా!

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

మ్మనమున ననే దలంచి యసమాన విభూతిదలిర్ప రాజ్య మిం
దెనయిక నేలి సాధుజను లేగెడు మద్గతి నేగు మాపయిన్ 644

—: విభీషణుఁడు కపులకై మణివస్త్రాదుల గురియించుట :—

క॥ అనవుడుఁ గృపాబ్ధి నుడులకుఁ
దనుజేశుం డలరి యంఘ్రితామరసంబుల్
గొని వినుతింప వలీముఖు
లనయముఁ గొండాడి రతని యమలగుణంబుల్. 645

క॥ అంతటఁ బుష్పకయానము
నంతయు మణిభూష ణాంబరాదులతోడన్
వింతగ నింపి రఘూత్తము
చెంతకుఁ గొనితెచ్చెఁ బలక్తి శీర్షానుజుఁడున్. 646

క॥ లేనగవు దోఁప మోమున
భానుకులుం డతనిఁ గాంచి పటభూషాదుల్
మానిత పుష్పక దివ్యవి
మానముపై నెక్కి విసరు మహిఁబడ ననుడున్. 647

ఉ॥ ఉప్పరవీది కెక్కి దనుజోత్తముఁ డప్పటభూష ణావళుల్
ముప్పిరిఁగొన్న వేడుకను భూమిపయిం గురియన్ ప్లవంగు లా
చొప్పున నిచ్చవచ్చినవి చోద్యముగాఁ గని నోటఁబట్టి రా
మప్ప సతీసమేతుఁడయి యచ్చెరు వందఁ జరించి రయ్యెడన్. 648

క॥ నిగమములకు నగమ్ముండయి
యగముండయి మానిజనుల ధ్యానంబులకున్
సుగముఁడయి చిక్కె నేఁడీ
యగచారి క్రీడలకును నా దేవుఁ డిటు. 649

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

ఉ॥ నిక్కపుమక్కువం దనిసి నిచ్చలు నక్కటికమ్మెఁబూను నా
ఫక్కిని యోగయాగము లపారజపంబులు నీతినిష్ఠ లే
చక్కిని వే యొనర్చిన వశంవదుఁ డయ్యెడువాఁడు కాఁడు సు
మ్మ క్కరుణాలయుండు నచలాత్మజ!వింటె! విభుస్వభావమున్.

చ॥ తమతమ యిచ్చవచ్చిన విధంబుల వస్త్రవిభూషావళుల్
తమకముమీఱఁ దాల్చి తనదండకు రాఁగఁ బ్లవంగపుంగవుల్
ప్రమదముతోడఁ గాంచి పలువన్నెల వారి వచించె మందహా
సము వెలుఁగీను మోమున విశాంపతి యీగతి సత్కృపామతిన్.

ఉ॥ మీదు బలంబునంగదె తమీచరనాథుని సంహరించి త
త్సోదరు గద్దెనిల్పితిని శోకుల ప్రోలికిఁ బట్టభద్రుఁగాఁ
బాదపచారులార! యిఁక స్వస్వగృహంబుల కేగి యెప్డు నన్
లోఁ దలపోసి యెట్టియడలుం గొనకుండ సుగాన నుండుఁడీ. 654

క॥ అనవుడు దయామయోక్తుల
విని వనచర భల్లభటులు ప్రేమాకులురై
వినుతించిరి కేల్మోడిచి
వినఁగదవే విన్నపమ్ము విభువర! యనుచున్. 653

ఉ॥ నీ వచన మ్మహామ్మతిని నెక్కలుపుంగద నూ మనమ్ములన్
నీ వొనరించినట్టి దది నీకె తగున్ ఘనుఁ బెద్దసేసియే
యీ విధి సిగ్గుఁగూర్తొట్టు ఖగేశునకున్ మశకంబు సాయమే ?
నీవు జగత్త్రయాధిపతి వింద సనాథులఁ జేసి తందఱిన్. 654

చ॥ అని రామప్రభు నింగితంబుఁగని వృక్షాటక్ష బృందంబు ప్రే
మ నిమగ్నాత్మల లోగృహాశ విడి యమ్మె స్వామి ప్రేరేపణం

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

జనె నా దేవుని రూపులో నిలిపి పల్ చందాల నగ్గించుచున్.
బెనఁగో మోదవిషాదముల్ మనములన్ వీడ్కొంచు నా స్వామినిన్.

ఉ॥ అమ్మెయి జాంబవంతుఁ డనిలాత్మజుఁ డంగదుఁడున్ విభీషణుం
డ మ్మిహిరాత్మజుండు నలుఁ డాదిగఁ గల్గిన యూథపాగ్రణుల్
సమ్మదవారి క్రమ్మఁగొనఁ జక్షువులన్ నుడిరాక మోములన్
ముమ్మడి మీఱు ప్రేముడి విభుంగని రయ్యెడ నిర్నిమేషులై. 656

-: రాముఁడు సపరివారుఁడై పుష్పకారూఢుఁడై యయోధ్యకు బయనించుట :-

క॥ వారల గాఢప్రేమను
నా రఘువరుఁ డంతఁ గాంచి యవ్వారి విమా
నారూఢులఁ గావించి కు
బేరాళకు నడిపె న ద్దివిజ యానంబున్. 657

క॥ తొలుదొల్త విప్రపదములఁ
గొలిచి విమానంబు నడుపఁ గోలాహలముల్
చెలఁగెను జయజయ రవముల
నిల నెల్లెడ విభుఁడు ప్రోలి కేగెడు వేళన్. 658

ఉ॥ ఎత్తగు గద్దెపై నల మహీసుతఁగూడి విభుండలర్చె మేల్
పుత్తడికొండ కొమ్మపయి భూరి తటిల్లసి తాంబుదం బనన్
అత్తఱి వేల్పుపిండు పటహంబులఁ గొట్టె ప్రసూనవృష్టితోఁ
జిత్తహరంబులై విసరె శీతల మంద సుగంధ వాయువుల్.

సీ॥ స్వచ్ఛంబులై సరిత్సరములు సంద్రముల్
ప్రవహించె నిర్మల వారితోడ
శుభశకునంబులు చూపట్టఁజొచ్చెను
స్వచ్ఛంబులౌ మదుల్ చదలువోలె

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

సుదతి కమ్మొయిఁ జూపి చోద్యము లెఱిఁగించె
రాఘవుం డిటు కంటె! రణధరిత్రి
నిం దింద్రజిత్తును నిలఁగూల్చె లక్ష్మణుం
డిందే దశాస్యు మర్దించినాఁడ

తే॥ నంగ దానిల జాదు లిందందమావె
సోఁకుమూఁకలఁ జంపినచోటు లంచుఁ
జూపి పరిదీశుతటి నిజస్థాపిత శివ
లింగముం జూపి యం దంజలిన్ ఘటించి.

క॥ మును దా పడిసిన నెలవుల
మునిజనపద జనపదముల ముదమున సతికిన్
మునుముట్ట దెలిపి చూపుచుఁ
జనునంతట బుష్పకమును జన దండకమున్. 661

తే॥ అం దగస్త్యముఖ్య మునిజ నాశ్రమముల
కరిగి వారి శుభాశీస్సు లంది మగుడఁ
జిత్రకూటాద్రి కరిగి తచ్ఛిఖరినున్న
మునిజనంబులఁ దనిపి య మ్మనుజవిభుఁడు. 662

సీ॥ పుష్పకంబు నడపి పొలఁతికిఁ గొంతలోఁ
జూపి కాళిందిఁ బాపాఘహారి
మఱికొంతలో జగన్మాన్య గంగను జూపి
కేల్మోడ్చు మో జానకీ! యటంచు
దరిసింపఁ గలుషముల్ దవ్వులఁ ద్రోలెడు
నా తీర్థరాజుఁ బ్రయాగఁ జూపి

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

సురలోక నిశ్రేణి శోకాపహారిణి
నా త్రివేణిం జూపి యంతకొంత

ఆ॥ కా యయోధ్యఁ జూపి యతిపావని భవభ
యాపహారిఁ ద్రివిధ తాపహారి
హర్ష పులకితాంగుఁడై కంట నీర్గ్రమ్మ
నాలితోడ విభుఁడు గేలుమోడ్చె. 664

చ॥ మగుడఁ ద్రివేణికిన్ మఱలి మజ్జనమాడి ప్రసన్నచిత్తుఁడై
నగచరకోటిఁ గూడి రఘునాథుఁడు బాఁపల నీఁదన్పి యా
ఖగసుతు నాంజనేయుఁ గృపఁజూచి ద్విజాకృతి నేగి యీవు మా
నగరికిఁ గైకపట్టిఁ గని నా కుశలం బెఱిఁగించి రమ్మనెన్.

క॥ చనె నా పావని ప్రోలికిఁ
జనియె భరద్వాజుఁ గాంచ సపితృకులుండున్
ముని నానావిధ పూజల
నొనరించి నుతించి యతని నొగి దీవించెన్. 665

మ॥ శరముల్ మోడ్చి మునీశ్వరాంఘ్రులకు నా కాకుత్స్థుఁ డేగన్ గుహుం
"డరుదెంచెన్ బ్రభుఁ" డన్న పల్కు చెవిడాయన్ నావ డెండంచు నా
పరివారంబులఁ జీరుచుం బరువునన్ వచ్చెన్ విమానంబు ని
ర్జరకూలంకష దాఁటివచ్చి విభునాజ్ఞన్ డిగ్గెఁ దా నత్తటిన్. 666

ఉ॥ అంత సతీమతల్లిక ధరాత్మజ యయ్యమరస్రవంతి క
త్యంతవినీతయై మొరఁగి యర్చలొనర్చుచు సన్నుతించినన్
సంతసమంది మైఁదువతనం బది నీయ దభంగమౌనుగా
కింతిరో! యంచు దీవనల నిచ్చె నటాఁమె, గుహుండు నంతటన్. 667

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తే॥ కౌస్సుతాయుతు నా రఘుస్వామిఁ గాంచి
యవనిఁ బడి మేనుమఱచి ప్రేమాకులమతి
రామవిభుఁ డంతఁ గరుణాంతరంగమునను
రహిని దత్ప్రేమ శుద్ధాంతరంగ మరసి. 668

చ॥ ముదమున లేవనెత్తి యెదముట్టఁ గవుంగిటఁ జేర్చి వాని స
మ్మదమడుగన్ దటిన్ నిలిపి మన్ననఁ బల్కె గుహుండు దేవ! నీ
పదముల పాదయుగ్మ మజశంకరసేవ్యముఁ గన్నయంత నే
కొదవ యొదవున్ ముదంబులకు క్షోణిశి శ్యాముల కోమలాకృతీ!

క॥ బహువిధముల నథముండగు
గుహునిం దోఁబుట్టుపట్టు కూరిచి సఖ్యన్
అహాహా! అట్టి శ్రితప్రియుఁ
గుహ నామతి నీకు మఱవఁ గూడున మనసా.

క॥ రావణరిపు చరితం బిది
పావన సుజ్ఞానదంబు భక్తిప్రద మం
చీవిధిఁ గని వేలుపు లీ
పావనగుణగాథ నెపుడుఁ బాడుచు రేలమిన్.

క॥ విజయాభిరాము చరితముఁ
బ్రజ లెవరేని భక్తి దీనిఁ బాడిన వినినన్
విజయవివేక విభూతుల
నజస్రము గాంత్రు హరి కృపాంబుధి కరుణన్.

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

క॥ తెలిసికొను మోసి మనసా!
కలుషాలయమైన యిట్టి కలికాలములో
నల రామనాము మొక్కఁడు
తలఁగిన వేఱొండు లేదు తారకమొందున్. 67

ఇది శ్రీమద్భారద్వాజ సగోత్రపవిత్ర, సుబ్బమాంబా రామ నార్య తనూభవ, సుజనవిధేయ శ్రీసూర్యనారాయణ నామధేయ ప్రణీతంబును, సకల కలికలుష విధ్వంసనంబు నగు

శ్రీమదాంధ్రతులసీ రామాయణంబను
శ్రీరామచరితమానస సాంద్రీకరణమున
విమలవైరాగ్యసంపాదన
నామకంబగు షష్ఠ సోపానము
లంకాకాండము సమాప్తము.

శ్రీః. శ్రీః. శ్రీః.

విజయశ్రీ ప్రింటింగ్ వర్క్స

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

తప్పొప్పుల సవరణ పట్టిక

పేజీ	పంక్తి	తప్పు	ఒప్పు	పేజీ	పంక్తి	తప్పు	ఒప్పు
2	10	పల్దాకి	పల్గాకి	73	12	నిల్వదీఁక	నిల్వవిఁక
2	22	దిగ్గెను	దిగ్గెన్	74	12	మహాబలశాలిచూ	మహా బలాఢ్యుఁడౌ
7	20	గగొని	గనుఁగొని				
8	15	సంపదల్	పంపదల్	76	14	బిట్టెగ్గెత్తి	బిట్టగ్గెత్తి
9	10	నిలుతున్	నిలుతుర్	77	22	అనిర్గొంద్రుడు	అనిపేర్గొం ద్రందు
18	9	వరం	వనం				
19	24	విరాగ	విరాధ	79	8	యవ	తావ
21	8	బారునట్టి	బారుగట్టి	79	17	దైనయుఁడు	త్రనయుఁడు
26	13	శూర్పణక	శూర్పణఖ	89	3	తదీయ	త్వదీయ
22	16	ఎద	ఎడ	89	9	పణామ	ప్రణామ
27	21	పీడనెటింగిన	ప్రీడఁదొటంగిన	92	17	అందరుగుమియై	అందఱు నొక్కచోట గుమియై
28	2	గాంచునన్	గాంచుచున్				
33	12	నాగజా	నాగరా	94	19	గొంపొఁడు	గొంపొందు
35	9	అని	అని	102	4	గ్రుకుక్క	గ్రుక్క
41	3	తమ్మ	తన్ను	107	16	పల్కె	పల్కెనో
41	9	యిని	యని	102	6	పరుషముల్	పరుషముల్ సయిరింపక
41	20	యున్న	యన్న				
42	8	ఒంటిదనెడు	ఒంటినున్న	111	19	ఐతిలి	ఐతివి
43	22	అబ్జరః ప్రభాకర	అబ్జసరో దయభాను	112	14	ఎట	ఇటువిప
				115	3	మొలలెట్టి	మొలవెట్టి
				116	14	శాలి	శాఖ
53	2	వెద్దసేయు	పెద్దసేయ	119	9	వినంగదయ్య	వినంగదవయ్య
53	11	తద్దరి	తద్వరి	119	10	దోయలి	దోయిలి
56	4	విభుడీ	విభుఁ యీ	119	11	చరాచ	చరాచరా
56	13	నతి	సతి	123	7	శలెక్క	బిలెక్క
57	10	ఆశిఖగముల్	ఆశిఖగకులముల్	123	8	మూర్ధన్యచనకున్,	మూర్ధనునకున్
59	19	ఆవశంబై	అవశంబై	123	14	అమోఘాప్రమహిమ	అమోఘా ప్రాతిమహిమ
67	4	చతుశ్రుతుల్	చతుర్శ్రుతుల్				
69	3	లివం	విన				

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

125	10	తత్కట	తదుత్కట
126	6	ఆంత	అంత
126	16	విడడి	విడి
126	19	బదరన్	బడరన్
126	20	చల్లారెడున్	చల్లార్చెడున్
128	9	చుండు	చుంచె
129	5	మహేంద్ర	మహీంద్ర
			మహేంద్రః నీకు
129	8	గె	'గ' కొట్టివేయవలెను
129	16	గురిలుంత్రు	గురియింత్రు
131	20	నోతి	నాతి
133	4	సమాన	ననూన
150	2	కరశరలాఘవమున	శర
			లాఘవమున
154	12	అవని	అవనిజనము
158	20	గధి	గంధి
160	3	గాన నె	గాన, స్వామినె

178	11	చోటు	చోటుబం
180	5	ఖిలులు	ఖిలలు
		రుగ్ణు	రుగ్ను
186	21	వనిధిస్	వనధిన్
188	19	అవుడు	అవుడుగలచి
191	17	బెనుకి	బెను
191	19	రనిధి	రధిని
198	17	పల్గతల దుర్వాదంబులన్	
			పల్గతుల దుర్వాదంబులల్
198	19	స్యామియు	స్వామియు
199	6	తొక్క	ద్రొక్క
200	2	వినాశాకాంక్ష	జిగీషాకాంక్ష
219	21	ఉరస్థ్యలి	ఉరస్థలి
250	3	కాసదంబున	కాననంబున
,,	14	వేఁడు	నేఁడు
,,	20	తాదాత్నము	తాదాత్మ్యము

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

CC-0. Agamnigam Digital Preservation Foundation, Chandigarh. Funding by IKS-MoE-2025-Grant

మా రచనలు

ముద్రితములు

ఆంధ్ర తులసీరామాయణము - బాలకాండము

" - అయోధ్యాకాండము

" - అరణ్య, కిష్కింధ, సుందర

లంకా కాండములు

" - ఉత్తరకాండము

జానకీ జానిశతకము

విశ్వేశ్వర రామలింగేశ్వర శతకము

అముద్రితములు :-

సూరసాగర దశమస్కంధ సంగ్రహము.

నేలతల్లి.

ప్రతులకు :-

మైలవరపు సూర్యనారాయణమూర్తి

కృష్ణంపాలెం - 534 313.

దేవరపల్లి మండలం

పశ్చిమగోదావరి జిల్లా.